NATIONAL CENTRE FOR SCHOOL LEADERSHIP

NCSL

Every Child Learns
Every School Excels

పాఠశాల నాయకత్వ జాతీయ కేంద్రం







# పాఠశాల నాయకత్వ అభివృద్ధి కార్యక్రమం







# కరదీపిక

राष्ट्रीय शैक्षिक योजना एवं प्रशासन संस्थान
NATIONAL INSTITUTE OF EDUCATIONAL PLANNING AND ADMINISTRATION

విద్యాప్రణాళిక మరియు పరిపాలన జాతీయ సంస్థ

## బృంద సభ్యులు

రశ్మి దివాన్

సునీతా ఛుగ్

కశ్యపి అవస్థి

సుబిత సి.వి.

ఎన్. మైథిలి

సీమాసింగ్

శ్రేయ తివారి

జి.ఎస్. నేగి

చారుస్మితా మాలిక్

దారాక్షణ్ పర్వీన్

మోనికా బజాజ్

పాఠశాల నాయకత్వ జాతీయ కేంద్రం

# పాఠశాల

# నాయకత్వ అభివృద్ధి కార్యక్రమం

# కరదీపిక

విద్యాప్రణాళిక మరియు పరిపాలన జాతీయ సంస్థ

**విద్యాప్రణాళిక మరియు పరిపాలన జాతీయ సంస్థ** (NIEPA)
(విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం చట్టం, 1956 సెక్షన్ 3లో భారత ప్రభుత్వంచే ప్రకటించబడినది)

**ప్రచురణ హక్కులు** : విద్యాప్రణాళిక మరియు పరిపాలన జాతీయ సంస్థ

**ప్రథమ ముద్రణ** : ఫిబ్రవరి 2014
**తెలుగు అనువాదం :** సెప్టెంబర్ 2018

**ప్రచురణ కర్త :** రిజిస్ట్రార్, విద్యాప్రణాళిక మరియు పరిపాలన జాతీయ విశ్వవిద్యాలయం (NIEPA)
17–బి, శ్రీ అరబిందో మార్గ్, న్యూఢిల్లీ – 110016

# పీఠిక

మన దేశంలో పాఠశాలవ్యవస్థ గత కొన్ని సంవత్సరాలుగా మునపెన్నడూ లేనంత అపరిమితమైన విస్తరణను కలిగి ప్రాథమిక విద్య దాదాపుగా సార్వత్రికమైంది. అంతేకాక మాధ్యమిక విద్య కూడా సార్వత్రిక దిశగా వేగంగా సాగుతోంది. ఈ పరిమాణాత్మక విస్తరణ పిల్లల భాగస్వామ్య స్థాయిలపై పరిగణింపదగ్గ ప్రభావం చూపినా కూడా నాణ్యతా ప్రమాణాలు చేరుకోవడం మాత్రం ఇంకా మిగిలేవుంది. నాణ్యతను కేవలం స్థూలస్థాయి వ్యూహాల ద్వారా మాత్రమే సాధించలేమనే వాస్తవావగాహన పెరుగుతూవుంది. మన దృష్టిని వ్యవస్థాగత సంస్కరణల నుండి పాఠశాల స్థాయి ఆచరణల వైపుగా మరల్చాల్సిన ఆవశ్యకత వుంది.. 1.5 మిలియన్‌లకంటే ఎక్కువగా గల పాఠశాలలతో పనిచేయటమంటే తేలికకాదు. దీనికి ఎటువంటి కేంద్రీకృత చర్యలూ పనిచేయవు. ప్రతి పాఠశాలను ఉత్పాదక అభ్యసన సంస్థగా మార్చడానికై స్థానిక ఆసక్తిదాయకుల ప్రత్యక్ష భాగస్వామ్యం మరింత పెరగాల్సిన ఆవశ్యకతవుంది. ఇదియే ఈ విధానపత్రములో యివ్వబడిన “పాఠశాల నాయకత్వ అభివృద్ధి జాతీయ కార్యక్రమం” యొక్క ప్రధాన ఉద్దేశ్యం. ఈ బృహత్‌కార్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అతిముఖ్యమైన స్థానాన్ని ఆక్రమిస్తారనేది నిర్వివాదాంశం.

ఈ కరదీపిక రాష్ట్ర కేంద్ర స్థాయిల్లో అనేక మంది నిపుణులతో భాగస్వాములతో సమగ్ర చర్చలు సమాలోచనలు చేసిన ఫలితంగా భాగస్వామ్య విధానం ద్వారా రూపొందింది. దీనికి అనుబంధంగా దృశ్యశ్రవణ వనరులు, సమగ్ర అధ్యయనాలు, రిఫరెన్సు గ్రంథములు, స్లైడు ప్రజంటేషన్స్‌కు సంబంధించిన అనేక విషయాలు ఈ కరదీపికలోని అంశములు నిర్మాణాత్మక రీతిగా రూపొందించి అమర్చబడ్డాయి. కరదీపికలోని చట్రమును కేవలం కఠినశైలిలో నిర్దేశించబడిందనే భావనతో చూడరాదు. ఇది విశ్లేషణాత్మకమైనది. వాస్తవానికి ఈ పదిరోజుల ప్రత్యక్ష కార్యాచరణ కార్యక్రమం సంవత్సర కాలపు భాగస్వాముల కార్యాచరణలో భాగము. దీనిలో ప్రస్తుత మరియు భావి ప్రధానోపాధ్యాయులు భాగస్వాములుగా ఉంటారు. ఇది విద్యా బోధనలో మరియు పాఠశాల నిర్వహణలో వృత్తిపరంగా విశేష అనుభవం గల వారికి చాలా ఉపయుక్తంగా ఉండునట్లు రూపొందించబడింది. ఈ కరదీపిక యొక్క ప్రధాన లక్ష్యము ఏమిటంటే సమవయస్క అభ్యసన భాగస్వామ్య సంస్కృతిని పెంపొందించుట, ఈ సంస్కృతిని సంస్థాగతంగా అభివృద్ధిచేయుట, పాల్గొన్న భాగస్వాములకు విస్తారమైన అవకాశములు కల్పించుట మరియు ప్రతిస్పందనతో కూడిన చర్చలలో భాగస్వాములందరు సమానవకాశములు పొందునట్లు చేయుట. ఈ లక్ష్యములలో కొన్ని ఈ కరదీపికలో ఉన్న వనరుల మెటీరియల్స్ ప్రత్యేకంగా ఎన్.సి.ఎస్.ఎల్. ఫ్యాకల్టీచే రూపొందించబడినవి. ఈ కరదీపిక విషయాలు కొంత మేరకు సార్వత్రిక విద్యావనరులుగా ఉపయోగపడతాయి. ఈ కరదీపిక తొలి ముద్రణ కాబట్టి భవిష్యత్తులో ఈ కరదీపికలోని. అంశాల్ని వినియోగించుకునే క్రమంలో ఎదురయ్యే అనుభవాలు, పరిపుష్టి ఆదారంగా మలి ముద్రణలలో సవరణలు చేపట్టబడతాయి.

ఈ విధాన పత్ర రూపకల్పనలో కృషిచేసిన పాఠశాల నాయకత్వ జాతీయ కేంద్ర బృంద సభ్యులకు అభినందనలు. ఈ పత్రం రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు, పాఠశాల నాయకులకు మరియు పాఠశాల నాయకత్వ అభివృద్ధితో సంబంధం వున్న అందరికీ ఎంతో ఉపయుక్తంగా వుండగలదని ఆశిస్తు.

కొత్త ఢిల్లీ
ఫిబ్రవరి 21, 2014

**ఆర్. గోవింద్**
ఉపకులపతి

# కృతజ్ఞతలు

పాఠశాల నాయకత్వ అభివృద్ధి కేంద్రం భారతీయ పాఠశాలల ప్రధానోపాధ్యాయులలో నాయకత్వ లక్ష్యాలను పెంపొందించటం కోసం కృతనిశ్చయంతోవుంది. ఈ ప్రయత్నంలో తొలి దశగా పాఠశాల నాయకత్వ అభివృద్ధిని కేంద్రంగా చేసుకొని జాతీయ కార్యక్రమాన్ని రూపకల్పన చేయటం. పాఠ్యప్రణాళికా చట్రాన్ని మరియు కరదీపికను తయారుచేయడంపై దృష్టి సారించింది.

ఈ కేంద్రం పాఠశాల నాయకత్వ అభివృద్ధి ద్వారా పాఠశాల ప్రధానోపాధ్యాయులలో వృత్తిపరత్వ అభివృద్ధికి నూతనద్వారాలు తెరిచింది. ఇది సంప్రదాయ నమూనాలో జరిగే శిక్షణలకు భిన్నమైనది.

ఈ కార్యక్రమ అభివృద్ధిలో ఎన్.సి.ఎస్.ఎల్.కు నిరంతర తోడ్పాటు, మార్గదర్శకత్వం మరియు ప్రోత్సాహం ఇచ్చిన కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ వారికి సర్వదా కృతజ్ఞతలు.

ఈ కరదీపిక రిసోర్స్‌పర్సన్‌లకు, వ్యక్తిగత నిపుణులకు, సౌకర్యకర్తలకు మరియు వృత్తపరత్వ సంస్థలకు 10 రోజుల ముఖాముఖి కార్యక్రమ నిర్వహణకు, దీనితోపాటు క్షేత్రస్థాయి సహకారం, శిక్షణ, సలహాలను యిచ్చుటకు మార్గదర్శకత్వం వహిస్తుంది. యిది పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఒక సంవత్సరకాల నాయకత్వ అభివృద్ధి మరియు నిమగ్నతతో విజయవంతంగా పూర్తిచేయుటకు సహకరిస్తుంది.

ఈ కరదీపిక రూపొందడంలో తమ సహాయాన్ని అందించిన రాష్ట్ర వనరుల బృంద సభ్యులకు, ఆచరణ కర్తలకు ధన్యవాదాలు. క్షేత్రస్థాయిలో అమలు జరుగునప్పుడు మరింత మంచి పరిపుష్ఠిని పొందగలమని ఆశిస్తున్నాము.

ఈ కార్యక్రమ రూపకల్పనలో జరిగిన అనేక సమావేశాలు చర్చల్లో భాగస్వాములైన మార్గదర్శకులు మరియు జాతీయ వనరుల బృంద సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు.

ఈ కేంద్రం, ఎన్.సి.టి.ఎల్.యు.కె.లోని సహచరులతో అతి సన్నిహితంగా పనిచేయగలిగింది. అందునా ముఖ్యంగా పాఠశాల నాయకత్వ అభివృద్ధిలో కన్సల్టెంట్స్‌గా ఉన్న డా. రాబిన్ ఆర్ట్ ఫీల్డ్ మరియు డా. రశ్మీ సిన్హా గార్లకు వారి యొక్క విలువైన సలహాలు మరియు రచనలకు ధన్యవాధాలు. వీరు మన జాతీయ వనరుల బృంద సభ్యులుగా కూడా వ్యవహరించారు.

రాత్రి, పగలు నిరంతర శ్రమకోర్చి సాంకేతిక విషయాలను చూస్తూ కరదీపికను రూపకల్పనచేయుటలో పాత్ర పోషించిన శ్రీ అతానురాయ్, శ్రీ రాజేష్ హాండా మరియు శ్రీ బీరేంద్రసింగ్‌గార్లకు ప్రత్యేక ధన్యవాదములు. వీరి సమయానుకూల సహకారం వల్లనే ఈ కరదీపిక సకాలంలో వెలువరించడం జరిగింది.

శ్రీ సోమనాథ్ సర్కార్, శ్రీ అమిత్ సింఘాల్, శ్రీ ప్రమోద్ రావత్ గారితో న్యూపా ఎడిటింగ్ మరియు పబ్లికేషన్ బృంద సభ్యులందరికీ హృదయపూర్వ ధన్యవాదాలు.

తెలుగులో అనువాద ప్రక్రియకు సహాయ సహకారాలందించిన ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శులకు మరియు పాఠశాల విద్యాశాఖ సంచాలకుల వారికి కృతజ్ఞతలు. అనువాద ప్రక్రియను పర్యవేక్షించిన తెలంగాణా మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా పరిశోధనా శిక్షణా సంస్థల సంచాలకులు శ్రీ ఎస్. జగన్నాథరెడ్డి, శ్రీమతి ఎమ్.ఎస్.ఎస్. లక్ష్మీవాట్స్ గారికి ధన్యవాదాలు. అనువాద ప్రక్రియకు నిరంతర తోడ్పాటునందించిన డా. ఎన్. మైథిలి గారికి మరియు కోఆర్డినేటర్లుగా వ్యవహరించిన ప్రొ. కృష్ణమోహన్ మరియు డా. జి. నర్సింహారెడ్డిగార్లకు అభినందనలు. అనువాద ప్రక్రియలో పాల్గొన్న బృందానికి మరియు అనువాద బృందానికి నాయకత్వం వహిస్తూ, శ్రద్ధతో ఎడిటింగ్ చేసిన డా॥ ఎస్. తిరుమల చైతన్య, ఉపన్యాసకులు మరియు డా. హెచ్. శిరీష ప్రధానోపాధ్యాయులకు అభినందనలు. కరదీపికను అందంగా శ్రద్ధగా రూపుదిద్దుటలో అత్యంత శ్రమకోర్చి డి.టి.పి. గావించిన శ్రీ ఆర్. మధుసూధన రావు మరియు యం.డి. సలీముద్దీన్ గారికి కృతజ్ఞతలు.

# విషయసూచిక


పీఠిక iv

కృతజ్ఞతలు v

అనువాద పయనం viii

దృశ్య శ్రవ్య ఉపకరణాల జాబితా x

పాఠశాల రూపాంతరం: మార్గదర్శక స్ఫూర్తి 1

పాఠశాల ప్రధానోపాధ్యాయుల సామర్థ్య నిర్మాణ కార్యక్రమానికి సంసిద్ధత 13

ప్రధాన క్షేత్రం 1: పాఠశాల నాయకత్వంపై దృక్పథం

- మొదటి రోజు 17
- రెండవ రోజు 31

ప్రధాన క్షేత్రం 2: స్వీయ అభివృద్ధి

- మూడవ రోజు 39

ప్రధాన క్షేత్రం 3: బోధనాభ్యసన ప్రక్రియలో అభిలషణీయ మార్పు

- నాల్గవ రోజు 51
- ఐదవ రోజు 65

ప్రధాన క్షేత్రం 4: బృందాల నిర్మాణం మరియు నాయకత్వం

- ఆరవ రోజు 77

ప్రధాన క్షేత్రం 5: నవకల్పనలకు నాయకత్వం

- ఏడవ రోజు 93

ప్రధాన క్షేత్రం 6: భాగస్వామ్యాలకు నేతృత్వం

- ఎనిమిదవ రోజు 105

ప్రధాన క్షేత్రం-7: పాఠశాల నిర్వహణకు నేతృత్వం మరియు క్రోడీకరణ, పాఠశాల పరిస్థితికి అన్వయము

- తొమ్మిదవ రోజు 119

పాఠశాల అభివృద్ధి ప్రణాళిక రచన మరియు పురోగమన పథం

- పదవ రోజు 137

పాఠశాల నాయకులకు ఒక సంవత్సర నిమగ్నత 145

రిఫరెన్సులు 157

అనుబంధం - 1

- 6 రోజుల పాఠశాల నాయకుల సామర్థ్య నిర్మాణానికై కార్యక్రమ రూపకల్పన 161

అనుబంధం - 2

- పాఠశాల నాయకత్వ అభివృద్ధికోసం పాఠ్యప్రణాళికా చట్రం 163

# దృశ్య శ్రవణ వనరుల జాబితా

| Key Area | Session Resources | Resource Code |
|---|---|---|
| ప్రధాన క్షేత్రం-1 | మొదటి రోజు - సెషన్ 3 - కృత్యం 3.2 - నాయకత్వ విషయాలను నాయకత్వంలా చేయటంపై పవర్‌పాయింట్ ప్రదర్శన. | D1_S3_3.2 |
| | మొదటి రోజు - సెషన్ 4 - కృత్యం 4.1 - పాఠశాల నాయకత్వంపై కేస్ స్టడీలు | D1_S4_4.1 |
| | **అదనపు అధ్యయన విషయాలు:** | |
| | మొదటి రోజు - సెషన్ 3 - కృత్యం 3.1 - బడి యాజమాన్యపాత్రలు | AD1_S3_3.1 |
| | మొదటి రోజు - సెషన్ 4 - కృత్యం 4.1 - పాఠశాల నాయకత్వ అభివృద్ధి మాడ్యూలు | AD1_S4_4.1a |
| | మొదటి రోజు - సెషన్ 4 - కృత్యం 4.1 - పాఠశాల నాయకత్వ అభివృద్ధిపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ | AD1_S4_4.1b |
| | రెండవ రోజు - సెషన్ 1 - కృత్యం 1.1 - పాఠశాల అభ్యసన సంస్థ అనే దానిపై పవర్‌పాయింట్ | D2_S1_1.1a |
| | రెండవ రోజు - సెషన్ 1 - కృత్యం 1.1 - పీటర్ సంగెగారి పాఠశాల అభ్యసన సంస్థ అనే దానిపై ముఖ్య ప్రతులు | D2_S1_1.1b |
| ప్రధాన క్షేత్రం-2 | మూడవ రోజు - సెషన్ 1 - కృత్యం 1.1 - లీడ్ ఇండియా వీడియో మరియు సంక్షిప్త వీక్షణ. | D3_S1_1.1 |
| | మూడవ రోజు - సెషన్ 1 - కృత్యం 1.2 - నాయకత్వ మూర్తిమత్వ పరీక్ష | D3_S1_1.2 |
| | మూడవ రోజు - సెషన్ 2 - కృత్యం 2.1 - సమయ నిర్వహణ మరియు ఎంపిక | D3_S2_2.1 |
| | మూడవ రోజు - సెషన్ 2 - కృత్యం 2.3 - పాఠశాల యాజమాన్య గ్రిడ్ | D3_S2_2.3 |
| | మూడవ రోజు - సెషన్ 3 - కృత్యం 3.1 - నిరంతర వృత్తిపర అభివృద్ధి | D3_S3_3.1 |
| ప్రధాన క్షేత్రం-3 | నాల్గవ రోజు - సెషన్ 1 - కృత్యం 1.1 - టోట్టోచాన్ నుండి ముఖ్యప్రతులు | D4_S1_1.1a |
| | నాల్గవ రోజు - సెషన్ 1 - కృత్యం 1.2 - విద్య యొక్క ఆవశ్యకతపై ప్రముఖుల ప్రవచనాల గూర్చి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ | D4_S1_1.2a |
| | నాల్గవ రోజు - సెషన్ 1 - కృత్యం 1.2 - విద్య యొక్క ఆవశ్యకతపై ప్రముఖుల ప్రవచనాల పై చేతి ప్రతులు | D4_S1_1.2b |
| | నాల్గవ రోజు - సెషన్ 2 - కృత్యం 2.1 - పిల్లల అభివృద్ధి అవసరాలపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ | D4_S2_2.1 |
| | నాల్గవ రోజు - సెషన్ 3 - కృత్యం 3.1 - యువ చరిత్రకారులపై వీడియో | D4_S3_3.1 |
| | నాల్గవ రోజు - సెషన్ 3 - కృత్యం 3.2 - శిశుకేంద్ర బోధనా విధానాలపై పవర్‌పాయింట్ | D4_S3_3.2 |
| | ఐదవ రోజు - సెషన్ 1 - కృత్యం 1.1 - ఉపాధ్యాయులకు పరిపుష్టిపై పవర్‌పాయింట్ | D5_S1_1.1 |
| | ఐదవ రోజు - సెషన్ 2 - కృత్యం 2.1 ఎ - సలహా మరియు శిక్షణలపై పవర్‌పాయింట్ | D5_S2_2.1a |
| | ఐదవ రోజు - సెషన్ 2 - కృత్యం 2.1 బి - సలహా శిక్షణలపై మాడ్యూల్ | D5_S2_2.1b |
| | ఐదవ రోజు - సెషన్ 3 - కృత్యం 3.1 - ఇండియా అన్ టచ్‌డ్‌పై వీడియోక్లిప్-1 | D5_S3_3.1a |
| | ఐదవ రోజు - సెషన్ 3 - కృత్యం 3.1 - ఇండియా అన్ టచ్‌డ్‌పై వీడియోక్లిప్-2 | D5_S3_3.1b |
| | ఐదవ రోజు - సెషన్ 3 - కృత్యం 3.1 - ఇండియా అన్ టచ్‌డ్‌పై వీడియోక్లిప్-3 | D5_S3_3.1c |

| Key Area | Session Resources | Resource Code |
|---|---|---|
| ప్రధాన క్షేత్రం–4 | ఆరవ రోజు – సెషన్ 1 – కృత్యం 1.1 – బృందంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ | D6_S1_1.1 |
| | ఆరవ రోజు – సెషన్ 3 – కృత్యం 3.1 ఎ – బృందపనిలో మార్పుల కోసం కేస్‌స్టడి | D6_S3_3.1a |
| | ఆరవ రోజు – సెషన్ 3 – కృత్యం 3.1 బి – సమోహ గతిశీలత – మాట్రిక్స్ | D6_S3_3.1b |
| | ఆరవ రోజు – సెషన్ 4 – కృత్యం 4.1 – నేనైతే మరియు మనమైతేపై వీడియో | D6_S4_4.1 |
| ప్రధాన క్షేత్రం–5 | ఏడవ రోజు – సెషన్ 1 – కృత్యం 1.1 – పరిచిత మరియు నిజ జీవిత సంఘటనల నుండి నవకల్పనల గూర్చి తెలుసుకోవడంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ | D7_S1_1.1a |
| | ఏడవ రోజు – సెషన్ 1 – కృత్యం 1.2 – మార్పు అనేది నవకల్పనయేనా అనే దానిపై ఆడియో | D7_S1_1.1b |
| | ఏడవ రోజు – సెషన్ 2 – కృత్యం 2.1 – వ్యర్థం నుండి ఉపకరణాలను తయారుచే–యడంపై వీడియో (ఇంగ్లీషు) | D7_S2_2.1a |
| | ఏడవ రోజు – సెషన్ 2 – కృత్యం 2.1 – వ్యర్థం నుండి ఉపకరణాలను తయారుచే–యడంపై వీడియో (హిందీ) | D7_S2_2.1b |
| | ఏడవ రోజు – సెషన్ 3 – కృత్యం 3.1 – నవకల్పనలపై కేస్‌స్టడి | D7_S3_3.1 |
| | ఏడవ రోజు – సెషన్ 4 – కృత్యం 4.2 – మార్పు నిరోధాల నుండి బయటపడడం ఎలా అన్న దానిపై వీడియో | D7_S4_4.2 |
| ప్రధాన క్షేత్రం–6 | ఎనిమిదవ రోజు – సెషన్ 2 – కృత్యం 2 .1 – పాఠశాల మరియు గృహం మధ్య సంబంధాలపై వ్యక్తిగత ప్రతిస్పందనపై టెక్స్ట్ | D8_S2_2.1 |
| | ఎనిమిదవ రోజు – సెషన్ 2 – కృత్యం 2 .2 – కేస్ స్టడీపై సమూహ చర్చ | D8_S2_2.2 |
| | ఎనిమిదవ రోజు – సెషన్ 3 – కృత్యం 3.2 – సిమ్యులేషన్ సన్నివేశం | D8_S3_3.2 |
| | ఎనిమిదవ రోజు – సెషన్ 4 – కృత్యం 4.2 – భాగస్వామ్య నిర్మాణ ప్రక్రియపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ | D8_S4_4.2 |
| పాఠశాల అభివృద్ధి ప్రణాళిక మరియు | పదవ రోజు – సెషన్ 2 – కృత్యం 2 .1 – సంవత్సరకాల నిమగ్నతపై పవర్‌పాయింట్ | D10_S2_2.1 |
| | పదవ రోజు – సెషన్ 3 – కృత్యం 3 .1 – ఒక్కరి శక్తిపై వీడియో | D10_S3_3.1 |
| | **అదనపు అధ్యయనం** | |
| | పదవ రోజు – సెషన్ 4 – కృత్యం 4 .1 – పాఠశాల అభివృద్ధి ప్రణాళికపై మాడ్యూలు | AD10_S4_4.1 |

## అనువాద బృందం

**డా॥ ఎస్. తిరుమల చైతన్య,** లెక్చరర్, డైట్, శ్రీకాకుళం
**టి.వి. శ్రీనివాసులు,** హెచ్.ఎమ్. జొన్నగిరి, కర్నూలు
**డి. భాస్కర్,** హెచ్.ఎమ్. మల్లూరు, కడప
**బి.వి. శారదా దేవి,** హెచ్.ఎమ్. రాజమండ్రి
**వి. భక్తవత్సలం,** హెచ్.ఎమ్. జి.వి.ఆర్.పాలెం, నెల్లూరు
**పి. రజనీకాంత కుమారి,** ట్యూటర్, డి.సి.ఇ. గుంటూరు
**ఎమ్.ఎల్.జె. పెర్సిస్,** ఎస్.ఎ. తెర్నేకల్, కర్నూల్
**ఎస్. శ్రీరామకృష్ణ,** ఎస్.ఎ. కంచికచర్ల, క్రిష్ణా
**ఎమ్. దివాకర్,** ఎస్.ఎ. జొన్నాడ, తూర్పు గోదావరి
**టి.ఎమ్. భాస్కర్,** లెక్చరర్, ఎ.పి.ఆర్.జె.సి. సాగర్
**బి. సత్యనారాయణ,** లెక్చరర్, డైట్, రంగారెడ్డి
**డా॥ హెచ్. శిరీష,** హెచ్.ఎమ్. భట్టుగూడ, నల్గొండ
**జి. నరేష్,** హెచ్.ఎమ్. యానంపల్లి, నిజామాబాద్
**పి. మురళీకృష్ణ,** హెచ్.ఎమ్. పాతమోల్గుర, మహబూబ్‌నగర్
**జి. మల్లికార్జున శర్మ,** హెచ్.ఎమ్. పాండురంగాపురం ఖమ్మం
**జి. పద్మ,** హెచ్.ఎమ్. కొత్తపేట, నల్గొండ
**బి.వి. రామ రెడ్డి,** హెచ్.ఎమ్. బికనూర్, నిజామాబాద్
**బి. జయరాజ్,** ఎస్.ఎ. భువనగిరి, నల్గొండ

## సంపాదక బృందం

**టి.వి. శ్రీనివాసులు,** ప్రధానోపాధ్యాయులు,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జొన్నగిరి, కర్నూలు

**డా. హెచ్ II శిరీష,** ప్రధానోపాధ్యాయులు
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, భట్టుగూడ, నల్లగొండ

**డా॥ ఎస్. తిరుమల చైతన్య,** లెక్చరర్,
జిల్లా విద్యా శిక్షణ సంస్థ, శ్రీకాకుళం

## సలహాదారులు

**డా॥ జి. నరసింహారెడ్డి,** లెక్చరర్
ఎస్.సి.ఇ.ఆర్.టి., ఆంధ్రప్రదేశ్

**కె. కృష్ణ మోహన్ రావు,** ప్రొఫెసర్
ఎస్.సి,ఇ.ఆర్.టి. తెలంగాణ

**డా॥ ఎన్. మైథిలి,** నేషనల్ కో-ఆర్డినేటర్
నేషనల్ యూనివర్శిటి ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ మరియు అడ్మినిస్ట్రేషన్

## ప్రధాన సలహాదారులు

**శ్రీమతి ఎమ్.ఎస్.ఎస్. లక్ష్మీవాట్స్**
**సంచాలకులు**
రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ, ఆంధ్రప్రదేశ్

**శ్రీ ఎస్. జగన్నాదరెడ్డి**
**సంచాలకులు**
రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ, తెలంగాణ



## పాఠశాల రూపాంతరం: మార్గదర్శక స్ఫూర్తి

పాఠశాల నాయకత్వ జాతీయ కేంద్రము (NCSL) పాఠశాలల రూపాంతరం కోసం నిబద్ధతతో పనిచేస్తోంది. ఇది పాఠశాలల నడిపే విధానంలోనూ, నేతృత్వం నెరిపే పద్ధతిలోనూ నెను మార్పులకు ఊతమిస్తోంది. పాఠశాల స్థాయిలో సమూల మార్పుకూ, సమగ్రాభివృద్ధికి శ్రీకారం చుట్టడానికి మరియు కొనసాగించడానికి పాఠశాల నాయకులను ఇది ప్రధాన స్థాయిలో ఉంచుతుంది. పాఠశాల నిర్వహణలో సంప్రదాయక పద్ధతులు ఇకపై ఏమాత్రము పనికి రావన్న సత్యం ఇప్పుడిప్పుడే గుర్తించబడుోంది. పాఠశాలల్లో మార్పు నత్తనడకన సాగుతుండడం, అలాగే పలు పాఠశాలల్లో అత్యల్ప అభ్యసనా స్థాయిల్ని మనం దశాబ్దాలుగా చూస్తూ వస్తున్నాం. ప్రధానోపాధ్యాయులు పిల్లల అభ్యసనంలో లోతుగా నిమగ్నమై, పాఠశాలల్ని కొత్త పుంతలు తొక్కించవలసిన తరుణం ఆసన్నమైంది.

ఈ సవాలును స్వీకరించాలంటే యాజమాన్యాల సమర్థతకు పాఠశాల నాయకుల్లో సామర్థ్య నిర్మాణం పెరగడం ముఖ్యం. అయితే  ప్రధానోపాధ్యాయులు పాఠశాల అభివృద్ధికి నడుం బిగించుంటే, సత్ఫలితాల ను పునర్చలనం చేయకుంటే ఇది సాధ్యం కాదు. ఇప్పుడునన స్వల్పకాల శిక్షణా కార్యక్రమాల ప్రయోజనం పరిమితం. నేర్చుకున్న విషయాల్ని వినియోగించే విధానాన్ని అవగతం చేసుకోవడం పరిమితమే. వీటికి పాఠశాలకు సంబంధించిన వాస్తవ సవాళ్ళను అంతగా సంబంధం ఉండటం లేదు.

ఈ లోపాల్ని అధిగమించడానికి పాఠశాల నాయకత్వ జాతీయ కేంద్రం ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు నాయకత్వ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇవి నాయకత్వ సామర్థ్యాల్ని మెరుగుపర్చడంలో కీలక భూమిక పోషిస్తాయి.

## పాఠశాల నాయకత్వ అభివృద్ధి యొక్క ప్రత్యేకత ఏమిటి?

పాఠశాల నాయకత్వ జాతీయ కేంద్రము (NCSL) నిర్వహించే పాఠశాల నాయకత్వ అభివృద్ధి కార్యక్రమం (SLDP) సంప్రదాయక శిక్షణా పద్ధతుల కంటే భిన్నమైనది. పాఠశాల ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్ళను ధీటుగా బదులివ్వగల సామర్థ్య నిర్మాణాన్ని ఇది అందిస్తుంది.

**పాఠశాల నాయకత్వ అభివృద్ధి కార్యక్రమం:**

1. దీర్ఘకాల నిరంతర కార్యక్రమాల ద్వారా పాఠశాలల్ని రూపాంతరం చెందించడం ప్రారంభిస్తుంది. ఎప్పుడో ఒకసారి జరిగే కార్యక్రమాల వల్లో, స్వల్పకాలిక శిక్షణవల్లో ఇది సాధ్యం కాదు. SLDP లో విశేషం ఏమిటంటే దీనిలో క్షేత్ర స్థాయిలో అనుసరణ చర్యలు చేపట్టడానికి అవకాశం ఉంది.
2. నాయకత్వ సామర్థ్యాన్ని పెంపొందిస్తుంది. నూతన జ్ఞానాన్ని అందిస్తుంది. నైపుణ్యాల్నీ, దృక్పథాల్నీ బలోపేతం చేస్తుంది. సిబ్బందికి ప్రేరణనిస్తుంది. నేర్చుకునే వాతావరణం కల్పిస్తుంది. పాఠశాలల రూపాంతరానికి కొత్త నైపుణ్యాల్య ద్వారా మార్గనిర్దేశనం చేస్తుంది.
3. ప్రస్తుత పాఠశాల వ్యవస్థను, నాయకత్వ విధానాలను పురోగమన దిశలో రూపాంతరం చెందడానికి తోడ్పడే శక్తినందిస్తుంది.

పాఠశాలలో మౌలిక మార్పులు తేవడానికి పాఠశాల నాయవత్వ అభివృద్ధి కార్యక్రమం సమస్యా పరిష్కార పద్ధతి, వినిమయాధారిత పద్ధతల చుట్టూ తిరుగుతుంది. ఈ పద్ధతులు సంప్రదాయక శిక్షణ అనుసరించే విధానాలకు విభిన్నమైనవి.

**పాఠశాల నాయకత్వ అభివృద్ధి అనేది ఒక నిర్మాణాత్మక కార్యక్రమము**

◆

పాఠశాల రూపాంతరానికి జ్ఞాన నిర్మాణం, వైఖరుల్లో మార్పులు, నైపుణ్యాల వినియోగం అవసరం.

◆


లక్ష్యాలను గుర్తించడం, ఆటంకాల్ని తొలగించడం, అవకాశాల్ని సృష్టించడం, ప్రణాళికలను రూపకల్పన చేయడం, అమలులో పెట్టడం.

◆

మార్పుకీ, పాఠశాలకీ, ప్రజలకీ నేతృత్వం వహించడం

◆

అనుసరణ సహకారం (follow-up-support) శిక్షణ, మార్గదర్శకత్వం అందించడం.





## నాయకత్వ అభివృద్ధి కార్యక్రమంలో జాతీయ పాఠశాల నాయకత్వ కేంద్రం అనుసరిస్తున్న విధానమేది?

పాఠశాల నాయకత్వ అభివృద్ధి కార్యక్రమం పాఠశాల రూపాంతరానకి అవసరమయ్యే సమగ్రమైన, సరళమైన పద్ధతిలో ఉంటుంది. పాఠశాలలోని ప్రతి విద్యార్ధి నేర్చుకోవాలి. ప్రతీ పాఠశాల మెరుగవ్వాలి అనే ఉద్దేశ్యంతో ..... ముందుకు సాగుతోంది. మార్పుకూ, అభివృద్ధికీ పాఠశాలనే ప్రమాణం (యూనిట్) గా తీసుకొని రూపాంతర కార్యక్రమానికంతటికీ విద్యార్థినే కేంద్ర బిందువుగా .... చూస్తుంది.

ఈ భావనతో పాఠశాల నాయకత్వ అభివృద్ధి పలు రకాలుగా విలక్షణమైనది.

- ప్రభుత్వ మరియు ఎయిడెడ్ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, మాధ్యమికోన్నత పాఠశాలల ప్రస్తుత మరియు నూతన ప్రధానోపాధ్యాయులకు సామర్ధ్య నిర్మాణం చేస్తుంది.
- ప్రభుత్వ పరిధిలోని పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, శిక్షణా సంస్థలు, విద్యా కళాశాలలు, స్వచ్ఛంద సంస్థలు మరియు పాఠశాల నాయకత్వ సంబంధమున్న అన్ని సంస్థలతో పరస్పర ప్రతిస్పందనలకు అవకాశమిస్తుంది.
- అందుబాటులో ఉన్న సమాచారం, పాత్రాభినయం, ఉత్తేజం కలిగించే లిఖిత సామగ్రి, కంప్యూటర్, అంతర్జాలం(ఇంటర్నెట్), దృశ్య శ్రవణ సాధనాలు, పత్రాలు వంటి వాటికి అవకాశమిస్తూ అనుభవాలు మరియు వృత్తిపరమైన సైద్ధాంతిక మరియు ప్రయోగపూర్వక అంశాల కలయికతో రూపుదిద్దుకున్నదే పాఠశాల నాయకత్వ ప్రణాళిక చట్రం.
- గత అనుభావాలను పంచుకోవడం, ప్రత్యామ్నాయ మార్గాలను, అభివృద్ధి దారులను గుర్తించడానికి అవకాశమివ్వడం, ఆయా పరిస్థితుల్లో ఏది బాగా పనిచేస్తుందో అర్ధం చేసుకోగల సామర్థ్యాన్ని వృద్ధి చెందించడం, పాఠశాల ఆధారిత దార్శనికతను పాఠశాల వాస్తవిక ఆచరణ దిశగా మరల్చడం వంటి వాటి ద్వారా పాఠశాల వ్యవస్థ రూపాంతరీకరణ కోసం పునాదులు వేస్తుంది.
- స్థిరత్వాన్ని ధృవీకరిస్తుంది. రాష్ట్రాలకు, జిల్లాలకు రిసోర్సు పర్సన్లను, నిష్ణాతులను, ప్రత్యేక సౌకర్యకర్తల ను నియమించి, తద్వారా కార్యక్రమాలు తెలియజేయడం, సమాచారం అందజేయడం, విడుదల చేయడం, పాఠ్యక్రమాల చేరవేతలో రాష్ట్రాలను నిమగ్నం చేస్తుంది.
- పాఠ్య ప్రణాళికా చట్రాన్ని రాష్ట్రాలకు తగునట్లు సందర్భీకరించడం, సరళీకృత విధానాల ద్వారా రాష్ట్రావసరాలకు సరితూగగల పాఠశాల నాయకత్వాన్ని అందిస్తుంది.

- ఈ కార్యక్రమం వల్ల సౌకర్యకర్త నేతృత్వం వహించే ముఖాముఖి సెషన్లకు, ప్రతిస్పందనాత్మక చర్చలకు అవకాశం కలుగుతుంది. వేర్వేరు పద్ధతుల్లో తయారైన భిన్న అభ్యసన సామగ్రితో స్వయంనిర్దేశిత (self direct study) అధ్యయనానికి అవకాశముంటుంది.
- ఈ కార్యక్రమం వినియోగాధారిత, నైపుణ్యాధారిత మరియు అవసరాధారిత కార్యక్రమంగా రూపచిత్రణ (డిజైన్) చేయబడింది. అభివృద్ధి, పరిపుష్టిల సహకారంతో కూడిన అభ్యసన కృత్యాల సాయంతో క్షేత్ర స్థాయి సలహాలకు అవకాశమిస్తుంది.

## పాఠశాల నాయకత్వ అభివృది - NCSL దృక్పథం

- రాష్ట్రాల వాస్తవ పరిస్థితులే పునాదులుగా గల జాతీయ భావాలు.
- పాఠశాల నాయకత్వ అభివృద్ధి ద్వారా పాఠశాల రూపాంతరం కోసం నాయకత్వ సామర్థ్య నిర్మాణం పొందిన నాయకుల్ని తయారు చేస్తుంది.
- పాఠశాల భిన్నత్వం, వ్యాప్తి, నేపథ్యాలను స్పృశిస్తుంది.
- పాఠశాల నాయకుల విభిన్న నాయకత్వ అవసరాలను తీరుస్తుంది.
- రాష్ట్రాలలో పాఠశాల నాయకత్వ అభివృద్ధిలోని సంస్థాగత, మానవ సామర్థ్యాల నిర్మాణంలో స్థిరత్వం సాధిస్తుంది.
- అనుభవం కలవారికి అవకాశం కల్పించడం, వృత్తిపరమైన ప్రతిస్పందనలను (Reflections) పరిగణనలోనికి తీసుకుంటుంది.
- సౌకర్యకర్త నేతృత్వంలో జరిగే ముఖాముఖి చర్చలు, స్పందనాత్మక చర్చలు, స్వయం నిర్దేశిత అధ్యయనాలను ప్రోత్సహిస్తుంది.





## కరదీపిక పరిధి

రాష్ట్రంలోని చిన్న పాఠశాలల నుండి పెద్ద పాఠశాలలు, గిరిజన పాఠశాలలు, సమస్యాత్మక ప్రాంతాల్లోని పాఠశాలలు, అల్పసంఖ్యాక వర్గాల పాఠశాలలు, గ్రామీణ/పట్టణ ప్రాంతాల సరిహద్దుల్లో ఉండి అక్కడ ఉత్పన్నమయ్యే సమస్యల్ని సమర్థవంతంగా ఎదుర్కొనే పాఠశాలలు., ఇలా పలు రకాల, ప్రాంతాల, స్థాయిల నేపథ్యాల పాఠశాల నాయకుల విభిన్నమైన నాయకత్వ అవసరాల్ని తీర్చడానికి రిసోర్సుపర్సన్స్‌కి మద్దతుగా ఉండే ఉద్దేశ్యంతో ఈ కరదీపిక రూపొందించబడినది.

## ఈ కరదీపిక ఎవరి కోసం?


దేశంలోని ప్రతి రాష్ట్రానికి చెందిన అనుభవజ్ఞులైన వృత్తి నిపుణుల అనుసంధానంతో పాఠశాల నాయకత్వ అభివృద్ధి కార్యక్రమం అందించబడాలన్నది NCSL స్వప్నం. పాఠశాల నాయకత్వ అభివృద్ధి కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్ళ గల సమర్థులు, నిపుణులు, అనుభవజ్ఞులు, సౌకర్యకర్తలు అన్ని రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల నుండి ప్రాతినిధ్యం వహిస్తారు. 'సౌకర్యకర్త' అనే పదం పాఠశాల రూపాంతరం కోసం సాగించే పయనంలో పాఠశాల నాయకులకు మద్దతుగా ఉంటూ వారిలో సామర్థ్య నిర్మాణానికి తోడ్పడే 'రిసోర్స్ పర్సన్' అనే పదానికి సమానార్థకంగా వాడబడింది.

ప్రాథమికంగా ఈ కరదీపిక జిల్లా, రాష్ట్ర స్థాయిలో కార్యక్రమాన్ని నడిపే సౌకర్యకర్తల కోసం ఉద్దేశించబడింది. ప్రధానోపాధ్యాయులను నాయకులుగా మలచడమే వారి పాత్ర. దీనర్థం కేవలం జ్ఞానాన్ని అందించడం కాదు, ప్రతిస్పందనల్ని వృద్ధి చేయడం, సంక్లిష్ట పరిస్థితుల్లో పరిష్కారం కొరకు చొరవ చూపడం, కృత్యాలకు రూపచిత్రణ చేయడమన్నమాట. ఈ ప్రధానోపాధ్యాయుల సమూహాల్లో పరస్పర చర్చలకు, ఒకరి అభి ప్రాయాలను మరొకరు గౌరవించడానికి సౌకర్యకర్త ప్రోత్సహిస్తారు. నాయకత్వానికి సంబంధించిన అన్ని అంశాలతో కూడిన వాతావరణం ఏర్పరుస్తారు.

పాఠశాలల రూపాంతర చక్రం అంతర్గతంగా వైఖరుల్లో, ఆలోచనా ధోరుణుల్లో మార్పులు తేవడానికి కనీసం మూడు నుండి ఐదేళ్ళు పట్టవచ్చు. పాఠశాల నాయకులను కనీసం ఒక సం॥పాటు ఈ కార్యక్రమంలో నిమగ్నం చేస్తేనే అర్థవంతంగా ఉంటుంది. ఆ తరువాత మార్పులు ఆశించవచ్చు. సామర్థ్యం నిర్మాణ కార్యక్రమానంతరం జిల్లా స్థాయిల్లో సమీక్ష, పరిపుష్టి నిర్వహించడానికి కూడా ఈ కరదీపిక మార్గదర్శకంగా ఉంటుంది.

## కార్యక్రమ అమలు

- పాఠశాల ప్రధానోపాధ్యాయులను నాయకులుగా అభివృద్ధి చెందించడానికి వివిధ కాల వ్యవధులు గల కార్యక్రమాలకు ప్రణాళికలు రచించి, ఆచరించడం – సమీక్ష పరిపుష్టి వలయాలను (cycles) నిర్వహించడం.
- పాఠశాల ప్రధానోపాధ్యాయుల నాయకత్వ అభివృద్ధికి తోడ్పడడం.
- అన్ని స్థాయిల్లో నాయకత్వాన్ని నిర్మించడం.
- ప్రతి మండలంలోనూ, జిల్లాల్లోనూ వృత్తిపరమైన అభ్యసన సమాజాలు (Professional Learning Community-PLC) ఏర్పరచడం.
- సంయుక్త భాగస్వామ్య మార్పు ప్రక్రియలకు నాయకత్వం వహించడానికి ఒక సమిష్టి దృక్పథం నిర్మించడం.
- బృందాల ఏర్పాటులో సంయుక్త భాగస్వామ్య బృంద పద్ధతిని అనుసరించడం. భాగస్వాముల విశ్వాసం చూరగొనడానికి బృందంలో భాగస్వామిగా పనిచేయడానికి సంసిద్ధులు చూపడం.
- సెషనలలో ముఖాముఖి చర్చలు, స్పందనాత్మక చర్చలు ఉండేలా చూడడం.
- నాయకత్వ అభివృద్ధి పై పరిపుష్టిని అందించడం, తీసుకోవడం.
- పురోగతి విధానం ద్వారా ప్రధానోపాధ్యాయులకు మార్గదర్శనం చేయడం.
- పాఠ్యక్రమాన్ని సరళమైన బోధనా పద్ధతుల ద్వారా అందించడం, ప్రతి ప్రధానోపాధ్యాయుడి అవసరాలకు అనుగుణంగా ఉండడం, అభ్యసన సామగ్రిలోని కఠినమైన అంశాలను అవగాహన చేసుకోవడంలో తోడ్పడడం, కొనసాగింపు కార్యక్రమాలైన ప్రయోగాల నిర్వహణ వంటి వాటిలో సహాయమందించడం, సమూహాలకు గురువులా వ్యవహరించడం.
- సమూహాన్ని ఉత్తేజపర్చడం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వ్యక్తిగతంగా, వృత్తిపరంగా ఎదగడానికి దోహదం చేసేలా సానుకూలతతోనూ ఉత్సాహంతోనూ చేయూతనందించడం.
- మానసిక వైఖరిలోనూ పనిపట్ల దృక్పథంలోనూ మార్పుతేవడం.






## ఈ కరదీపిక ఎలా కూర్చబడినది?

పాఠశాల నాయకత్వ అభివృద్ధి కార్యక్రమం చేపట్టే వ్యక్తులకూ, సంస్థలకూ ఈ కరదీపిక సౌకర్యకర్తగానూ, సానబెట్టేది గానూ, దిశానిర్దేశనం చేసేది గానూ ఉంటుంది. ఇక్కడ వ్యక్తులంటే సౌకర్యకర్తలు కావచ్చు, రిసోర్సు పర్సన్స్ కావచ్చు. 10 రోజుల శిక్షణా కార్యక్రమంలో ఈ కరదీపిక ఆలోచనలకు ప్రయోగాత్మక మూలంగా ఉంటుంది. పాఠశాలల్ని సమర్థవంతంగా రూపాంతరం చేయడంలోను, అభివృద్ధిపర్చడంలోను పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సహాయపడడానికి ఉద్దేశించబడింది ఈ కరదీపిక.

పాఠశాల నాయకత్వ అభివృద్ధి కేంద్రం (NCSL) వారు రూపొందించిన పాఠశాల నాయకత్వ అభివృద్ధి పాఠ్యక్రమ చట్రంలోని ఏడు ప్రధాన క్షేత్రాల గురించి ఈ కరదీపిక విస్తృత సమాచారం అందిస్తుంది.

| ప్రధాన క్షేత్రం | అంశం |
|---|---|
| **ప్రధాన క్షేత్రం – 1** | **పాఠశాల నాయకత్వం – దృక్పథం** |
| **ప్రధాన క్షేత్రం – 2** | **స్వీయ అభివృద్ధి** |
| **ప్రధాన క్షేత్రం – 3** | **బోధనాభ్యాసన ప్రక్రియలో అభిలషణీయ మార్పు** |
| **ప్రధాన క్షేత్రం – 4** | **బృందాల నిర్మాణం మరియు నాయకత్వం** |
| **ప్రధాన క్షేత్రం – 5** | **నవకల్పనలకు నేతృత్వం** |
| **ప్రధాన క్షేత్రం – 6** | **భాగస్వామ్యాలకు నేతృత్వం** |
| **ప్రధాన క్షేత్రం – 7** | **పాఠశాల నిర్వహణకు నేతృత్వం** |

ప్రతి ప్రధాన క్షేత్రాన్ని ఒక ప్యాకేజిగా చూపవచ్చు. రాష్ట్రాలు తమ అవసరాలకు తగ్గట్టు ఈ ప్యాకేజీల్ని మలచుకోవచ్చు. ప్రతి ప్యాకేజిలోనూ క్రింది విషయాలుంటాయి.

- ప్రతి రోజూ ప్రణాళిక రూపొందించుకొని నిర్వహించే సెషన్లు
- ఆయా సెషన్లలో నిర్వహించబోయే కృత్యాలు
- ప్రతీ సెషన్‌లోనూ పాఠశాలల కేస్ స్టడీస్, వీడియోక్లిప్పింగ్‌లు, ఫిల్ములు, పవర్‌పాయింట్ ప్రజంటేషన్లు వినియోగించుకునే సౌలభ్యం.

ఈ కార్యక్రమంలో గుర్తించిన ప్రతి ప్రధానక్షేత్రం ఓ చిన్న బృందానికి క్రియాశీల సామూహిక అభ్యసనా సెషన్లతో అనుసంధానమై ఉంటుంది. ఈ ప్రధాన క్షేత్రాలను నిర్వహించే సౌకర్యకర్తలకు ఈ కరదీపిక ఎన్నో సదుపాయాల్ని సమకూరుస్తుంది. వీటిలో కొన్ని కేస్ స్టడీస్, వ్యాసాలు , ప్రయోగపూర్వక అభ్యసనా

పద్ధతులు, ప్రకల్పనా కృత్యాలు, దృశ్య శ్రవణ క్లిప్పింగులు, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్లు, సౌకర్యకర్తలు బోధనాభ్యసన కార్యక్రమంలో పాఠశాల నాయకులు చురుకుగా పాల్గొనేటట్లు ఆసక్తిదాయకుల్ని చేయడానికి ఆయా వనరుల్ని సందర్భోచితంగా వాడుకోవచ్చు.

అయితే ఇక్కడ గుర్తుంచుకోవాల్సిందేమిటంటే, ఒక ఉద్దీపనకు అందరూ ఒకేటా ప్రతిస్పందించరు. ఒకరి కి బాగా ఉపయోగపడే పద్ధతి ఇంకొకరికి నచ్చకపోవచ్చు, నప్పకపోవచ్చు. కాబట్టి సౌకర్యకర్త వేర్వేరు పద్ధతుల్ని ఉపయోగించవలసి ఉంటుంది.


ఈ కరదీపిక మూడు భాగాలుగా విభజింపబడినది.

1. సంసిద్ధతా కార్యక్రమం: తన పాఠశాల ప్రస్తుత వాస్తవ స్థితిని ప్రధానోపాధ్యాయులు అర్థం చేసుకోవడం.
2. దిక్సూచి - NCSL రూపొందించిన SLDP ప్రణాళికాచట్రంలోని ఏడు ప్రధాన క్షేత్రాలలోని కృత్యాలను సెషన్ల వారీగా, రోజుల వారీగా చేపట్టడం.
3. ఇది ఒక సంవత్సర కాలం సాగే నిరంతర ప్రక్రియ. సామర్థ్య నిర్మాణ కార్యక్రమం పూర్తయిన తర్వాత ఈ నిబంధనల్ని ఎంత వరకు అమలుపరుస్తున్నారో చూపడం.

## పాఠశాల నాయకత్వ అభివృద్ధి - సంసిద్ధతా కృత్యం

పాఠశాల నాయత్వాన్ని ప్రతిబింబించే ఒక స్పందనాత్మక కృత్యంతో ఇది ప్రారంభమవుతుంది. ఈ కృత్యం పాఠశాల నాయకులను కార్యక్రమంలో భాగస్వాములయ్యేలా సంసిద్ధుల్ని చేస్తుంది. ప్రతి పాఠశాల నాయకులకు తన పాఠశాల గురించి, తన గురించి అంతర్‌దృష్టిని కలిగించడానికి విద్యార్థుల మరియు సమాజం గురించి వాస్తవి దృక్పధాన్ని సూచించే ఒక ప్రొఫార్మా (format) ఇవ్వబడుతుంది. ఈ కరదీపికలోని సంసిద్ధతా అభ్యాసాలు, తమ తమ పాఠశాలల ప్రత్యేకతల్నీ, రోజూ ఎదుర్కొనే సవాళ్ళనూ, భవిష్యత్తులో తాము ఆశించే మార్పులను గురించి ఆలోచన రేకెత్తిస్తాయి. ఈ ఆలోచనలవల్ల చర్చా కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, గరిష్ఠ ప్రయోజనం పొందుతారు.






## పాఠశాల నాయకులకు 10 రోజుల సామర్థ్య నిర్మాణ కార్యక్రమం:

పాఠశాల నాయకత్వ అభివృద్ధి కార్యక్రమం ప్రాథమింగా 10రోజులు ముఖాముఖిగా నిర్వహించబడే సామర్థ్య నిర్మాణ కార్యక్రమంగా భావించబడుతుంది. 8 రోజుల పాటు ప్రధాన క్షేత్రాలపైన సెషన్లు ఉంటాయి. చివరి 2 రోజుల్లో పున:సమీక్ష, ప్రతిస్పందనలు తెలుసుకోవడం ఉంటుంది. చివర్లో ప్రతి ఒక్కరూ తమ తమ పాఠశాలలకు గాను అభివృద్ధి ప్రణాళికను తయారు చేసుకోవలసి ఉంటుంది. ఈ ప్రణాళిక వారు తిరిగి తమ పాఠశాలకు వెళ్ళినపుడు పాఠశాల రూపాంతరీకరణ కార్యక్రమం అమలుపర్చడంలో తోడ్పడుతుంది.

### 10 రోజుల కార్యక్రమం క్రిందివిధంగా ఉంటుంది.

| అంశాలు | కాలవ్యవధి |
|---|---|
| **మొదటి రోజు: ప్రధానక్షేత్రం 1 పాఠశాల నాయకత్వం దృక్పథం** | |
| పరిచయం మరియు కార్యక్రమం గురించి వివరణ | 90 ని. |
| పాఠశాల నాయకత్వ భావన పై అవగాహన | 75 ని. |
| పాఠశాల నాయకత్వ భావన అవగాహన : పలురకాల పాత్రలు మరియు బాధ్యతల నిర్వహణ/ పిల్లలకు తొలి ప్రాధాన్యతనీయడం | 75 ని. |
| పాఠశాల నాయకత్వ భావన పై అవగాహన : రకరకాల సందర్భాలు మరియు అభ్యాసాలు | 120 ని. |
| **రెండవ రోజు : ప్రధానక్షేత్రం 1 : పాఠశాల నాయకత్వ దృక్పథం** | |
| అభ్యసన సంస్థగా పాఠశాల | 120 ని. |
| పాఠశాలను ఒక అభ్యసన సంస్థగా అవగాహన చేసుకొనుట | 120 ని. |
| ధార్మికతను అభివృద్ధి చేయడం | 120 ని. |
| **మూడవరోజు : ప్రధానక్షేత్రం 2 : స్వీయ అభివృద్ధి** | |
| నా యొక్క నాయకత్వ శైలి అవగాహన | 120 ని. |
| పాఠశాల నాయకులుగా పని ప్రాధాన్యతీకరణ | 150 ని. |
| నిరంతర వృత్తి అభివృద్ధి | 90 ని. |
| **నాల్గవరోజు : ప్రధానక్షేత్రం 3 : భోధనాభ్యసన ప్రక్రియలో అభిలషణీయ మార్పు** | |
| పాఠశాల మరియు విద్య యొక్క అద్దేశ్యము | 90 ని. |
| పిల్లల అభివృద్ధి అవసరాలు అవగాహన | 90 ని. |
| శిశు కేంద్ర బోధనా విధానాలపై అవగాహన | 90 ని. |
| తరగతి గదుల్లో ఉత్సాహపూరిత అభ్యసనాన్ని ఉపయోగించడం | 90 ని. |
| **ఐదవరోజు : ప్రధానక్షేత్రం 3 : భోభనాభ్యసన ప్రక్రియల రూపాంతరం** | |
| పరిశీలన మరియు ఉపాధ్యాయులకు పరిపుష్టి | 90 ని. |
| ఉపాధ్యాయులకు పరిశీలకులుగా, శిక్షకులుగా ఉండడం | 120 ని. |

| | |
|---|---|
| సమ్మిళితంపై అవగాహన | 90 ని. |
| పాఠశాల మరియు తరగతి గదుల్లో సమ్మిళిత సంస్కృతిని ఏర్పాటుచేయడం | 75 ని. |
| నా పాఠశాలలో బోధనాభ్యసన ప్రక్రియను రూపాంతరం చేసే విధానాన్ని ఆరంభించడం | 30 ని. |
| **ఆరవరోజు : ప్రధానక్షేత్రం 4 : బృందాల నిర్మాణం మరియు నాయకత్వం** | |
| బృందాల యొక్క అవగాహన | 60 ని. |
| ఉద్దేశపూర్వక చర్చలకై అవకాశాల సృష్టి : సిబ్బంది సమావేశాలు | 120 ని. |
| సమూహ గతిశీలత మరియు సంఘర్షణలను నివారించడం | 90 ని. |
| ఒక బృంద నాయకుడిగా మరియు బృందాలను నిర్మించడం | 90 ని. |
| **ఏడవ రోజు : ప్రధానక్షేత్రం 5 : నవకల్పనలకు నాయకత్వం** | |
| నవకల్పన – అభ్యసన సంస్థకు కీలకం | 90 ని. |
| పాఠశాలలో నవకల్పనా సంస్కృతిని ఏర్పాటుచేయడం | 90 ని. |
| నవకల్పనల ద్వారా పాఠశాలను పునరూహించుట | 60 ని. |
| అభ్యాస కృత్యం | 120 ని. |
| **ఎనిమిదవ రోజు : ప్రధానక్షేత్రం 6 : భాగస్వామ్యాలకు నేతృత్వం** | |
| భాగస్వామ్య అవగాహన: భాగస్వాములను గుర్తించడం మరియు వారి నిమగ్నత | 75 ని. |
| గృహము – పాఠశాల భాగస్వామ్యం | 90 ని. |
| సమాజంతో పనిచేయడం | 75 ని. |
| వ్యవస్థతో పనిచేయడం మరియు ముగింపు | 120 ని. |
| **తొమ్మిదవ రోజు : ప్రధాన క్షేత్రం 7 : పాఠశాల నిర్వహణకు నేతృత్వం క్రోడీకరించుట మరియు పాఠశాల పరిస్థితులకు అన్వయించడం** | |
| అభ్యసనము యొక్క క్రోడీకరణ | 45 ని. |
| ఏదైనా ఒక పాఠశాల యొక్క స్వభావం ఆధారంగా పాఠశాల అభివృద్ధి ప్రణాళికను సృష్టించుట | 150 ని. |
| ప్రదర్శన మరియు భాగస్వాముల ద్వారా సమీక్ష | 120 ని. |
| మంచి పాఠశాల అభివృద్ధి ప్రణాళికకై అభిలక్షణాలను రూపొందించుట | 75 ని. |
| **పదవ రోజు : పాఠశాల అభివృద్ధి ప్రణాళిక నిర్మాణ మరియు పురోగమన దిశ** | |
| నా పాఠశాల కొరకు పాఠశాల అభివృద్ధి ప్రణాళిక | 120 ని. |
| పురోగామి పథం పై చర్చ | 120 ని. |
| కార్యశాల యొక్క పరిపుష్టి మరియు పరిపుష్టి | 90 ని. |
| ముగింపు | 20 ని. |





10 రోజుల సామర్థ్య నిర్మాణ కార్యక్రమం నమూనా పాఠ్యప్రణాళికా చట్రం యొక్క ప్రధాన క్షేత్రముల విస్తృత పరిధిని చూపుతుంది. అయినప్పటికి రాష్ట్రాలు ఈ ప్రణాళికను 10 రోజుల నుండి 6 రోజులు కుదిస్తే ఈ ప్రణాళికను 6 రోజులు సామర్థ్య నిర్మాణ నమూనాగా మార్చుకొనవచ్చును.

6 రోజుల కార్యక్రమాన్ని తయారు చేయునప్పుడు పాఠశాల నాయకులకు అవసరమైన వాటిని (ఈ 10 రోజుల కార్యక్రమ నమూనా నుండి) తీసుకొనవచ్చును. (పాఠశాల నాయకులు కొరకు ఆరు రోజుల కార్యక్రమ పథకం ఒక ఉదాహణగా అనుబంధము-1 జతపరచడమైనది)

పాఠశాల నాయకులు సామర్థ్య నిర్మాణ కార్యక్రమం ఈ 10 రోజులతో ముగియదు. ఇది నిరంతర ప్రక్రియ. పాఠశాల నాయకత్వ సామర్థ్య నిర్మాణం పొందుటకు నిరంతరం ఒక సంవత్సర కాలం పాటు అనేక సహాయక కృత్యములు, వనరులను ఉపయోగించవలెను. కనుక ఇది ఒక కొనసాగింపు ప్రక్రియ. తదనంతరం సమీక్షలు మరియు పరిపుష్టత కొరకు కార్యశాల (వర్క్షాప్) ఏర్పాటు చేయాలి. రూపాంతర కార్యక్రమంలో పాల్గొనుటకు పాఠశాల నాయకులు వారు పనిచేయు స్థలాలకు వెళ్ళినపుడు వారు తోట పాఠశాలల నాయకుల సహకారం తీసుకోవలసి ఉంటుంది.


## సంవత్సర కాల వినియోగముపై ఒక అవగాహన

| నెలలు | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| కార్యక్రమము | సామర్థ్య నిర్మాణ కార్యశాల | క్షేత్రస్థాయిలో పాఠశాల నాయకులకు సహకారం | | సమీక్ష మరియు పరిపుష్టి కార్యశాల #1 | క్షేత్రస్థాయి సహకారం | | | సమీక్ష మరియు పరిపుష్టి కార్యశాల #2 | తోటి పాఠశాల సందర్శన | | | రిట్రీట్ |
| సమయం | 10 రోజులు | కనీసం 2 మాసముల కొకసారి | | 2 రోజులు | 3 నెలలో 2 సార్లు | | | 2 రోజులు | ప్రతి పాఠశాల నాయకుడు తోటి పాఠశాలను 2 సారు సందర్శన | | | 2 రోజులు |

## కరదీపికను ఏవిధంగా ఉపయోగించాలి?

ఈ కరదీపిక పాఠశాల ప్రధానోపాధ్యాయులకు నాయకత్వ అభివృద్ధి కొరకు మార్గదర్శనం చేసే ప్రక్రియాధారిత అనుసరణీయ వనరు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభివృద్ధి ప్రక్రియలను ప్రారంభించుటకు అవసరమైన ముఖ్యపనులలో కొన్నింటిని ఈ క్రింద సూచించబడినవి అవి :

1. పాఠశాల పిల్లలు, సమాజము, ప్రధానోపాధ్యాయులు మొదలైనవాటికి సంబంధించిన ప్రాథమిక సమాచారాన్ని సేకరించుటకు ఒక ఫార్మాట్ ద్వారా చేసి అందించాలి.
2. ఈ కార్యక్రమంలో భాగస్వామిగా చేరే ప్రతి పాఠశాల నాయకుల నాయకత్వ అవసరాలు తీర్చడానికి పాఠశాలను గూర్చి ప్రధానోపాధ్యాయుడ్ని గూర్చి అవగాహన కల్పించే పై ప్రాథమిక సమాచారాన్ని పరిశీలించాలి.
3. పాఠశాల నాయకులను తీసుకు వెళ్ళవలసినదిగా ప్రతి ప్రధాన క్షేత్రానికి జాగ్రత్తగా ప్రణాళికా రచన చేసి సెషన్లు నిర్వహించాలి.
4. ప్రతి ప్రధానక్షేత్రంలో సెషన్ కోసం గుర్తించబడిన లక్ష్యాలను అధ్యయనం చేయాలి.
5. ముందుగా ప్రణాళిక వేసుకొని ప్రతి సెషన్ ఎలా నిర్వహించవలెనో సన్నద్ధులు కావలెను. ప్రతి కృత్యానికి అవసరమైన కాలవ్యవధి ఎంపిక చేసుకొని ఈ కృత్యాల నిర్వహణకు అవసరమయ్యే వస్తు వనరులు (కేస్ స్టడీలు, వీడియో లఘుచిత్రాలు ప్రేరణాత్మక గీతాలు, సినిమాలు మొదలైనవి) ఎంచుకొని తదనుగుణంగా సహాయకారి వస్తువులను సేకరించాలి.
6. ఎన్నుకొన్న బోధనను శిక్షణను విరివిగా వాడండి. ఆశించిన ఫలితం సాధించుట కొరకై శిక్షణ ఇవ్వండి
7. ముఖాముఖి చర్చాగోష్ఠి కార్యక్రమం అనంతరం (6 లేదా 10 రోజుల కార్యక్రమం) కార్యక్రమంలో పాల్గొన్న భాగస్వామ్యులు కనీసం ఒక సంవత్సరం పాటు శిక్షకులు మరియు నిర్వాహకులతో పరస్పరం సహకారం అందించుకోవడానికి వీలుగా భౌగోళికంగా అందుబాటులో ఉండేవిధంగా వారిని సంసిద్ధుల్ని చేయాలి.
8. పాఠశాలల రూపాంతరం కార్యక్రమ పురోగతిని, దిశను మదింపు చేయడానికి వీలుగా క్రమం తప్పకుండా (సంవత్సరానికి కనీసం 2 సార్లు) సమీక్ష, పరిపుష్ఠి నిర్వహించే కార్యశాలలను ఏర్పాటు చేయాలి.






# పాఠశాల ప్రధానోపాధ్యాయుల సామర్థ్య నిర్మాణ కార్యక్రమానికి సంసిద్ధత

**ప్రియమైన సౌకర్యకర్త,**

సామర్థ్య నిర్మాణ కార్యక్రమ తయారీలో భాగంగా పాఠశాల నాయకులను తమ పాఠశాల గూర్చి కొన్ని అంశాల పై ఏవిధంగా ఆలోచిస్తారు. ఏవిధంగా స్పందిస్తారు అన్న అంశం పై శిక్షణ ఇవ్వాల్సిన అవసరముంది. తద్వారా వారు రాబోయే నాయకత్వ అభివృద్ధి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటారు. కొన్ని సంసిద్ధతా అభ్యాసాలను రూపకల్పన చేయడం జరిగింది. వీటి ద్వారా వారు తమ స్వంత పాఠశాలల గురించి, తమ పాత్ర గురించి, తమ భావాలను వెల్లడిస్తారు.

- ఇవి 15 రోజులకు ముందు పాఠశాలలకు పంపబడతాయి. వారు ఈ ప్రొఫైల్‌ను పూరించి కార్యక్రమమునకు తీసుకొని రావలసి ఉంటుంది. అక్కడ ఇచ్చిన ఖాళీలలో స్థలం సరిపోకపోతే అదనపు పత్రాలపై రాసి తీసుకెళ్ళాలి.
- ఇది ఒక ప్రతిచర్యాత్మక అభ్యాసం. ఇది పాఠశాల ప్రధానోపాధ్యాయుల వద్దనే ఉ ఉంటుంది. అసైన్‌మెంట్ సాధనాలుగా దీనిని వాడరాదు.
- మీరు ఈ 10 రోజుల కార్యక్రమంలోని చాలా కృత్యాలకు ఈ సాధనాల ద్వారా వచ్చిన సామచారాన్ని ఉపయోగించవచ్చు.

సామర్థ్య నిర్మాణ కార్యక్రమంలో భాగస్వామ్యులకు మాట్లాడడానికి తగినంత అవకాశం, సమయం కల్పించడం చాలా ముఖ్యం. దృశ్య శ్రవణ పరికరాలు, కృత్యాలు ఇతర సాధనాలు ఉన్నప్పటికీ అవి కేవలం వారిని పాఠశాల వాస్తవ పరిస్థితులకు అనుసంధానం చేసేలా మాత్రమే తోడ్పడతాయి.

కరదీపికలో ఉపయోగించిన కృత్యాలు, కేస్ స్టడీలు, వీడియోలు, పద్యాలు, సూక్తులు, చిత్రాలు వీటన్నింటినీ ఉదాహరణలుగా మాత్రమే తీసుకోవాలి. మీరు సందర్భాన్ని బట్టి వాఇని మార్చవచ్చు.

పద్యగేయాలు, పఠన పత్రికలు మరియు సంగ్రహణ ప్రతులను (excerpts) క్రింది సందర్భంలో ఉపయోగించబడును.

ఎ) చదువుకోవడానికి (సమయం కుదిరితే చర్చ)

బి) పద్యాలు, వ్యాసాల్లోని సందేశాలను, పోలిన సందేశాలు స్థానిక భాషలో ఉంటే, వాటి స్థానంలో వాడే కృత్యంగా.

సి) అదే సందేశం గల ఒక పద్యం, గేయం లేక కథను స్థానిక భాషలో రాయగలిగే సృజనాత్మక అభ్యాసంగా

ఈ కరదీపికను ఒక మార్గ నిర్దేశన పత్రంగా, నాందిగా పాఠశాల నాయకత్వ అభివృద్ధిని సౌకర్యవంతం చేసేందుకు మొదట అడుగుగా మాత్రమే భావించాలి. సందర్భోచిత సామగ్రిని కరదీపికలను ప్రాంతీయ

భాషలలో తయారు చేసుకోవడానికి మేము రాష్ట్ర ప్రభుత్వాలకు సహకరిస్తాము.

ఈ కరదీపికలో వాడిన 'సౌకర్యకర్త' అనే పదానికి 'రిసోర్సు పర్సన్' లేక 'పాఠశాల నాయకత్వ సామర్థ్య నిర్మాణ కార్యక్రమానికి తోడ్పడే వ్యక్తి' అని అర్థం చేసుకోవాలి.

## పాఠశాల పెద్దలకు సంసిద్ధతా అభ్యాసాలు


### పాఠశాల నాయకత్వ అభివృద్ధి కార్యక్రమమునకు స్వాగతం

పాఠశాల నాయకత్వ అభివృద్ధి కార్యక్రమానికి స్వాగతం.

పాఠశాల నాయకత్వ అభివృద్ధి మీద నిర్మాణ సామర్థ్య కార్యక్రమాలకు వెళ్ళే ముందు మీరు మీ పాఠశాల దైనందిన కార్యక్రమాలు, వాటిలో మీ పాత్ర గురించి తెలపడానికి మాకు కొంత సమయం కేటాయించండి. కొన్ని సులభమైన ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి. ఇది మీరు మరియు మీ పాఠశాల గురించి మేము తెల ుసుకొనుటకు ఒక అద్భుతమైన మార్గం.

ఈ సాధనం మీ పాఠశాల గురించి పరిమాణాత్మక సమాచారాన్ని, మీ వ్యక్తిగత, వృత్తిపరమైన వివరాల్ని, పాఠశాల యొక్క విలక్షణతపై మీ గుణాత్మ ప్రతిస్పందనని, మీరు ఎదుర్కొంటున్న సవాళ్ళను, పాఠశాల నాయకునిగా మీ ఆశయాల్ని గురించి తెలుసుకుంటుంది. మీ ప్రతిస్పందనలు సామర్థ్యం నిర్మాణ కార్యక్రమంలో మీరు మీ సహచరులతో జరిపే చర్చలకు ఎంతగానో తోడ్పడతాయనే విషయం మీరు గమనిస్తారు. మీరిచ్చే పరిమాణాత్మక సమాచారం మీ పాఠశాలలోని ప్రత్యేక సవాళ్ళను అంటే ఉపాధ్యాయుల కొరత, బాలికల నమోదు స్వల్పంగా ఉండడం వంటి వాటిని గురించి మాకు అవగాహన కల్పిస్తుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన ఇతర సహచరులు కూడా మీలాంటి సమస్యల్నే ఎదుర్కొంటున్నట్లయితే, మనమంతా కలిసి చర్చించుకొని కొన్ని సమస్యల్ని పరిష్కరించుకునే మార్గాలను అన్వేషించుకొందాం.





**నా పాఠశాల గురించి:**

| | |
|---|---|
| పాఠశాల పేరు | |
| పాఠశాల చిరునామా | |
| స్థలము/గ్రామీణ/పట్టణ | |
| పాఠశాల కేటగిరి:– ప్రాథమిక/ప్రాథమికోన్నత ప్రాథమిక, ఉన్నత పాఠశాల/మరేదైనా | |
| మొత్తం రెగ్యులర్ ఉపాధ్యాయుల సంఖ్య | |
| మొత్తం ఉపాధ్యాయుల సంఖ్య | |
| మొత్తం పాఠశాలలో చేరిన విద్యార్థుల సంఖ్య | |
| మొత్తం పాఠశాలలో చేరిన బాలికల సంఖ్య | |
| మొత్తం పాఠశాలలో చేరిన బాలుర సంఖ్య | |
| పాఠశాలలో ఉన్న మొత్తం తరగతి గదులు | |

**నా గురించి:**

| | |
|---|---|
| పాఠశాల నాయకుని పేరు | |
| ప్రస్తుత పాఠశాలలో పాఠశాల నాయకునిగా ఎంతకాలం నుండి పని చేస్తున్నారు. | |
| హోదా/ఇన్–చార్జి | |
| వయస్సు | |
| లింగం | |
| విద్యార్హతలు | |
| పాఠశాల ఉపాధ్యాయునిగా ఎన్ని సంవత్సరాల అనుభవము | |
| వృత్తిపరముగా సాధించిన విజయాలు ఏవైనా ఉన్నవా? | |
| మొబైల్ నెం. | |
| ఈమెయిల్ | |

## నా పాఠశాల మరియు నా పాత్ర పై అభిప్రాయాలు


1 ప్రతి ఒక్కరితో మీ పాఠశాల గురించి పంచుకోదగిన ప్రత్యేక విషయాలు ఏమిటి?

2 పాఠశాల నాయకునిగా మీరు ఎదుర్కొంటున్న సవాళ్ళు ఏవైనా మూడింటిని వివరించండి?

3 మీరు మీ పాఠశాలలో ఏ రకమైన మార్పులు కోరుకుంటున్నారు? (మీ ఉపాధ్యాయులతో కలిసి మీరు చర్చించవచ్చును)


4 పాఠశాల సేవలు అందించే సమాజము మరియు పిల్లల ప్రొఫైల్‌ను సంక్షిప్తంగా వివరించండి.

5 ఒక పాఠశాల నాయకునిగా రోజును గడిపే విధానము వర్ణించండి.



## ప్రధాన క్షేత్రం-1

# పాఠశాల నాయకత్వం - దృక్పథము




**1&2వ రోజు**

## మొదటి మరియు రెండవ రోజు కార్యక్రమానికై సౌకర్యకర్తలకు చెక్‌లిస్ట్

### ప్రధానక్షేత్రం – 1 : పాఠశాల నాయకత్వం – దృక్పథం

### మొదటి రోజు

**క్రింది వనరులను సమకూర్చుకున్నారా?**

1. 'నాయకత్వ విషయాలను నాయకులవలె చేయడం." (D1 - S2 - 3.2) ☐
2. కేస్ స్టడీలను గూర్చి అచ్చుప్రతులు ☐

**క్రింది వనరులను సరిచూసుకోండి.**

1. చార్టులు ☐
2. స్కెచ్‌పెన్నులు ☐
3. తెల్లకాగితాలు ☐
4. కంప్యూటర్/ల్యాప్‌టాప్ ☐
5. ప్రొజెక్టర్ ☐
6. పవర్ పాయింట్ అచ్చుప్రతులు ☐
7. నాణ్యతగల ఆడియో స్పీకర్లు ☐

### రెండవ రోజు

**ఈరోజు కోసం క్రిందివనరులను సమకూర్చుకున్నారా?**

1. "అభ్యసన కేంద్రంగా పాఠశాల" పై పవర్‌పాయింట్ ప్రదర్శన (D2 - S1 - 1.1a) ☐
2. పీటర్ సంగే రాసిన "అభ్యసన కేంధ్రంగా పాఠశాల" నుండి ముఖ్యాంశాల ప్రతి (D2 - S1-1.1b) ☐

**క్రింది వనరులను సరిచూసుకోండి.**

1. చార్టులు ☐
2. స్కెచ్‌పెన్నులు ☐
3. తెల్లకాగితాలు ☐
4. కంప్యూటర్/ల్యాప్‌టాప్ ☐
5. ప్రొజెక్టర్ ☐
6. పవర్‌పాయింట్ అచ్చుప్రతులు ☐
7. నాణ్యతగల ఆడియోస్పీకర్లు ☐



**పరిచయం.....**

'పాఠశాల నాయకత్వ దృక్పథమనే' ఈ ప్రధాన క్షేత్రం, నాయకత్వంలోని పలు అంశాలను స్పృశిస్తూ, పాఠశాల నాయకత్వాన్ని అర్థం చేసుకోవడం, పాఠశాల రూపురేఖలను మార్చడం, నాయకత్వ ప్రభావాన్ని పెంపొందించడమనే లక్ష్యాలతో రూపొందించబడింది. ఈ క్షేత్రం పాఠశాల అనేది విద్యార్థి పెరుగుదల, వికాసాలను పెంపొందిస్తూ నిరంతర ప్రయత్నాలు, ప్రయోగాలు, మార్పులకు నెలవైన ప్రదేశంగా వెరసి పాఠశాల అనేది అందరికోసం వెలసిన ఒక అభ్యసన, వేదిక అనే భావనను కల్గిస్తుంది. ఇది పాఠశాల నాయకత్వ పాత్ర, అభివృద్ధి అజెండాలను సహితం చర్చిస్తుంది. ఈ క్షేత్రం విద్యార్థికిగల కేంద్రస్థానాన్ని నొక్కిచెపుతూనే, సమ్మిళిత మరియు పురోగమన స్వభావంగల మార్పుల కోసం దార్శనికతను రూపుదిద్దటంపై దృష్టిని కేంద్రీకరిస్తుంది. ఈ ప్రధానక్షేత్రం పాఠశాల నాయకత్వ అభివృద్ధి యొక్క పూర్తి దృశ్యాన్ని క్షణమాత్రంగా ఆవిష్కరిస్తూ, సభ్యులను సమిష్టి దార్శనికత, బృందపనితనంతో ప్రతి విద్యార్థి యొక్క సమగ్ర సంపూర్ణ అభివృద్ధి కోసం ముందుకు నడిపించే ప్రయత్నం చేస్తుంది.

# 1వ రోజు

**మొదటి రోజు – సమగ్రవీక్షణ**

| మొదటి రోజు | | |
|---|---|---|
| సెషన్ | విషయం | సమయం (నిమిషాల్లో) |
| 1 | పరిచయము మరియు కార్యక్రమ వివరాలు | 90 |
| 2 | పాఠశాల నాయకత్వభావన – అవగాహన | 75 |
| 3 | పాఠశాల నాయకత్వం – అవగాహన బహుపాత్రలు మరియు బాధ్యతల నిర్వహణ – పిల్లలకు తొలిప్రాధాన్యతనీయటం | 75 |
| 4 | పాఠశాల నాయకత్వం అవగాహన – బహుళ సందర్భాలు మరియు బహుళ ఆచరణలు | 120 |

## సెషన్ 1 : పరిచయం మరియు కార్యక్రమ వీక్షణ

| సెషన్ 1 | 10.00 గంటల నుండి 11.30 వరకు | |
|---|---|---|
| కృత్యాలు | కాలం (ని.లలో) | ఆశించిన ఫలితం |
| పరిచయకృత్యం 'నన్ను తెలుసుకోండి' | 50 | సభ్యులందరి పరిచయం |
| ఆశించే ఫలితాలను నిర్దేశించుట 10 రోజుల ఎజెండా గూర్చి చర్చ | 40 | కార్యశాల నుండి సభ్యులు – ఏం ఆశిస్తున్నారు, కార్యక్రమం మరియు కార్యక్రమ విధానంపై అవగాహన, కార్యశాల జరుగుతున్నపుడు, కార్యశాల అనంతరం సభ్యుల నుండి సౌకర్యకర్తలు ఆశించే విషయాలు |

## కృత్యం 1.1 : పరిచయ కృత్యం : నన్ను తెలుసుకోండి


### కృత్యాన్ని ఎలా నిర్వహించాలి?

**పద్ధతి :** పెద్ద సమూహ చర్చ

### అనుసరణీయ సోపానాలు

- కార్యక్రమానికి హాజరైన సభ్యులను వారిపేర్లను ముందు ఒక విశేషణాన్ని జతపరచడం ద్వారా పరిచయం చేసుకోవలసినదిగా చెప్పాలి.
- ఉదాహరణ: అల్లరిఅనిత, సిన్సియర్ శారద
- సౌకర్యకర్త సభ్యులను పైవిధంగా పరిచయం చేసుకొమ్మని చెబుతూ, ఆ విశేషణగుణాన్ని ఎంచుకోవటంలోని ప్రాముఖ్యతను చెప్పమనాలి.
- సౌకర్యకర్తలు సభ్యులందరికీ చిన్న కాగితపు బ్యాడ్జీలుయిచ్చి వారిపేర్లు వాటిపై రాసుకుని భుజందగ్గర అతికించమనాలి.

1వ రోజు



### సౌకర్యకర్తలకు సూచనలు

- ఇది ఒక పరిచయ కృత్యం. ఈ కృత్యం సభ్యులు వారివారి స్వీయగుర్తింపులను, వారు నమ్మే విషయాలను, ఇతరులతో పంచుకోవటానికి సహాయ పడుతుంది. వారి స్వీయగుర్తింపులను బ్యాడ్జీలుగా ధరించడం వల్ల ఒకరిని ఒకరు గుర్తించడానికి సహాయ పడుతుంది.
- సౌకర్యకర్తలు కూడా తమను తాము పరిచయం చేసుకొని, విశేషణంతో కూడిన వారిపేరుతో భుజంపై బ్యాడ్జీని ధరించాలి.



## కృత్యం 1.2 : ఆశించే ఫలితాల నిర్దేశం - అజెండాను పంచుకోవడం

### కృత్యాన్ని ఎలా నిర్వహించాలి?

**పద్ధతి:** పరిమిత మరియు విస్తృత సమూహచర్చ

### అనుసరణీయ సోపానాలు:

- సౌకర్యకర్త సభ్యులచే 8-10 మందితో కూడిన చిన్నచిన్న సమూహాలను ఏర్పాటు చేయించి వారికి చార్టులు, స్కెచ్ పెన్నులు యివ్వాలి.
- చిన్నసమూహాలలోని సభ్యులు ఈకార్యశాలనుండి వారు ఆశించే ఫలితాలు వారు ఈ కార్యశాలనుండి ఏంనేర్చుకొని వెళ్ళాలనుకుంటున్నారో 5నిమిషాల పాటు చర్చించుకుంటారు.
- ప్రతి చిన్న సమూహం, వారు ఆశించే ఫలితాలను పెద్ద సమూహంతో పంచుకుంటారు.
- సభ్యులు, సౌకర్యకర్తలతో కలసి, కార్యక్రమ సమయంలో పాటించవలసిన ప్రాథమిక నియమాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా, ఒకరి నుండి మరొకరు ఆశించే ప్రవర్తనను నిర్దేశించుకుంటారు.
- సౌకర్యకర్త కార్యక్రమ ఎజెండాను, తెలిపి దానిని కొనసాగించే విధంగా సభ్యుల నిమగ్నత,ను ఆశిస్తూ ఆకాంక్షలను పంచుకుంటారు..

### సౌకర్యకర్తలకు సూచనలు

- ఈకృత్యం సభ్యులను కార్యసన్నద్ధులను చేయడంకోసం ఉద్దేశింపబడింది కాబట్టి, వారు కార్యక్రమాన్ని అర్థం చేసుకోటానికి వీలుగా వీలైనంత ఎక్కువగా చర్చించుకునే అవకాశం యివ్వాలి.
- సభ్యులు, కార్యశాలలో వారు పంచుకున్న విషయాలన్నీ ఈ కార్యశాల ద్వారా పరిష్కరించ బడకపోవచ్చు. కానీ వారందరూ ఈ కార్యశాల యొక్క ప్రాధాన్యతను అర్థం చేసుకోవడమన్నది మాత్రం చాలా అవసరం.

### కీలక సందేశాలు

- ఇది నాయకత్వ అభివృద్ధి కార్యక్రమం కాబట్టి, మీగూర్చి, మీ పరిసరాల గూర్చి ఎంత నైపుణ్యంతో ప్రతిస్పందిస్తే అంత విలువైన అభివృద్ధి జరుగుతుంది.
- మన పాఠశాలలో ఎదుర్కొనే సమస్యలకు ఖచ్చితమైన, తయారుగావున్న పరిష్కారాలు వుండవు. రాబోయే రోజుల్లో మనందరం కలసి, ఈ సమస్యలను తీర్చగల పరిష్కారాలను అన్వేషిద్దాం. కానీ పరిష్కారాలను మీ పాఠశాలలో ప్రయత్నించి చూడవలసింది మాత్రం మీరే.

## సెషన్ 2 : పాఠశాల నాయకత్వ భావన – అవగాహన

| సెషన్ 2 | 11.45 గంటల నుండి 13.00 వరకు | |
|---|---|---|
| కృత్యాలు | కాలం (ని.లలో) | ఆశించిన ఫలితం |
| పాఠశాల నాయకత్వం – భావన – కళాకృత్య | 30 | పాఠశాల మరియు పాఠశాల నాయకుడు పోషించగల పాత్రల నేపథ్యంలో నాయకత్వ భావనను అర్థచేసుకోవటాన్ని, వేగవంతం చేయటం, ఉత్తేజపరచడం. |
| పాఠశాల నాయకులు ఎలా తయారౌతారు? | 45 | |

## కృత్యం 2.1 : పాఠశాల నాయకత్వ భావన – అవగాహన : కళాకృత్యము

### కృత్యాన్ని ఎలా నిర్వహించాలి?

**పద్ధతి:** వ్యక్తిగత అభ్యాసం


### అనుసరణీయ సోపానాలు

- సభ్యులకు తెల్లకాగితం, కొన్ని రంగు పెన్సిళ్ళు, స్కెచ్‌పెన్నులు ఇవ్వాలి.
- 'నాయకత్వమనే' ఆలోచన రాగానే వారి మనసులో మొదటిగా మెదిలే చిత్రం గూర్చి ఆలోచించమనాలి.
- ప్రతి భాగస్వామి, వారి దృష్టిలో నాయకత్వం అంటే ఏమిటో ఒక చిత్రంగా గీయాలి.
- ఇప్పుడు వారు గీసిన చిత్రంగూర్చి, పాఠశాలలో వారి పాత్రగూర్చి ఆలోచించాలి.
- మీ ఆలోచనలకు, చిత్రానికి పోలికలు వున్నాయా లేక తేడాలు వున్నాయా? పాఠశాల నాయకత్వాన్ని ప్రతిబింబించే వేరొక చిత్రాన్ని గీయాలనుకుంటున్నారా?
- ప్రతి భాగస్వామి తనదృష్టిలో నాయకత్వాన్ని చిత్రరూపంలోగానీ, పదాలు, భావరూపంలోగానీ వ్యక్తీకరించాలి.

**1వ రోజు**

### సౌకర్యకర్తలకు సూచనలు

- సభ్యులు వారికి సౌకర్యవంతమైన విధానంలో మాటలు లేక చిత్రాలద్వారా వారి భావప్రకటన చేసేందుకు తగిన స్వేచ్ఛనివ్వాలి. ఇది చిత్రకళకు సంబంధించిన అభ్యాసంకాదని, కాబట్టి చిత్రకళలో నైపుణ్యం అవసరంలేదని తెలియజేస్తూ, వారి ఆలోచన ముఖ్యం కాబట్టి దానిని సరళమైన చిత్రం/అభిప్రాయం రూపంలో వ్యక్తీకరించేటట్లు చూడాలి.
- సభ్యులు ఆలోచించటానికి, భావవ్యక్తీకరకణకు తగుసమయం ఇవ్వాలి.
- సభ్యులతో పాటు సౌకర్యకర్తకూడా కృత్యాలలో పాల్గొనటం మంచిది.





## కృత్యం 2.2 : పాఠశాల నాయకులు ఎలా తయారౌతారు?

### కృత్యాన్ని ఎలా నిర్వహించాలి?

**పద్ధతి:** పెద్ద సమూహంలో మేధోమధనం చర్చ

### అనుసరణీయ సోపానాలు

- సౌకర్యకర్త సభ్యులను వారి ఆలోచనను, చిత్రాన్ని మిగిలిన సహచరులతో పంచుకోవటానికి గాను ఆహ్వానిస్తారు
- సభ్యులు వారి అభిప్రాయాలను మాటలు/చిత్రాల రూపంలో పంచుకుంటున్నప్పుడు, సౌకర్యకర్త వారి అభిప్రాయాలను నల్లబల్లపై నమోదుచేస్తారు.
- క్రమంగా 50 శాతం మంది సభ్యులు నాయకత్వంపై వారి అభిప్రాయాలను పంచుకునే సమయానికి నల్లబల్లపై నాయకత్వంపై, నాయకత్వ లక్షణాలపై పెద్దజాబితా తయారౌతుంది. ఇవియేకాక యింకనూ ఏవైనా లక్షణాలు వున్నాయా? అని సౌకర్యకర్త ప్రశ్నిస్తారు.
- ఇప్పుడు సౌకర్యకర్త ప్రతి ఒక్క నాయకత్వ లక్షణాన్ని, పాఠశాల నాయకత్వానికి ఆ లక్షణం ఎంతవరకు ఉపయుక్తమో చర్చిస్తారు.
- ఉదాహరణకు :- మంచి వక్త అయి వుండటం ఒక రాజకీయ నాయకుడికి ఉపయుక్తమైన లక్షణం, మరి ఆ లక్షణం పాఠశాల నాయకులకు కూడా ఉపయుక్తమేనా?
- సమూహం యొక్క అంగీకారంతో, పాఠశాల నాయకులకు ఉపయుక్తంకాని లక్షణాలను సౌకర్యకర్త జాబితానుండి తొలగిస్తారు.

### స్పందనాత్మక ప్రశ్నలు

- ఈ లక్షణము పాఠశాల నాయకులకు అవసరమా?
- పాఠశాల నాయకులుగా మీరందరూ ఉపయోగించే ముఖ్యమైన లక్షణం ఏమైనా వుందా?

### సౌకర్యకర్తకు సూచనలు

- ఈ కృత్యానికి ఖచ్చితమైన సమాధానాలంటూ ఏమీవుండవు. బృందసభ్యులు పాఠశాల నాయకత్వంగూరి ్చ ఆలోచించటం, అన్వయించుకోవడం మొదలుపెడతారు.
- ఈకృత్యం సౌకర్యకర్తకి కార్యశాలలోని రాబోవు రోజులలో ఏలక్షణం మీద దృష్టిపెట్టాలి అనే అవలోకనాన్ని యిస్తుంది.
- ఉదాహరణ:- ఆదర్శ అనుకరణ చేయడం. చొరవ తీసుకోవడం, బోధనాభ్యాసన నాణ్యతపై దృష్టిని కేంద్రీకరించడం.
- నాయకత్వలక్షణాల తుదిజాబితాను చార్టుపై స్పష్టంగా రాసి తరువాత దినాల శిక్షణ కోసం శిక్షణగదిలో ప్రదర్శించాలి.

### కీలక సందేశాలు:

- నాయకత్వం అంటే ప్రారంభ స్ఫూర్తినివ్వటం, చొరవచూపటం, బృందనాయకులుగా వుండటం, సహకరించటం, క్రొత్త అవకాశాలు కల్పించటం, సామర్ధ్యాలను నిర్మించడం, క్రొత్త విషయాలను నేర్చుకోగల విశాల ధృక్పదం కల్గివుండటం.

- శి నాయకత్వం గూర్చి మనం సమిష్టిగా పెంపొందించుకున్న ఈ అవగాహనను కార్యశాలలో ప్రతిరోజు పునరావలోకనం చేసుకోవాలి. ఎందుకంటే కార్యశాలలో రాబోయే రోజులలో చర్చించబోయే ఆలోచనలు, కొన్ని మనం రూపొందించుకున్న నాయకత్వ నిర్వచనంతో ఏకీభవించేలా, కొన్ని వ్యతిరేకంగా కూడా వుండవచ్చు. అందుకే ఈ కార్యశాలలో చర్చింపబడు అంశాల నాణ్యతను అంచనా వేయడం ముఖ్యం.
- నాయకత్వం గూర్చి సమిష్టిగా పెంపొందించుకున్న ఈ నిర్వచనాన్ని కూడా కార్యశాల ముగిసేలోపుగా మరలా సమిష్టి నిర్ణయంతో మార్చేఅవకాశం వుంది. అందుకే ఈ నిర్వచనాన్ని మన సమూహానికి 'కార్యరూప నిర్వచనం' (working definition) గా చెప్పవచ్చు.

**సెషన్ 3 : పాఠశాల నాయకత్వభావనపై అవగాహన : బహుళపాత్రలు-బాధ్యతలు, పిల్లలకు తొలిప్రాధాన్యత నీయటం.**

| సెషన్ 3 | 14.00 గంటల నుండి 15.15 వరకు | |
|---|---|---|
| కృత్యాలు | కాలం (ని.లలో) | ఆశించిన ఫలితం |
| పాఠశాల నాయకులు: బహుళ పాత్రలు, బాధ్యతల చిత్రీకరణ | 40 | పిల్లలు మరింత చక్కగా నేర్చు కుంటున్నారని నిర్ధారించుకోవడం పాఠశాల నాయకుని ప్రాథమిక విధిగా అవగాహన చేసుకోవడం మరియు అతని బహుముఖ పాత్రలనుకూడా ఈ ప్రాథమిక విధిని దృష్టిలో వుంచుకుని చూడటం |
| కృత్యము :- 'నాయకత్వ విషయాలను నాయకులవలె చేయడం' అనే పవర్ పాయింట్ ప్రదర్శన. | 35 | |

**1వ రోజు**


## కృత్యం 3.1 : పాఠశాల నాయకులు: బహుళపాత్రలు-బాధ్యతలను చిత్రీకరించటం


### కృత్యం ఎలా నిర్వహించాలి?

**పద్ధతి :** ప్లీనరీలో చర్చ

### అనుసరణీయ సోపానాలు:

- సౌకర్యకర్త సభ్యులను వారివారి పాఠశాలల సందర్భంలో నాయకత్వంగూర్చి, వారు పోషించే బహుళ పాత్రలగూర్చి, వారు అనుసరించే పద్ధతులగూర్చి ప్రతిస్పందించమని కోరుతారు.(ముందటి సెషన్‌లో రూపొందించిన జాబితాలోని నాయకత్వ లక్షణాలను పరిగణలోనికి తీసుకుంటూ)
- సభ్యులు వారి బహుళ పాత్రల గూర్చి స్పందించే క్రమంలో కొన్ని విభాగాలు ఉద్భవిస్తాయి. ఈవిభాగాలను దిగువచూపిన చిత్రరూపంలో ప్రదర్శించవచ్చు.
- అన్ని పాత్రలను చిత్రంలో చూపిన తరువాత సభ్యులను యింకా ఏమైనా పాత్ర మిగిలిపోయిందేమో సరిచూడమనాలి.





- చొరవచూపేవారు, బృందనాయకులు వంటి ఇతర పాత్రలు కూడా వుండవచ్చు.
- సభ్యులు ఒక్కొక్క పాత్రపై ప్రస్తుతం ఎంత సమయం కేటాయిస్తున్నారో ప్రశ్నించాలి.
- ఒక్కొక్క పాత్రపై వెచ్చించిన సమయం యొక్క ప్రభావం విద్యార్థి అభ్యసనంపై ఎలావుందో ప్రతిస్పందనలు కోరాలి.
- నాయకత్వపాత్ర ఇతర పాత్రల నుండి ఎలా విభిన్నమైందో చర్చించాలి.

**1వ రోజు**

**పాఠశాల నాయకులు- బహుళ పాత్రలు బాధ్యతలు**

**వనరుల కేటాయింపుదారు (Resource Allocator)**
నిధుల పంపిణీ, నిధుల సమీకరణ

**బృందాలను, నవకల్పనలు నిరి ్మంచడం**
సామర్థ్య ఆధారితపని పంపిణీ, సృజనాత్మకతకి అవకాశం కల్పించటం, మార్పుని ఆహ్వానించటం, చేయూతనివ్వటం

**పరిపాలకుడు (Administrator)**
పాఠశాలలను సక్రమంగా నిర్వహించడం, సరియైన రికార్డులను నిర్వహించడం, సరిచూడటం.

**పర్యవేక్షకుడు**
తరగతిగది పరిశీలన, పాఠశాల వెలుపలి, లోపలి పర్యవేక్షణ

**వ్యాప్తికర్త (disseminator)**
పాఠశాల సంబంధిత సమాచారాన్ని సీనియర్లకు, సహఉద్యోగులకు, ఇతర భాగస్వామ్యులను చేరవేయడం.

**ఉపాధ్యాయుడు**
తరగతిగది, బోధన అభ్యసన

**పాఠశాల/ సమాజ అభివృద్ధి అధికారి**
వ్యవస్థాగత అధికారులతో, భాగస్వామ్యులతో సమన్వయం.

### ఆలోచనాత్మక ప్రశ్నలు:

- మీ రోజులో చాలాభాగం ఎలాగడుపుతారు? నాయకత్వం వహిస్తూనా, పరిపాలన చేస్తూనా, సమన్వయం చేస్తూనా, లేక ఇంకేవిధంగానా?
- పోషించబడే బహుళ పాత్రలలో విద్యార్థుల అభ్యసనంపై అత్యంత ప్రభావం చూపే పాత్రఏది?
- వివిధ పాత్రలను పోషించడానికి సరియైన సమయం కేటాయింపు చేసుకోవడం ద్వారా పాఠశాలలో యింకా సమర్థవంతమైన నాయకత్వం వహించగలమనుకుంటున్నారా?
- మిమ్మల్ని మీరు మెరుగు పరచుకోవడానికి ఒక చిన్న పని చేయండి. ఒకరోజులో మీరు నిర్వర్తించే పాత్రన్నింటిని రాసి, వాటికి 1 నుండి 5 వరకు స్కోరులు యివ్వండి. 'చాలా నైపుణ్యంగల వాటికి 5 పాయింట్లు, అస్సలు నైపుణ్యం లేనటువంటి వాటికి 1 పాయింటు యిచ్చుకోండి. దీనివలన మీరు మెరుగవ్వాల్సిన అంశాలు తెలుసుకోగలరు.
- మీ బహుపాత్రల నాయకత్వాన్ని అభివృద్ధి పంచుటలో ఒక పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా మీరు ఏం చేయాలనుకుంటున్నారు?

### సౌకర్యకర్తకు సూచనలు:

- సభ్యులు వారి బహుళ పాత్రలను, బాధ్యతలను పంచుకుంటున్నప్పుడు సౌకర్యకర్త అనుగుణమైన చిత్రాన్ని నల్లబల్లపై గీయాలి.
- వివిధ పాత్రలను పోషించడానికి అవసరమైన నైపుణ్యాల సముదాయాన్ని గూర్చి చర్చించండి.
- ఒక పాఠశాల నాయకుడికి ప్రతిపాత్రా ఎంత ముఖ్యమో చర్చించండి.
- ఇతర పాత్రలతో పోల్చినపుడు నాయకత్వపాత్ర పాఠశాల మెరుగుదలకు ఎలా దోహదపడుతుందో ప్రముఖంగా తెలపండి.


**1వ రోజు**

### కీలక సందేశాలు:

- ఒక పాఠశాల నాయకుడు/నాయకురాలి పాత్ర కేవలం నిర్వహణ, పరిపాలనలకే పరిమితంకాదని, బోధనాభ్యసన ప్రక్రియలలో నిమగ్నత, సిబ్బందికి నాయకత్వం వహించడం, తల్లిదండ్రులకు, సమాజానికి, ప్రభుత్వాధికారులకు నాయకత్వం వహించడమనీ, ఇంకనూ ముఖ్యంగా తమకుతాము నాయకత్వం వహించడమనీ అర్థంచేసుకోవాలి.
- ఈ 8 రోజుల ప్రయాణంలో పాఠశాల నాయకత్వ అభివృద్ధి కార్యక్రమం (SLDP) పాఠశాల నాయకుల ను వివిధ పాత్రలద్వారా మరియు ఆయా పాత్రలను సమర్థవంతంగా నిర్వహించడానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలు, వైఖరులను యివ్వడం ద్వారా ముందుకు తీసుకు వెళ్తుంది.

### అదనపు అధ్యయన విషయాలు

- పది మేనేజ్‌మెంట్ పాత్రలగూర్చి మింట్జ్‌బెర్గ్ గారి పుస్తకం 'Mintzberg on Managemnet: inside our strange world of organisations' ను ప్రతి పాఠశాల నాయకుడు చదవవల సియున్నది. *(AD1 - S3 - Day 1 - Session 3 - Activity 3.1 - Ten Management Roles)*





## కృత్యం 3.2: నాయకత్వ విషయాలను నాయకులవలె చెయ్యడం.

### కృత్యాన్ని ఎలా నిర్వహించాలి?

**పద్ధతి :** విస్తృత సమూహ కృత్యం

### అనుసరణీయ సోపానాలు

- సౌకర్యకర్త వనరులలో సూచించబడిన పవర్‌పాయింట్ ప్రదర్శన, పరస్పర చర్చ ద్వారా సభ్యులను వివిధ ప్రశ్నలకు, భావనలకు సన్నిహితులను చేస్తారు.

### ఆలోచనాత్మక ప్రశ్నలు

- పాఠశాల నాయకుల మొత్తం ధ్యేయాల్లో ప్రధానమైనదిగా మీరు దేనిని చెపుతారు?
- విజయవంతమైన పాఠశాల నాయకులు ఇతరులకు భిన్నంగా ఏంచేస్తూవుండొచ్చు?
- పాఠశాల నాయకులుగా మీరు మీ పాఠశాలకు, మీ సిబ్బందికి, మీ విద్యార్థులకు ఏం అందించాలను కుంటున్నారు?

1వ
రోజు

### సౌకర్యకర్తకు సూచనలు

- "నాయకుల వంటి విషయాలని నాయకులవలె చేయడం" పవర్‌పాయింట్ ప్రదర్శనను చర్చకోసం ఉపయోగించాలి. *(D1 - S2 - 3.2 Day 1- సెషన్ 3 – కృత్యం 3.2)*
- ఇది పరస్పర చర్చగల పవర్‌పాయింట్ ప్రదర్శన కాబట్టి, సౌకర్యకర్త ప్రతిస్లైడ్ తరువాత కొంచెం సమయం ఆగి, సభ్యులు స్లైడ్లలో లేవనెత్తిన ప్రశ్నలకు ఆలోచించడానికి కొంత సమయం ఇచ్చేలా తయారు చేయబడింది.

**సెషన్ 4 : పాఠశాల నాయకత్వాన్ని అవగాహన చేసుకోవడం – బహుళ సందర్భాలు, ఆచరణలు**

| సెషన్ 4 | 15.30 గంటల నుండి 17.30 వరకు | |
|---|---|---|
| **కృత్యాలు** | **కాలం (ని.లలో)** | **ఆశించిన ఫలితం** |
| కస్ స్టడీ తదనంతరం బృందపని | 120 | నాయకత్వ దృష్టిని నిజమైన కేస్‌స్టడీలతో సమన్వయించి తద్వారా స్వీయ నాయత్వానికి సంబంధించిన అభ్యసనను పొందటాన్ని ఉత్తేజితం చేయటం. |

## కృత్యం 4.1: కేస్‌స్టడీ, బృందపని

### కృత్యం ఎలా నిర్వహించాలి?

**పద్ధతి :** చిన్న సమూహకృత్యము


### అనుసరణీయ సోపానాలు

- వనరుల ఫోల్డర్‌లోని ఐదు కేస్‌స్టడీలను ప్రతి ఒక్కభాగస్వామికి అందించాలి. *(D1 - S4 - 4.2; day 1 - section 4 - Activity 4.1 పాఠశాల నాయకత్వానికి కేస్‌స్టడీస్)*
- సభ్యులందరూ అన్నికేస్‌లను చదవటానికి తగిన సమయం ఇవ్వాలి.
- ఇప్పుడు సభ్యులను 5 బృందాలుగా విభజించి, ఒక్కొక్క బృందాన్ని ఒక్కొక్క కేస్‌స్టడీని అధ్యయనం చేయమని చెప్పాలి. బృంద సభ్యులందరూ వారికి యివ్వబడిన కేస్‌స్టడీని చదివి చివరగా ఇవ్వబడిన ప్రశ్నలను చర్చిస్తారు

**1వ రోజు**

### ఆలోచనాత్మక ప్రశ్నలు

- మీరు మీ పాఠశాలకు ఎలా నాయకత్వం వహిస్తారు?
- మీకు యివ్వబడిన సందర్భంలో మీ పాఠశాలను ఎలానడపాలని కోరుకుంటారు?
- ఈ కేస్‌స్టడీలను అధ్యయనం చేసిన అనుభవంతో పాఠశాల నాయకత్వంపై మీకున్న అవగాహనను పునరాలోచించుకోవాలను కుంటున్నారా?
- అన్ని కేస్‌స్టడీలలో కూడా ఒకే విధంగా వుంటూ మనం నేర్చుకోదగిన అంశంగా అనిపిస్తున్నది ఏది?
- పాఠశాలలో అభిలషణీయమైన మార్పుని తేగలిగిన కేస్‌స్టడీలోని పాఠశాల నాయకుడు/నాయకురాలిలో మీకు నచ్చిన అంశం ఏమిటి?
- పాఠశాలల నాయకులు వారివారి పాఠశాలల సందర్భాలలో అనుసరించిన వైవిధ్యభరితమైన ఆచరణలు ఏవి?





1వ
రోజు

## సౌకర్యకర్తకు సూచనలు

- కొంతమంది నాయకులు, నాయకుల వంటి విషయాలను , నాయకులవలె చేసారని, వారి పాఠశాలల నుండి కేస్‌స్టడీలను తామిప్పుడు చదువబోతున్నామని భాగస్వాములకు 'క్లూ' యివ్వడంద్వారా సౌకర్యకర్తలు ఈ కృత్యాన్ని ముందటి సెషన్‌తో అనుసంధానించాలి.
- అందరు సభ్యులకు అన్ని కేస్‌స్టడీలను యిచ్చి చదివించాలి. ఎందుకంటే, చర్చ జరిగేటప్పుడు వారికి, వారి బృందానికి యివ్వబడిన కేస్‌స్టడీ మాత్రమేకాక యితర బృందాల కేస్‌స్టడీలు కూడా తెలిసివుండాలి.

## కీలక సందేశాలు


- పాఠశాల ఒక సంస్థవంటిది. దీనికి ఒక ప్రదేశం, మానవ మరియు వస్తురూప వనరులు, అంతర్గత ఉపవ్యవస్థలు, పనిచేసేందుకు ఒక ఉద్దేశ్యం కల్గివున్నాయి. అందుకని పాఠశాల నాయకుడు/ నాయకురాలు ఆపాఠశాల యొక్క ముఖ్య కార్య నిర్వహణాధికారి(సి.ఇ.ఓ) లాంటివ్యక్తి.
- శి ఇక్కడి ప్రత్యేక అధ్యయన స్థితులు (కేస్) , సంస్థ అవసరాలకు, సవాళ్ళకు పాఠశాల నాయకత్వం స్పందించటం ద్వారా పాఠశాలను సమర్థవంతంగా, మెరుగ్గా పనిచేయించగలమని నిరూపిస్తాయి.
- శి ఈ ప్రత్యేక అధ్యయన స్థితుల్లో (కేస్) వివిధ సందర్భాలకు, వివిధరకాలైన స్పందనలు కన్పడినా అన్ని పాఠశాలలు వారివారి సవాళ్ళను ఎదుర్కొనటానికి తప్పనిసరిగా ఎంతోకొంత అదనంగానో, విభిన్నంగానో పనిచేసియున్నారు.


## అదనపు అధ్యయనాలు

- పాఠశాల నాయకులందరూ ఈ రోజుతో మొదలుపెట్టి, రోజూకూడా ఆయారోజులు ముగిసే సమయానికి ఈ రోజు ఏం నేర్చుకున్నారు" అనే విషయాన్ని రాయవలసినదిగా భాగస్వాముల ను సౌకర్యకర్తలు కోరతారు. ఇందుకోసమై పాఠశాల నాయకులు డాక్టర్.. రశ్మిదివాన్‌చే రచించబడి వనరుల విభాగంలో అందు బాటులో వున్న ఎడ్యుకేషనల్ లీడర్‌షిప్ – ఎ కాన్సెప్ప్యువల్ ఫ్రేమ్‌వర్క్ అనే పుస్తకాన్ని చదువగలరు *(AD1 - S4 - 4.1a: Day 1 - Session 4 - Activity 4.1 - module on leadership development)*
- పాఠశాల నాయకత్వంపై క్రోడీకరించబడిన అభిప్రాయాలు/ఆలోచనల కోసం పవర్‌పాయింట్ ప్రదర్శన కూడా జతపరచబడింది. *(AD1 - S4 - 4.1b)*

## నోట్సు

1వ
రోజు





2వ
రోజు

## రెండవ రోజు / సమగ్ర వీక్షణ

| రెండవ రోజు | | |
|---|---|---|
| సెషన్ | విషయం | సమయం (నిమిషాలు) |
| 1 | అభ్యసన సంస్థగా పాఠశాల | 120 |
| 2 | పాఠశాలను ఒక అభ్యసన సంస్థగా అవగాహన చేసుకోవడం | 120 |
| 3 | ఒక పాఠశాల దార్శనికతను పెంపొందించడం | 120 |

### సెషన్ 2.1: అభ్యసన సంస్థగా పాఠశాల

| సెషన్ 1 | 10.00 గంటల నుండి 12.00 వరకు | |
|---|---|---|
| కృత్యాలు | కాలం (ని.లలో) | ఆశించిన ఫలితం |
| అభ్యసన సంస్థగా పాఠశాల | 120 | పాఠశాల సమర్థవంతంగా పని చేయడానికై దానియొక్క అవసరాలు సవాళ్ళకు స్పందించడమే నాయకత్వం అని అవగాహన చేసుకుంటారు |

## కృత్యం 1.1 : అభ్యసన సంస్థగా పాఠశాల

### కృత్యాన్ని ఎలా నిర్వహించాలి?

**పద్ధతి :** పరిమిత బృంద అభ్యాసాలు అనంతరం పెద్ద బృంద చర్చలు

### అనుసరణీయ సోపానాలు :

- సౌకర్యకర్త "అభ్యసన సంస్థ" అనే పదబంధాన్ని (Phrase) సభ్యులకు పరిచయం చేస్తారు.
- "అభ్యసనసంస్థ" అనే పవర్‌పాయింట్‌ను సభ్యుల కోసం ప్రదర్శిస్తారు. (D2 - S1 - 1.1a అభ్యసన సంస్థగా పాఠశాల)
- సభ్యులను 8–10 మందిగల పరిమిత సమూహాలలో 10 నిమిషాలపాటు 'అభ్యసన సంస్థ" అనే పదబంధం గురించి వారికి ఏం అర్థమయ్యిందీ చర్చించమనాలి.
- పవర్‌పాయింట్ ప్రదర్శనలో ప్రత్యేకంగా చెప్పబడిన వివిధ ప్రశ్నలను చర్చించుకోడానికి, రాయడానికి సమూహాలకు తెల్లకాగితాలు యివ్వాలి.

- వారు ఒక అభ్యసన సంస్థను దర్శించేటప్పుడు ఏంచూస్తారు, ఏం వింటారు, ఎలా అనుభూతిచెందుతారు?
- వివిధ బృందాల నుండి కొన్ని అభిప్రాయాలను తీసుకుని నల్లబల్లపై వ్రాయాలి.
- ఒక అభ్యసన సంస్థ యొక్క వివిధ అంశాలను గూర్చి చర్చించే పవర్‌పాయింట్‌ను భాగస్వామ్యులకోసం ప్రదర్శించాలి.
- సభ్యులతో నిరంతరం సంభాషిస్తూ 'అభ్యసనసంస్థ' యొక్క వివిధ భావనాత్మక నిర్వచనాలను, వాటిపై వారి అవగాహన గూర్చి చర్చించాలి.
- అభ్యసన సంస్థకు సంబంధించిన 5 ముఖ్య విభాగాలైన (disciplines) వ్యక్తిగత పరిపూర్ణత (personal mastry) మానసిక నమూనాలు (mental models), సమిష్టి దార్శనికత (shared vision) బృందపని – సంస్థలు (Teem work and systems) ల ప్రత్యేకతలను గూర్చి చర్చిస్తూ, వీటి పేర్లు ప్రస్తావించబడక పోయినప్పటికీ యివి సంస్థయొక్క అభ్యసనను ఎలా ప్రభావితం చేసేదీ అవగాహన అయ్యేటట్లు చూడాలి.

## ఆలోచనాత్మక ప్రశ్నలు

- పైన పేర్కొన్న అంశాలలో వేటినైనా మీ పాఠశాలకు అన్వయించగలరా?
- ఈ అభ్యాసం మీ పాఠశాలను ఒక అభ్యసన సంస్థగా రూపుదిద్దుకోవడంలో సహకరిస్తుందని భావిస్తున్నారా?

## సౌకర్యకర్తలకు సూచనలు


- సభ్యులు స్వయంగా చదువుటకు పీటర్‌సెంగ్‌చే రచించబడిన 'అభ్యసించే పాఠశాలలు" అనే ఆంగ్ల పుస్తకంలోని ముఖ్యాంశాల ప్రతులను పంపిణీచేయాలి. *(D2 - S1 - 1.1b) excerpts from school as 'learning organisation')*
- పాఠశాల ఒక అభ్యసన సంస్థ అనే విషయాలపై క్రోడీకరించబడిన సమాచారం గూర్చి నడిపేసెషన్ కోసం పవర్‌పాయింట్ ప్రదర్శన వనరులలో జతచేయబడివున్నది.

2వ రోజు

### కీలక సందేశం

అభ్యసన సంస్థ అనేది అందరి వ్యక్తిగత అభివృద్ధులపై స్థిరమైన దృష్టిని (constant focus) నిలుపుతుంది. ఈ ప్రక్రియలో అందరి ఆలోచనలకు ప్రాధాన్యత లభించటం, దార్శనికతను పంచుకోవటం (shared vision) బృందపనుల (team work) ద్వారా ప్రారంభించటం వుంటాయి. అయితే ఇది వ్యక్తులకోసం లేశమాత్రంగా, వ్యవస్థ కోసమే సంపూర్ణంగా పనిచేస్తుంది.





## సెషన్ 2 : అభ్యసన సంస్థగా పాఠశాలను అవగాహన చేసుకోవడం

| సెషన్ 2 | 10.00 గంటల నుండి 12.00 వరకు | |
|---|---|---|
| కృత్యాలు | కాలం (ని.లలో) | ఆశించిన ఫలితం |
| అభ్యసన సంస్థ మరియు ప్రతిస్పందనలను గూర్చి ఆలోచనలు | 70 | అభ్యసన సంస్థ యొక్క లక్షణాల గూరిృ అవగాహనను పెంపొందించటం మరియు వీటిని పాఠశాల నిజ స్థితులకు అనుసంధానిస్తూ స్పందనలను రాబట్టటం. |
| సమిష్టి ఆచరణలు | 50 | |

2వ రోజు

## కృత్యం 2.1 : అభ్యసన సంస్థపై కీలక ఆలోచనలు

### కృత్యాన్ని ఎలా నిర్వహించాలి?

**పద్ధతి :** పెద్దసమూహంలో చర్చ (ప్లీనరీ)

**అనుసరణీయ సోపానాలు :**

- సౌకర్యకర్త మొదటిరోజు సెషన్ 4 నందు పరిచయం చేయబడ్డ కేస్‌స్టడీలలోని ఏదైనా ఉత్తమ పాఠశాల నందు ప్రతిఫలించే కొన్ని కీలక అభ్యసనలపై భాగస్వామ్యులు దృష్టిని కేంద్రీకరించేటట్లుగా చేస్తారు.
- సౌకర్యకర్త అభ్యసన సంస్థ యొక్క 5 ముఖ్య లక్షణాలను ఎత్తిచూపే ఉదాహరణలను కేస్‌స్టడీల నుండి తీసుకుంటూ దీనిని క్రిందటి సెషన్‌లో నిర్వహించబడ్డ పవర్‌పాయింట్ ప్రదర్శనతో అనుసంధానించాలి.
- పాఠశాల నాయకులుగా ఈ అంశాలకు ప్రాముఖ్యత లభించేలా తమ స్వీయ జీవిత అనుభవాలను పంచుకోవలసినదిగా సౌకర్యకర్త సభ్యులను కోరతారు.

**ఆలోచనాత్మక ప్రశ్నలు :**

- **వ్యక్తిగత ప్రవీణత (Personal Mastery)**
    - గత సంవత్సర కాలంలో మీ పాఠశాలలో నూతన అభ్యసనలు ఏమి జరిగాయి?
    - ఇటువంటి 'నూతన అభ్యసనలు' మీ పాఠశాలలో జరిగేందుకుగాను, అభ్యసనలను ఉపయోగించే విధంగా మీరు వ్యక్తులపై  ఆలోచనలు, ఆర్థిక వనరుల వంటివి ఏమైనా పెట్టుబడిగా సమకూర్చారా?
- ఉదాహరణ : మీ పాఠశాలలో CCE (Continuous Comprehensive Evaluation) ని మొదలు పెట్టారు. కానీ మీరు, మీ ఉపాధ్యాయులు సి.సి.ఇ. పట్ల, దాని అమలుపట్ల విశ్వాసం కల్గివున్నారా? సి.సి.ఇ.ని మీరు పూర్తిగా అర్థం చేసుకున్నారా?
- **మానసిక నమూనాలు (Mental Models)**
- మిమ్మల్ని మీరు మార్చుకోవడానికి మీకు అడ్డుపడుతున్న మీ నమ్మకాలు, భావాలు, ఊహలు ఏవి?

- ఉదాహరణ : తల్లిదండ్రులకు విద్య యొక్క విలువ తెలియదు కాబట్టి పిల్లలను పాఠశాలకు పంపడానికి యిష్టపడరు.
- కేస్‌స్టడి–4లో మానసిక నమూనాలను ప్రశ్నించి, మార్చగలిగే భీల్‌సమాజం యొక్క ఉదాహరణ యివ్వబడింది.

- **సమిష్టి దార్శనికత (Shared vision)**
  - విద్యాసంవత్సరం ముగిసేసరికి పాఠశాల సాధించాల్సినవి ఏమిటి అనే విషయంపై మీకు మీ సిబ్బందికి ఒకేరకమైన అవగాహన వుందని మీరు భావిస్తున్నారా?
- **బృంద అభ్యసన**
  - మీరు మీ నాయకత్వం ద్వారా మీ పాఠశాలలోని ప్రతి ఉపాధ్యాయుడు/రాలు తన ప్రతిభను పెంపొందించుకునేలా వారి వ్యక్తిగత అభివృద్ధికై ఎటువంటి అవకాశాలు కల్పిస్తున్నారు?
  - మీ సహోద్యోగి అభ్యసనానికై మీరు ఆఖరుసారి ఎప్పుడు ప్రణాళిక వేశారు?
- **సమగ్ర ఆలోచన (Systems thinking)**
  - మీరు పాఠశాలలో లేనప్పుడు కూడా సుస్థిరంగా వుండే మార్పులు ఏమి చేశారు?

**కీలక సందేశాలు**

- అభ్యసన సంస్థ పాఠశాల అనే సమిష్టి దార్శినికత, బృందకృషితో మొదలై, భాగస్వాములందరి దృక్కోణాన్ని పరిగణిస్తూ, అందరి వ్యక్తిగత అభివృద్ధులపై నిరంతరం దృష్టిని సారిస్తుంది.
- అభ్యసన కేంద్రంగా పాఠశాల అనగా సమిష్టి లక్ష్యాలను అభివృద్ధిచేసి, పరస్పర సహకారంతో కూడిన బోధనాభ్యసన వాతావరణం నెలకొల్పుతూ, నూతనత్వానికి చొరవ చూపుతూ, పాఠశాలకు సంబంధించిన, పాఠశాల పనితీరును ప్రభావితం చేయగల అంశాలను తరచుగా సమీక్షిస్తూ నాణ్యతగల పనిని గుర్తిస్తూ, పునర్బలనం చేస్తూ పాఠశాలలోని అందరి వ్యక్తుల నిరంతర వృత్తిపరమైన అభివృద్ధికి అవకాశం కల్పించు పాఠశాల అని నిర్వచించవచ్చు.

**2వ రోజు**


## కృత్యం 2.2 : నాయకత్వ ఆచరణలను పంచుకోవటం.

### కృత్యాన్ని ఎలా నిర్వహించాలి?

**పద్ధతి :** పెద్ద సమూహము (ప్లీనరీ)

**అనుసరణీయ సోపానాలు :**


- అభ్యసన సంస్థ యొక్క 5 ఉపవిభాగాల నుండి సభ్యులు దేనినైనా ప్రాతిపదికగా తీసుకొని తమ పాఠశాలలో తాము ఆచరించాలనుకుంటున్న నాయకత్వ ఆచరణలను గూర్చి అందరితో పంచుకోవాల్సిందిగా సౌకర్యకర్త కోరతారు.



- సభ్యులు తాము ఆచరించాలనుకుంటున్న ఆచరణలను, అందరితో పంచుకుంటూ వుండగా సౌకర్యకర్త వాటిని అంశాల వారీగా 5 వేర్వేరు చార్టులపై రాస్తారు. దీనివలన వారి పట్ల వారికి తొమ్మిది, పదవ రోజుల్లో వారు తయారు చేయబోయే పాఠశాల అభివృద్ధి ప్రణాళిక పట్ల దార్శనికత ఏర్పడటానికి వీలౌతుంది.

## సెషన్ 3 : దార్శనికతను పెంపొందించటం.

| సెషన్ 3 | 15.30 గంటల నుండి 17.30 వరకు | |
|---|---|---|
| కృత్యాలు | కాలం (ని.లలో) | ఆశించిన ఫలితం |
| నాపాఠశాల పట్ల నా దార్శనికత | 100 | పాఠశాల పట్ల దార్శినికతను పెంపొందించుకుంటూ దానిని నిజం చేసుకోవటానికి నాయకులుగా పయనించండి. |
| క్రోడీకరణల ప్రతిస్పందన | 20 | సభ్యులు రెండురోజులు నేర్చుకున్న విషయాలను క్రోడీకరిస్తారు. |



2వ రోజు

## కృత్యం 3.1 నా పాఠశాల పట్ల నా దార్శనికత

### కృత్యాన్ని ఎలా నిర్వహించాలి?

**పద్ధతి :** వ్యక్తిగత అభ్యాసం – పరిమిత బృంద చర్చ – వ్యక్తిగత అభ్యాసం

### అనుసరణీయ సోపానాలు :


- సభ్యులకు చార్టులు, స్కెచ్ పెన్నులు, రంగుపెన్సిళ్ళు, హైలైటర్ పెన్నులు వీటన్నింటితో పాటు వారి పాఠశాలను పునర్దర్శించే (re-imagine) స్వేచ్ఛను యివ్వాలి.
- భవిష్యత్తులో మీ పాఠశాలను ఎలా చూడాలనుకుంటారో చార్టు పై వ్రాయండి / గీయండి.
- చిత్రకళలో మీకు నైపుణ్యం లేదని చింతించవద్దు. చిత్రాన్ని గీయలేకుంటే నిస్సంకోచంగా వ్రాయటం చేయండి.
- ఈ ప్రక్రియ పాఠశాలలోని వివిధ అంశాలు అనగా పాఠశాల వాతావరణం, పరిసరాలు, తరగతిగదులు, బోధనాభ్యాసనతోపాటు సంబంధ బాంధవ్యాలు వంటి కొలవలేని అంశాలతో కూడుకుని వుంటుంది.
- మీ చుట్టూవున్న మీ బృందంతో క్రింది విషయాలు పంచుకోండి.
  - మీ పాఠశాలలో ఈ మార్పులను మొదలుపెట్టి, నిర్వహించడానికి అవసరమైన చర్యలు, సోపానములు ఏమైవున్నదీ వీలైనంత వివరంగా, నిర్దిష్టంగా తెలపండి.
  - స్వల్పకాలిక, దీర్ఘకాలిక లక్ష్యాలను, వాటిని సాధించటానికి సరియైన సమయ సూచికను ఏర్పాటు చేసుకోవడం.
  - పాఠశాల పట్ల దార్శనికతను సాధించటానికి వారు ఎటువంటి నాయకత్వాన్ని పాఠశాలకు అందించాలని వూహిస్తున్నారు?

**సౌకర్యకర్తలకు సూచనలు :**

- **సౌకర్యకర్తలు క్రింది "ఆలోచనలు రేకెత్తించే ప్రశ్నలను" అడగటం ద్వారా సభ్యులకు సూచనలు యివ్వవచ్చు.**
    - రాబోవు 5సంవత్సరాలలో మీ పాఠశాలను ఎలా చూడాలనుకుంటున్నారు?
    - మీ పాఠశాలలో మీరు పురోగమన అభివృద్ధిని సాధించాలనుకుంటున్న అంశాలేవి?
    - భవిష్యత్తులో పాఠశాల-సమాజం, ఉపాధ్యాయులు-విద్యార్థులు, పాఠశాల నాయకులు-ఉపాధ్యాయులు వీరిమధ్య సంబంధ బాంధవ్యాలు ఎలా ఉంటాయి?
    - మీ పాఠశాలలో బోధనాభ్యసన వాతావరణం ఎలా కన్పిస్తుంది?
- ఇది ఆలోచనాత్మకతను పెంపొందించే అభ్యాసం కాబట్టి సభ్యులు స్వేచ్ఛగా ఆలోచించేలా, అవసరమైనపుడు చర్చించేలా సౌకర్యకర్త ప్రోత్సహించాలి. అయితే ఇవి పరిశీలించదగిన, కార్యరూపం దాల్చగలిగినవై, పాఠశాలలో నిజంగా ప్రభావం చూపగలిగిన అంశాలై వుండటం ముఖ్యం.
- సభ్యులు ఎవరైనా యింకనూ ఒక అవగాహనకు రాకుంటే క్రింది పట్టికను వారి కోసం ఉపయోగించాలి.

| **నా పాఠశాలలను, నాసిబ్బందికి, పిల్లలకు చక్కని ప్రదేశంగా ఎలా చేయగలను** | **ఏ నిర్దిష్టమైన అడుగులు వేస్తాను.** | **ఎప్పుడు** | **నా సిబ్బందిలో ఏ మార్పులు ఆశిస్తున్నాను?** | **నావిద్యార్థులలో ఏ మార్పులను ఆశిస్తున్నాను?** |
|---|---|---|---|---|
| పిల్లల్లో భయరహిత వాతావరణాన్ని కల్పించటం. | • పాఠశాల వాతావరణాన్ని ఎలా మార్చవచ్చో మీ సిబ్బందితో చర్చించండి.<br>• తరగతి గదులను స్నేహపూర్వకంగా ఎలా చేయవచ్చో మీ విద్యార్థులతో చరి ంచండి.<br>• వారి కోసం, పాఠశాల కోసం మౌళిక విల ువలు/మార్గదర్శకాలు రూపొందించటంలో, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనేలా ప్రోత్సహించండి. | తదుపరి టర్మ్‌లో (జూన్ మాసంలో పాఠశాలలు పునప్రారంబి ంచే సమయంలో) | • పిల్లలతో, సమూహాల్లో కూర్చుని చర్చించటం.<br>• పిల్లలతో పాఠశాల లోపల, వెలుపల పరస్పరచర్యలు జరపటం.<br>• వారితో స్నేహపూర్వకంగా ఆడుతూ వుండటం.<br>• పిల్లలు ప్రశ్నించడానికి చేయటానికి, స్పందించటానికి, ఎక్కువ అవకాశం యివ్వడం.<br>• పిల్లల సందేహాలను ఓర్పుగా వినటం. | • ప్రధానోపాధ్యాయులు, మరియు ఉపాధ్యాయులతో భయంలేకుండా కూర్చోగలగటం.<br>• సంకోచంలేకుండా ప్రశ్నించడం.<br>• స్వంతంగా సమూహాలతో పనిచేయడం. |
| బృంద పని | | | | |
| పనిలో క్రమశిక్షణ | | | | |
| సమ్మిళిత వాతావరణం | | | | |
| ఆనందకరమైన బోధనాభ్యాసనం. | | | | |

2వ
రోజు





**కీలక సందేశం**

- కనిపించని దానిని అవలోకిస్తూ, దానిని నిజం చేయడానికి పనిచేయడమనే అభ్యాసమే దార్శనికత రూపకల్పన.

## కృత్యం 3.2: మొదటి మరియు రెండవ రోజులో నేర్చుకున్న విషయాలపై ప్రతిస్పందనలు.

### కృత్యాన్ని ఎలా నిర్వహించాలి?

**పద్ధతి :** వ్యక్తిగత అభ్యాసము

### అనుసరణీయ సోపానాలు


- సౌకర్యకర్త దిగువ మూడు ప్రశ్నలను నల్లబల్లపై రాయాలి. సభ్యులు 'ప్రశ్నావళి' వంటి సాధనాలను (tools) నింపి, సౌకర్యకర్తతో పంచుకోవాలి.
  - నేనేం నేర్చుకున్నాను?
  - నేను వ్యక్తిగతంగా నిర్వహించాల్సిన కార్యాంశాలు ఏవి?
  - నా పాఠశాలలో నాయకత్వాన్ని అభివృద్ధి చేయడానికి ఏఏ కృత్యాలు ఉపయోగించుకోగలను?
- సౌకర్యకర్త వాటిని చదివి, సభ్యులను తిరిగి యిస్తారు.

### సౌకర్యకర్తలకు సూచనలు

ఈ సెషన్ సౌకర్యకర్తకి రెండు రోజుల కార్యక్రమంపై పరిపుష్టి వంటివి. ఇది రాబోవు 8 రోజులలో దృష్టి పెట్టాల్సిన అంశాల గూర్చి సూచనలను యిస్తుంది.

## నోట్సు

2వ
రోజు



## ప్రధాన క్షేత్రం - 2

# స్వీయ అభివృద్ధి

అనుకున్నది సాధించు, ఏమి కావాలనుకున్నావో దానిని సాధించు

నేడు నీదే, రేపూ కూడా నీదే
నువ్వు చేయలేనిదంటూ ఏదీలేదు.
అందుకే ఎప్పుడూ అనకు,
ఏమి చేయాలి... ఎలా చేయాలి... ॥ అనుకున్నది ॥





నేను చేయ్యాలి, నేను చేస్తాను
నేను చేయగలను, నేను చేసి తీరతాను
నేను చేయలేనిదంటూ లేనే లేదు ॥ అనుకున్నది ॥

సముద్రాన్ని కట్టడి చేసే తీరం లేదు
అడుగులను కట్టడి చేసే దారే లేదు. ॥ అనుకున్నది ॥

**3వ రోజు**

## మూడవ రోజు సౌకర్యకర్త చెక్‌లిస్ట్
## ప్రధాన క్షేత్రం – 2 స్వీయఅభివృద్ధి


### మూడవ రోజు

**ఈ రోజుకు కావలసిన క్రింది వనరులు సమకూర్చుకున్నారా?**

1. లీడ్ ఇండియా వీడియో (D3 - S1 - 1.1) ☐
2. మూర్తిమత్వ పరీక్షకు సంబంధించిన అచ్చుప్రతులు (D3 - S1 - 1.2) ☐
3. ప్రాధాన్యతల గుర్తింపు మరియు సమయపాలనకు సంబంధించిన అచ్చుప్రతులు (D3 - S2 - 2.1) ☐
4. అత్యవసర అత్యంత ప్రాముఖ్యత – సమయపాలన గ్రిడ్‌కు సంబంధించిన అచ్చుప్రతులు (D3 - S2 - 2.3) ☐
5. వృత్తియందు నిరంతర అభివృద్ధికి సంబంధించిన అచ్చుప్రతులు (D3 - S3 - 3.1) ☐

**ఈ క్రింది వనరులు ఉన్నాయో లేవో నిర్ధారించుకోండి.**

1. చార్టులు ☐
2. స్కెచ్‌పెన్స్ ☐
3. తెల్లకాగితాలు ☐
4. ల్యాప్‌టాప్ / కంప్యూటరు ☐
5. ప్రొజెక్టరు ☐
6. పవర్ పాయింట్ ప్రదర్శనకు కావలసిన పరికరములు ☐
7. నాణ్యత కలిగిన స్పీకర్లు ☐
8. ప్యానెల్ బోర్డు ☐



**3వ**
**రోజు**

## పరిచయం

పాఠశాల నాయకుల సామర్థ్యాలు, వైఖరులు మరియు విలువలకు సంబంధించిన సానుకూల స్వీయ భావనలను పెంపొందించటంపై ఈ క్షేత్రం దృష్టి సారిస్తుంది. నాయకులు స్వీయ మరియు ఇతరుల నిరంతర అభ్యసన, అభివృద్ధులకు అవకాశం కల్పించే విశేష పాత్రని కలిగి యుంటారు. ఈ పాత్రని అర్థం చేసుకుంటూ, ప్రతిస్పందన, పరస్పర చర్యల ద్వారా స్వీయ అభివృద్ధి అవకాశాలు సృష్టించడమే ఈ రూపచిత్రణ ఉద్దేశ్యం. ఇందు నాయకులు 'తమ'పై తాము తొలుత పెట్టుబడి పెట్టుకుంటేనే, అంటే తమకి తాము నాయకత్వం వహించుకుంటేనే ప్రభావపూరిత నాయకత్వం ప్రదర్శించగలరు. ఈ సామర్థ్యం, ప్రతిస్పందనలని ఒక స్వీయ అభ్యసనా పద్ధతిగా సాధన చేసినప్పుడు అభివృద్ధి చెందుతుంది. కార్యరూప ప్రతిస్పందనలని ఆచరించడం ద్వారా పాఠశాల నాయకులు మరింత సాధికారులై, కావలసిన మార్పుకై ముందుండి నడిపించగలరని ఒక నమ్మకం. దీని వలన ఏదైనా సవాలు ఎదురైనప్పుడు "అవును, నేను చేయగలను" అనే వైఖరి పెంపొంది, తద్వారా తమ పాఠశాల రూపాన్ని మార్చగలరు. అప్పుడు నాయకులు పాఠశాల మార్పుకోసం నాయకత్వం వహించే ప్రేరకంగా తప్పనిసరిగా పరిగణింపబడతారు.

## ఈ రోజు కార్యక్రమం యొక్క సమగ్ర రూపము

| 3వ రోజు | | |
|---|---|---|
| సెషన్ | విషయము | సమయం (నిమిషాల్లో) |
| 1 | నా నాయకత్వ శైలి – అవగాహన | 120 |
| 2 | ముఖ్యమైన–అత్యవసర గ్రిడ్ | 150 |
| 3 | వృత్తిపర నిరంతర అభివృద్ధి | 90 |

## సెషన్ - 1: నా నాయకత్వశైలి - అవగాహన

| సెషన్ - 1 | 9.30 నుండి 11.30 గం | |
|---|---|---|
| **కృత్యాలు** | **కాలం (ని.లలో)** | **ఆశించిన ఫలితం** |
| లీడ్ ఇండియా వీడియో - సూక్ష్మావలోకనం. | 20+30 | విశ్వాసాన్నిపెంపొందించి. |
| 'పాఠశాల నాయకునిగా నేను ప్రస్తుతం పోషిస్తున్న పాత్ర' పై ప్రతిస్పందన- నాయకత్వ మూర్తిమత్వ పరీక్ష. | 50 | పాఠశాలలో మార్పుకై కంకణబద్ధులను |
| పాఠశాల మార్పుకై కార్యాచరణ సోపానం. | 20 | చేయడం. |

## కృత్యం 1.1: లీడ్ ఇండియా ప్రదర్శన మరియు సింహావలోకనం

### కృత్యం ఎలా నిర్వహించాలి

**పద్ధతి:** వీడియో ప్రదర్శన, అనంతరం ప్రతిస్పందనలు


**అనుసరణీయ సోపానాలు**


- సెషను పరిచయము మరియు వీడియో ప్రదర్శన: ప్రభావితం చేయగల, సమస్యలను సాధించగల మన సామర్థ్యాన్ని చూపించే లఘుచిత్ర ప్రదర్శనకొరకు సౌకర్యకర్త ఏర్పాటుచేసుకోవాలి. ఈ చిత్రంలో సమస్యా సాధనకై ఒక చిన్న పిల్లవాడు చేసే ప్రయత్నంలో అందరియొక్క సంయుక్త భాగస్వామ్యం ద్వారా సమస్య పరిష్కరించబడడం చూపుతుంది. ఈ చిత్రం భారతదేశ సందర్భానికి తగినట్టుగా ఉండడం వలన ప్రతి ఒక్కరు సులభంగా భాషా అవరోధం లేకుండా దీని అర్థాన్ని గ్రహిస్తారు. ఈ లఘు చిత్రాన్ని ఒకటికి రెండుసార్లు ప్రదర్శించడం ద్వారా భాగస్వాములు చిత్రం యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని అర్థంచేసుకుంటారు. (D3 - S1 - 1.1, 3 రోజు - సెషన్ -1, కృత్యం-1.1 లీడ్ ఇండియా సింహావలోకనం).
- బృంద ప్రతిస్పందన ద్వారా వీడియో నుండి నేర్చుకున్న అంశాలను రాబట్టాలి. సౌకర్యకర్త చర్చను ప్రారంభించి ప్రారంభ ప్రతిస్పందనలను రాబడతారు. లఘు చిత్రంలోని ప్రధాన ఘట్టాలను ప్రముఖంగా (High light) చూపుతూ అవసరమైనచోట సంభాషణలను ఊహిస్తూ, భాగస్వాములచే రాబడుతూ చిత్రప్రదర్శన కొనసాగించాలి. అవసరమైతే వీడియోను కొద్దిసేపు ఆపి (pause mode) ఉపయోగించి కూడ చర్చ కొనసాగించవచ్చు.

**స్పందనాత్మక ప్రశ్నలు**

- వీడియో గురించి మీరు ఏమనుకుంటున్నారు?
- ఈ వీడియో ద్వారా ప్రధానంగా ఏ భావోద్వేగము ఆలోచనకాదు భావోద్వేగం తట్టి లేపబడినది?
- ఈ వీడియో అర్థమయ్యేలా ఉన్నదా?

3వ రోజు





- వీడియో, యొక్క ఇతివృత్తం ఏమిటి?
- ఈ చిత్రంలో మీరు పోలీసుల రక్షణ ఉన్న ఒక రాజకీయ నాయకుడిని చూస్తారు. వారి మధ్య హిందీలో జరిగిన సంభాషణ తెలుగులో తర్జుమా చేస్తే "సార్ అవతల వైపున మీ కొరకు మరొక కారు సిద్ధంచేయబడింది."
- అదేవిధంగా మరొక దృశ్యంలో ట్రాఫిక్‌లో చిక్కుకొని ఆటోలో కూర్చున్న ఒక యువతి ఫోన్‌లో ఇలా అంటున్నది. "ఈ దేశం అంటే నాకు అసహ్యం"
- ంండు దృశ్యాలపై మీ యొక్క స్పందనలేమి?
- ప్రారంభంలో పిల్లవానికి సహాయం చేయడానికి వచ్చిన సమూహంలోని వ్యక్తులు అంతా చిన్నపిల్లలే! దీనిని మీరు గమనించారా? ఇలా ఎందుకు జరుగుతుందని అనుకొంటున్నారు.
- చిత్రంలోని పాటయొక్క సారాంశాన్ని అనువదించగా – నీవు మొదట అడుగువేయి. దేశం మొత్తం నిన్ను అనుసరిస్తూ నీతోబాటు నడుస్తుంది. అంతేకాక మార్పు కొరకు నీవు అడుగు వేయనంత వరకు దేశమూ అడుగులు వెయ్యదు. దీనిపై మీరు ఎలా స్పందిస్తున్నారు?

**3వ రోజు**

## వ్యక్తిగత ప్రతిస్పందనలు – ఇతరులతో పంచుకోవడం

వీడియో క్లిప్ చూసి ఈ ప్రశ్నల గురించి కొంత సమయం ఆలోచించి, కావాలంటే ఇతరులతో పంచుకోమనాలి. ఈ సమయంలో సభ్యులు సమస్యా పరిష్కారం పై దృష్టిపెట్టకుండా కేవలం వారికి తోచిన ఆలోచనలు కూడా పంచుకోవచ్చు. ఆ తరవాత సౌకర్యకర్త క్రింది ప్రశ్నలపై ఆలోచనలను పంచుకొనే ప్రక్రియను ప్రారంభిస్తారు.

**జీవితంలో నాక్కావలసిన మార్పుని నాతోనే ప్రారంభిస్తున్నానా?**

- ఎంత మేరకు?
- నన్ను అడ్డుకునేదేమిటి? ఎందుకు?
- కాబట్టి నా జీవితంలో 'నా నాయకత్వం' ఏమిటి?

## సౌకర్యకర్తకు సూచనలు

- భాగస్వామ్యులు వీడియోను ఒకటికి రెండు సార్లు చూడవలసి రావచ్చు. మొదటిసారి వీడియోను వీక్షించుటకు అలవాటు చేసి రెండవ సారి లేదా మూడవసారి వీక్షించు సమయంలో అతి సూక్ష్మ భేదాల ను పరిశీలన చేయుటకై అవకాశము కల్పించవలసియున్నది. అందుకే ఈ వీడియోను మళ్ళీమళ్ళీ ప్రదరి స్తూ సూక్ష్మ అవగాహనను కల్పించడానికి గాను ఆరు నిముషాల సమయం కేటాయించబడింది.
- వీడియోకి సంబంధించిన కథ లోని మౌళికభావనలు భాగస్వామ్యులందరూ గ్రహించేలా చూడాలి.

## ఒక "చెట్టు కథ"

లీడ్ ఇండియా ప్రచార ప్రకటనలో ఒక ప్రభావ గీతం వినిస్తుండగా, రహదారికి అడ్డంగా ట్రాఫిక్‌కు అంతరాయానికి కారణమైన చెట్టును ఒక బాలుడు తొలగించ తలపెట్టడాన్ని చూపిస్తుంది.

### కథ

జనసమ్మర్ధమైన పట్టణంలోని ఒక ప్రాంతంలో ఒక చెట్టు రహదారికి మధ్యలో అడ్డంగా పడి దారి లేకుండా చేస్తుంది. దీని ప్రభావం ప్రతి ఒక్కరిపైన ఉంది. కార్లలో ఉన్నవారు హారను కొడుతూ ఒకరినొకరు తిట్టుకుంటున్నారు. కాని ప్రతి ఒక్కరు ఏదో జరుగుతుందని వేచియున్నారు. రక్షకభటులలో కొంతమంది కారులో నిద్రిస్తుండగా మరికొంత మంది ప్రజలను ప్రక్కకు జరగమని చెపుతున్నారు. వీధి బాలలు ఆటలు ఆడుకుంటున్నారు. ఈ అంతరాయాన్ని తొలగించడానికి చాలా సమయము పడుతుందని గ్రహించిన కొంతమంది కారులో నుంచి దిగి వారి గమ్యస్థానాల వైపు నడుస్తున్నారు. పాఠశాలకు వెళ్ళేబస్సులో కూర్చొన్న ఒక బాలుడు దీనినంతా గమనిస్తున్నాడు. దిగ్భ్రాంతికి గురయిన ఆ బాలుడు తుదకు ఒక దృఢమైన సంకల్పముతో బస్సుదిగి ఆగిఉన్న కార్లు, బస్సులు దాటుకుంటూ చెట్టువైపుకు అడుగులు వేస్తున్నాడు. అకస్మాత్తుగా వర్షము మొదలవుతుంది. బయటవున్న వ్యక్తులు వారి వారి వాహనాలలో ఎక్కుతున్నారు.

బాలుడు చెట్టుదగ్గరకు చేరుకున్నాడు. వర్షంలో తడిసిన ఆ బాలుడు ఒంటరిగా తనచిన్ని చేతులతో చెట్టును తొలగి ంచడానికి తన పూర్తి శక్తిసామర్థ్యాలను ఉపయోగిస్తున్నాడు. క్రమక్రమంగా అందరి దృష్టిని ఆ బాలుడు ఆకర్షించాడు. ఆ బాలుని ప్రయత్నం ఒక విప్లవాన్ని సృష్టించింది. అతని యొక్క ఒంటరి ప్రయత్నాన్ని ట్రాఫిక్ జామ్‌లో ఉన్న ప్రతి ఒక్కరూ గమనిస్తున్నారు. ట్రాఫిక్‌లో చిక్కుకొన్న ప్రజలందరు కలిసి చెట్టును తొలగించాలని ఏకైక నిర్ణయానికి వచ్చారు. కాని బాల ునితో మొదట కలిసినది పిల్లలు. ఏ పాఠశాలకు చెందని వీధి బాలలు ఉత్సాహంతో ఆనందంతో వారు చెట్టును తొలగించే ప్రయత్నం చేస్తున్నారు.

ఈ ప్రేరణ అందరిలోను వ్యాపించి పెద్దవారిని సైతం వారితో జతకలిసేటట్లు చేయగలిగింది. ఇది ఒక సమూహ గతిశీల ప్రక్రియగా మారి ఒకరిలో వచ్చిన మార్పు అందరిలో కలిగించింది. ఉత్తేజితమైన సమూహంలో స్త్రీలు, పురుషులు, పేదలు, ధనికులు, అక్షరాస్యులు, నిరక్షరాస్యులు అనే తేడా లేకుండా అందరి సమిష్టి కృషితో లక్ష్యసాధనలో విజయం సాధించారు. వర్షం ఆగినది. ఆకాశం నుండి సూర్యకాంతి మళ్ళీ ప్రసరించింది. ట్రాఫిక్ అంతరాయం తొలగడంతో యథావిధిగా పిల్లలు నడుచుకుంటూ, సైకిళ్ళు, రిక్షాలు, కార్లు కదలడాన్ని చిత్రంలో చూపించారు. ప్రతి ఒక్కరిలో సంతోషం వెల్లివిరి సింది. తడిచిన బట్టలు ఆరబెట్టుకుంటున్న బాలుని చుట్టూ అందరూ చేరి అభినందిస్తున్నారు. ఆ సమయంలో నిద్రలేచిన పోలీసులు జరిగిన వాస్తవం గ్రహించారు.

ఈ లఘుచిత్రం ముగింపులో, ఈ సంఘటనలో పాల్గొన్న వ్యక్తులు వెనక్కి తిరిగి చూస్తూ ఉంటారు. ప్రేక్షకులను చూస్తున్నట్లు " రేపటి నాయకుల కోసం అన్వేషణ – ఈ రోజే! లీడ్ ఇండియా!!" అనే నినాదంతో ఈ వాణిజ్య ప్రకటన ముగుస్తుంది.

ఒక పట్టణ ప్రాంతంలో జరిగిన సంఘటనను వ్యక్తులు తమ స్థాయిని మరిచి అందరూ కలిసి దేశ సమైక్యత మరియు సమగ్రత కొరకు పాటుపడడాన్ని ఈ చిత్రంలో మనము గమనిస్తాము.


ఈ చిత్రంలో నాయకుడిగా రూపాంతరం చెందిన బాలుడు ఒక మధ్య తరగతి కుటుంబానికి చెందినవాడు. వాస్తవానికి మొదట ఆ బాలునికి సహాయం చేసినవారు తన ఈడు పిల్లలే క్రమక్రమంగా ప్రజలందరిచేత సహాయం పొంది తన \క్ష్యాన్ని చేరినాడు. మార్పు మొదట యువతలో ప్రవేశించి తర్వాత పెద్దవారిని కూడా కట్టుబడేటట్లు చేసింది.

ఈ వాణిజ్య ప్రకటనలోని అంతరార్థం దేశంలోని ప్రజలందరికి, ఆర్థిక, రాజకీయ మరియు సామాజిక సమస్యలపై ప్రబల మైన అవగాహన ఉన్నప్పటికీ ఎవరు ఏ విధమైన నివారణ ప్రయత్నం చేయడంలేదు.

(మూలము http://www.juragentium.org / topics/rol/India/en/con solav.ntm నుండి స్వీకరించారు)

**3వ**
**రోజు**





## కృత్యం 1.2: "పాఠశాల నాయకునిగా నేను ప్రస్తుతం నిర్వహిస్తున్న" పాత్రపై ప్రతిస్పందన

### కృత్యం ఎలా నిర్వహించాలి?

**పద్ధతి:** వ్యక్తిగత అభ్యాసం

### అనుసరణీయ సోపానాలు

సౌకర్యకర్త భాగస్వాములందరికి "మీ యొక్క నాయకత్వ నైపుణ్యాలు ఎంత బాగున్నాయి". అనే మూర్తిమత్వ పరీక్ష నిర్వహించవలెను. *(D3 - S1 - 1.2, 3 రోజు - సెషన్ -1, కృత్యం-1.2 "పాఠశాల నాయకుడిగా నేను ప్రస్తుతం పోషిస్తున్న పాత్ర" - అంశంపై నాయకత్వ మూర్తిమత్వపరీక్షపై ప్రతిస్పందనలు)*

ఇప్పుడు సౌకర్యకర్త పాఠశాల నాయకులకు కొంత సమయం ఇచ్చి మీకు నిర్వహించిన మూర్తిమత్వ పరీక్ష ఆధారంగా మీ గురించి మీరేమి నేర్చుకున్నారో ఈ క్రింది ప్రశ్నలకు స్పందించడం ద్వారా తెలపండి అని అడుగుతారు.

**3వ**
**రోజు**

### ఆలోచనాత్మక ప్రశ్నలు

- పాఠశాలను సమర్థవంతంగా నిర్వహించడంలో మీలోని బలాలు ఏమిటి?
- మీ బలహీనతలనే బలాలుగా మార్చుకొనే దిశలో మీ పాఠశాలలో మీకు అనుభవంలోకి వచ్చే ఏ ఏ అంశాలపై మీరు కృషిచేయాలనుకుంటున్నారు?
- పైచర్చల దృష్ట్యా ప్రస్తుతం నేను నిర్వహిస్తున్న ఒక పాఠశాల నాయకుని పాత్రను ఎలా చూడాలి? (మార్పులకోసం ప్రయత్నించే వారిగానా, జరుగుతున్న విషయాలకు సంతృప్తిపడే వారిగానా? ఇతరుల ను అనుసరించే వారిగా ఇతరుల చొరవను ఇష్టపడేవారిగా లేక పాఠశాల అద్భుతంగా నడుస్తున్నప్పుడు మార్పుల అవసరం ఏముందని అనుకుంటున్నారా? లేక ఇతరంగా ఏమైనా అనుకొంటున్నారా?
- పై చర్చ ఆధారంగా చిన్నదైనా, పెద్దదైనా నా పాఠశాలలో తేవడానికి ప్రయత్నించే మార్పు ఏది?

## కృత్యం 1.3: పాఠశాల మార్పుకై క్రియాత్మక అడుగు

### కృత్యం ఎలా నిర్వహించాలి?

**పద్ధతి:** ప్రదర్శన ద్వారా స్పందనలు పంచుకొనుట

### అనుసరణీయ సోపానాలు

- పై ప్రశ్నలపై సమూహంలోని అందరి స్పందనలను ప్రోగుచేసి సౌకర్యకర్త ప్రతి ఒక్కరికి ఒక రంగు కాగితపు ముక్క ఇచ్చి తమ పాఠశాలలో ఏ విధమైన మార్పులు ఆశిస్తున్నారో వ్రాయమని చెప్పాలి. అది తన వ్యక్తిగత ప్రవర్తనలో మార్పుకావచ్చు లేదా పాఠశాల పనితీరులో మార్పు కావచ్చును.
- సభ్యులు ఆలోచించుటకు సౌకర్యకర్త కొంత సమయం ఇవ్వాలి.

- సౌకర్యకర్త సభ్యులు వ్రాసిన విషయాలు ఆచరణాత్మకంగా ఉన్నాయని నిర్ధారించుకోవాలి. అనగా వారు వ్రాసినది వైవిధ్యంగా చేయగలిగినదై ఉండాలి. కాని అస్పష్టంగా ఉండరాదు. ఉదా: ఇకనుండి నేను ఆహారం సరిగా తీసుకుంటాను అని కాకుండా "ఇప్పటి నుండి నేను ఆరోగ్యకరమైన ఆహారం తినేటట్లు శ్రద్ధవహిస్తాను" లేదా "నేను ఇప్పటి నుండి నా ఆహారంలో తప్పక ఒక పండును ప్రతిరోజు తీసుకుంటాను.
- వారు వ్రాసిన కాగితాలను బోర్డుపై ప్రదర్శించాలి.
- భాగస్వాములు అందరూ ఒకరు వ్రాసిన అంశాలు మరొకరు చదివివారి స్పందనలను ప్రశంసలను తెలియపరుస్తూ తమ ఆలోచనలను పంచుకోవాలి.

### సౌకర్యకర్త కొరకు సూచనలు

- మార్పుకొరకు వారు చేసిన వాగ్దానాలు సూక్ష్మంగా సరళంగా ఉండాలి.
- ఈ వాగ్దాన అంశాలు వారి హృదయానికి దగ్గరైనవో, వారిని కొంతకాలంగా ఇబ్బంది పెడుతున్నవో లేక వారి ఒత్తిడిని తగ్గించేవో అయివుండాలి.
- ప్రతి ఒక్కరు కనీసం ఒక వాగ్దానం వ్రాసి ప్రదర్శించునట్లు నిర్ధారించుకోవాలి.
- ప్యానల్ బోర్డును సభ్యుల మధ్యన ఉంచాలి. దీనిని సమగ్రంగా చూసినపుడు ఇది అందరిలోనూ గొప్ప శక్తిని నింపుతుంది. ఇది ఆ కార్యశాలకు తగిన ముగింపును తెలియజేస్తుంది.


### ముఖ్య సందేశాలు


- ఒక సమస్యా పరిష్కారంలో ఈ చట్రాన్ని అన్వయించుకునే తీరును ఈ వీడియో పునర్బలనం చేస్తుంది.
- నా జీవితంలో ఆశించిన మార్పును నేను ప్రారంభించగలనా? అనే దానిపై స్పందన రావాలి. (నాయొక్క నాయకత్వ శైలి అవగాహన)
- 'స్వీయ వాగ్దానం' మీ యొక్క మార్పుకు మరియు మీ పాఠశాలలో మార్పులకు తొలిసోపానంగా అంకితమవ్వాలి.

3వ
రోజు

### సెషన్ - 2: పాఠశాల నాయకునిగా పనుల ప్రాధాన్యత

| సెషన్ - 2 | 11.45 నుండి 1.15 గం 2.15 నుండి 3.15 | |
|---|---|---|
| కృత్యాలు | కాలం (ని.లలో) | ఆశించిన ఫలితం |
| వ్యక్తిగత అభ్యాసం | 45 ని. | పాఠశాలలో మార్పుకు ఇది ఒక సాధనం సభ్యులు దీని ద్వారా గతంలోకంటే తన పాత్రను తన సమయాన్ని సద్వినియోగం చేసుకుంటాడు. |
| నాయకత్వ అవగాహన సమ్మిళితఆలోచన ప్రాతిపదికగా | 45 ని. | |
| సమయపాలన గ్రిడ్ గూర్చి అవగాహన మరియు క్రోడీకరించుట. | 60 ని. | |





## కృత్యం 2.1: 'సమయ నిర్వహణ'పై వ్యక్తిగత అభ్యాసం

### కృత్యం ఎలా నిర్వహించాలి?

**పద్ధతి:** వ్యక్తిగత పని

### అనుసరణీయ సోపానాలు

- కృత్యానికి సంబంధించి మాడ్యూల్‌లో జతపరచిన అచ్చుప్రతులు (ఫ్లుఅంశీట్), భాగస్వాములకు అందించాలి. *(D3 - S2 - 2.1, 3 వరోజు – సెషన్ 2 – కృత్యం 2.1 సమయ పాలను ప్రాధాన్యత క్రమం).* ప్రాధాన్యతా అంశాలపై వ్యక్తిగతంగా పనిచేయుటకు తగిన సమయం ఇవ్వండి.
- పాఠశాల నాయకుడు తన పనులను తాను పాఠశాలకు హాజరు కానప్పుడు తన సహచరులుపూర్తి చేసే పనులని ఇక్కడ తెలియజేయాలి.

## కృత్యం 2.2 : నాకయకత్వ అవగాహన ప్రాతికదికగా ఉమ్మడి ఆలోచన

### కృత్యం ఎలా నిర్వహించాలి?

**పద్ధతి:** పెద్ద సమూహంలో చర్చ

### అనుసరణీయ సోపానాలు

పాఠశాల నాయకులందరు తమకు కేటాయించిన అభ్యాసాన్ని పూర్తిచేయగానే సౌకర్యకర్త చర్చా కార్యక్రమము నిర్వహించాలి.

- మొదటి మరియు రెండవ రోజులలో నాయకుని గురించి చర్చించాము. ప్రజల యొక్క లక్ష్యాలను సాధించడానికి సహాయం చేస్తూ పనులలో నాణ్యత పెంచడానికి ఎవరు కృషి చేస్తారో అతనే నాయకుడు.
- శి పాఠశాల నాయకుడుగా ఉండటం బాధ్యతతో కూడుకున్నది. ఉద్యోగ ధర్మంలో భాగమైన లక్ష్యాలు, కార్యక్రమాలు భౌతికంగా ఒక్కరే చేయలేరు. పాఠశాల నాయకుని యొక్క బాధ్యతలలో ఎక్కువభాగం సహచారుల సహకారంతో పూర్తిచేయడం, చేయించడం. దీని అర్థం ఇతరులకు సలహాలు, మార్గదర్శకాల ను సూచించుట, ఇతరులు చేసిన పనిని ప్రోత్సహించుట మరియు వారి పనిలో సహకరించుట, వారిలో మంచి ప్రవర్తనను అభినందించుట మొదలైనవి. దీనినే నాయకుడు సమర్ధవంతంగా పని విభజన చేసి సిబ్బంది ప్రేరిపింపబడే విధంగా తమకు కేటాయించిన పనిని వృత్తిపరమైన నాణ్యతతో పూర్తిచేయునట్లుగా అర్థం చేసుకోవచ్చు.

3వ
రోజు

## కృత్యం 2.3 : సమయ నిర్వహణ గ్రిడ్‌ను అవగాహనచేసుకోవడం మరియు క్రోడీకరణ

### కృత్యం ఎలా నిర్వహించాలి?

**పద్ధతి:** జతలుగా పనిచేయుట మరియు పెద్ద సమూహంలో క్రోడీకరణ

### అనుసరణీయ సోపానాలు

- భాగస్వాములందరికి 2 పేజీల అచ్చుప్రతులు ఇవ్వాలి (D3 - S2 - 2.3 మూడవ రోజు – సెషన్ –2, కృత్యం–2.3 సమయ పాలన గ్రిడ్ అవగాహన) అవి వారికి సమయపాలన గ్రిడ్ గురించి వివరిస్తాయి.
- సౌకర్యకర్త భాగస్వాములను వారు కూర్చున్న విధానంలోనే జతలుగా ఏర్పరచాలి. వీలయితే ప్రక్కప్రక్కన ఉన్నవారిని ఒక జట్టుగా పరిగణించాలి.
- జట్టుగా కూర్చున్న వారికి 20 నిమిషాల సమయాన్ని ఇచ్చి వారిచే రెండు పేజీలలో ఉన్న విషయాన్ని చదివించి వారిచే గ్రిడ్‌కు సంబంధించిన అభ్యాసాలను పూర్తిచేయించాలి.
- ఒకసారి జట్టుపని పూర్తి అయిన వెంటనే సౌకర్యకర్త క్రోడీకరణ చర్చ చేపట్టవచ్చు.

### ఆలోచనాత్మక ప్రశ్నలు

- ఈ అభ్యాసము ఎంత వరకు ఉపయోగకరము?
- సమయపాలన గ్రిడ్ నుండి ఏమి నేర్చుకొన్నారు?
- మీ సమయాన్ని ఎలా గడుపుతున్నారో నిర్ధారించుకోండి.
- మీ సమస్యాత్మక అంశాలను నిర్ధారించండి.
- అత్యవసరమై, ముఖ్యం కాని పనులను మరియు అత్యవసరము కాని ముఖ్యము కాని పనులను ఇతరులు నిర్వహించడానికి ఇవ్వవచ్చు. చర్చించండి.


**3వ రోజు**


### సౌకర్యకర్తకు గమనిక

- ఈ కృత్యం జరుగుతున్నప్పుడు గ్రిడ్ భావనపై అవగాహనా లోపంతో ఉన్న పాఠశాల నాయకులకు మీ సహకారం అందించాలి.

### ముఖ్య సందేశాలు

- నాయకుడు దోహదకారి పాత్రను పోషిస్తాడు. అనగా ప్రజలకు వారి పని నాణ్యత పెంచుటలో సహాయపడుతూ వారి లక్ష్య సాధనలో తోడ్పడేవాడు.
- అన్ని పనులు సమప్రాధాన్యత కలిగి ఉంటాయని భావించడం వలన వాటిని ప్రాధాన్యతాక్రమంలో అమర్చడమనే పని కొంత కష్టసాధ్య మౌతుంది. అంతేకాక ఒక పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా మీరు చేయవలసిన పనులను గురించి ఆలోచించడమనేది అత్యంత ప్రభావశీలమైనది. (ఒక పనిని మీరు చేసినా, ఇతరులెవరైనా చేసినా అది ఒకే ఫలితం ఉండేట్లుగా పని విభజన జరగాలి).
- మీ పని ప్రాధాన్యతకు, సమయ సద్వినియోగతకు, విశ్వసనీయ సంబంధాల అభివృద్ధికి ప్రారంభ సూచిక మీ యొక్క పనులను ఇతరులకు అప్పగించగలగడం.





## సెషన్ 3 : వృత్తిపర నిరంతర అభివృద్ధి

| మూడవ సెషన్ సెషన్ 3 | 3.45 నుండి 5.00 | |
|---|---|---|
| కృత్యాలు | కాలం (ని.లలో) | ఆశించిన ఫలితం |
| వ్యక్తిగత అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలి. | 90 ని. | ప్రతి పాఠశాల నాయకుడు తన వ్యక్తిగత ప్రణాళికను రూపొందించుకుంటాడు. |

3వ రోజు

## కృత్యం 3.1: స్వీయ అభివృద్ధి ప్రణాళిక

### కృత్యము ఎలా నిర్వహించాలి?

**పద్ధతి:** వ్యక్తిగత అభ్యాసము

### అనుసరణీయ సోపానాలు

- సౌకర్యకర్త ప్రతి ఒక భాగస్వామికి స్వీయ అభ్యసనానికి సంబంధించిన సామగ్రిని అందజేయాలి. (D3-S3-3.1 మూడవ రోజు – మొదటి సెషన్, కృత్యం–3.1 వృత్తిపరమైన నిరంతర అభివృద్ధి)
- ఇందులో పాల్గొన్న ప్రతి పాఠశాల నాయకుడు వ్యక్తిగతంగా స్పందిస్తూ కార్యక్రమములో పాల్గొనాలి.
- పాఠశాల నాయకులు వారి స్వీయ వ్యక్తిగత అభివృద్ధి ప్రణాళికను తయారుచేయటంతో సెషన్ ముగుస్తుంది.

### సౌకర్యకర్త కొరకు సూచనలు

- పాఠశాల నాయకులు వారికిచ్చిన అభ్యాసాన్ని చేస్తున్నప్పుడు సౌకర్యకర్త వారి మధ్యలో తిరుగుచూ వారు దానిని ఎలా అర్థంచేసుకొని కృత్యాన్ని నిర్వహిస్తున్నారో గమనిస్తూ వారికి తగిన సలహాలు అందించడానికి కొంత సమయం కేటాయించుకోవాలి.
- సౌకర్యకర్త ప్రతి ఒక్కరు వ్రాసిన దానిని సమీక్షించాలి మరియు ఎవరికైనా ఏదైనా సమస్య ఉంటే వారితో సవివరంగా చర్చించాలి.


## నోట్సు

3వ
రోజు



## ప్రధాన క్షేత్రం-3

# బోధనాభ్యసన ప్రక్రియలో అభిలషణీయమార్పు




**4&5వ రోజు**

## మూడవ మరియు నాల్గవ రోజు కార్యక్రమానికై సౌకర్యకర్తలకు చెక్‌లిస్ట్

## ప్రధానక్షేత్రం-3 : బోధనాభ్యసన ప్రక్రియలో అభిలషణీయ మార్పు

### 4వ రోజు:

**ఈ రోజు కోసం కింది వనరులను సమకూర్చుకున్నారా?**

1. 'టొట్టోచాన్' వాస్తవగాథ నుండి గ్రహించబడిన ముఖ్యాంశాల ప్రతులు. ☐
2. వేర్వేరు తత్వవేత్తల వ్యాఖ్యల (Quote) పై పవర్ పాయింట్ ప్రదర్శన ☐
3. పిల్లల అభివృద్ధి అవసరాలపై పవర్ పాయింట్ పదర్శన. ☐
4. 'యువ చరిత్రకారులు' వీడియో ప్రదర్శన (డె4 - సె3 - 3.1) ☐
5. శిశు కేంద్రిత బోధన పద్ధతిపై పవర్ పాయింట్ ప్రదర్శన ☐

**క్రింది వనరులను సరిచూసుకోండి**

1. చార్ట్స్ ☐
2. స్కెచ్ పెన్స్ ☐
3. తెల్లకాగితాలు ☐
4. కంప్యూటర్ / లాప్‌టాప్ ☐
5. పవర్ పాయింట్ ప్రదర్శన అచ్చుప్రతులు (handouts) ☐
6. ప్రొజెక్టర్ ☐
7. మంచి ధ్వని నాణ్యత గల స్పీకర్స్ ☐


### 5వ రోజు:

**ఈ రోజు కోసం కింది వనరులను సమకూర్చుకున్నారా?**

1. ఉపాధ్యాయులకు కల్పించవలసిన పరిపుష్టి. శిక్షణ మరియు మార్గదర్శకత్వంపై పవర్‌పాయింట్ ప్రదర్శన (డె5-సె1-1.1) (డె5-సె2-2.19). ☐
2. శిక్షణ మరియు మార్గదర్శకత్వం మాడ్యూల్ అచ్చుప్రతులు (డె5-సె2-2.16) ☐
3. "ఇండియా అన్‌టచ్‌డ్" వీడియో క్లిప్స్ (డె5-సె3-3.19, డె5-సె3-3.1c) ☐

**క్రింది వనరులను సరిచూసుకోండి**

1. చార్ట్స్ ☐
2. స్కెచ్ పెన్స్ ☐
3. ఖాళీ పేపర్‌లు ☐
4. ల్యాప్‌టాప్ / డెస్క్‌టాప్ ☐
5. ప్రొజెక్టర్ ☐
6. పవర్ పాయింట్ ప్రదర్శన అచ్చుప్రతులు ☐
7. మంచి స్పీకర్స్ ☐



# 4వ
రోజు

## పరిచయం:

పాఠశాలను అన్వేషణ, సృజనాత్మకతల కేంద్రంగా అర్థం చేసుకుంటూ, తరగతి ప్రక్రియలను మరింత శిశుకేంద్రంగా జరిగేలా బోధనాభ్యసన వాతావరణంలో మార్పుతేవడంపై ఈ ప్రధానక్షేత్రం దృష్టి కేంద్రీకరిస్తుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్య యొక్క ఉద్దేశ్యాన్ని తెలుసుకోవడం, ఇంకా సంక్షిప్తంగా చెప్పాలంటే పిల్లలు బడికి ఎందుకు రావాలో అర్థంచేసుకోవడమన్నది ఈ క్షేత్ర ప్రధానలక్ష్యం. ఈ క్షేత్రం పిల్లల అభి వృద్ధి అవసరాలకు ప్రాముఖ్యతనిస్తుంది. వివిధ అనుభవపూర్వక అభ్యసన కృత్యాలద్వారా పిల్లల అవసరాలపట్ల ప్రధానోపాధ్యాయులలో సున్నితత్వాన్ని ఏర్పరుస్తుంది. అంతేకాక ఈ క్షేత్రం శిశుకేంద్రీకృత బోధన పద్ధతులపై, చురుకైన అభ్యసనపై దృష్టి కేంద్రీకరిస్తుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ముఖ్య బోధనాభ్యసన ప్రకియలైన తరగతి గది పరిశీలన, ఉపాధ్యాయులకు పరిపుష్టినందించడం, మార్గదర్శకత్వం వహించడంపై కూడా దృష్టి కేంద్రీకరి స్తుంది. బోధనాభ్యసన ప్రక్రియలకు ప్రాతినిధ్యం వహిస్తూ, ప్రతి పిల్లవాడిని ప్రత్యేకునిగా ప్రాముఖ్యాన్నిస్తూ, ప్రేరేపిస్తూ, ప్రతిరోజు పాఠశాలకు వచ్చేటట్లు చేస్తూ తన గురించి, పరి సరాల గురించి నూతన అంశాలు తెలుసుకొనే విధంగా సామర్థ్యాభివృద్ధి చేయడం ఈ క్షేత్ర ప్రధాన లక్ష్యం.

## 4వ రోజు – సమగ్రవీక్షణ

| 4వ రోజు | | |
|---|---|---|
| సెషన్ | విషయం | సమయం (నిమిషాలలో) |
| 1 | పాఠశాల మరియు విద్య యొక్క ఉద్దేశ్యం | 90 |
| 2 | పిల్లల యొక్క అభివృద్ధి అవసరాలను అవగాహన చేసుకొనుట | 90 |
| 3 | శిశుకేంద్ర బోధనను అవగాహనచేసుకొనుట | 90 |
| 4 | తరగతి గదుల్లో చురుకైన అభ్యసనను కల్పించుట | 90 |

## ఎషన్ 0 : నిశ్శబ్ద ఛేదన

| సెషన్ - 0 | 9.30 గంటల నుండి 10.00 గంటల వరకు | |
|---|---|---|
| కృత్యాలు | కాలం (ని.లలో) | ఆశించిన ఫలితం |
| విద్యాసంబంధ నాయకత్వ దీవి | 30 | విద్యా సంబంధ నాయకుని లక్షణాలను రాబట్టటం. |

**కృత్యం ఎలా నిర్వహించాలి?**

### పద్ధతి: నిశ్శబ్ద ఛేదనం (సామూహిక కృత్యం)

**అనుసరణీయ సోపానాలు:**


పాల్గొన్న వారిని ఐదు సమూహాలుగా విభజించుట


- నాయకత్వ లక్షణాలను వృక్షంగా ముద్రించిన చిత్ర ప్రతులను ప్రతి సమూహానికి అందజేయాలి.
- ప్రతి సమూహం వారు, ఒక దీవిలో చిక్కుకున్నట్లుగా భావించాలి.
- తిరిగి నాగరిక ప్రపంచంలోకి చేరాలంటే విజయవంతమైన విద్యాసంబంధ నాయకులకు కావలసిన ఐదు ముఖ్యమైన నాయకత్వ లక్షణాలను పెంచుకోవడం ఒక్కటే మార్గం.
- వృక్షరూప చిత్రం నుండి ఐదు విభిన్న లక్షణాలను ఎంచుకొని అవి ఏవిధంగా విజయవంతమైన విద్యాసంబంధ నాయకునిగా ఎదుగుటకు సహకరిస్తాయో సమర్థించుకోవాలి.
- వారు ఎంచుకున్న నాయకత్వ గుణాలు వారి విజయానికి ఎలా కారణమవుతాయో సానుకూల కారణాలు ఇవ్వమని ప్రోత్సహించాలి.
- ప్రతి సమూహం నుండి ఒక సభ్యుడు వారి సమస్య (కేస్) యొక్క నాయకత్వ లక్షణాలు - అవి ఎంచుకోవడానికి కారణాలు సౌకర్యకర్తకు తెలియజేయాలి.
- వారు ఎంతమేరకు సమర్థించుకో గలిగారు అనే విషయాన్నిబట్టి ఆ బృందం దీవిలోనే ఉంటుందా, నాగరిక సమాజాన్ని చేరుతుందా అనేది సౌకర్యకర్త నిర్ణయిస్తారు.
- ఒక వేళ సౌకర్యకర్త సమూహం సమర్థించుకోలేదని నిర్ణయించిన పక్షంలో, ఆ సమూహం తిరిగి నాయకత్వ దీవికి చేరి వారి వాదనను పటిష్టం చేసుకోవాలి.
- వారి ప్రదర్శనను తయారుచేసుకొనుటకు ప్రతి సమూహానికి ఆరు నిమిషాల సమయం ఇవ్వాలి.

### స్పందనాత్మక ప్రశ్నలు

- ఈ అభ్యాసానికి సంబంధించి ఏది అతి కష్టమైన అంశం?
- ఐదు అతి ప్రాధాన్యత లక్షణాలను మీ జట్టు ఏ విధంగా ఎన్నుకొంది?
- మిగతా లక్షణాలను ఏ విధంగా (తృణీకరించింది) తొలగించినది?

4వ రోజు





- మీ సమూహంలో ఏవైనా సంప్రదింపులు జరిగాయా?
- మీ నాయకుణ్ణి ఎలా ఎన్నుకున్నారు?

**సౌకర్యకర్తకు సూచనలు**

ఈ సమస్యా పరిష్కార కృత్యంలో పాల్గొనువారు అందరు కలిసి విద్యాసంబంధ నాయకులకు కావలసిన ఐదు ముఖ్య లక్షణాలను నిర్ణయిస్తారు. నాయకత్వ దీవి నుండి నాగరిక సమాజానికి చేరడానికి వారి నిర్ణయాన్ని సమర్థించుకోవాలి.

వృక్షం నుండి ఎన్నుకోబడిన నాయకత్వ లక్షణాలు

- **దార్శనికత వృక్షం :** మార్పుకు ప్రతినిధి, ఉత్సుకత, నూతనత్వం, సృజనాత్మకత, లక్ష్యాలను ఏర్పరచటం.
- **అనుబంధాల వృక్షం:** మంచి శ్రోత, జట్టును అభివృద్ధి పరచడం, ఇతరుల పట్ల అభినందనీయత, అవగాహన కలిగిఉండడం, కరుణ కలిగి ఉండడం.
- **జాగృతి వృక్షం:** లక్ష్య అవగాహన, స్వీయ అవగాహన, పరిసరాల అవగాహన, సమాజ అవగాహన.
- **నిరంతర అభివృద్ధి వృక్షం:** నవకల్పనలపై అనురక్తి, జీవితకాల అభ్యాసకులు, శిక్షణా సామర్థ్యం, అనుకూలనీయత.
- **సచ్ఛీలత వృక్షం:** నిజాయితీ, బాధ్యతాయుతం, హాస్య స్వభావం, స్వీయ క్రమశిక్షణ, విశ్వసనీయత పట్టుదల.
- **కార్యాత్మక వృక్షం:** నిర్ణయాలు తీసుకోవడం, ఫలితాల మూల్యాంకనం, ఆపదను ఎదుర్కోవడం, సమస్యా పరిష్కారం, బలీయ వృత్తి నియమాల పట్ల నమ్మకం, మంచి సంభాషణ చాతుర్యం.

విద్యాసంబంధ నాయకునికి ఏదో ఒక లక్షణం సరియైనదని చెప్పలేము. సమూహం సమర్థించే సామర్థ్యాన్ని బట్టి ఒక లక్షణం యొక్క ప్రాముఖ్యతను గ్రహిస్తాము.

**4వ రోజు**

## సెషన్ 1: పాఠశాల మరియు విద్య యొక్క ఉద్దేశ్యం

| సెషన్-1 | 10.00 గంటల నుండి 11.30 గంటలు వరకు | |
|---|---|---|
| కృత్యాలు | కాలం (ని.లలో) | ఆశించిన ఫలితం |
| టొట్టోచాన్ నుండి సేకరించబడిన పఠనాంశాలు (పేజి 1-11) | 90 | విద్య ఉద్దేశ్యాలపై అవగాహన |
| సేకరించబడిన పఠనాంశాలపైన చర్చ | | |
| విద్యా ఉద్దేశ్యాలపై వివిధ తత్వవేత్తల సందర్భోచిత వ్యాఖ్యలపై చర్చ. | | |
| విద్యా ఉద్దేశ్యాలను రాబట్టేందుకు చర్చ | | |

## కృత్యం 1.1: టోటోచాన్ కథనం నుండి ముఖ్యాంశముల ప్రతిని చదవడం

### కృత్యం ఎలా నిర్వహించాలి?

**పద్ధతి:** వ్యక్తిగత కృత్యం: సభ్యులు వనరులలో ఇవ్వబడిన టొట్టోచాన్ ముఖ్యాంశాలను చదువుతారు.

### అనుసరణీయ సోపానాలు

- టొట్టోచాన్ నవల నుండి గ్రహించిన అంశాలను భాగస్వామ్యులు చదవుతారు. (మౌనపఠనం) ఆ తర్వాత పెద్ద సమూహంలో చర్చిస్తారు. *(డె4–సె1 – 1.1: డె4–సెక్షన్ 1 – కృత్యం 1.1 టాటోచాన్)*

### స్పందనాత్మక ప్రశ్నలు


- టొట్టొచాన్ కథయందు మిమ్మల్ని బాగా కదిలించిన అంశం ఏది?
- టొట్టోచాన్ ఎటువంటి బాలిక?
- తల్లి, కూతుళ్ళ మధ్యగల సంబంధ స్వభావం ఎటువంటిది?
- టొట్టొచాన్ గురించి తల్లి అవగాహనకు, ఉపాధ్యాయుని అవగాహన ఏ విధంగా భిన్నమైనది?
- ఉపాధ్యాయుడు ఆశించిన ఏ ఏ అంశాలను టొట్టొచాన్ చేరుకోలేకపోయింది?
- టొట్టొచాన్ యొక్క ఏ అవసరాలను మొదటి పాఠశాల గుర్తించలేదు?
- టొట్టొచాన్ అవసరాల గురించి మొదటి పాఠశాల స్పందించిన విధానం గురించి మీరు ఏమనుకుంటున్నారు?
- ఉపాధ్యాయుని ప్రవర్తన నుండి పాఠశాల లక్షణాలను గురించి ఏం చెప్పవచ్చు?
- మీరు టొట్టొచాన్‌లో ప్రత్యేకంగా అనిపించిన లక్షణాలు ఏవి?
- మొదటి రెండవ పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయుల విద్యా ప్రయోజనానికి గల భేదం ఏమిటి?
- మీ పాఠశాలలో టొట్టోచాన్ లాంటి బాలిక మీకు ఎదురైతే మీరు ఎలా స్పందిస్తారు?

4వ రోజు

### సౌకర్యకర్తకు సూచనలు

క్రింది అభిప్రాయాల చుట్టూ చర్చని కేంద్రీకృతం చేయండి.

- ఉపాధ్యాయుడు ఎల్లప్పుడూ సరియైనవారు.
- సామర్థ్యం గల విద్యార్థి అనగా గుర్తించుకొనే శక్తి ఎక్కువ కలిగి తిరిగి సాధ్యమైనంత ఎక్కువ సమాచారాన్ని పునరుత్పత్తి చేయగలవారు.
- పిల్లలకు పాఠ్యపుస్తకాలు మాత్రమే ముఖ్యమైన జ్ఞాన వనరులు.
- ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు భయపడదగినవారు, గౌరవింపబడదగినవారు.
- తరగతి గదిలో పిల్లలకంటే ఎక్కువగా మాట్లాడే ఉపాధ్యాయుడు మంచి ఉపాధ్యాయుడు





## కృత్యం 1.2 : ప్రఖ్యాత వ్యక్తుల విద్యా వ్యాఖ్యలపై చర్చ

### కృత్యం ఎలా నిర్వహించాలి?

**పద్ధతి:** చిన్న సమూహం  మరియు పెద్ద సమూహ కృత్యం.

### అనుసరణీయ సోపానాలు

- భాగస్వామ్యులను చిన్న సమూహాలుగా విభజించండి.
- వివిధ 'వ్యాఖ్య'లకు సంబంధించిన అనేక ముద్రిత ప్రతులను ప్రతి సమూహానికి పంచండి. *(డి4 – సి1 – 1.2 ఎ; డి4 – సె1 – 1.26, డి4 – సెక్షన్ 1, కృత్యం 1.2 తత్వవేత్తల వ్యాఖ్యల పవర్ పాయింట్ (ప్రదర్శన)*
- సభ్యులను ప్రతి వ్యాఖ్యలోని ముఖ్య ఆలోచనపై చర్చించమని అడగాలి.
- వ్యాఖ్య పాఠశాల విద్య యొక్క అర్థానికి మరియు ఉద్దేశ్యానికి ఎలా సంబంధించినదో చర్చించమని అడగాలి.
- పూర్తి సమూహం ఇష్టపడే ఏదైనా ఒక వ్యాఖ్యను నిర్ణయించమని సమూహాన్ని అడగాలి.
- ఏ వ్యాఖ్య పాఠశాల దార్శనికతను సూచిస్తుందో, ఎందుకు ఆ వ్యాఖ్య ఎంపిక చేయబడిందో ఆలోచించమనాలి.
- మీ పాఠశాలలో పై రకపు విద్యను ఇవ్వడానికి ఏవైనా మార్పులు చేయాలకుంటున్నారా?



**4వ**
**రోజు**

### స్పందనాత్మక ప్రశ్నలు

- వ్యాఖ్యలు వాస్తవంగాను మరియు ఆచరణ యోగ్యంగా ఉన్నాయా?
- మీ పాఠశాల ఉద్దేశ్యానికి, అది అందించే విద్యకు ప్రయోజనం కల్పించుటకు ముఖ్యమైన సోపానాల ను గుర్తించండి?

### సౌకర్యకర్తకు సూచనలు

ఇచ్చట ఇవ్వబడిన వ్యాఖ్యలు ప్రస్తుత ఉపయోగార్థం ఎంపిక చేయబడ్డవి. ఇవి ఇతర తత్వవేత్తలు కూడా చేసి ఉండవచ్చు. ఇవి పిల్లవానిపై మరియు విద్యా ప్రక్రియపై దృష్టి కేంద్రీకరిస్తున్నాయని వీటిని ఎన్నుకోవడం జరిగింది. అంతేకాని ఇవి మొత్తం విద్యాతత్వానికి ప్రాతినిధ్యాన్ని వహిస్తున్నాయని మాత్రం కాదు.

### కీలక సందేశాలు

విద్య యొక్క ఉద్దేశ్యం జ్ఞానాన్ని అందించడం మాత్రమే కాదు. పిల్లల పరిపూర్ణాభివృద్ధికి చేయూతనివ్వడమని అర్థం చేసుకోవాలి.

## సెషన్ 2 : పిల్లల అభివృద్ధి అవసరాలను అర్థంచేసుకోవడం

| సెషన్-2 | సమయం 11.45 నుండి 13.00 | |
|---|---|---|
| **కృత్యాలు** | **కాలం (ని.లలో)** | **ఆశించిన ఫలితం** |
| పిల్లల అభివృద్ధి అవసరాలపై పవర్‌పాయింట్ ప్రదర్శన. | 90 | పిల్లల అవసరాల పట్ల సున్నితత్వం కలిగి వుండటం, పాఠశాలలో స్నేహపూర్వక, సురక్షిత, సంరక్షిత వాతావరణాన్ని సృష్టించడం. |
| పిల్లల అభివృద్ధి అవసరాలపై సమూహ కృత్యం | | |
| కార్యచరణ ప్రణాళికను అభివృద్ధిపరచుట | | |

## కృత్యం 2.1 : పిల్లల అభివృద్ధి అవసరాలపై పవర్‌పాయింట్ ప్రదర్శన

### కృత్యం ఎలా నిర్వహించాలి?

**పద్ధతి:** పవర్ పాయింట్ ప్రదర్శన


### అనుసరణీయ సోపానాలు

4వ రోజు

పిల్లల అభివృద్ధి అవసరాలపై పవర్‌పాయింట్ ప్రదర్శన ద్వారా చర్చను ప్రారంభించాలి. *(D4 - S2 - 2.1: రోజు 4, సెషన్ 2, కృత్యం 1 పిల్లల అభివృద్ధి అవసరాలపై పవర్ పాయింట్ ప్రదర్శన.)*

### స్పందనాత్మక ప్రశ్నలు

- ఈ అవసరాలు సాధింపబడనిచో ఏమి జరుగును?
- పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా మీ పిల్లలు వారి జీవితంలోని ఒక నిర్దిష్ట దశలో అభివృద్ధి అవసరాలు తీరి యోగ్యులుగా అనుభూతించడానికి మీరేం చేస్తారు?
- బోధనాభ్యసన ప్రక్రియలో పిల్లల అభివృద్ధి అవసరాలు తీర్చుటలో తీసుకోబడు జాగ్రత్తలు ఏమిటి? అందుకు తరగతి గదిలో ఉపాధ్యాయుడు / రాలు ఏమి చేయాలి?





4వ
రోజు

## కృత్యం 2.2 : పిల్లల అభివృద్ధి అవసరాలు

### కృత్యం ఎలా నిర్వహించాలి?

**పద్ధతి:** సమూహ కృత్యం

### అనుసరణీయ సోపానాలు

- భాగ్యస్వామ్యులను నాలుగు సమూహాలుగా ఏర్పడమని చెప్పాలి.
- క్రింద ఇవ్వబడిన వాటి నుండి ప్రతి సమూహానికి ఒక అంశాన్ని ఎన్నుకోమని అడగాలి.
  - నిస్సారమైన ఆహారం అభ్యసనాన్ని ప్రభావితం చేయడం.
  - ఎడబాటు / మానసిక అఘాతం అభ్యసనాన్ని ప్రభావితం చేయడం.
  - కుటుంబాన్ని కోల్పోవడం / ఇల్లు / విచ్ఛిన్న కుటుంబం అభ్యసనాన్ని ప్రభావితం చేయడం
  - గౌరవాన్ని, స్థాయిని పోగొట్టుకోవడం (కుల వివక్ష / లింగ వివక్ష) అభ్యసనాన్ని ప్రభావితం చేయడం
  - అభ్యసన వైకల్యం.
  - నిదాన అభ్యాసకులు
- మీ పాఠశాలలో అభివృద్ధి అవసరాలు తీరని పిల్లవాని నిజజీవిత సమస్యపై అధ్యయనం చేయండి.
- ప్రతి సమూహం యొక్క సమస్యను చర్చించండి
- ఇట్టి సన్నివేశాలను కార్యచరణ ప్రణాళిక సహాయం ద్వారా ఎంత బాగా నిర్వహించగలమో చర్చించండి.

### స్పందనాత్మక ప్రశ్నలు

- శి పిల్లవాణ్ణి తరగతి గదిలో పరిశీలించే చర్య ఎంత ప్రాముఖ్యమైనది?
- శి మీ పిల్లవాని సంక్షేమానికి అవసరమైన సమాచారాన్ని పొందుటకు ఎవరిని నమ్ముతారు?
- శి పిల్లవానికి సహాయపడటానికి మీకు కావలసిన సహాయం, వనరులు ఏవేవి?
- శి మీ పాఠశాల పిల్లలపై వ్యక్తిగత శ్రద్ధ కనబరచడంలో మీకు అడ్డంకిగా ఉన్న కారణాలు ఏవి?
- శి మీ పాఠశాలలోని పిల్లలను మీరు అర్థంచేసుకొనేలా సహకరించడంలో సమాజం, తల్లిదండ్రుల పాత్ర ఏమిటి?
- శి ఈ ప్రయత్నంలో మీ ఉపాధ్యాయుల సహాయాన్ని ఎలా అంచనా వేయగలవు?

### సౌకర్యకర్తకు సూచనలు

పైన చర్చించబడ్డ సమస్యలు ఇతర అభివృద్ధి అవసరాలవి కూడా అయివుండవచ్చు.

### కీలక సందేశాలు

ప్రధానోపాధ్యాయులు పిల్లల అభివృద్ధి అవసరాలు తెలిసి ఉండి, వాటి అనుగుణంగా తరగతి గదిలో సౌకర్యాలను కల్పిస్తే అవి బోధనాభ్యసన ప్రక్రియలో సహాయపడతాయి.

## సెషన్ 3 : శిశు కేంద్ర బోధనా పద్ధతిని అర్థం చేసుకోవడం

| సెషన్-3 | సమయం 14.00 నుండి 15.30 గంటలు | |
|---|---|---|
| **కృత్యాలు** | **కాలం (ని.లలో)** | **ఆశించిన ఫలితం** |
| యువ చరిత్రకారులపై వీడియో ప్రదర్శన | 90 | తరగతి గదిలో శిశుకేంద్రీకృత బోధన పద్ధతి యొక్క ప్రాముఖ్యతపై అవగాహన మరియు పిల్లల అభివృద్ధి అవసరాలపై ఈ పద్ధతి ప్రభావం పట్ల అవగాహన, తరగతి గదిలో నూతన బోధన పద్ధతుల వినియోగాన్ని అర్థంచేసుకోవడం అభినందించడం. |
| శిశుకేంద్రీకృత బోధనా పద్ధతులపై పవర్ పాయింట్ ప్రదర్శన | | |
| సృజనాత్మక బోధనాపద్ధతులు (సామూహిక కృత్యం) | | |

## కృత్యం 3.1 : యువచరిత్రకారులపై వీడియో

### కృత్యం ఎలా నిర్వహించాలి?

**పద్ధతి:** వీడియో ప్రదర్శన


### అనుసరణీయ సోపానాలు

4వ రోజు

- సభ్యులకు యువ చరిత్రకారుల గురించి వీడియో చూపించుట *(డే4 - సె3 - కృ. 3.1; డే4 - సె3 - కృ. 3.1 వీడియో 'యువ చరిత్రకారులు')*
- నూతన బోధనా పద్ధతుల గురించి, పిల్లల అభిరుచుల గురించి, పిల్లల్లో ఉన్నత శ్రేణి ఆలోచనను కలిగించుటలో ఉపాధ్యాయుల పాత్రపై వీడియో ఆధారంగా చర్చించుట.

### స్పందనాత్మక ప్రశ్నలు

- ఈ ప్రత్యేక బోధనాపద్ధతిలో ఉపాధ్యాయుడు ఏ సోపానాలను అనుసరించెను?
- ఈ బోధనా పద్ధతిలో ఉసాధ్యాయుని పాత్ర ఏమిటి?
- విద్యార్థి మాటలు, ఉపాధ్యాయుని మాటలు పోల్చినప్పుడు ఎవరివి ఎక్కువగా ఉన్నాయి?
- మీ పాఠశాల బోధన సెషన్స్‌లో నూతనత్వ కల్పనకు మీ ఉపాధ్యాయున్ని మీరు ప్రభావితం చేస్తారా?
- పిల్లల సంజ్ఞానాత్మక అవసరాలను తీర్చడం ఎందుకు ముఖ్యం?
- మీరు చూసిన వీడియోలోని బోధనా పద్ధతి ద్వారా పిల్లలలోని ఏ సంజ్ఞానాత్మక అవసరాలు తీర్చబడుతున్నాయి?



## కృత్యం 3.2 : విద్యార్థి కేంద్రీకృత బోధనావిధానం

### కృత్యం ఎలా నిర్వహించాలి?

**పద్ధతి:** పవర్ పాయింట్ ప్రదర్శన

### స్పందనాత్మక ప్రశ్నలు

6 నుండి 14 సంవత్సరాల స్థాయి పిల్లల్లో వుండే సంజ్ఞానాత్మక అవసరాలు ఏవి?

### అనుసరణీయ సోపానాలు

- ముద్రిత పవర్ పాయింట్ ప్రదర్శన అంశాల ప్రతులను భాగస్వామ్యులకు అందించాలి. *(డె4, సె3, కృ. 3.2; డె4 – సెక్షన్-3, కృత్యం 3.2 – పవర్ పాయింట్ ప్రదర్శన శిశుకేంద్రిత బోదన పద్ధతి)*
- తరగతి గదిలో ఏ విధమైన బోధనతో పిల్లలు సంతోషిస్తారు?
- చురుకైన అభ్యసన పద్ధతి గురించి మీ అవగాహన ఏమిటి?
- తరగతి గదిలో చురుకైన అభ్యసనను ప్రోత్సహించే బోధనా విధానాలు ఏవి?
- చురుకైన అభ్యసన పద్ధతుల జాబితాలో మీరు ఇప్పటికే ఉపయోగిస్తున్నవి ఏవి?
- జాబితాలోని పద్ధతులలో మీకు, మీ ఉపాధ్యాయులకు కొత్తవి ఏమిటి?
- చురుకైన అభ్యసన పద్ధతి ఉపయోగాలు ఏమిటి?



4వ రోజు

## కృత్యం 3.3 : సృజనాత్మక బోధనా పద్ధతులు

### కృత్యం ఎలా నిర్వహించాలి?

**పద్ధతి:** సామూహిక కృత్యం

### అనుసరణీయ సోపానాలు

- భాగస్వామ్యులను 8 నుండి 10 సమూహాలుగా విభజించండి.
- సభ్యులను వారి కోరిక మేరకు అంశాన్ని ఎన్నుకోమని ఆహ్వానించాలి.
- పిల్లల్లో అభిరుచులను పెంపొందించే రెండు బోదన పద్ధతులను గుర్తించమని అడగాలి.
- చురుకైన అభ్యసన సూత్రాల ఆధారంగా బోధన పద్ధతులను విశ్లేషించమని వేరొక సమూహాన్ని అడగాలి.
- విద్యార్థుల నిలకడ మరియు అభ్యసనమునకు సంబంధించి చురుకైన తరగతిగదిలోని అభ్యసన ప్రయోజనాలను రాబట్టండి.

### స్పందనాత్మక ప్రశ్నలు

- మీరు బోధన సెషన్స్‌ను వినూత్నంగా చేయు ప్రయత్నం చేస్తారా?
- వినూత్నంగా బోధించుటకు ఉపాధ్యాయులను ఎలా ప్రేరేపిస్తారు? ఆ ప్రయత్నంలో ఎదుర్కొనే సవాళ్ళేమిటి?
- చురుకైన అభ్యసనను తరగతిగదిలో ఉపయోగించుట వలన?

### సౌకర్యకర్తకు సూచనలు

బోధనాక్షేత్రంలో నవకల్పనల నిధిని (Innovations Bank) భాగస్వామ్యులతో చర్చించి తయారుచేయడం.

### కీలక సందేశాలు

- పిల్లల అభివృద్ధిలో శిశుకేంద్రిత బోధన మరియు చురుకైన అభ్యసన సూత్రాల అవగాహనలు ప్రముఖపాత్ర వహిస్తాయి.

**4వ రోజు**

## సెషన్ 4 : చురుకైన అభ్యసనను తరగతి గదిలో ఉపయోగించడం

| సెషన్-4 | సమయం 15.45 నుండి 17.15 గం॥లు | |
|---|---|---|
| **కృత్యాలు** | **కాలం (ని.లలో)** | **ఆశించిన ఫలితం** |
| చురుకైన అభ్యసన సూత్రాల ఆధారంగా పాఠ్యప్రణాళికను తయారుచేయుట. | 30 | పాఠ్యప్రణాళికను తయారుచేయుటలో చురుకైన అభ్యసన సూత్రాలను ఉపయోగించే సామర్థ్యం పొంది ఉండడం.<br>చురుకైన అభ్యసనను ప్రోత్సహించే బోధన పద్ధతులను గుర్తించే సామర్థ్యం పొంది ఉండడం.<br>తరగతి గదిలో చురుకైన అభ్యసన ప్రయోజనాలను రాబట్టుట. |
| పాఠ్య ప్రణాళికపై చర్చ | 60 | |





## కృత్యం 4.1: క్రియాత్మక అభ్యసనం ఆధారంగా పాఠ్యప్రణాళిక తయారుచేయడం

### కృత్యం ఎలా నిర్వహించాలి?

**పద్ధతి:** సమూహ చర్చ మరియు ప్రదర్శన

### అనుసరణీయ సోపానాలు

- భాగస్వామ్యులను 8 నుండి 10 మంది గల జట్లుగా చేయండి.
- చురుకైన అభ్యసన సూత్రాల ఆధారంగా ఎంపికచేసుకొన్న అంశానికి పాఠ్యప్రణాళికను తయారుచేయవలసిందిగా సభ్యులని ఆహ్వానించండి.



- పాత్రపోషణ, కథలు ఆలోచించడం, జతలుగా పంచుకోవడం, వీడియో ప్రదర్శన చర్చ, తరగతి ఆటలు (పజిల్స్, క్రాస్ వర్డ్స్), తరగతి చర్చలు, బోధన ద్వారా అభ్యసనం మొదలైనవి బోధనాపద్ధతులుగా ఉపయోగించవచ్చు.
- ఈ పద్ధతులను చర్చలవంటి అనుసరణీయ కార్యక్రమాలతో కొనసాగించాలి. విద్యార్థుల సంతృప్తి, విజయాల ఆధారంగా ఈ బోధనా పద్ధతులయందలి చురుకైన అభ్యసన సూత్రాలను మరియు వాటి ప్రయోజనాలను పరిశీలిస్తుండాలి.

క్రింది బోధన పద్ధతులు (చురుకైన అభ్యసనను ప్రోత్సహించునవి) ఉపయోగించవచ్చు.

- పాత్ర పోషణ
- కథలు చెప్పటం మరియు చర్చించడం
- ఆలోచించడం, జతల ద్వారా అభిప్రాయాలను పంచుకొనుట
- వీడియో ప్రదర్శన చర్చ
- తరగతి ఆటలు (పజిల్స్, క్రాస్ వర్డ్స్)
- తరగతి చర్చలు
- బోధన ద్వారా అభ్యసనం

4వ
రోజు

### స్పందనాత్మక ప్రశ్నలు

- తరగతి గదిలో పాలుపంచుకోవడం ఏ స్థాయిలో వుంది?
- విద్యార్థి మరియు ఉపాధ్యాయుని మాటల పరిధి ఏమేరకు వుంది?
- తరగతిలో ఏకాగ్రత ఏమేరకు వుంది?
- స్థబ్ద అభ్యసన తరగతికి, చురుకైన అభ్యసన తరగతికి గల భేదం ఏమిటి?
- తరగతి గదులలో చురుకైన అభ్యసనకు గల అవరోధాలేమిటి?
- పిల్లవాని పూర్తి అభివృద్ధి కొరకు (భావనలు, నైపుణ్యాలు, సహజ సామర్థ్యాలు వ్యక్తిగత గుణాలు పెంపొందించుటలో) చురుకైన అభ్యసనం ఏవిధంగా సహాయపడుతుంది?

### సౌకర్యకర్తకు సూచనలు


జాబితాలోని అనుసరణీయ పద్ధతులు సూచనాత్మకమైనవి. భాగస్వాములు బోధించుటకు ఇతర చురుకైన అభ్యసనోపాయాలను కూడా ఉపయోగించవచ్చు.


## కీలక సందేశాలు

బోధనాభ్యసనను సమర్థవంతం మరియు ఆనందదాయకం చేయుటలో చురుకైన అభ్యసనోపాయాలు ప్రముఖ పాత్రను పోషిస్తాయి.

## నోట్సు

4వ
రోజు





5వ
రోజు

## 5వ రోజు– సమగ్రవీక్షణం

| 5వ రోజు | | |
|---|---|---|
| సెషన్ | విషయం | సమయం (ని.లలో) |
| 1 | ఉపాధ్యాయులను పరిశీలించుట మరియు పరిపుష్టి ఇవ్వడం | 75 |
| 2 | ఉపాధ్యాయులకు ఒక శిక్షకుడిగా మరియు ఒక మార్గదర్శిగా ఉండటం | 120 |
| 3 | సమ్మిళితం (విలీనత) అవగాహన | 90 |
| 4 | తరగతి గదుల్లో మరియు పాఠశాలల్లో సమ్మిళిత సంస్కృతిని సృష్టించుట | 75 |
| 5 | నా పాఠశాల బోధనాభ్యసనలో అభిలషణీయ మార్పుకు కావలసిన ప్రక్రియ ప్రారంభానికి చొరవ చూపుడం | 30 |

### సెషన్ 1: ఉపాధ్యాయులను పరిశీలించుట మరియు పరిపుష్టి ఇవ్వడం

| సెషన్-1 | సమయం 9.30 నుండి 10.45 | |
|---|---|---|
| కృత్యాలు | కాలం (ని.లలో) | ఆశించిన ఫలితం |
| మాదిరి తరగతి నిర్వహణ | 20 | ఉపాధ్యాయులను పరిశీలించే ప్రక్రియను అవగాహనచేసుకోగలగడం మరియు ధనాత్మక పరిపుష్టిని ఇచ్చే సామర్థ్యాన్ని పొందడం. |
| చిన్న సమూహంచే పరిపుష్టి మరియు పెద్ద సమూహానికి సంక్షిప్త అవగాహన | 55 | |

## కృత్యం 1.1 : మాదిరి తరగతి మరియు పరిపుష్టి ప్రక్రియ

### కృత్యం ఎలా నిర్వహించాలి?

**పద్ధతి:** మాదిరి తరగతిని నిర్వహించి తదనంతరం  చిన్న సమూహంచే పరిపుష్టి పెద్ద సమూహ చర్చకు అవకాశం ఇవ్వడం.

### అనుసరణీయ సోపానాలు

- 10 నుండి 12 మందితో మూడు సమూహాలను ఏర్పాటు చేయుట.
- ఒక సమూహం ఎలిమెంటరీ స్థాయి సిలబస్‌లోని ఒక పాఠ్యపథకాన్ని మాదిరి తరగతి నిర్వహించుటకు సిద్ధంచేయును. ఒకరు ఉపాధ్యాయునిగా, మిగిలినవారు విద్యార్థులుగా వ్యవహరిస్తారు.

- సభ్యులు ఎవరైతే విద్యార్థులుగా పాత్రాభినయం చేస్తారో వారు నిజ తరగతి గదిలో పిల్లలు అడిగే ప్రశ్నలను దృష్టిలో ఉంచుకొని ప్రశ్నలు అడగాల్సి వుంటుంది.
- రెండవ సమూహంలోని సభ్యులు పరిశీలన సమూహంగా వ్యవహరిస్తారు. వీరు బోధనాభ్యసన ప్రక్రియపై పరిపుష్టిని ఇస్తారు.
- మూడవ సమూహంలోని సభ్యులు మొదటి సమూహపు బోధనాభ్యసన ప్రక్రియను మరియు రెండవ సమూహపు పరిపుష్టి ప్రక్రియలను గమనిస్తూ రెండింటిపై వారి పరిపుష్టిని యిస్తారు.
- పెద్ద సమూహంలో సౌకర్యకర్త మొత్తం ప్రక్రియను సింహావలోకనం చేస్తూ, చర్చించబడిన అంశాలపై మార్గదర్శకత్వం చేయును.
- ఉపాధ్యాయులకు పరిపుష్టిని కల్పించే విధానాన్ని సౌకర్యకర్త పవర్‌పాయింట్ ద్వారా ప్రదర్శించును. *(డి5 – సె1 – 1.1: డి5 – సెక్షన్ 1 – కృత్యం 1.1 పరిపుష్టి ప్రక్రియపై పవర్ పాయింట్ ప్రదర్శన).*


### మాదిరి తరగతి నిర్వహణపై ప్రతిస్పందన ప్రశ్నలు


- ఉపాధ్యాయుని బోధనా వ్యూహం పాఠ్యాంశానికి తగినట్లుగా ఉన్నదని మీరు భావిస్తున్నారా?
- ఉపాధ్యాయుడు తన బోధనను ముందటి పాఠ్యాంశంతో సంధానం చేసి బోధిస్తున్నారా? ముందు బోధించిన అంశాలతో సంబంధం చూపడం ఎందుకు అవసరం?
- ఏ రకమైన ప్రశ్నలను ఉపాధ్యాయుడు విద్యార్థులను అడిగారు?
- తరగతి గదిలో సంభాషణ ఉందా? ఈ సంభాషణ బోధనాంశాల భావనల ఉత్పత్తికి ఉపయోగపడిందా?
- బోధనగావిస్తున్న సమయంలో విద్యార్థులు అడిగే ప్రశ్నలకు ఉపాధ్యాయుడు ఏ విధంగా ప్రతిస్పందిస్తాడు? ఉపాధ్యాయుడు బోధనాంశానికి సంబంధం లేని ప్రశ్నలకు అనుమతిస్తాడా?
- తరగతి గదిలోని వివిధ వాదనలను ఉపాధ్యాయుడు ఎలా నియంత్రిస్తాడు?
- ఉపాధ్యాయుడు బోధనానంతరం ఏమి గ్రహించగలరో సూచించారా? భావనని గ్రహించినవారిని అభినందించారా?

5వ
రోజు

### ఉపాధ్యాయునికి పరిపుష్టిని ఇచ్చేందుకు స్పందనాత్మక ప్రశ్నలు

- పరిపుష్టిని ఇచ్చునప్పుడు రెండవ సమూహం యొక్క ధోరణి ఎలా ఉంది?
- ఏ అంశాలపైన రెండవ సమూహం, మొదటి సమూహానికి పరిపుష్టిని ఇచ్చింది?
- పరిపుష్టిలోని ఎన్ని అంశాలు ప్రోత్సహించడానికి, ఎన్ని అంశాలు నిరుత్సాహపరచడానికి ఇవ్వబడ్డాయి?
- ఉపాధ్యాయులకు సానుకూల పరిపుష్టి ప్రాధాన్యత ఏమిటి?
- పరిపుష్టి ప్రక్రియను రూపొందించుటలో ఎలాంటి వైవిధ్యతను చూపించగలరు?





**5వ**
**రోజు**

### కీలక సందేశాలు

- బోధనాభ్యసన ప్రక్రియను మెరుగుపరుచుటకు “తరగతిగది పరిశీలన” అనునది ఒక ప్రాముఖ్యత కలిగిన ఉపకరణం.
- ఉపాధ్యాయులకు ఇచ్చే పరిపుష్టి ప్రత్యేకంగా సానుకూల పరిపుష్టి, ఉపాధ్యాయుల యొక్క ఆత్మవిశ్వాసాన్ని మరియు ప్రభావవంతమైన బోధనను బలోపేతము చేయు శక్తిని కలిగియుండును.

### సెషన్ 2 : ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులకు ఒక నైపుణ్య శిక్షకుడు మరియు ఒక మార్గదర్శి

| సెషన్-2 | సమయం 11.00 నుండి 13.00 గంటలకు | |
|---|---|---|
| **కృత్యాలు** | **కాలం (ని.లలో)** | **ఆశించిన ఫలితం** |
| శిక్షణ మరియు మార్గదర్శకత్వంపై ప్రదర్శన | 20 | పాఠశాల సిబ్బందికి మరియు ఉపాధ్యాయులకు శిక్షణ మరియు మార్గదర్శకత్వాన్ని అందించు ప్రక్రియ పై ప్రధానోపాధ్యాయులు అవగాహన పొందుదురు. |
| నాలుగైదు ఉదాహరణల ఆధారంగా మాదిరి నైపుణ్య శిక్షణ/అనుభవాల సెషన్‌ను నిర్వహించు విధానాన్ని తయారుచేసి పఠనం చేయించుట. | 20 | |
| ప్రదర్శన | 40 (ప్రతి జంటకు 10 ని॥లు) | |
| పెద్ద సమూహ చర్చ, సింహావలోకనం | 40 | |

## కృత్యం 2.1 : కోచింగ్ మరియు మార్గదర్శకత్వం పాత్రాభినయం

### కృత్యం ఎలా నిర్వహించాలి?

**పద్ధతి:** జతలుగా  పాత్ర పోషణ, తరువాత విస్తృత సమూహ చర్చ.

### అనుసరణీయ సోపానాలు

- శిక్షణ మరియు మార్గదర్శకత్వ ప్రక్రియల అవగాహనపై సౌకర్యకర్తచే పవర్ పాయింట్ ప్రదర్శన *(డే5 – సె2 – కృత్యం 2.1; డే5– సె2, కృత్యం 2.1 ఎ నైపుణ్య శిక్షణ మరియు అనువజ్ఞతపై)*
- సభ్యులకు ఇవ్వబడిన మాడ్యూల్ నందు గల ‘A moving drama’ నుండి ప్రధానోపాధ్యాయునికి మరియు ఉపాధ్యాయునికి మధ్యగల సంభాషణను సౌకర్యకర్త చదివి వినిపిస్తారు..

- భాగస్వామ్యులలో ఆరుగురు స్వచ్ఛందంగా మాదిరి శిక్షణ మరియు మార్గదర్శకత్వ శిక్షణలో జంటలుగా పాల్గొంటారు, మిగతా వారు ఈ జంట పాత్రపోషణ స్క్రిప్ట్ తయారీయందు సహాయపడుదురు.
- ఒక జంటలో ఒకవ్యక్తి పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా, రెండవ వ్యక్తి ఉపాధ్యాయుడుగా పాత్రపోషణ చేస్తూ ఉపాధ్యాయుని కుటుంబ వ్యవహారాలు బోధనాభ్యసనపై ప్రభావం చూపే అంశాలపై చర్చిస్తారు.
- రెండవ జంటలో ఒకరు ప్రధానోపాధ్యాయునిగా, రెండవ వ్యక్తి ప్రధానోపాధ్యాయుని దృష్టిలో సక్రమంగా విధులు నిర్వర్తించని ఉపాధ్యాయునిగా తమతమ పాత్రలను పోషిస్తారు.
- మూడవ జంటలో మొదటి వారు ప్రధానోపాధ్యాయునిగా, రెండవ వారు పాఠశాల సిబ్బంది-సహాయసిబ్బంది లేదా కొత్తగా విధులలో చేరిన ఉపాధ్యాయుడిగా పాత్రలను పోషింస్తారు.
- మొదటి జంట మార్గదర్శకత్వంపై మిగతా రెండు జంటలు నైపుణ్య శిక్షణపైన, మార్గదర్శకత్వం పైన పాత్రలను పోషిస్తారు. (పాత్రపోషణపై కొన్ని ఆలోచనలు పవర్‌పాయింట్ ప్రదర్శనలో ఇవ్వబడినవి)

## స్పందనాత్మక ప్రశ్నలు

- పాత్రపోషణ జంటల మధ్య జరిగిన సంభాషణలో చర్చకు వచ్చిన ముఖ్యాంశాలు ఏమిటి?
- జంటల మధ్య జరిగిన సంభాషణ స్వభావం ఏమిటి?
- పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది సమస్యలను ప్రధానోపాధ్యాయులు పరిష్కరించ గలిగారా?
- ఉపాధ్యాయుల అవే సమస్యలకు భిన్నమైన పరిష్కారాలను ప్రధానోపాధ్యాయులు సూచించగలిగారా?


## సౌకర్యకర్తకు సూచనలు


- నైపుణ్య శిక్షణ మరియు మార్గదర్శకత్వ ప్రక్రియల మధ్యగల భేదాలను అవగాహన చేసుకునే దిశలో సమూహ చర్చ జరగాలి.
- నైపుణ్య శిక్షకులు, శిక్షితుని మధ్య అదేవిధంగా మార్గదర్శకుడు, మార్గదర్శకం పొందే వారి మధ్య జరిగే చర్చలు ఈ రెండు జంటల మధ్య నమ్మకాన్ని కలిగించే విధంగా ఉండాలి.
- వినడం మరియు ప్రశ్నించడం అనే కళ శిక్షితునికి, మార్గదర్శనం పొందే వారికి సమస్య పరిష్కారం చేసేవిగా ఉండాలి. నైపుణ్య శిక్షకుడు, విషయ నిపుణుడు కాకపోయినప్పటికి ఉపాధ్యాయులు ఎదుర్కొను సమస్యలను అవగాహన చేసి, వాటిని నివృత్తి చేయుటకు ఉపయోగపడును.
- మార్గదర్శి పరిధి నైపుణ్య శిక్షకుని పరిధి కంటే విస్తృతమైనది. ప్రధానంగా విశ్వాసాన్నిచూరగొని, వినడం కోసం సమయాన్ని వెచ్చించడం ద్వారా ఉపాధ్యాయుని మరియు విద్యార్థి దైనందిన సమస్యలను, (సంబంధిత పనివి కానప్పటికిని) వింటాడు.
- శి కార్యక్రమంలో పాల్గొను వారందరికి శిక్షణ, మార్గదర్శకత్వం మాడ్యుల్‌ను అందజేయాలి. *(డె5-సె2-2.1ఎ: డె5 - సెషన్ 2 - కృత్యం 2.1ఎ - 'కోచింగ్ మరియు మెంటరింగ్' మాడ్యూలు)*

5వ
రోజు

## కీలక సందేశాలు

- శిక్షణ మరియు మార్గదర్శకత్వ మూలాలు పాఠశాల ప్రధానోపాధ్యాయునికి, సిబ్బందికి మధ్య విశ్వాసపూర్వక సంబంధం నెలకొల్పడంలోనే ఉంటాయి.
- నైపుణ్య శిక్షణ ప్రధానంగా ఇతర ఉపాధ్యాయుల మరియు విద్యార్థుల సమస్యా పరిష్కారంలో సహాయం చేసి, వారంతట వారుగా సమస్యలను నివృత్తి చేసుకునే విధంగా కేంద్రీకరింపబడుతుంది.





## సెషన్ 3 : సమ్మిళితం అవగాహన

| సెషన్-3 | సమయం 14.00 నుండి 15.30 గంటలకు | |
|---|---|---|
| కృత్యాలు | కాలం (ని.లలో) | ఆశించిన ఫలితం |
| 'India untouched' వీడియో ప్రదర్శన (www.youtube.com/watch?v=9_Un-VZTo-ok) తర్వాత పెద్ద సమూహంతో చర్చ. | 90 | ఒక సమ్మిళిత ప్రదేశంగా పాఠశాల ప్రాముఖ్యత గురించి భాగస్వామ్యులు అవగాహన చేసుకుంటారు. |

**5వ రోజు**

## కృత్యం 3.1 : వీడియో క్లిప్పింగులు

### కృత్యం ఎలా నిర్వహించాలి?

**పద్ధతి:** "India untouched" వీడియోను 3 'భాగాలలో ప్రదర్శించి, తర్వాత పెద్ద సమూహంలో దాన్ని గురించి సంగ్రహంగా తెలపాలి.

### అనుసరణీయ సోపానాలు

- 'సమ్మిళితం' అనే అంశం కోసం సందర్భాన్ని ఏర్పాటు చేయడమే ఈ సెషన్ యొక్క లక్ష్యం.
- "India untouched" వీడియోను 3 భాగాలలో ప్రదర్శించాలి. ఇందులో తరగతిగదులలో పాఠశాలలో ఉంటూనే దూరంగా ఉంచబడిన పిల్లలకు సంబంధించిన వాస్తవ సంఘటనలు చూపించబడతాయి.
- వీడియో ప్రదర్శన పిల్లలను దూరంగా ఉంచడంపై బడిబయటి పిల్లలపై మరియు పిల్లలలో భిన్నత్వాలను, వారికి గల విద్యాహక్కును గౌరవించడంపై ప్రధానోపాధ్యాయుని పాత్రను గూర్చి ప్రశ్నలను రేకెత్తిస్తుంది.
- తరగతి గదుల్లో, పాఠశాల లోపల, బయట, పిల్లలు దూరంగా ఉంచబడుతున్న స్థితిని అవగాహన చేసుకోవడంలో ప్రధానోపాధ్యాయునికి సహాయపడుటకు ఈ సెషన్ ఉద్దేశించబడినది.
- ఈ సెషన్ నందు పాల్గొన్న వారికి వీడియో క్లిప్స్‌ను 3 భాగాలలో చూపించాలి.
- ప్రతి భాగం ప్రదర్శించిన తర్వాత, సౌకర్యకర్త పెద్ద సమూహాన్ని శోధించే విధంగా ప్రశ్నించాలి.
- సౌకర్యకర్త ప్రతిస్పందనలను బోర్డుపై రాసి, చర్చకు అవకాశం కల్పించి ప్రశ్నించాలి.

**వీడియో క్లిప్ మొదటి భాగం:** వీడియో క్లిప్ మొదటి భాగము పాఠశాలకు వెళ్లే కొద్దిమంది పిల్లలు మరియు సమాజానికి దూరంగా ఉన్న పిల్లల మధ్య గల గతిశీల భేదాలను చూపిస్తుంది. సమాజం నుండి దూరంగాఉంచబడిన పిల్లవాడు, పాఠశాల ప్రక్రియ నుండి, ప్రత్యేకంగా మధ్యాహ్న భోజనం నుండి కూడా దూరంగా ఉంచబడుతున్నాడని వీడియో ద్వారా ప్రదర్శింపబడును. *(డె5 – సె2 – 3.1ఎ).*

### స్పందనాత్మక ప్రశ్నలు

- మధ్యాహ్న భోజన సమయంలో కొందరు పిల్లలు మిగతా పిల్లలతో ఎందుకు కూర్చోరు?
- పిల్లలు బడికి దూరంగా ఉంచబడుటకు కులము కాకుండా ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా? ఆ కారణాలు ఏమై ఉంటాయి?
- వీడియోలోని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులకు వారి గ్రామంలో దూరంగా ఉంచబడిన పిల్లలు ఉన్నారని తెలుసని మీరు భావిస్తున్నారా?
- వీడియోలో చూపిన పాఠశాలలో ఏ రకమైన ఇతర ప్రక్రియలు జరుగుచున్నవి?
- వివిధ సమాజాల నుండి వచ్చిన పిల్లలు పాఠశాల ప్రక్రియకు అదనపు విలువను చేకూరుస్తారా? అయితే ఎలా?
- దూరంగాఉంచబడిన పిల్లలు పాఠశాలలో సౌకర్యవంతంగా ఉండుటకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేయవలసినవి ఏమిటి?

**వీడియో క్లిప్ రెండవ భాగం:** వీడియో క్లిప్ రెండవ భాగం చూసినప్పుడు ఆడపిల్లల నుండి పాఠశాలలో 'టీ' తయారుచేయుట, పాఠశాల పరిసరాలను కడుగుట మరియు మూత్రశాలలను శుభ్రం చేయు పనులను ఆశించడం కనిపిస్తుంది. వీడియోలో చూపబడిన బాలికలు దూరంగా ఉంచబడిన సమాజానికి చెందినవారు. *(డె5 - సె2 - కృత్యం 3.16).*

### స్పందనాత్మక ప్రశ్నలు


- పాఠశాల ప్రక్రియకు ఆడపిల్లలు దూరం అవుతున్నారని మీరు భావిస్తున్నారా? అవును అయితే ఎలా? కాదు అయితే ఎందుకు కాదు చెప్పండి?
- పాఠశాలలో ఆడపిల్లలు ఏవిధంగా అభ్యసిస్తున్నారో మీరు చూసారా? వారు తగినంత సమయం పుస్తకాలు చదవుటకు మరియు తరగతులకు హాజరగుటకు వెచ్చించుచున్నారని మీరు భావిస్తున్నారా?
- బాలబాలికల మధ్య అభ్యసన సామర్థ్యం, పాఠశాలలో వివిధ పనులు నేర్చుకుని చేయుటలో వ్యత్యాసం ఉందని మీరు భావిస్తున్నారా?
- అభ్యసన ప్రక్రియ నుండి బాలికలు మినహాయింపబడుటను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలా గ్రహిస్తారు?
- బాలబాలికలకు బాధ్యతలు అప్పగించునపుడు ప్రధానోపాధ్యాయుడు ఏవిధంగా వైవిధ్యాన్ని ప్రదర్శిస్తాడు.


వీడియో క్లిప్‌లోని 3వ భాగంలో విద్యార్థులు కూర్చునే అమరిక విధానాన్ని, వివిధ వర్గాల వారిగా అమర్చి ఉపాధ్యాయుడు వివక్షపూరిత ప్రవర్తనను ప్రదర్శిస్తాడు. వీడియోక్లిప్‌లో ఉపాధ్యాయునికి, సమాజ సభ్యులకు ఆసక్తికరమైన సంభాషణ జరుగుతుంది. *(డె5 - సె3 - 3.1సి)*

### స్పందనాత్మక ప్రశ్నలు

- వీడియో క్లిప్‌లో మీరు ఏమి చూసారు ? తరగతి గదిలో ఉపాధ్యాయుడు పిల్లల మధ్య భేదాలను ఏవిధంగా సృష్టిస్తున్నాడు?

5వ రోజు





- అటువంటి తరగతిగది నుండి వచ్చిన విద్యార్థుల ఆలోచన ధోరణి ఏ రకంగా ఉంటుంది? అది వారి శ్రేయస్సును ఎలా ప్రభావితం చేస్తుంది?
- పాఠశాల ఉపాధ్యాయుల ఆచరణకి సామాజిక సభ్యుల ప్రతిస్పందన ఎలా ఉంది?
- వీడియోక్లిప్ నందు చూపిన తరగతి గదిలో ఏ ఇతర ఆచరణలు ఉండవచ్చని మీరు అనుకుంటున్నారు?
- ఉపాధ్యాయుడు వివక్షను చూపిన సందర్భంలో ప్రధానోపాధ్యాయుడు ఏమి చేసి ఉండాల్సింది?
- వివక్షపూరిత సందర్భంలో ప్రధానోపాధ్యాయుడు సామాజిక సభ్యులతో ఏవిధంగా ప్రతిస్పందించాలి?

### సౌకర్యకర్తకు సూచనలు

ఈ సెషన్ చాలా సున్నితమైనది, ఎందుకనగా ఇది కుల మరియు లింగ వివక్షతలకు సంబంధించిన అంశాలను చర్చిస్తుంది మరియు వీడియోలో చూపించిన ఆ బాలిక దళిత వర్గానికి చెందినది. ఇక్కడ ముఖ్యంగా గమనించవలసినది ఇది కేవలం కులం, జెండర్‌కి సంబంధించిన సమస్య మాత్రమే కాదు – వర్గం, జాతి మరియు ఇతర రకాలైన బహిష్కరణలు కూడా ఉంటాయి. చర్చ పరిధి ఈ వీడియోను దాటి వివిధ రూపాల్లోని బహిష్కరణలను కూడా చేరాలి.

*(డె5 – సె3 – కృత్యం 3.1; డె5– సె3, కృత్యం 3.1సి ; డె5– సె3, కృత్యం 3.1 – వీడియో క్లిప్ ది ఫిల్మ్ "ఇండియా అన్‌టచ్‌డ్")*

**5వ రోజు**

### కీలక సందేశాలు

- పాఠశాల బయట, లోపల వివిధ బహిష్కరణ రూపాలున్నాయి. వీటిని తెలుసుకోవడమే  పాఠశాలలో సమ్మిళిత ప్రదేశాల ఏర్పాటుకు మొదటిఅడుగు.
- సమ్మిళితము పాఠశాలలకు ఒక సంపద లాంటిది. ప్రతి ఒక్కరికి చదువుకొనే హక్కు వుంటుంది. కులము, తరగతి, వర్గము మరియు జెండర్ (లింగము) తో సంబంధం ఉండదు.

### సెషన్ 4 : తరగతి గదులలో మరియు పాఠశాలలో సమ్మిళిత సంస్కృతి ఏర్పాటు చేయటం

| సెషన్ -4 | సమయం 14.45 నుండి 17.00 గంటలకు | |
|---|---|---|
| కృత్యాలు | కాలం (ని.లలో) | ఆశించిన ఫలితం |
| సమ్మిళితసంస్కృతిని పెంపొందించే ప్రక్రియపై సమూహ కృత్యం | 30 | తరగతి గదిని మరియు పాఠశాలను సమ్మిళితం చేయు వ్యూహాలను రూపొందించే సామర్థ్యం పొందడం మరియు పాఠశాల అనుభవాలను బలోపేతం చేయుటకు సామాజిక వనరులను వినియోగించుకునే సామర్థ్యం కలిగిఉండటం. |
| సమూహం చేత ప్రదర్శన | 45 | |

## కృత్యం 4.1 : విలీనత కోసం వ్యూహాలను రూపొందించడం

### కృత్యం ఎలా నిర్వహించాలి?

**పద్ధతి:** సామూహిక కృత్యం తరువాత ప్రదర్శనలు

### అనుసరణీయ సోపానాలు

- ముందు సెషన్స్‌లో జరిగిన చర్చానుసారం భాగస్వామ్యులను 3 గ్రూపులుగా విభజించడమైనది.
- పాఠశాలలో సమ్మిళితాన్ని అమలు పరచటానికి, తరగతిలోని పిల్లలందరూ పాల్గొని అభ్యసించేందుకు, పాఠశాలలో సమ్మిళిత స్ఫూర్తిని బలపరిచేందుకు సమాజ వనరులను కూడగట్టేందుకు, అవసరమైన వ్యూహాలపై ఈ మూడు జట్లు పనిచేస్తాయి.
- ముందు సెషన్లలో జరిపిన చర్చపై ఈ మూడు సమూహాలు ప్రతిస్పందించి, తరగతి గదులలో మరియు పాఠశాలలో వివిధ రూపాలలో దూరంగా వుంచబడే సందర్భాలను అవగాహన చేసుకొనుటకు సూచనలను పొందును మరియు వివక్షత వలన పాఠశాల, సమాజాన్ని ఎలా దూరంగా ఉంచునో తెలుసుకొనును.
- ఏ రకమైన వ్యూహాలద్వారా సమ్మిళితానికి అవకాశం ఉంటుందో సమూహాలు సమాలోచనలు చేస్తాయి. సమూహపని తర్వాత ఆ మూడు గ్రూపులు పెద్ద సమూహం ముందు ప్రదర్శిస్తాయి, సౌకర్యకర్త సమ్మిళిత ప్రక్రియపై చర్చను ముందుకు తీసుకువెళ్తారు.

### సౌకర్యకర్తకు సూచనలు

ప్రత్యేకంగా సమ్మిళితానికి సంబంధించిన వ్యూహాలు రూపొందించుటకు సమూహాలకు సౌకర్యకర్త యొక్క సహాయం అవసరం.


5వ
రోజు


***పాఠశాల:***

- పాఠశాలలో పిల్లలు "దూరంగా ఉంచబడే" అవకాశమున్న స్థలాలు, కార్యక్రమాలు ఏవి? (పాఠశాల హాజరు, ప్రార్థన సమావేశం, పాఠశాలలోని పనులు – బకెట్‌లో నీరు నింపటం – ఆటస్థలంలో, కొన్ని గదులలో మరియు పఠన సామగ్రి – అందరు పిల్లలకు గ్రంథాలయం అందుబాటులో ఉందా, ప్రత్యేక అవసరాలు గల పిల్లల కదలిక, సహపాఠ్య కార్యక్రమాలు, పాఠశాల వార్షిక పండుగలు మొదలుగునవి)
- పై నిర్వచించిన పాఠశాల ప్రదేశాలలో సమ్మిళితతను తీసుకువచ్చుటకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ ఆచరణలు ప్రారంభించాలి?

***తరగతి గది:***

- తరగతి గదిలో పిల్లలు కూర్చునే అమరికలు ఏమిటి?
- తరగతిగదిలో వివిధ కులాల, వర్గాల పిల్లల మధ్యగల దూరాన్ని ఎట్లా తగ్గిస్తావు? దీనికి సమర్థవంతమైన వ్యూహాలు ఏమై ఉండవచ్చు.





- విద్యార్థుల అభ్యసన వేగములో మరియు వారి అవగాహన స్థాయిలలో భేదాలు ఉండవచ్చు. ఉపాధ్యాయులు, అభ్యాసకుని ప్రత్యేక అవసరాలపై శ్రద్ధవహించకపోవచ్చు అలాంటి సమస్యలను ఎలా పరిష్కరిస్తారు?

**సమాజం**

- పిల్లలు పాఠశాలకు రాని సమాజాలతో ఏ విధంగా సంప్రదింపులు చేయాలి?
- పాఠశాల ప్రదేశాలలోని వివక్షతను సమాజంలో చర్చనీయాంశాలుగా మార్చే మార్గాలేవి? వాటిని సమాజానికి ఎలా వివరిస్తారు? సమాజానికి ఎలా హామీనిస్తారు?
- పిల్లలకు ప్రయోజనం చేకూర్చే జ్ఞాన సముదాయాలు సమాజంలో వున్నాయా?
- పిల్లల బోధనాభ్యసన అనుభవాలను బలోపేతం చేసే సమాజ వనరులను పాఠశాలలో తరగతి గదుల్లో ఎలా ఉపయోగించగలుగుతాము?

## ముఖ్య సందేశాలు

- పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారి పాఠశాలలు, తరగతి గదుల్లో సమ్మిళిత ప్రదేశాలను ఏర్పరచడం సాధ్యమేననే అవగాహనను పొందే అవసరంవుంది.
- పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా సమ్మిళిత ప్రదేశాలు ఏర్పాటుచేయడం మీ నియంత్రణలోనే వుంది.
- సమ్మిళిత ప్రక్రియ పాఠశాలలోని ప్రతి సభ్యునికి మరియు ప్రతి పిల్లవానికి వివిధ రకాల అనుభవాలు పొందుటకు అవకాశాలను కల్పిస్తుంది. అందువలన ఇది పాఠశాల ప్రక్రియకు ఒక సంపదలాంటిది.

**5వ**
**రోజు**

### సెషన్ 5 : నా పాఠశాలలో అభిలషణీయ బోధనాభ్యసన మార్పుకు ప్రారంభ ప్రక్రియ

| సెషన్ - 5 | సమయం 17.00 నుండి 17.30 గంటలకు | |
|---|---|---|
| **కృత్యాలు** | **కాలం (ని.లలో)** | **ఆశించిన ఫలితం** |
| వ్యక్తిగత రాత అభ్యాసం | 10 | ఈ ప్రధాన క్షేత్ర అభ్యసనాన్ని క్రోడీకరణ చేయగలగడం. |
| పెద్ద సమూహంలో అభిప్రాయాలను పంచుకొనుట | 20 | |

## కృత్యం 5.1 : క్రోడీకరణ

### కృత్యం ఎలా నిర్వహించాలి?

**అనుసరణీయ సోపానాలు**

- బోధనాభ్యసన ప్రక్రియపై అభిలషణీయ మార్పును గూర్చి సభ్యులు అభ్యసనను క్రోడీకరించడం కోసం ఈ సెషన్ ఉద్దేశింపబడినది
- అభిలషణీయ బోధనాభ్యసన మార్పుకు సంబంధించి వారి వారి పాఠశాలల్లో ఈ ప్రక్రియపై చొరవచూపుట గురించి వ్యక్తిగతంగా రాస్తారు.
- సభ్యులని పెద్ద సమూహంలో అభిప్రాయాలను పంచుకొనుటకు ప్రోత్సహించాలి.

**సౌకర్యకర్తకు సూచనలు**

వ్యక్తిగతంగా సభ్యులు రాసిన అంశాలను అందరితో పంచుకొను సందర్భంలో సౌకర్యకర్త వాటిలోని ముఖ్యాంశాలను బోర్డుపైన రాయాలి.

వారు రాసిన అంశాలను పంచుకొను సందర్భంలో వారి పాఠశాలలో చేయాలనుకుంటున్న విషయాలు చెప్పేటప్పుడు తరచుదనం, కాలపరిమితికి సంబంధించిన అంశాలను దృష్టియందు ఉంచుకోవాలి.

ఉదాహరణకు ఒక వేళ సభ్యులు అభిప్రాయాలను పంచుకొను సందర్భంలో తాను తరగతి గదులను క్రమం తప్పకుండా పరిశీలిస్తానంటే – పరిశీలన రెండు నెలలకా లేదా మూడు నెలలకా అనునది తెలుసుకోవాలి.

అభిలషణీయ బోధనాభ్యసన మార్పుకు అవసరమయ్యే ప్రక్రియలకి వారు కంకణబద్ధులు కావడం ముఖ్యం.

**5వ**
**రోజు**






5వ
రోజు

## నోట్సు

## నోట్సు

5వ రోజు



ప్రధాన క్షేత్రం - 4

# బృందాల నిర్మాణం మరియు నాయకత్వం



**6వ రోజు**

## 6వ రోజు సౌకర్యకర్త చెక్‌లిస్ట్
### (ప్రధాన క్షేత్రం –4: బృందాల నిర్మాణం మరియు నాయకత్వము)

### 6వ రోజు:

**ఈ రోజుకు కావలసిన వనరులను సమకూర్చుకున్నారా?**

1. బృందం పై పవర్ పాయింట్ ప్రదర్శన (D6 - S1 - 1.1) ☐
2. కేస్‌స్టడీస్ పై అచ్చుప్రతి (D6 - S3 - 3.1a) ☐
3. సమూహ గతిశీలత –మాత్రికపై అచ్చుప్రతి (D6 - S3 - 3.16) ☐
4. "నేనైతే, మనమైతే" పేరుగల వనరు (D6 - S4 - 4.1) ☐

**ఈ క్రింది వనరులను సరిచూసుకోండి.**

1. చార్టులు ☐
2. స్కెచ్ పెన్నులు ☐
3. తెల్లకాగితాలు ☐
4. లాప్‌ట్యాప్ / కంప్యూటర్ ☐
5. ప్రొజెక్టర్ ☐
6. పవర్‌పాయింట్ ప్రదర్శన యొక్క చేతిప్రతులు ☐
7. నాణ్యతగల స్పీకర్లు ☐



## 6వ
## రోజు

### పరిచయం...

పాఠశాల అనేది సభ్యులతో కూడిన ఒక విభాగం. ఇందలి సభ్యులందరు నిర్వచించిన లక్ష్యాల దిశగా కలిసి పనిచేయుదురు. ఇది సమర్థవంతంగా జరగటానికి బృంద నిర్మాణం మరియు బృంద నాయకత్వం అనేది పాఠశాల నాయకుని యొక్క ప్రధానపాత్రగా పరిగణింపబడుతుంది. బృందంగా పనిచేయడమన్నది పాఠశాల చక్కటి పనితీరుకు సహాయపడటం మాత్రమే కాకుండా సభ్యులు సమస్యలను, సవాళ్ళను అధిగమించే నూతన మార్గాలను, పోకడల ను తమలో తాము పంచుకోవడం ఫలితంగా ప్రతి సభ్యుడి సామర్థ్యమును, నైపుణ్యాన్ని పెంపొందిస్తుంది. విలువలు మరియు నైపుణ్యాలతో కూడిన సమర్థవంతమైన జట్లను నిర్మించటం మరియు వాటి సుస్థిరతకోసం ఈ ప్రధానక్షేత్రం కృషిచేస్తుంది. ఈ ప్రధానక్షేత్రం పాఠశాల నాయకులకు జట్టు ఏర్పాటు ప్రక్రియ, సహకారము, సమూహ గతిశీలత, సంఘర్షణల నియంత్రణ సమర్థవంతమైన సమాచార మార్పిడి మొదలగు అంశాలను అర్థము చేసుకొనుటకు నాయకులకు సహాయపడుతుంది. ఈ ప్రక్రియలో జట్టు సభ్యుల వృత్తిపరమైన అభివృద్ధికి అవకాశాలు సృష్టించబడతాయి.

### ఈ రోజు సమగ్ర వీక్షణ

| 6వ రోజు | | |
|---|---|---|
| సెషన్ | విషయం | సమయం (నిమిషాలలో) |
| 1 | బృందాలను అర్థంచేసుకోవడం | 75 నిమిషాలు |
| 2 | ఉద్దేశ్యపూర్వక చర్చల కొరకు సందర్భాలను కల్పించడం. | 120 నిమిషాలు |
| 3 | సమూహ గతిశీలత, సంఘర్షణల సర్దుబాటు. | 90 నిమిషాలు |
| 4 | బృంద నాయకుడిగా బృందాన్ని తయారుచేయుట. | 90 నిమిషాలు |

## సెషన్ - 1: బృందాలను అర్థంచేసుకోవడం

| సెషన్ -1 | 9.30 నుండి 10.45 వరకు | |
|---|---|---|
| కృత్యాలు | కాలం (ని.లలో) | ఆశించిన ఫలితం |
| బృందాలను అర్థంచేసుకోవడం | 40 ని. | జట్టు అర్థము మరియు ఉద్దేశ్యమును |
| బృందానికి ఒక చిహ్నాన్ని తయారుచేయుట. | 35 ని. | భాగస్వాములు అవగాహన చేసుకొనుట. |

## కృత్యం: 1.1: బృందాలను అర్థంచేసుకోవడం

### కృత్యాన్ని ఎలా నిర్వహించాలి?

**పద్ధతి :** విస్తృత సమూహ చర్చ మరియు చిన్న సమూహ కృత్యము

### అనుసరణీయ సోపానాలు


1. ఒక జట్టు విజయానికి దారితీసిన మరియు దోహదకారి అయిన అంశాలను వారి అనుభవాలతో జట్టు సభ్యులుగా, సహచరులతో ఆలోచన చేయమని (కేవలం పాఠశాల నుండి కాక వారి జీవితానుభవాల నుండి) భాగస్వామ్యాలను సౌకర్యకర్త కోంతారు.
2. సౌకర్యకర్త క్రింది ప్రశ్నలను జట్టుకు సంధిస్తూ వారి ప్రతిస్పందనలను నల్లబల్లపై వ్రాస్తారు. విస్తృత సమూహ మేధోమథనం తరువాత అందు వెలుగుచూసిన అంశాలైన 'జట్టు విజయానికి ప్రోత్సహించే ప్రధాన కారకములు మరియు జట్టు ప్రదర్శనను తగ్గించే కారకాలను' నల్లబల్లపై క్రోడీకరించును.
3. ఒక వనరుగా జతచేయబడిన పవర్‌పాయింట్‌ను ప్రదర్శించును.
   (D6 - S1 - 1.1: Day 6, Session 1, Activity 1.1 జట్టుపై పవర్‌పాయింట్ ప్రదర్శన)
4. పవర్ పాయింట్ ప్రదర్శనకు సంబంధించిన చేతి ప్రతులను భాగస్వాములందరికి పంపిణీ చేస్తారు.

### స్పందనాత్మక ప్రశ్నలు

- కార్యశాలలో మనకు చిన్న సమూహపు కృత్యాలు చాలా వున్నాయి. సమూహంలో పనిచేయటం, బృందంలో పనిచేయటం ఒకటే అని మీరు అనుకుంటున్నారా? సమూహానికి, బృందానికి గల తేడా ఏమిటి?
- పాఠశాల నాయకుల వివిధ పాత్రలపై స్పందించేందుకు ప్రయత్నం చేయండి. ఏ పనులను వ్యక్తిగతంగాను, ఏ పనులను ఇతరుల సహాయంతోను చేయగలం?

6వ రోజు





- ఒక పాఠశాలలో అత్యవసర పరిస్థితి ఏర్పడే అవకాశాలున్నాయా? ఆ అత్యవసర పరిస్థితిని చక్కదిద్దుటకు జట్టుగా ఎలా ఏర్పడతాము? అత్యవసర పరిస్థితుల నిర్వహణకు బృందాలను ఎలా ఏర్పాటుచేయాలి?
- మీ ఉద్దేశ్యంలో కలిసి పనిచేయుటలోని లాభనష్టాలు ఏమిటి?
- "చక్కటి జట్టు పనిలో" భావవ్యక్తీకరణ ప్రాముఖ్యత ఏమిటి? బృంద సభ్యులకు పాత్రల పంపిణీ ఏవిధంగా చేస్తారు?
- జట్టు లక్షణాలను క్రోడీకరిద్దాం. జట్టు అనేదానికి ఒక లక్ష్యంగాని లేదా ప్రయోజనంగాని ఉందా? బృందానికి భాగస్వామ్య ఫలితం వుంటుంది?
- మీ ఆలోచనలో బృంద నాయకునికి ఉండవలసిన లక్షణాలు ఏవి?

**సౌకర్యకర్తకు సూచనలు:**

ఈ రోజు మొదటి సెషన్‌నందు సౌకర్యకర్త జట్లుగా పనిచేయునప్పుడు భాగస్వాములు పొందే అనుభవాల ను నేర్పుగా రాబడుతూ కూర్చవలసియున్నది. సమూహము మరియు జట్టు మధ్య ఒక ముఖ్యమైన వ్యత్యాసమున్నది. సమూహం అనేది తాత్కాలిక నిర్మాణంతో, దీర్ఘకాల లక్ష్యం లేకుండా తక్కువగా నిర్వచించిన పాత్రతో, ఒక రీతిలో పనిచేయును. మరొకవైపు జట్టు అనేది స్పష్టమైన, నిర్దిష్ట లక్ష్యంతో, జట్టు సభ్యుల పాత్రపై స్పష్టతతో ఏర్పడి నిర్వహించబడుతుంది. జట్టు సభ్యులకు వారికి కేటాయించిన పనికి వారు ఎలా బాధ్యులు అవుతారో స్పష్టంచేయుట కూడా ముఖ్యమే. ఆశించిన ఫలితాల సాధన మరియు ఒక ప్రయోజనం కోసం కలిసి పనిచేయుట మొదలైన కృత్య అవసరాలకు జట్టు అనేది ఒక నిర్మాణాత్మక ప్రతిస్పందన అనే సందేశాన్ని అందించేందుకు సౌకర్యకర్త ప్రయత్నించును. పాఠశాల పనితీరును సులభతరం చేయుటకు ఊహించని సవాళ్ళను ఎదుర్కొనుటకు జట్లు సహాయపడతాయి. (వనరుగా ఇచ్చిన ఉదాహరణలతో కూడిన స్లైడులను సౌకర్యకర్త ఈ చర్చకు ఉపయోగించుకొనవచ్చును)

**కీలక సందేశం**

- భాగస్వామ్య ప్రయోజనము మరియు ఆశించిన ఫలితాలను మనసునందుంచుకొని జట్టు నిర్మించబడాలి.
- సమర్థవంతమైన పాఠశాల పనితీరుకోసం, పాఠశాల నాయకుని పనిని పంపిణీ చేయుటకు జట్లు సహాయపడతాయి.
- వ్యక్తి యొక్క సామర్థ్యాలు, నైపుణ్యాల మీద జట్లు నిర్మించబడతాయి.

## కృత్యం 1.2: జట్టు కొరకు ఒక చిహ్నాన్ని తయారుచేయడం

**పద్ధతి:** సమూహ కృత్యము మరియు ప్రదర్శన

**అనుసరణీయ సోపానాలు**

భాగస్వాములు 5 – 6 సభ్యులుగా చిన్న సమూహాలుగా తమను తాము విభజించుకొని, తమ జట్టును సూచించడానికి ఒక చిహ్నాన్ని ఏర్పరచుకుంటాయి. వారు ప్రాతినిధ్యం వహిస్తున్న జట్టుకు ఆశయంతో ఒక

చిహ్నాన్ని గీయుటకు భాగస్వామ్యులందరు ఆలోచన చేయాలి. విద్యాపరమైన లేక సహపాఠ్య అంశాలపై ఈ జట్లు ఆలోచన చేయవచ్చును. చిన్న సమూహాలను ముగింపు తరువాత ప్రతి జట్టు విస్తృత సమూహానికి చిహ్నాన్ని అందిస్తుంది. జట్టు చిహ్నానికి దారితీసిన అంశాలను మరియు జట్టును గురించి ఆ చిహ్నం ఎలా ప్రాతినిధ్యం వహిస్తుందో జట్టు నాయకుడు చర్చిస్తాడు.

### సౌకర్యకర్తకు సూచనలు

చిన్న సమూహాలచే నిర్వహించబడే కృత్యము కలిసి ఆలోచించుట, భాగస్వామ్య నిర్ణయ అనుభవాలు ఉమ్మడి ఉద్దేశ్య దిశగా పనిచేయుటం మొదలైన వాటన్నిటి సాధనములుగా ఉంటాయి. అంతేకాక భాగస్వాములందరు ఒకరి గురించి ఒకరు తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది.

## సెషన్ – 2: ఉద్దేశ పూర్వక చర్చల కొరకు సందర్భాలను కల్పించడం: సిబ్బంది సమావేశం

| సెషన్ -2 | 11.00 నుండి 13.00 వరకు | |
|---|---|---|
| **కృత్యాలు** | **కాలం (ని.లలో)** | **ఆశించిన ఫలితం** |
| సిబ్బంది సమావేశ నిర్వహణ: అనుకరణ పాత్రాభినయం | 60 ని. | అజెండా ఆధారిత సిబ్బంది సమావేశ నిర్వహణ ప్రాముఖ్యతను; సమావేశం నిర్వహించే ప్రక్రియను |
| సిబ్బంది సమావేశ సంసిద్ధత గురించి విస్తృత సమూహంతో సింహావలోకనం | 60 ని. | తీసుకున్న నిర్ణయాల పురోగతిని సమీక్షించడాన్ని భాగస్వాములు అవగాహన చేసుకొనుట. జట్టు సమావేశాల నాణ్యతను ప్రభావితం చేసే నాయకత్వ ప్రవర్తనపై భాగస్వాములు ప్రతిబింబిస్తారు. |

**6వ రోజు**


## కృత్యం-2.1 : సిబ్బంది సమావేశం నిర్వహణ


### కృత్యాన్ని ఎలా నిర్వహించాలి?

**పద్ధతి:** అనుకరణ పాత్రాభినయం అనంతరం విస్తృత సమూహ చర్చ మరియు సింహావలోకనం.

### అనుసరణీయ సోపానాలు

సౌకర్యకర్త ఒక పాత్రాభినయం కోసం రెండు విభిన్న అనుకరణలను అందజేస్తాడు. మూడు దృశ్యాలలోను 8-12 భాగస్వాముల సమూహంతో ఒక పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా నటిస్తాడు. సౌకర్యకర్త ఒక భాగస్వామిని కింద ఇచ్చిన దృశ్యం-1 ని రోల్ ప్లే చేయమని అడగవచ్చు, కాని దృశ్యం-2 ను సమర్థవంతమైన సిబ్బంది సమావేశం కొరకు తానే చేయాలి.





- 8 – 12 మంది వ్యక్తులు పాఠశాల సిబ్బందిగా, మిగిలినవారు పరిశీలకులుగా వ్యవహరిస్తారు. ఈ మూడు పాత్రాభినయాల్లో సిబ్బంది పాత్రను పోషించే వారు, ఏ నిర్థిష్ట పాత్రను పోషించక, సిబ్బంది సమావేశాలను నడిపిస్తున్న (ప్రధానోపాధ్యాయునిగా వ్యవహరిస్తున్న) వ్యక్తికి సమాధానాలనిస్తారు. పరిశీలకులుగా వ్యవహరిస్తున్న భాగస్వామ్యులు, ప్రధానోపాధ్యాయుడు అనుసరించిన నిర్థిష్ట ప్రవర్తనను, సిబ్బందిపై దాని ప్రభావమును గుర్తించవలసి ఉంటుంది.
- ఒక నిర్థిష్ట నాయకత్వ శైలిని అనుసరించే ప్రధానోపాధ్యాయుడు ఈ కృత్యాన్ని రెండు లేక మూడు సందర్భాలలో పునరావృతం చేస్తాడు. అనుసరించిన శైలిలో దేనినీ ప్రధానోపాధ్యాయుడు ఎవరికీ వివరించడు. ప్రతి పాత్ర అనుకరణ సంక్షిప్తంగాను, 5–6 నిమిషాల వ్యవధిలో ఉండాలి. అయితే సమర్థవంతమైన సమావేశ దృశ్యం-2 నందు పాత్రాభినయం 8–12 నిమిషాలు ఉండవచ్చును.
- సన్నివేశాలన్నింటిలో సౌకర్యకర్త ప్రధానోపాధ్యాయుడి పాత్రను పోషిస్తూ పాఠశాలలో తరగతులను పరిశీలిస్తున్న నేపథ్యంలో తిరిగివచ్చి తన సిబ్బందితో వారి యొక్క బోధనా విధానం ప్రతిస్పందన రీతిలో సాగాలని చర్చిస్తారు.
- ప్రతి పాత్ర అనుకరణ చివర లేదా మూడింటి చివర, సౌకర్యకర్త పరిశీలకుల నుండి వారి ప్రతిస్పందన అంశాలపై నిర్ణయం తీసుకోవచ్చును. “సిబ్బంది సమావేశాలలో ఏమి జరుగుతుంది, సిబ్బందిపై సమావేశ ప్రభావం ఎంతవరకు ఉంటుంది, ప్రవర్తనలు, లక్షణాలు” అనే అంశాల జాబితాను తయారుచేయాలి.

**6వ**
**రోజు**

## దృశ్యం – 1: సౌకర్యకర్తకు / భాగస్వామికి పాత్రాభినయం చేయుటకు వ్రాతప్రతి

శారీరక భాష, ముఖ్య కవళికలు, స్వరములో అనూహ్యమార్పులతో ప్రధానోపాధ్యాయుడు వస్తారు. తరగతి గదులను తిరిగానని, అవసరమైన పరస్పరాధారిత బోధనాపద్ధతులు పాఠశాలలో ఉపయోగి ంచుటలేదనిచెప్తాడు.

సిలబస్ పూర్తవుతున్నందున పాఠ్యాంశాల ప్రగతి మరియు పాఠశాల పనితీరును పరిశీలించుటకు జిల్లా కార్యాల యము నుండి ప్రత్యేకంగా ఒక వ్యక్తి వచ్చే అవకాశం ఉన్నందున, ఈ తీరు వెంటనే మారాలని అంటాడు. పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంపై తన గౌరవం పడిపోయే ప్రమాదంపై జిల్లా విధ్యాశాఖాదికారి కి పాఠశాలపట్ల సదభిప్రాయం ఏర్పడాలనే విషయాలపై ప్రధానోపాధ్యాయుడు ఉపన్యసించును.

ఏ సందర్భంలోనూ, ప్రధానోపాధ్యాయుడు సిబ్బందితో చర్చకు ఉత్సాహపడడు. మార్పు ఎందుకు అవసరమో, మార్పు ఎలా వస్తుందో అన్న దాని గురించి ఎలాంటి వివరణ ఇవ్వలేదు.

ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతున్నప్పుడు ఇతరులు మాట్లాడుటకు అనుమతి ఇవ్వరు. ఒక వేళ ఎవరైనా అందుకు ప్రయత్నిస్తే వారు ఆ సమయంలో వినవలసిన అవసరమున్నదని చెబుతూ, వారిని నిశ్శబ్దంగా కూర్చోమని అంటారు. ఇంటరాక్టివ్ బోధనా పద్ధతులు వెనువెంటనే మొదలు పెట్టాలని, దీనికి అందరూ ఒప్పుకోవాలని ఆజ్ఞాపిస్తూ సమావేశం ముగుస్తుంది.

రేపటి నుండి దీనిపై పర్యవేక్షణ ఉంటుంది. సమావేశమంతయు, ‘నేను’, ‘నేను కోరుకుంటాను’ ‘నేను ఆశిస్తున్నాను’ అనే ఆజ్ఞాపరమైన పద్ధతిలో కొనసాగును.

## దృశ్యం - 2: సౌకర్యకర్తకు పాత్రాభినయం చేయుటకు వ్రాతప్రతి

ప్రధానోపాధ్యాయుడు ప్రతి ఒక్కరికి స్వాగతం పలుకుతూ పాఠశాలలో తాను లేని సమయంలో వారు చక్కగా పనిచేసినందుకు అభినందిస్తూ తాను 'ప్రతిస్పందనాత్మక బోధన అనే ఆసక్తికరమైన కార్యక్రమానికి హాజరై వచ్చానని ఈ ప్రతిస్పందనాత్మకమైన బోధనను మన పాఠశాలలో అన్వయించుటకు ఉపాధ్యాయుల అభిప్రాయాల ను తీసుకుంటాడు. తాను చూసిన ప్రతిస్పందనాత్మక బోధన ఎంతటి చక్కటి ఫలితాన్నిచ్చిందో, విద్యార్థులు ఎంత చక్కగా స్పందించారో వివరించే లఘుచిత్రాల గురించి వారికి తెలియజేస్తాడు. ఈ ప్రతిస్పందనాత్మక బోధనాపద్ధతి మరియు వాటి విలువలపై వ్యాఖ్యలు మరియు ప్రశ్నలను ఆహ్వానించును. విద్యార్థుల కొరకు దీనిని అమలుచేయుటకు పాఠశాల ప్రయత్నించాలని, వీని కొరకు ఉపాధ్యాయులు సౌకర్యవంతంగా ఉండాలని చెబుతాడు. ఒకవేళ ఎలాంటి సమాధానాలు రాకపోయినా, అవాస్తవిక సమాధానాలు ఇచ్చినా ప్రధానోపాధ్యాయుడు ఈ సంభాషణను చిన్న సమూహమునకు పరిశీలన నిమిత్తం అప్పగించి అమలుకు అవసరమైన సరియైన సమాచారాన్ని రాబడతాడు.

అన్ని చర్యలు, ప్రయోజనాల పట్ల వాస్తవికతను, సిబ్బంది స్పందనను ప్రధానోపాధ్యాయుడు గ్రహించును. తరువాత జరగబోయేదేమిటి అనే విషయంపై అందరికి స్పష్టత ఉన్నది. సూచనలు ఇవ్వడానికి చిన్న సమూహాలకు ఒక నెల రోజుల సమయం ఉంటుంది. వచ్చే సమావేశంలో విషయాలను మొత్తముగా సిబ్బంది చర్చిస్తారు. ప్రతిస్పందనాత్మక బోధనారీతిలో బోధించగలిగిన ఏదైనా ఒక పాఠ్యాంశాన్ని, ఆసక్తి కలిగిన ఒక ఉపాధ్యాయుడు బోధించుటకు, ప్రధానోపాధ్యాయుడు ఆహ్వానిస్తారు. మిగిలిన ఉపాధ్యాయులను తరగతి గది పరిశీలకులుగా ఆహ్వానించబడతారు. సమావేశం జరుగుతున్నంతసేపు ప్రధానోపాధ్యాయుడు 'మనం' అనే పదాన్ని ఉపయోగిస్తూ సమూహ భాగస్వామ్యాన్ని నొక్కి చెపుతారు.


6వ
రోజు


## దృశ్యం - 3: (ఐచ్ఛికం)

అవసరం ఉందని అనుకుంటే, విద్యార్థుల జ్ఞానార్జనం మెరుగుపడడానికి సహాయం చేస్తుందని సౌకర్యకర్త భావించినచో ఒక పాత్రను స్వీకరించడం ద్వారా దృశ్యం-3 ను ఏర్పాటుచేయవచ్చును. ఈ సందర్భంలో సమర్థవంతమైన సిబ్బంది సమావేశం పెట్టుకొని 5-6 నిమిషాల వ్యవధిలో ఒక చిన్న సెషన్ ప్రదర్శించుటద్వారా (అనుకరణ విధానంలో తరగతి గదియందు తన సిబ్బందితో ఇంటరాక్టివ్ బోధనా పద్ధతి ప్రదర్శించుటకు) సౌకర్యకర్త ముందడుగు వేయవచ్చును.

**స్పందనాత్మక ప్రశ్నలు :** పాత్రాభినయాలు పూర్తయిన తరువాత ప్రధానోపాధ్యాయుడు పోషించిన పాత్ర లక్షణాలు, ప్రవర్తన, సిబ్బంది సమావేశ నిర్వహణకు అనుసరించిన ప్రక్రియలపై పరిశీలకులుగా వ్యవహరించిన భాగస్వాముల అభిప్రాయములను తెలియజేయమని సౌకర్యకర్త కోరును.

తరువాత సౌకర్యకర్త రెండు సన్నివేశాలలోని ప్రవర్తనను ప్రక్రియలలోని భేదాల జాబితాను బోర్డుపై వ్రాస్తాడు. సమర్థవంతమైన సిబ్బంది సమావేశం యొక్క లక్షణాల గురించి విస్తృత సమూహంలో నిర్వహించిన అంశాల ను సింహావలోకనం చేస్తాడు.





విద్యార్థుల యొక్క ఫలితాలను మెరుగుపరచుటకు బృంద సభ్యులందరు తమ జ్ఞానాన్ని, నైపుణ్యాలను పెట్టుబడిగా పెట్టడం, జట్టు సమర్థవంతంగా పనిచేయడం, బృందంలో భాగస్వామ్యులుగా భావించటం సమర్థవంతమైన సమావేశం యొక్క లక్షణాలు.

6వ
రోజు

## సమర్థవంతమైన సిబ్బంది సమావేశ నిర్వహణకు మార్గదర్శక సోపానాలు

### *ఒక విద్యా సంవత్సరంలో సిబ్బంది సమావేశాలు నిర్వహించే తరచుదనం*

- సిబ్బంది సమావేశాలు ఎప్పుడు నిర్వహించాలని ఎలా నిర్ణయం చేస్తాము? ఇది సమయ ఆధారితమా? (త్రైమాసిక, నెలసరి లేక సంవత్సర ప్రారంభంలో) లేదా కొన్ని సమస్యలు చర్చించడానికి సమావేశాలు జరుగుతాయా?

### *సిబ్బంది సమావేశం యొక్క ఉద్దేశము*

- సిబ్బంది సమావేశాలు అనేక ప్రయోజనాల కొరకు ఉండవచ్చును. విద్యాసంవత్సర ప్రణాళిక తయారీ, కాల నిర్ణయ పట్టిక తయారీ, ప్రభుత్వ ఉత్తర్వులను చర్చించుట కొరకు, ప్రభుత్వం జారీచేసిన పత్రాలకు ప్రత్యుత్తరం ఇచ్చుట, విద్యార్థి ఉపకారవేతన పంపిణీ, పాఠ్యపుస్తక పంపిణీ, యూనిఫారాలు పంపిణీ మొదలైనవి.
- ఏ ఇతర ప్రయోజనాలను ఆశించి సమావేశాలు జరుగుతాయి? విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు సిలబస్‌ను అవగాహన చేసుకోవడం, విద్యార్థి మరియు ఉపాధ్యాయుల పురోగతిని సమీక్షించడం, ఉపాధ్యాయుల వృత్తిపరమైన నైపుణ్యాల అభివృద్ధిని చర్చించుట, ఉపాధ్యాయుల మధ్య సంఘర్షణల నిరోధం, సమాజం నుండి సహాయం తీసుకోవడం మొదలైన అంశాలు మన సిబ్బంది సమావేశ అంశా \|>± ఉండాలి. ఈ అంశాలు ముఖ్యమైనవేనా?

### *సిబ్బంది సమావేశానికి ఎజెండా తయారుచేయుట*

- ముందస్తుగా సిబ్బంది సమావేశమునకై ఎలా ప్రణాళిక చేయాలి?
- 4–5 కీలక అంశాలను ఉపాధ్యాయులు స్పృశిస్తూ, సిబ్బంది సమావేశంలో పాల్గొనుటకు ఒక అజెండాను తయారుచేయును. సిబ్బంది సమావేశము కొరకు సమయం మరియు ప్రదేశమును ముందస్తుగా అందరకు తెలుపుటను పాఠశాల నాయకుడు ఎలా నిశ్చయపరచుకొనగలడు.
- ముందస్తు సమాచారం వలన ప్రయోజనము ఏమిటి? ఉదాహరణకు ఉపాధ్యాయులు సమావేశానికి సిద్ధమై, వారికి అవసరమైన సమాచారంతో రావడానికి సమయం లభిస్తుంది.
- వ్యక్తులకు పనిని కేటాయించుట లేదా జట్టును నిర్మించుట.
- సమావేశంలో చేసిన నిర్ణయాలను నమోదు చేయుటకు సమావేశములో ఒక సభ్యుడు ప్రత్యేకింపబడాలా? దీని వలన ఏ ప్రయోజనాలు ఉంటాయి?
- ఒక సభ్యుడికి ప్రత్యేకమైన విధిని (పనిని) ఎలా కేటాయిస్తారు. లేదా ఒక పనిని నిర్వహించుట కొరకు జట్టును ఎలా నిర్మిస్తారు.
- స్పష్టమైన కార్యాచరణ అంశాలు (Action points) మరియు ఫలితాలను సమావేశంలో పేర్కొనే ప్రయత్నం చేయండి. ఉదాహరణకు మూడవ తరగతి విద్యార్థులు ఆంగ్లమును చదువుటలో ఇబ్బందిని ఎదుర్కొంటున్నారని గమనించినపుడు, ఎప్పుడు, ఎలా, మీరు ఒక జట్టుగా సమస్య పరిష్కారం చేయగలరు? ఈ అంశాలన్నింటిని నమోదు చేయమని ఒక సభ్యుడిని కోరండి.

**ఎజెండా గుర్తించుట మరియు సిబ్బంది సమావేశ సమీక్ష**

- ఏ ఫలితాలను సాధించినదీ పరిశీలించుటలో ప్రతి సమావేశ అజెండా తదుపరి సమావేశంలో సమీక్షించబడాలి.

## కీలక సందేశాలు

- పాఠశాల కేంద్రీకృత సమస్యలు గుర్తించుటకు, చర్చించుటకు సిబ్బంది సమావేశాలు ముఖ్యమైనవి. అనేక సమస్యలను పరిష్కరించడానికి, మరియు పాఠశాల ప్రక్రియలను పెంచడానికి తోడ్పాటుకు ఈ సమావేశాలను సమర్థవంతమైన సాధనంగా ఉపయోగించవచ్చు.
- తీసుకున్న నిర్ణయంపై పురోగతిని క్రమానుగతంగా గుర్తించుటకు (ట్రాకింగ్) ప్రతి సమావేశానికి ఒక నిర్వచించబడిన అజెండా అవసరమవుతుంది.

### సెషన్ - 3: సమూహ గతిశీలత మరియు సంఘర్షణల సర్దుబాటు

| సెషన్ -3 | 14.00 నుండి 15.30 వరకు | |
|---|---|---|
| కృత్యాలు | కాలం (ని.లలో) | ఆశించిన ఫలితం |
| సమూహ గతిశీలత :చిన్న సమూహ కృత్యం | 10 ని. | ప్రజలు తమలో తాము ప్రతిచర్యలు ఎలా జరుపుకుంటారో అర్థంచేసుకోవడం ద్వారా భాగస్వాములు, సమూహ గతిశీలత మరియు జట్టులోని సంఘర్షణలను ఎలా పరిష్కరించాలో అన్నదానిని అవగాహన చేసుకుంటారు. |
| కేస్‌స్టడీని చదవటం | 20 ని. | |
| పెద్ద సమూహ చర్చ మరియు సమూహ గతిశీలత పై సూక్ష్మావలోకనం | 30 ని. | |
| జట్టులో విభేదాలు | 30 ని. | |

**6వ రోజు**


### కృత్య- 3.1 : సమూహ గతిశీలత

#### కృతాన్ని ఎలా నిర్వహించాలి?

**పద్ధతి:** చిన్న సమూహ కృత్యము మరియు విస్తృత సమూహ చర్చ

**అనుసరణీయ సోపానాలు**

భాగస్వాములు ప్రతి బృందంలో 10-12 సభ్యులతో నాలుగు బృందాలుగా విభజించబడతారు. ఈ విభజన యాదృచ్ఛికంగానైనా లేక వారి సొంత ఎంపికల ద్వారానైనా చేయవచ్చును. ప్రతి భాగస్వామికి ఒక చిన్న కాగితపు ముక్క ఇచ్చి, మరొక భాగస్వామి పేరు వ్రాయమని అడుగవలెను. ఈ బృందాలకు క్రింది ప్రశ్నలు వేయవచ్చును.






ఈ సెషన్‌లో పనిచేయుటకు ఎవరు ఎవరితో కలిసి జతకడతారు? వారి బృందంలోని భాగస్వాముల పేర్లను మాత్రమే ప్రతి భాగస్వామి వ్రాయాలి.

- కాగితపు ముక్కలో తన పేరును మరియు తన జతతో కలిసి పనిచేసే భాగస్వామి పేరును వ్రాయవలసి ఉంటుంది. వారు వ్రాసిన దానిని గోప్యముగా ఉంచుతారు.
- భాగస్వాములు ఈ చిన్న కాగితపు ముక్కలను మడిచి సౌకర్యకర్తకు అందజేస్తారు.
- సౌకర్యకర్త కాగితపు ముక్కలతో పనిచేయునప్పుడు, భాగస్వాములు వ్యక్తిగతంగా చదవడానికి ఒక కేస్‌స్టడీని ఇస్తారు. వనరుగా జతచేయబడిన కేస్‌స్టడీ చదవుటకు 20 నిమిషాలు కేటాయించి భాగస్వాములకు ఇవ్వబడతాయి. *(D6 - S3 - 3.1a 6వ రోజు – సెషన్ 3– కృత్యం 3.1ఋ బృంద పనికి చేయవలసిన మార్పులు)* మునుపటి సెషన్‌ను కొనసాగించుటకు ఈ కేస్‌స్టడీని ఒక అభ్యాసముగా ఇవ్వవచ్చును. (సమర్థమంతమైన సమావేశాల నిర్వహణ – కొనసాగింపు) భాగస్వాములు కేస్‌స్టడీస్‌లను పరిశీలించే సమయంలో సౌకర్యకర్త వనరుగా జతచేయబడిన ఒక సంబంధ మాత్రికను రెండు జట్ల కొరకు చార్టుపై తయారుచేయును. *(D6 - S3 - 3.1b 6వ రోజు సెషన్ 3లో కృత్యం 3.1ఎ సమూహా గతిశీల మాత్రిక).*
- ఈ కృత్యములో సౌకర్యకర్త మరొక సహ సౌకర్యకర్త సహాయం తీసుకోవచ్చును. ఇరువురు సౌకర్యకర్తలు నాలుగు జట్ల కాగితాలను విడివిడిగా తెరుస్తూ వనరుగా జతచేయబడిన రేఖాచిత్ర ఆధారంతో నాలుగు వేర్వేరు చార్టు పత్రాలపై రేఖా చిత్రం గీయాలి.
- గరిష్ట స్పందనలు వచ్చిన భాగస్వామిని "నక్షత్రం" (star) గుర్తు చేతను, పరస్పర స్పందనలు వచ్చిన భాగస్వామిని "పరస్పర ఎంపిక" (Mutual choice) గుర్తు చేతను
- ఎవరిచేత ఎంపిక కాబడని భాగస్వామిని "ఏకాకి" (Isolate) గుర్తు చేతను గుర్తించుము.
- 2 పటాలు ఒకేసారి పూర్తి అయిన వెంటనే ఈ కృత్యం ఎందుకు నిర్వహించబడినదో దాని నేపథ్యం తెలిపి, విస్తృత సమూహంతో పంచుకుంటారు. ఈ కార్యక్రమము 5 రోజుల తరువాత ప్రజలు, "సమూహాలు ఏర్పాటు చేసుకొనుట ప్రారంభించారా లేదా ఒక వ్యక్తిపై ఆధారపడుటను ప్రారంభించారా" అనే విషయాన్ని అవగాహన చేసుకుంటారు.

## స్పందనాత్మక ప్రశ్నలు

- ఫలితాలను చూచి భాగస్వాములు ఆశ్చర్యపోతారు. "నక్షత్రం" (star), "పరస్పర ఎంపిక" (Mutual choice), "ఏకాకి" (Isolate) అనే వాటిపై భాగస్వాముల అనుభూతిని అడగండి.
- నక్షత్రం, ఏకాకి (star, Isolate) లను ప్రజలు ఎలా ఎంపిక చేస్తారు? పరస్పర ఎంపికలో భాగంగా వారిలో వారి అనుభూతి ఏమిటి?
- జట్టుగా లేక సమూహంగా పనిచేయుటకు star, Isolate, Mutual choice లు ఏ విధంగా ప్రభావితం చేస్తాయి?
- వారి పాఠశాలలో ఇలాంటి సమూహాల ఏర్పాటు జరగడం వారు చూశారా?
- ప్రజల మధ్య పరస్పర చర్యలు అను ఈ క్రొత్త అవగాహనను మీ పాఠశాలలో జట్లను ఏర్పరుచుటలో ఎలా ఉపయోగిస్తారు?

### సౌకర్యకర్తకు సూచనలు:

విలువలు, నమ్మకాలు వ్యక్తిగత పనిచేసే శైలుల్లో పోలికలు లేదా తేడాల కారణంగా ప్రజల స్పందన మరియు ఒకరిపై మరొకరి ప్రతిస్పందనలపై ముఖ్యమైన అవగాహనను అందించుటకు ఈ సెషన్‌లో ఈ కృత్య నిర్వహణను చేపట్టాలి. తన వ్యక్తిగత సిబ్బంది, విద్యార్థుల మధ్య పరస్పర చర్యలు పాఠశాల నాయకుడు తెలుసుకొనిన వెంటనే, ఈ ప్రధాన సందేశాన్ని రాబట్టాలి. ఒక జట్టు ప్రభావవంతమైన కార్యాచరణకు star, Isolate, Mutual choice లను ఉపయోగించి నైపుణ్యాభివృద్ధి చేయవలసిన అవసరం ఉన్నది. ఉదాహరణకు ఒక జట్టును తయారుచేయుటకు ఒక Isolate కు విలువ అనుభూతినిచ్చుట ద్వారా జట్టులో కలుపుట లేదా తన నైపుణ్య నిర్మాణానికి Isolate కు పనులు కేటాయించుట.

## కృత్య – 3.2: జట్టులో సంఘర్షణలు

### కృత్యమును ఎలా నిర్వహించాలి?

**పద్ధతి:** చిన్న సమూహం జట్టు కృత్యం మరియు విస్తృత సమూహము (ప్లీనరీ)


### అనుసరణీయ సోపానాలు


గత ఐదు రోజులలో భాగస్వాములు చిన్న సమూహాల్లో నిర్వహించిన కృత్యాలపై దృష్టిసారిస్తూ సౌకర్యకర్త విస్తృత సమూహ చర్చ నిర్వహించేటట్లు చూస్తాడు. భాగస్వాములు చిన్న జట్లలలో కలిసి పనిచేయునపుడు ఎదుర్కొన్న సంఘర్షణలను బయటకు తీయుటకు ప్రయత్నించును. వారి పాఠశాలలో ఒక బృందనాయకుడిగా లేక బృంద సభ్యుడిగా సంఘర్షణలు ఏర్పడిన సందర్భాలలో వారి అనుభవాలను ఇతర భాగస్వాములతో పంచుకుంటారు.

**6వ రోజు**

### స్పందనాత్మక ప్రశ్నలు

- సమూహంలో పనిచేస్తున్నప్పుడు, మీలో ఎవరైనా మిమ్మల్ని పట్టించుకోలేదని భావిస్తున్నారా?
- కొంతమంది సభ్యులు వారి అభిప్రాయాలు స్థిరంగా ఉన్నాయని మరియు ఇతరులు చెప్పినది వినుటకు సిద్ధంగా లేరని, గుర్తించారా?
- మీరు మీ పాఠశాల సందర్భంలో ఏ రకమైన వివాదాలు గమనిస్తారు?
- ఎవరి మధ్య ఈ విభేదాలు ఏర్పడతాయి?పాఠశాల నాయకుడు – ఉపాధ్యాయులు; ఉపాధ్యాయుల మధ్య; ఉపాధ్యాయులు – విద్యార్థులు; ఉపాధ్యాయులు – సమాజ సభ్యులు లేక ఇతరములా?
- ఒక జట్టు పనిలో ఏ రకమైన విభేదాలు ఏర్పడతాయి?
- విభేదాలు ఉపయోగకరంగా ఉన్నాయని మీరు అనుకుంటున్నారా? ఒక జట్టు పనితీరులో విభేదాలు ఎలా సహాయపడతాయి? లేక ఎలా సహాయపడవు?
- జట్టు ప్రయోజనాలను పరిపూర్ణం చేయుటలో జట్టులో సభ్యుల భిన్నాభిప్రాయలను మనం ఎలా ఏకీకరణ చేయవచ్చును?





- పరిష్కరించబడాలని మీరు కోరుకునే కొన్ని వివాదాస్పదమైన పరిస్థితులను మాతో పంచుకొనుట ద్వారా జట్టుపని చేయుటకు ఆరోగ్యకరమైన ఆలోచనలను లేదా సమస్యను నడిపించే నూతన మార్గాలను ఆలోచన చేయవచ్చును.
- పాఠశాల సందర్భాలలో ఈ సంఘర్షణలను ఎదుర్కొన్నప్పుడు వాటిని మనం ఎలా పరిష్కరించుకుంటాము.

### సౌకర్యకర్తకు సూచనలు:

ప్రాథమిక అవసరాలు తీరనప్పుడు సంఘర్షణలు ఉత్పన్నమవుతాయి. వ్యక్తియొక్క లేక జట్టుయొక్క కొన్ని లక్ష్యాల సాధనా మార్గమును ఒక వ్యక్తి లేక ఒక జట్టు తరచి చూసినప్పుడు సంఘర్షణలు ఉత్పన్నమవుతాయి. నిజానికి నూతన లేక మంచి ఆలోచనలు పొందడానికి ఈ 'విభేదించుట' ఉపయోగపడితే 'విభేదించుటకూడా' (disagreement) మంచిదే. అందరూ ఒకే మాదిరిగా ఆలోచిస్తే నూతన ఆలోచనలు ఉత్పన్నం కావు. మనం అసమ్మతి తెలియజేసినప్పుడు, మనం క్లిష్టమైన ఆలోచన పట్ల నిమగ్నమై, మనం తీసుకున్న నిర్ణయాలపై మరింత తృప్తిచెందుతాము. ఎక్కడైతే ప్రజలు ఒకరితో ఒకరు మాట్లాడరో, అభిప్రాయాలు లేదా విశ్వాసాల విషయంలో బలమైన తేడాలు ఉన్నప్పుడు కొన్ని పర్యాయాలు సభ్యుల మధ్య అపనమ్మకానికి దారితీయుచూ అసమ్మతి, విభేదాలకు దారితీస్తుంది. నాయకుని సమర్థత అనేది సమర్థవంతమైన సమాచార మార్పిడి మరియు వారి మధ్య భేదాలను రూపుమాపుటలో సహాయం చేస్తూ సమూహాన్ని దగ్గర చేయడంలో వుంటుంది.

6వ
రోజు

### కీలక సందేశాలు

- సభ్యుల మధ్య అసమ్మతికి మరియు విభేదాలకు మధ్య వ్యత్యాసం ఉంటుంది. మరియు రెండింటిని సమర్థవంతమైన జట్టు కార్యాచరణ కొరకు మళ్ళించవచ్చును.
- పాఠశాల సభ్యుల మధ్య మరియు బయటి వారితో సంఘర్షణలను సమర్థవంతంగా తగ్గించుటలో పాఠశాల నాయకుని పాత్ర ఉంటుంది.

### సెషన్ – 4 : బృంద నాయకునిగా బృందాలను తయారుచేయుట

| సెషన్ -4 | 15.30 నుండి 17.00 వరకు | |
|---|---|---|
| **కృత్యాలు** | **కాలం (ని.లలో)** | **ఆశించిన ఫలితం** |
| పాఠశాల కొరకు మార్గనిర్దేశిక తయారు చేయుట. | 35 ని. | భాగస్వాములు ఆరోజు నేర్చుకున్న అంశాలనుండి జట్టు కార్యాచరణ ప్రణాళిక తయారుచేయుటకు ప్రయత్నించుట. |
| సమూహాల ద్వారా బృందాల తయారీ కొరకు కార్యాచరణ ప్రణాళికల ప్రదర్శన | 50 ని. | |
| 'నేనైతే', 'మనమైతే' లతో ముగింపు | 5 ని. | |

## కృత్యం-4.1: పాఠశాల కొరకు రోడ్ మ్యాప్ తయారుచేయుట

### కృత్యాన్ని ఎలా నిర్వహించాలి?

**పద్ధతి:** చిన్న సమూహ కృత్యము మరియు ప్రదర్శన.

### అనుసరణీయ సోపానాలు:

ఈ సెషన్‌లో భాగస్వాములందరిని చిన్న చిన్న సమూహాలుగా ఏర్పడమని చెప్పాలి.

ప్రతి సమూహం ఒక జట్టుగా ఆలోచించాలి. ప్రతి జట్టు ఏ విషయంపైనైనా ఉండవచ్చును. సమూహములు చర్చించి, జట్టు యొక్క అజెండాను, అమలు ప్రక్రియ, కావలసిన ఫలితాల సాధనను సిద్ధంచేయాలి. కింది విషయాలను తెలియజేస్తూ వారు రోడ్ మ్యాప్ తయారుచేయవలసి ఉంటుంది.

ఇందులోని అంశాలు


- జట్టు ఎజెండా
- ఎజెండా అమలు ప్రక్రియ
- కావలసిన ఫలితాలను నిర్వచించడం
- జట్టులోని ప్రతి సభ్యుని యొక్క పాత్రలు
- జట్టులోని సభ్యునికి ఒక ప్రత్యేక పాత్ర కేటాయించుటకు గల కారణాలు
- జట్టు ప్రణాళిక అమలులో తలెత్తే బలీయమైన సంఘర్షణలు
- విభేదాలు ఉత్పన్నమైనప్పుడు వివిధ కార్యసాధక మార్గాలు ఏమిటి? మరియు పాఠశాల నాయకునిగా లేక జట్టు సభ్యునిగా మీరు ఏమి చేస్తారు?


**6వ రోజు**

### సౌకర్యకర్తకు సూచనలు

సౌకర్యకర్త సమూహాల వారిని వారి పాఠశాలకు చెందిన వివిధ అంశాలతో వివిధ జట్ల జాబితాను తయారుచేయమని చెప్పాలి. ఉదా: విద్యాపరమైనవి, సహపాఠ్య, పాఠశాల సౌకర్యాలు, భాగస్వామ్యము మొదలైనవి. సౌకర్యకర్త అన్ని చిన్న సమూహాలు వివిధ జట్లలో పని చేసేట్లుగా చూడాలి.

సిబ్బంది సమావేశాలపై ఆలోచించుటకు ఒక జట్టు, విద్యార్థి అభ్యసన సమస్యలు వ్యవహరించడానికి ఒక జట్టు, అధ్యాపకుల నైపుణ్యాల అభివృద్ధి కొరకు ఒక జట్టు, సమాజం కారణంగా ఏర్పడిన ఒక నిర్దిష్ట సమస్య పరిష్కారానికి ఒక జట్టు మొదలగునవి. చిన్న సమూహ కార్యకలాపాల తర్వాత, సమూహాలు వారి కార్యాచరణ ప్రణాళికలను ప్రదర్శిస్తారు. ప్రతి సమూహ ప్రదర్శన నుండి తెలుసుకొన్న దానిని సౌకర్యకర్త క్రోడీకరించును






6వ
రోజు

**కీలక సందేశం:**


జట్టు నిర్మాణం పాఠశాల నాయకుని యొక్క ఒక ముఖ్యమైన పాత్ర. ఎందు చేతనంటే జట్టు సభ్యులందరూ కొత్త కొత్త ఆలోచనలు, మార్గాలను సూచిస్తారు. కాబట్టి ఈ పాత్ర వ్యక్తిగత నైపుణ్యాల అభివృద్ధికి మంచి ఫలితాలకు దారితీయును. అన్ని క్రొత్త ఆలోచనలు పనులు చేసే మార్గాలకు దోహదపడే మంచి ఫలితాలకు దారితీయను.

**ఈ రోజు సెషన్‌లు ఈ వీడియో చిత్రపటంతో ముగుస్తాయి.**





*(D6 - S4 - 4.1 Session -4, Activity 4-1, నేనైతే మరియు మనమైతే)*

## నోట్సు



# ప్రధాన క్షేత్రం - 5

## నవకల్పనలకు నేతృత్వం



7వ

రోజు

## 7వ రోజు కొరకు సౌకర్యకర్త చెక్‌లిస్ట్
### (ప్రధాన క్షేత్రం -5 నవ కల్పనలు)

## 7వ రోజు:

**ఈ రోజు కార్యక్రమానికి కావలసిన వనరుల సమీకరణ జరిగిందా?**

1. పరిచిత మరియు నిత్యజీవితంలోని సన్నివేశాల నుండి తెలుసుకోదగ్గ నవకల్పనల పవర్‌పాయింట్ ప్రదర్శన (D7 - S1 - 1.1a) ☐
2. వనరు పేరు: ప్రొ."షెర్రీఛాంద్" వీడియో (D7 - S1 - 1.1b) ☐
3. వనరు పేరు: అరవింద్ గుప్త గారి టర్నింగ్ ట్రాష్ ఇన్ టు టాయిస్ ఫర్ లెర్నింగ్ వీడియో (D7 - S2 - 2.1a, D7 - S2 - 2.1b) ☐
4. కేస్ స్టడీస్ గురించి అచ్చుప్రతులు (D7 - S3 - 3.1) ☐
5. వనరు పేరు: "హౌ టు ఓవర్ కమ్ రెసిస్టెన్స్‌టు ఛేంజ్" వీడియో (D7 - S4 - 4.2) ☐

**కావలసిన వనరులు**

1. చార్టులు ☐
2. స్కెచ్ పెన్నులు ☐
3. తెల్లకాగితాలు ☐
4. లాప్‌ట్యాప్ / కంప్యూటర్ ☐
5. ప్రొజెక్టర్ ☐
6. హేండ్ అవుట్స్‌గా పవర్ పాయింట్ ప్రదర్శన హార్డ్ కాపీలు ☐
7. నాణ్యతగల ఆడియో స్పీకర్లు ☐



**7వ**
**రోజు**

## పరిచయం:

ఈ ప్రధానక్షేత్రం పాఠశాల నాయకత్వ అభివృద్ధికి నవకల్పనల యొక్క ఆవశ్యకతను గూర్చి సవివరంగా చర్చిస్తుంది. ఏ సంస్థలోనైనా నవకల్పనలు అనేవి సమస్యలను పరిష్కరించి, మంచి మార్పును సాధించడానికి ఉపకరించే ఉపగమాలుగా చూడబడతాయి. నవకల్పనలు సమస్యాసాధన కొరకే కాక, ప్రజలందరినీ భాగస్వాములని చేసి పాఠశాలలో కార్యక్రమాలు కలిసికట్టుగా నిర్వహించబడేలా సమ్మిళిత ఆచరణలకు కృషిచేస్తాయి. ఈ నవకల్పనలు ప్రజలు సమస్యలను ధైర్యంగా స్వీకరించే, ఆలోచించడాన్ని ఆస్వాదించేలా, విశ్వాసంతో పనిచేసే వారిలా ప్రోత్సహిస్తాయి. ఈ విధానమే, "అవును, నేను చేయగలను" అన్న వైఖరితో పనిచేసే విశ్వాసాన్ని నెలకొల్పుతుంది. నవకల్పనల ద్వారా అభ్యసనా విధానమనేది పాఠశాలలో సహజసిద్ధమైనది. అందుచేత పాఠశాలలు అభ్యసనా కేంద్రాలుగా రూపాంతరం చెందడంకోసం, వీటియందు నవకల్పనల సంస్కృతిని కల్పించడంలో ప్రధానోపాధ్యాయుని పాత్ర ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. కాబట్టి ఈ ప్రధానక్షేత్రం "నవకల్పనల ద్వారా రూపాంతరం ప్రక్రియ" అనే లక్ష్యాన్ని కలిగి వున్నదని చెప్పవచ్చు. పాఠశాల తనకు తాను ఒక 'అభ్యసన కేంద్రంగా' రూపాంతరం చెందే దిశలో, అభ్యసనం అనేది ఒక ఆనందదాయక అంశంగా విద్యార్థులే కాక ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సమాజంచే భావించబడుతుంది.

### 7వ రోజు-సమగ్రవీక్షణ

| 7వ రోజు | | |
|---|---|---|
| సెషన్ | విషయం | సమయం (ని.) |
| 1 | నవకల్పన - అభ్యసనా కేంద్రం యొక్క హృదయం | 90 |
| 2 | పాఠశాలలో నవకల్పనా సంస్కృతిని నిర్మించడం | 90 |
| 3 | నవకల్పనల ద్వారా పాఠశాలను నూతనంగా ఊహించడం | 60 |
| 4 | అభ్యాస ప్రక్రియ | 120 |

## సెషన్ : 1 నవకల్పన - అభ్యసనా కేంద్రం యొక్క హృదయం

| సెషన్: 1 | 10.00 గంటల నుండి 11.30 గంటలు | |
|---|---|---|
| **కృత్యాలు** | **కాలం (ని.లలో)** | **ఆశించిన ఫలితం** |
| నిత్యజీవిత సన్నివేశాలు మరియు పరిచిత విషయాల నుండి నవ కల్పనలను తెలుసుకొనుట. | 15 | సభ్యులు తమ పాఠశాలలకు సంబంధించిన పరిచిత విషయాలను గూర్చి కొత్త తరహాలో పునరాలోచించడం మొదలుపెడతారు. సభ్యులు పాఠశాలలో తమ ప్రస్తుత ఆలోచనా శైలిని మరియు విధానాలను ప్రశ్నించుకోవటం మొదలుపెడతారు. |
| మార్పు నవకల్పనయేనా అని ఎలా గుర్తించగలం. | 30 | |
| పాఠశాలలోని మార్పులపై గతావలోకనం (Retrospectively) ద్వారా స్పందించడం. | 45 | |

## కృత్యం:1.1 నిత్యజీవిత సన్నివేశాలు మరియు పరిచిత విషయాల నుండి నవకల్పనలను తెలుసుకొనుట

### కృత్యాన్ని ఎలా నిర్వహించాలి?

**7వ రోజు**


**పద్ధతి:** వ్యక్తిగత పఠనం మరియు అవగాహన పొందిన విషయాన్ని పంచుకోవడం మరియు సమూహ చర్చలు.

### అనుసరణీయ సోపానాలు:

పవర్ పాయింట్ ప్రదర్శన మరియు పవర్ పాయింట్ ప్రదర్శనకు సంబంధించి హేండ్ అవుట్ల పంపిణీ. *(D7 - S1 - 1.1a) నిత్యజీవిత మరియు పరిచిత సన్నివేశాల నుండి నవకల్పనలు గూర్చి తెలుసుకోవడం అనే పవర్‌పాయింట్.*

- పది నిమిషాలపాటు పెద్ద గ్రూపు సభ్యుల ప్రతిస్పందన: మన పాఠశాలలో కూడా నవకల్పనా విధానాన్ని అవలంభించవచ్చా?
- "జరిగిన మార్పు నవకల్పనేనా అని ఎలా గుర్తించుట" గూర్చి వనరులలోనున్న ఆడియోను వినిపించాలి. *(D7-S1-1.1b)*
- నవకల్పనలను అవగాహన చేసుకొనుట అను అంశం మీద పెద్ద సమూహంలో చర్చ. (D7 - S1 - 1.2)







### స్పందనాత్మక ప్రశ్నలు:

- పాఠశాల స్థాయిలో కూడా నవకల్పనలు జరుగుతాయా? గతంలో జరిగిన ఇటువంటి నవకల్పనలు జ్ఞప్తికి తెచ్చుకోగలరా?
- పాఠశాలలో ఎట్లాంటి వాటిని నవకల్పనలుగా పిలువవచ్చు? పాఠశాలలో నవకల్పనలను చేయుటకు అవకాశమున్న ప్రదేశాలు ఏవి?
- ఏ విధంగా ఈ నవకల్పనలు పాఠశాలలో మార్పు తెచ్చాయి?
- ఒక పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా నేను, ప్రధాన నవకల్పకునిగా ఎలా ఉండగలను?

### సౌకర్యకర్తకు సూచనలు

- "పాఠశాల ఒక అభ్యసన సంస్థగా రూపొందడంలో నవకల్పనలనేవి కేంద్ర బిందువులుగా వుంటాయని అర్థచేసుకునేందుగాను భాగస్వాములను చర్చలో నిమగ్నులను చేయండి.
- "మూస నుండి బయటపడటం' గూర్చి ఆలోచించండి.
- నమ్మత, స్వీకరణల వల్ల కలిగే ఒకస్థాయి ఖచ్చితత్వలేమి సహితం, నవకల్పనల ఆవిర్భావానికి దారి తీస్తుందనే అంశాన్ని ప్రముఖంగా తెలపండి.
- పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది, పాఠశాల యాజమాన్య కమిటి సభ్యులందరిలో నవకల్పనలను ప్రోత్సహించే ముఖ్య పాత్రవహించేది ప్రధానోపాధ్యాయుడు.
- ప్రతి మార్పు నవకల్పనకాదు, కానీ నవకల్పనలో మార్పు ఒక భాగంగా ఉంటుంది. – దీనిని నొక్కి చెప్పండి. (కృత్యం: 1.2)

## కృత్యం: 1.2 పాఠశాలల్లోని మార్పులపై గతావలోకనం

### కృత్యాన్ని ఎలా నిర్వహించాలి?


**పద్ధతి:** పూర్తి జట్టు చర్చ.

### అనుసరణీయ సోపానాలు


- సభ్యులు తమ తమ పాఠశాలల్లో తీసుకువచ్చిన అత్యంత గుర్తించదగ్గ మార్పులను అందరితోనూ పంచుకోవలెను.
- సెషన్‌లోని గతం రెండు కృత్యాల ద్వారా ఏం నేర్చుకున్నారో చర్చద్వారా సభ్యుల నుండి రాబట్టాలి.
- 'నవకల్పనల్లో మార్పు భాగమా? మార్పులో నవకల్పన భాగమా' అని చర్చిస్తారు.

## స్పందనాత్మక ప్రశ్నలు

- మార్పు, నవకల్పన ఒక్కటేనా? కాని పక్షంలో వీటి మధ్య తేడాలను ఎలా గుర్తిస్తారు? మీ పాఠశాలల యందు చేసిన మార్పులకి సంబంధించిన అనుభవాలను సభ్యులందరితో పంచుకొని చర్చించండి.




పటము : 1    పటము : 2




## సౌకర్యకర్తకు సూచనలు


- "పాఠశాల ఒక అభ్యసన సంస్థగా రూపొందడంలో నవకల్పనలనేవి కేంద్ర బిందువులుగా వుంటాయని అర్థచేసుకునేందుగాను భాగస్వాములను చర్చలో నిమగ్నులను చేయండి.
- "మూస నుండి బయటపడటం' గూర్చి ఆలోచించడం.
- నమ్యత, స్వీకరణల వల్ల కలిగే ఒకస్థాయి ఖచ్చితత్వలేమి సహితం, నవకల్పనల ఆవిర్భావానికి దారి తీస్తుందనే అంశాన్ని ప్రముఖంగా తెలపండి.
- పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది, పాఠశాల యాజమాన్య కమిటి సభ్యులందరిలో నవకల్పనలను ప్రోత్సహించే ముఖ్య పాత్రవహించేది ప్రధానోపాధ్యాయుడు.
- ప్రతి మార్పు నవకల్పనకాదు, కానీ నవకల్పనలో మార్పు ఒక భాగంగా ఉంటుంది. - దీనిని నొక్కి చెప్పండి. (కృత్యం: 1.2) (దీని పూర్వపు కృత్యంలోని సూచనలు ఇవి కూడా ఒకేలా ఉండడం గమనించగలరు.

## కీలక సందేశం

- భావనలన్నీ అన్నివేళలా సరియైనవి కాకపోవచ్చు. వాస్తవిక పరిస్థితులను అవగాహన చేసుకొనుటకు విశాల దృక్పథం దోహదపడుతుంది.
- ప్రతి చిన్న లేదా ప్రాముఖ్యతలేని సందర్భాలలో కూడా ఈ నవకల్పనలకు అవకాశం కలదు.

7వ రోజు





## సెషన్ : 2 పాఠశాల యందు నవకల్పనా సంస్కృతిని నెలకొల్పుట

| సెషన్: 2 | 12.00 గంటల నుండి 13.30 గంటల వరకు | |
|---|---|---|
| కృత్యాలు | కాలం (ని.లలో) | ఆశించిన ఫలితం |
| అరవింద్ గుప్తాగారి "టర్నింగ్ ట్రాష్ ఇన్ టు టోయిస్ ఫర్ లెర్నింగ్" వీడియో | 45 | నవకల్పనలలోని శోధనను సభ్యులు ఆందించడం ప్రారంభిస్తారు. |
| పాఠశాలల్లో నవకల్పనల మీద ఒకటి లేక రెండు సమకాలీన అంశాలు | 45 | సవాళ్ళను స్వీకరించటం అనేది నవకల్పనలకు ఒక సామర్థ్యపూర్వక అవకాశంగా భాగస్వాములు ఆమోదించడం మరియు నూతన వ్యూహాలను రూపొందించి ప్రయత్నించడం ప్రారంభిస్తారు. |

**7వ రోజు**

## కృత్యం: 2.1 వీడియో ప్రదర్శన: అరవింద్ గుప్తాగారి 'చెత్తను బోధనకు పనికి వచ్చే బొమ్మలుగా మార్చడం'

### కృత్యాన్ని ఎలా నిర్వహించాలి?

**పద్ధతి:** వీడియో ప్రదర్శన మరియు జట్టుపని, వ్యక్తిగతంగా ఆలోచించి రాయడం. చిన్న సమూహాలలో ఒకరితో ఒకరు పంచుకోవడం ప్రదర్శన.

### అనుసరణీయ సోపానాలు

- టర్నింగ్ ట్రాష్ ఇన్ టు టాయిస్ 15 నిమిషముల వీడియో ప్రదర్శన. *(ఐ7 – రా2 – 2.1, ఐ7 – రా2 – ఖవ్లీఅజఔఎ 2.1)*
- వీడియోపై శోధనాత్మక ప్రశ్నలను ఉపయోగించి విస్తృత సమూహంలో చర్చించండి.

### స్పందనాత్మక ప్రశ్నలు

**వీడియో: అరవింద్ గుప్తా గారి 'టర్నింగ్ ట్రాష్ ఇన్ టు లెర్నింగ్ టాయిస్'.**

- ఈ వీడియో ప్రదర్శనలో మీకు అత్యంత ఆసక్తికరంగా అనిపించిన అంశం ఏది? ఎందుకు?
- వీడియోలో చూపబడినట్లుగా మీ పాఠశాలలో నవకల్పనల పై ప్రయోగాలు చేయుటకు అవకాశాలను ఎలా కల్పించగలరు?
- మీరు పాఠశాల స్థాయిలో లభ్యమయ్యే వనరులను వివిధ మార్గాలలో ఎట్లా వినియోగించుకొంటున్నారో సభ్యులందరితో పంచుకోండి.
- ఒక ప్రధానోపాధ్యాయుడిగా మీ పాఠశాలయందు నవకల్పనా కృత్యాలలో మీ ఉపాధ్యాయులను, విద్యార్థులను మరియు ఇతర సిబ్బందిని నిమగ్నులను చేసారా? వారు ఏమైనా కొత్తగా నవకల్పనలు చేస్తే వాటిని మీరు పాఠశాల అవసరాల కొరకు ఎలా వినియోగించుకున్నారు?

- కొంతమంది ఉపాధ్యాయులు, పిల్లలు సహజంగానే పాఠశాలకోసం కొత్తవాటిని సృష్టిస్తూ, నవకల్పనలు చేయడానికి ఇష్టపడుతుంటారు. వారిని ఎలా గుర్తించి మెచ్చుకుంటారు? (బహుమానాలు, గుర్తింపు, ప్రోత్సాహం, అవకాశాలు కల్పించడం, సౌకర్యాలు కల్పించడం, క్లస్టరు మరియు బ్లాక్ స్థాయి సమావేశాలలో వాటిని పంచుకొనుట మొదలగునవి)
- మీ ఉపాధ్యాయుల, విద్యార్థుల మరియు ఇతర సిబ్బంది స్వతంత్రంగా ఆలోచించి పనిచేసే, కొత్తవి సృష్టించే సముచిత అవకాశాలు ఎలా కల్పించగలరు? లేదా మీరు ఇప్పటికే అలాంటి అవకాశాలు కల్పిస్తుంటే మాతో పంచుకోండి.

### సౌకర్యకర్తకు సూచనలు

- వీడియో ప్రదర్శనను చెత్త నుండి బోధనోపకరణాలు తయారు చేయడానికి ఒక మోడల్‌గా కాకుండా నవకల్పనలగూర్చి ఆలోచనలకు సందేశంగా తీసుకోండి.

## కృత్యం: 2.2 ఒకటి లేక రెండు వర్తమాన అంశాలకు సంబంధించిన పాఠశాలల నవకల్పనలు

### కృత్యాన్ని ఎలా నిర్వహించాలి?

**విధానం:** సమూహ కృత్యం మరియు పంచుకొనుట

### అనుసరణీయ సోపానాలు

పాఠశాలలో నిజ సంఘటనలనుండి నవకల్పనలకై అంశాన్ని గుర్తించుట, నవకల్పనా వ్యూహరచనపై సమూహకృత్యం.

పూర్తి సమూహంలో పంచుకోవడం, చర్చ.

**7వ**
**రోజు**

### స్పందనాత్మక ప్రశ్నలు


- నవకల్పనలద్వారా సవాళ్ళను, ప్రయోజనాలుగా మార్చగలమా? ఎలా?
- పాఠశాల రూపకల్పనా ప్రక్రియలో నవకల్పనలు ఏవిధంగా ఉపయోగపడతాయి?


### సౌకర్యకర్తకు సూచనలు

- పాఠశాలలో వైవిధ్యమైన అభివృద్ధికై నవకల్పనల శక్తి గూర్చి లోతుగా స్పందించే విస్తృత అవకాశాలను సభ్యులకు కల్పించాలి.
- సౌకర్యకర్త సభ్యుల మదిలో ఆలోచనలను రేకెత్తించి, వీడియో మరియు నియబద్ధ చట్రాలకు (Normative Frame Work) అతీతంగా పాఠశాల అభివృద్ధికి ఎలా తోడ్పడాలనే విషయం గూర్చి చర్చించేటట్లు చేయాలి.

### కీలక సందేశాలు

- నేను నవకల్పన చేయగలను – మనమందరం కలిసి నవకల్పనలు చేయగలం.
- సవాళ్ళు అవరోధాలు కావు, అవి అవకాశాలు.





## సెషన్ : 3 నవకల్పనల ద్వారా పాఠశాల పునరావలోకనం

| సెషన్: 3 | 14.30 గంటల నుండి 15.30 గంటలు | |
|---|---|---|
| కృత్యాలు | కాలం (ని.లలో) | ఆశించిన ఫలితం |
| కేస్‌స్టడీని చదువుట, విశ్లేషణ, పూర్తి సమూహ ప్రదర్శన | 60 | మూడు సెషన్ల సంచిత ప్రభావ ఫలితంగా జట్టు సభ్యులు విభిన్నంగా ఆలోచించుట మొదలుపెట్టటం మరియు నవకల్పనా విధానాలకోసం రూప కల్పన ప్రణాళికలు చేయడానికి ప్రయత్నం చేయగలరు. |

**7వ రోజు**

## కృత్యం: 3.1 నవకల్పనలపై కేస్ స్టడీ

### కృత్యాన్ని ఎలా నిర్వహించాలి?

**పద్ధతి:** వ్యక్తిగత పఠనం, చిన్న జట్లలో చర్చ, కేస్ స్టడీల విశ్లేషణ మరియు పెద్ద సమూహపు చర్చ.

క్రింది అంశాలను దృష్టిలో పెట్టుకొని కేస్‌స్టడీలను పరిశీలించాలి.

- పాఠశాల సందర్భం
- కేస్‌స్టడీ యందుఉన్న అంశం / సవాలు.
- అవలంభించిన పద్ధతి
- సెషన్ 1 లో గుర్తించిన నవకల్పనల అభిలక్షణాల దృష్ట్యా, ప్రస్తుతం ఇవ్వబడిన 'కేస్' నిజంగా నవకల్పనగా చెప్పగలమా అని నిర్ధారించుకోండి.
- విస్తృత సమూహ ప్రదర్శన మరియు చర్చ.

### అనుసరణీయ సోపానాలు

- సభ్యులు అందరూ చిన్న సమూహాలుగా ఏర్పడాలి.
- అన్ని కేస్ స్టడీస్‌లు సభ్యులందరికి పంచడానికి, అందరు చదివి స్పందించడానికి వనరుగా జతచేయాలి. *(D7 - S3 - 3.1, D7 - S3 - Activity 3.1 - case study)*
- ప్రతీ జట్టు వారికి కేటాయించబడిన 'కేస్ స్టడీస్‌ని' చర్చించి నవకల్పన పద్ధతి – ఉపగమం, సవాళ్ళు, పరిష్కారాలను గుర్తించాలి.
- విస్తృత సమూహం ముందు ప్రదర్శన – చర్చ.

### స్పందనాత్మక ప్రశ్నలు

ఇప్పటి వరకు జరిపిన మూడు సెషన్‌లలో నేర్చుకున్న విషయాలను ఆధారంగా చేసుకొని నవకల్పనలను గుర్తించడానికి మనం ఎంచుకున్న అభిలక్షణాలు సరిపోతాయా? లేకుంటే అదనపు అభిలక్షణాలను సూచించండి.

### సౌకర్యకర్తకు సూచనలు

సెషన్‌ను నడిపించునపుడు సభ్యులచే కేస్‌స్టడీస్‌ను విమర్శనాత్మక దృష్టితో పరిశీలించేలా మార్గదర్శనం చేయండి. అవసరమైతే వారికి కొన్ని సోపానాలు/సూచనలు ఇవ్వండి. క్లుప్తంగా చెప్పాలంటే భాగస్వాములు పూర్తిగా కేస్‌స్టడీ విశ్లేషణను అర్థంచేసుకోగలిగితే వారు దానిని ప్రభావవంతంగా ఉపయోగించగలుగుతారు.

### కీలక సందేశాలు

- నవకల్పన అన్నది అమూర్తమైనది కాదు. ఎవరైనా నవకల్పన చేయగలరు.
- నవకల్పనకు కావలసినది ఆమోదించే మనస్సు మాత్రమే కాదు. స్వీకరించే దృక్పథం కూడా.

### సెషన్ : 4 అభ్యాస ప్రక్రియ

| సెషన్: 4 | 15.45 గంటల నుండి 17.45 గంటలు వరకు | |
|---|---|---|
| **కృత్యాలు** | **కాలం (ని.లలో)** | **ఆశించిన ఫలితం** |
| పాఠశాల అభివృద్ధి కొరకు నవకల్పనను ప్రధాన కేంద్రంగా చేసుకొని పాఠశాల అభివృద్ధి ప్రణాళిక కోసం ఒక అవుట్ లైన్ గీయాలి. | 110 | 'ఎవరైనా నవకల్పనను చేయవచ్చు' అను విశ్వాసాన్ని సభ్యులు అలవర్చుకుంటారు. నవకల్పనా మార్గాలతో పాఠశాల అభివృద్ధి ప్రణాళికను సభ్యులు సూత్రీకరించు కోవడానికి ఆలోచిస్తారు. ముఖ్యంగా పాఠశాల బాగు కొరకు నవకల్పనల ఉపయోగం గురించి చేసుకుంటారు.. |
| అవరోధాలను అధిగమించుట | 10 | |

7వ
రోజు




## కృత్యం: 4.1 నవకల్పనను ఉపయోగిస్తూ పాఠశాల అభివృద్ధి ప్రణాళిక అవుట్‌లైన్ తయారీ

### కృత్యం ఎలా నిర్వహించాలి?

**పద్ధతి:** సమూహ కృత్యం, విస్తృత సమూహ ప్రదర్శన.

### అనుసరణీయ సోపానాలు

- ముందుగా ఈ సెషన్ యొక్క ఉద్దేశ్యం గూర్చి వివరణాత్మక సూచనలు ఇవ్వాలి.



- గత మూడు సెషన్స్‌లో జరిగిన చర్చలు, కృత్యాల నుండి, ప్రణాళికాబద్ధంగా రూపొందించబడిన నవకల్పనలతో పాఠశాల అభివృద్ధికి తోడ్పడే ప్రధాన క్షేత్రాలను గుర్తించుట.
- మొత్తం జట్టును 5-6 సభ్యులతో చిన్న గ్రూపులుగా విభజించండి.
- పెద్ద సమూహ ప్రదర్శన – చర్చ.

7వ
రోజు

## సౌకర్యకర్తకు సూచనలు

- క్రోడీకరణ జరిగే 9 మరియు 10వ రోజుల్లో పాఠశాల అభివృద్ధి ప్రణాళికను సమగ్రంగా చర్చించే విధంగా చూడాలి.
- ఈ సెషన్ ఫలవంతం అవ్వడం కోసం సౌకర్యకర్త పాఠశాల అభివృద్ధి ప్రణాళిక అంశం భావనపై పట్టు సాధించి ఉండవలెను.
- పాఠశాల అభివృద్ధి ప్రణాళికను, నవకల్పనా కేంద్రంగా రూపొందించేటప్పుడు ఎస్.డి.పి. యొక్క కేంద్ర భావన పరిరక్షింపబడేటట్లు జాగ్రత్తవహించాలి.
- సభ్యులతో చర్చించి జరిగిన పనిని మరియు వచ్చిన ఆలోచనలను వినూత్నంగా ప్రదర్శించే విధంగా ప్రణాళిక రూపొందించుకోవలెను.

## కీలక సందేశం

- "ఆలోచించటం ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండగలదు."
- అవును, నేను నవకల్పనను చేయగలను మరియు నేను నవకల్పన చేసాను; అందరం కలిసి నవకల్పనలు చేయగలం. మరియు మేము నవకల్పనలను సాధించాం.

## కృత్యం: 4.2 మార్పును నిరోధించడాన్ని అధిగమించడమెలా అనే అంశంపై వీడియో ప్రదర్శన

## స్పందనాత్మక ప్రశ్నలు

- నవకల్పనల మీద సెషన్లు నిర్వహించునపుడు నేను కొత్తగా మరియు / లేదా విభిన్నంగా ఆలోచిస్తున్నానా?
- అవి ఎంత వరకు సభ్యులకు ఉపయోగకరం?
- ఈ రోజు సెషన్ల నుండి / సభ్యుల నుండి నేను ఏమి క్రొత్తగా నేర్చుకున్నాను?
- ఒక సౌకర్యకర్తగా నా ప్రస్థానంలో నవకల్పనల నుండి వచ్చే ఆలోచనలను నేను ఎలా ఆహ్వానించగలను?

*ప్రతిబంధకాలను అధిగమించి మార్పును ఎలా పొందగలం అను వీడియో ప్రదర్శన. (D7 - S4 - 4.2; D7 - S4 - Activity 4.2)*

(నవకల్పనల సెషన్‌కి ముగింపుగా). నిజ జీవిత సందర్భాల్లో నవకల్పనలు గురించి లోతైన ప్రతిస్పందనలు, మరియ ఆలోచనల కొరకై వీడియో క్లిప్పింగ్ ఏర్పాటు చేసి ముగింపు పలకాలి.

## నోట్సు

7వ రోజు



## ప్రధాన క్షేత్రం - 6

# భాగస్వామ్యమును నడిపించుట

చిన్న వారి చదువులపై శ్రద్ధ నిలుపుమా!
పెద్ద వారినందరినీ మేలు కొలుపుమా!

బడికి రాని పిల్లలమో - కొందరున్నారు
అమ్మా నాన్నా ఇంటి పనినే అంటగట్టారు
తల్లిదండ్రి బాధ్యతను గురుతుచేయుమా

॥ చిన్నవారి ॥

అడపాదడపా వచ్చేది కొందరైతే
అన్నంతిని పారిపోయేది ఇంకొందరూ
వారినీ వీరినీ మందలించుమా

॥ చిన్నవారి ॥

ఒక బడికేమో

చిన్నారులు వస్తారు ఎక్కువగా
కదలక, పడిఉంటారు పక్కగా
చదవలేక పోతారు చక్కగా
బాధ్యులూ, గురువులూ యోచన చేయ్యాలి

॥ చిన్నవారి ॥

ఇంకోబడిలో

పరవశాన బోధించే పంతుళ్ళు
గంతులేస్తూ నేర్చుకునే చిట్టితల్లులూ
అవకాశాలేమో అందరికీ
ప్రశంసలే పెద్దలకూ, ఆశీస్సులే పిల్లలకూ,
అభినందనలే అందరికీ

॥ చిన్నవారి ॥

**8వ రోజు**

# 8వ రోజు – కార్యక్రమానికై సౌకర్యకర్తకు చెక్‌లిస్టు
## (ప్రధానక్షేత్రం – 6 : భాగస్వామ్యాలకు నేతృత్వం)

**8 రోజు**

**క్రింది వనరులను సమకూర్చుకొన్నారా?**

1. వ్యక్తిగత ప్రతిస్పందనలకు కావలసిన లిఖిత ప్రతులు (D8 - S2 - 2.1) ☐
2. కేస్‌స్టడీస్ చేతి ప్రతులు (D8 - S2 - 2.2) ☐
3. అనుకరణ దృశ్యము (D8 - S3 - 3.2) ☐
4. భాగస్వామ్య రూపకల్పన పద్ధతిపై పవర్ పాయింట్ ప్రదర్శన (D8 - S4 - 4.2) ☐

**క్రింది ఉపకరణాలు అందుబాటులో ఉన్నాయా.?**

1. చార్టులు ☐
2. స్కెచ్ పెన్నులు ☐
3. తెల్ల కాగితములు ☐
4. కంప్యూటర్/ల్యాప్‌టాప్ ☐
5. ప్రొజెక్టర్ ☐
6. పవర్ పాయింట్ ప్రదర్శన చేతి ప్రతులు ☐
7. స్పీకర్లు ☐



## పరిచయము

పాఠశాలకు వచ్చే విద్యార్థులు విభిన్న సామాజిక, ఆర్థిక నేపథ్యములతో, విభిన్న అనుభవములతో ఉంటారు. వారి సామాజిక భావోద్వేగ అవసరాలను గుర్తించినపుడు వారు పాఠశాలతో అనుసంధానించబడి మరింత ఉత్తమముగా అభ్యసించగలరు. ప్రతి విద్యార్థి చక్కగా అభ్యసించడానికి, తల్లిదండ్రులను, సమాజమును మరియు ఇతర ఆసక్తిగల భాగస్వాములను కలుపుకొని, వారి సేవలను ఉపయోగించుకొనే అద్భుత అవకాశము పాఠశాలలకు ఉన్నది. దీనిద్వారా విద్యార్థుల భావి జీవితం ఉజ్వలముగా ఉంటుంది. ఈ ప్రధానక్షేత్రము ప్రధానోపాధ్యాయులకు స్థానిక సమాజములోని తల్లిదండ్రులు, ఉన్నత వ్యక్తులు, విద్యాశాఖాధికారులు మరియు ఇతర పాఠశాలల ప్రధానోపాధ్యాయుల మధ్య సత్సంబంధాలతో కూడిన భాగస్వామ్యమును పెంపొందించుటకు సహాయకారిగా ఉంటుంది.

# 8వ రోజు

### 8వ రోజు – సమగ్ర వీక్షణ

| 8వ రోజు | | |
|---|---|---|
| సెషన్ | విషయం | సమయం |
| 1 | భాగస్వామ్యము – అవగాహన, భాగస్వామ్యులను గుర్తించుట మరియు వారిని పాఠశాలయందు నిమగ్నులను చేయుట | 75 నిమిషాలు |
| 2 | గృహము – పాఠశాల భాగస్వామ్యము | 90 నిమిషాలు |
| 3 | సమాజముతో కలసి పనిచేయుట | 75 నిమిషాలు |
| 4 | వ్యవస్థతో కలసి దగ్గరగా పని చేయడం. | 120 నిమిషాలు |

**సెషన్ 1: భాగస్వామ్య అవగాహన : భాగస్వామ్యులను గుర్తించుట మరియు వారి నిమగ్నత**

| సెషన్: 1 | 10.00 నుండి 11.15 వరకు | |
|---|---|---|
| కృత్యాలు | కాలం (ని.లలో) | ఆశించిన ఫలితం |
| బింగో ఆట ద్వారా భాగస్వామ్యుల మధ్య భాగస్వామ్య అవసరాలను గుర్తించుట | 75 | ప్రతి విద్యార్థి అభ్యసనము మెరుగు పరుచుటలో భాగస్వామ్యుల పాత్ర |

## కృత్యము 1.1 : బింగోఆట ద్వారా భాగస్వామ్యుల మధ్య భాగస్వామ్య అవసరాలను గుర్తించుట.


### కృత్యాన్ని ఎలా నిర్వహించాలి?


**పద్ధతి :** బృంద కృత్యము

**అనుసరణీయ సోపానాలు :**

- సౌకర్యకర్త పాఠశాల యొక్క భాగస్వామ్యులు దిగువ పేర్కొన్న విభిన్నమైన ఆకాంక్షలు కలిగి ఉంటారని చెప్పాలి.
    - పాఠశాల సమర్థవంతంగా పనిచేయాలని, ఉపాధ్యాయులు సక్రమంగా బోధన గావించాలని తల్లిదండ్రులు ఆశిస్తారు.
    - ఉపాధ్యాయులు తమ వ్యక్తిగత అభివృద్ధిని, తమ విద్యార్థులు అభ్యసన ఫలాలు సాధించాలని కోరుకుంటారు.
    - పిల్లలు సురక్షితమైన మరియు ఉత్సాహం రేకెత్తే వాతావరణమును కోరుతూ, అది వారికి సురక్షితమైన భవిష్యత్ ఎంపికలకు సహాయపడేదిగా ఉండాలని కోరుకుంటారు.
    - సమాజము తన ఉనికిని, సంస్కృతిని కాపాడ బడవలెనని కోరుకుంటుంది.
    - ప్రభుత్వం పథకముల సక్రమ అమలును, వాటి తక్షణ ఫలితాలను కోరుతూ, వాటి దత్తాంశ సేకరణ జరిపి పని పూర్తి చేయాలని కోరుకుంటుంది.
- సౌకర్య కర్త ఐదు బృందాలను ఏర్పరుచును.
- సౌకర్యకర్త చార్టు లేక స్లైడును చూపుతూ ఏ భాగస్వామి, ఏఏ అంశాలపై, అర్థవంతమైన రీతిలో పాల్గొనెదరో అటువంటి వాటిని గుర్తించమని భాగస్వామ్యులను అడుగును.

8వ రోజు





| | | |
|---|---|---|
| మధ్యాహ్న భోజన నాణ్యతపై తల్లిదండ్రుల ఫిర్యాదు. | పాఠశాల యాజమాన్య కమిటి (ఎస్.ఎమ్.సి.) మరియు పాఠశాలల మధ్య వివాదము | క్రిక్కిరిసిన తరగతిగదులు మరియు ఉపాధ్యాయుల కొరత |
| త్రాగునీటి వసతి, మరుగుదొడ్ల వసతి లేమిపై మీడియా దృష్టి పెట్టుట. | కొంత మంది విద్యార్థులు నిదాన అభ్యాసకులు | పాఠశాలకు వచ్చే మార్గంలో పిల్లల పట్ల అనుచిత ప్రవర్తన |
| తల్లిదండ్రులు పనికి వెళ్ళినపుడు తోబుట్టువుల సంరక్షణ బాధ్యతలను బాలికలకు అప్పగించడం. | పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉండి తరగతి గదులు లేకపోవడం. | బాలురను ప్రైవేటు పాఠశాలలకు పంపడం. |



### సౌకర్య కర్తకు సూచనలు :

పైన సూచింపబడిన పాఠశాల సవాళ్ళను స్వీకరించే భాగస్వాములను గుర్తిస్తూ వాటి సమస్యల పరిష్కారంలో వారి పాత్రను గుర్తించుట కొరకు 15 నిమిషాలు కేటాయించాలి. ప్రతి బృందము వారికి కేటాయించిన అంశంపై 5 నిమిషాల ప్రదర్శన మరియు చర్చించమని చెప్పాలి.

### స్పందనాత్మక ప్రశ్నలు

సమస్య పరిష్కార సాధనకు సరిపడే భాగస్వామిని గుర్తించుట.

- గుర్తించ బడిన సమస్యల పరిష్కారానికి ఏ భాగస్వామి సహాయపడగలరని మీరు భావిస్తున్నారు?
- గుర్తించ బడిన సమస్యల పరిష్కారానికి భాగస్వామ్యులను ఎలా వినియోగించెదవు?

### కీలక సందేశాలు

- ప్రతి పాఠశాల బహుళ భాగస్వాములను కలిగి ఉంటుంది.
- ప్రతి భాగస్వామికి పాఠశాల యందు పోషించగల పాత్ర ఉంటుంది.
- ప్రతి భాగస్వామియొక్క భాగస్వామ్యము ముఖ్యమైనది.

## సెషన్ 2 : గృహము – పాఠశాల భాగస్వామ్యము

| సెషన్: 2 | 11.15 నుండి 12.45 వరకు | |
|---|---|---|
| కృత్యాలు | కాలం (ని.లలో) | ఆశించిన ఫలితం |
| వ్యక్తిగత ప్రతిస్పందన | 30 | తల్లిదండ్రులతో నడుచుకునే మార్గాలు, పద్ధతులు |
| కేస్‌స్టడీస్‌పై ఆధారపడిన బృంద చర్చ (ప్రతిబృందం రెండు కేస్‌స్టడీస్‌లను పరిగణనలోకి తీసుకొని ఇచ్చిన ప్రశ్నలకు స్పందించడం) | 60 | గృహము – పాఠశాల భాగస్వామ్యంలోని సవాళ్ళు, బలాలు మరియు సా ధ్యా సాధ్యాలపై భాగస్వాములు అవగాహన పొందుట. |

## కృత్యము 2.1 : వ్యక్తిగత ప్రతిస్పందన

### కృత్యాన్ని ఎలా నిర్వహించాలి?

**పద్ధతి :** వ్యక్తిగత ప్రతిస్పందన

### అనుసరణీయ సోపానాలు :

- సౌకర్యకర్త, ఇచ్చిన విషయప్రతిని అందరికి అందించి దానిని చదివి వనరులుగా సమకూర్చబడిన ప్రశ్నలపై ఆలోచనలు చేయమని ప్రతిస్పందించమని సూచించును. (D8 - S2 - 2.1)
- సౌకర్యకర్త అందరి వ్రాతప్రతులను సేకరించి గృహము, పాఠశాల భాగస్వామ్యముపై చర్చను ప్రారంభించును.

**8వ రోజు**

### సౌకర్యకర్తకు సూచనలు:


సౌకర్యకర్త బహిరంగ చర్చను నిర్వహిస్తూ చర్చద్వారా వెలుగుచూసిన ఫలితాలను, ముఖ్య విషయాలను క్రోడీకరిస్తూ ముగించును.


## కృత్యము 2.2 : కేస్‌స్టడీస్ మరియు బృంద చర్చలు

### కృత్యాన్ని ఎలా నిర్వహించాలి?

**పద్ధతి :** చిన్న బృంద చర్చ

**అవసరమైన సామగ్రి:** కేస్ స్టడీ షీట్స్, చార్టులు, స్కెచ్ పెన్నులు, వైట్‌బోర్డ్, మార్కర్ పెన్నులు.





8వ
రోజు

### అనుసరణీయ సోపానాలు :

- సౌకర్య కర్త వచ్చినవారిని 4 బృందాలుగా విభజించి సూచనలు ఇచ్చును.
- చివర ఇచ్చిన ప్రశ్నల ఆధారంగా పరిష్కారాలు కనుగొనుటకు ప్రతిబృందము ఇచ్చిన కేస్‌స్టడీస్‌లను పరిశీలించును. చదువుటకు, పరిశీలించుటకు, చర్చించుటకు ఇవ్వబడిన సమయము 35 నిమిషాలు. వనరులుగా కేస్ స్టడీస్‌లు జతపరచ బడినవి (D8 - S2 - 2.2)
- అనంతరము ప్రతి బృందము వారి పరిష్కారాలను అందరి ముందు ఉంచుతారు. ప్రతి బృందానికి వారి పరిష్కారాలను నివేదించుటకు ఒక్కొక్క అంశానికి 10 నిమిషాలు ఇవ్వబడును.

### విస్తృత బృంద చర్చకొరకు స్పందనాత్మక ప్రశ్నలు

- పిల్లల అభ్యసన మరియు అభివృద్ధిలో తల్లిదండ్రులు ఎలా తోడ్పడతారు?
- తల్లిదండ్రులతో సంబంధాలు ఏర్పరచడంలో మీకు ఎదురయ్యే సవాళ్ళు ఏవి?
- తల్లిదండ్రులను పాఠశాలకు ఒక వనరుగా ఉపయోగించుటలో ఉన్న వివిధ పద్ధతులు ఏవి?
- ప్రభావవంతమైన 'గృహము-పాఠశాల భాగస్వామ్యము'ను ఏర్పాటుచేయుటలో మిమ్ములను ఒక పాఠశాల నాయకునిగా ప్రస్తుతం ఏ అంశాలు అడ్డగిస్తున్నాయి?
- మీ పాఠశాల అభివృద్ధికై తల్లిదండ్రుల కొరకు ఎటువంటి విభిన్న అవకాశాలను కల్పిస్తున్నారు?
- పాఠశాల కార్యక్రమాలు, ఇతర అంశాలు తల్లిదండ్రులకు ఎలా తెలియజేస్తున్నారు?
- తల్లిదండ్రులను పాఠశాల కార్యక్రమాలకోసం పనిచేయుటకు ఎలా చైతన్యపరుస్తారు?

### సౌకర్యకర్తకు సూచనలు

అన్ని కేస్ స్టడీస్‌లను అందరికి పంపిణీ చేసి అందరూ చర్చలో పాల్గొనుట ద్వారా ఉత్పన్నమైన ఫలితాలను అందరూ గ్రహించగలరు.

### కీలక సందేశాలు

- పిల్లల అభ్యసనము మరియు అభివృద్ధి పట్ల తల్లిదండ్రులకు అవగాహన ఉండాలి.
- పిల్లల శ్రేయస్సు కొరకు ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను దగ్గరచేయుటలో ప్రధానోపాధ్యాయుని పాత్ర ఉన్నతమైనది.

## సెషన్ 3: సమాజంతో కలిసి పనిచేయుట

| సెషన్: 3 | 13.30 నుండి 14.45 వరకు | |
|---|---|---|
| **కృత్యాలు** | **కాలం (ని.లలో)** | **ఆశించిన ఫలితం** |
| సమాజము మరియు పాఠశాల పరస్పరం ఆశించే విషయాలపై బృంద ప్రతిస్పందన. | 20 | సమాజం నుండి పాఠశాల మరియు పాఠశాల నుండి సమాజం పరస్పరం ఆశించేవాటిపై అవగాహన |
| పాఠశాల అభివృద్ధిలో పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్.ఎమ్.సి) వినియోగంపై అనుకరణ అభ్యసనం | 55 | పాఠశాల అభివృద్ధి కొరకు పాఠశాల యాజమాన్య కమిటీని (ఎస్.ఎమ్.సి.) ఎలా వినియోగించుకోగలము. |

## కృత్యము 3.1 : సమాజము మరియు పాఠశాల - పరస్పరము ఆశించే విషయాలపై బృంద ప్రతిస్పందన

### కృత్యాన్ని ఎలా నిర్వహించాలి?

**పద్ధతి :** బృంద కృత్యము

**8వ రోజు**


**అనుసరణీయ సోపానాలు :**

- ఒండు దళసరి రంగుల చార్టులను ఎదురెదురు గోడలపై అతికించండి
- వచ్చిన అందరిని రెండు బృందాలుగా విభజించండి.
- ఒక బృందము సమాజంగాను, రెండవ బృందం పాఠశాలగాను ప్రాతినిధ్యం వహిస్తాయి.
- రెండు బృందాలను వారు అవతలివారి నుండి ఏమి ఆశిస్తున్నారో వారి వారి చార్టులపై వ్రాయమని చెప్పండి.
- అనగా పాఠశాల సమాజం నుండి ఏమి ఆశిస్తున్నది, సమాజం పాఠశాల నుండి ఏమి ఆశిస్తున్నది వ్రాయుట.
- ఈ కృత్య నిర్వహణ కొరకు 20 నిముషాలు కేటాయించి, అనంతరం వారి వారి స్థానాలను మార్చి వారు వ్రాసిన దానిని చదవమని చెప్పండి.

## కృత్యము 3.2: పాఠశాల యాజమాన్య కమిటి (ఎస్.ఎమ్.సి.) వినియోగంపై అనుకరణ అభ్యాసం.

### కృత్యాన్ని ఎలా నిర్వహించాలి?

పద్ధతి : అనుకరణ అభ్యాసము అనంతరం బృంద చర్చ.





**8వ**
**రోజు**

### అనుసరణీయ సోపానాలు :

- భాగస్వామ్యులను వివిధ బృందాలుగా విభజించాలి.
- ప్రశ్నలపై రెండు అనుకరణ అభ్యాసములను చదవమని చెప్పాలి.
- ప్రశ్నలపై మేధోమధనం చేయమని చెప్పాలి.
- అనుకరణ దృశ్యము ఒక వనరుగా జత చేయడమైనది. *(అ8 – పా3 – 3.2)*

### పెద్ద సమూహ చర్చకు స్పందనాత్మక ప్రశ్నలు

- మీ పాఠశాల యాజమాన్య కమిటి సభ్యులు ఎవరు? వారియందలి ముఖ్యమైన సానుకూల లక్షణాల ను తెలపండి.
- పాఠశాల యాజమాన్య కమిటి (ఎస్.ఎమ్.సి) సభ్యులకు వారి పాత్ర తెలుసా? "వివిధ మార్గాల ద్వారా పాఠశాలకు వారు ఏ విధంగా సహాయ సహకారాలు అందించగలరు?" అనే విషయంపై వారిలో అవగాహన కలిగించే ప్రయత్నం చేశారా?
- మీ పాఠశాల యాజమాన్య కమిటి (ఎస్.ఎమ్.సి) సభ్యులతో మీకు గల సంబంధాన్ని ఎలా వివరిస్తారు?
- మీ పాఠశాల అవసరముల పట్ల పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్.ఎమ్.సి.) సభ్యులు ఎలా ప్రతిస్పందిస్తారు?
- మీ అభిప్రాయములో పాఠశాల కొరకు పాఠశాల యాజమాన్య కమిటి (ఎస్.ఎమ్.సి.) మరియు పాఠశాల యాజమాన్య కమిటీ కొరకు పాఠశాల చేయగల ముఖ్యమైన అంశం ఏమిటి?
- పాఠశాల యాజమాన్య కమిటి మీ పాఠశాల అభివృద్ధికి ఉపయోగపడగలదని భావిస్తున్నారా? ఎలా?
- పాఠశాల యాజమాన్య కమిటి పాత్రను మీ పాఠశాలలో ఎలా బలపరుస్తారు? దానికి మీరేమి చేస్తారు?

### సౌకర్యకర్తకు సూచనలు

- తయారుచేసిన అంశాల ప్రతులను సౌకర్యకర్త పాల్గొనే వారికందరికీ పంపిణీ చేస్తారు.
- బృంద సభ్యుల అంతర్గత చర్చ అనంతరం, సౌకర్యకర్త అనుకరణ అంశాలపై పెద్ద బృంద చర్చను ముందుండి నడుపుతాడు.

### కీలక సందేశాలు

- సమాజంపై జ్ఞానము మరియు సమాచారము పిల్లల అభ్యసనము మరియు అభివృద్ధిలపై గుర్తించదగిన ప్రభావము కలిగి ఉంటుంది.
- పాఠశాల అభివృద్ధికోసం వివిధ మార్గాలలో పాటుపడేందుకు అందుబాటులో ఉన్న విలువైనవనరు సమాజమే.
- సమాజ బలాన్ని ఉపయోగించు కొనేందుకు, ఇరువైపులా (సమాజం మరియు పాఠశాల) పరస్పర సంప్రదింపులు అవసరము.

## సెషన్ 4: వ్యవస్థతో కలిసి పనిచేయుట

| సెషన్: 4 | 15.00 నుండి 16.30 వరకు | |
|---|---|---|
| **కృత్యాలు** | **కాలం (ని.లలో)** | **ఆశించిన ఫలితం** |
| పాత్రాభినయం: ఆయాస్థాయిలలోని వ్యవస్థాగత నిర్వాహకులతో పనిచేయడం ఇతర పాఠశాల నాయకుల సహకారం | 60 | వివిధ స్థాయిలలో విద్యా సంబంధమైన కార్యనిర్వాహకుల మధ్యగల సంబంధాన్ని ఏర్పరుచుటయందుగల ప్రాముఖ్యతను అవగాహన చేసుకొనుట. ఇతర పాఠశాల నాయకులతో కలిసి పని చేయుటలో గల ప్రాముఖ్యతను అవగాహన చేసుకొనుట. అటువంటి కలిసి పనిచేసే పరిస్థితుల ను రూపొందించుటలో సామర్థ్యమును పొందడం |
| ముగింపు మరియు సమూహ సమయం | 30 | |

## కృత్యము 4.1: వ్యవస్థీకృత విధులు మరియు ఇతర పాఠశాలల నాయకులతో కలిసి పనిచేయుట

### కృత్యాన్ని ఎలా నిర్వహించాలి?


**8వ**
**రోజు**

**పద్ధతి :** పాత్రాభినయం

**అనుసరణీయ సోపానాలు :**

1. అందరిని నాలుగు బృందాలుగా విభజించండి.
   ఎ) బృందం-1: ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుడు, మండల విద్యాశాఖాధికారి.
   బి) బృందం-2: ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుడు.
   సి) బృందం-3: ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుడు, ప్రజాప్రతినిధి.
   డి) బృందం-4: వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు.
2. ప్రతి బృందములోని వారు అంతర్గంగా చర్చించి వ్యవస్థీకృత విధుల నిర్వహణలో ప్రధానోపాధ్యాయులు ఎదుర్కొనే సమస్యలను గుర్తిస్తారు. ప్రతి బృందము ఇతర బృందముల నుండి ఆశించిన దానిని గుర్తించగలరు. 4వ బృంద సభ్యులు అంతర్గత చర్చలో ఒక పాఠశాల సమస్యను వేరొక పాఠశాల ఏవిధంగా పరిష్కరించిందో తెలుసుకొని, ఆ పద్ధతిని పాటించుట ద్వారా తమ సమస్యను పరిష్కరించుకొనగలరు. ఈ విధంగా చర్చలో పాల్గొన్న అందరు ప్రధానోపాధ్యాయులు వారి వారి పాఠశాలల సమస్యలను ఒక జాబితాగా తయారుచేస్తారు. సమస్యల పరిష్కార మార్గాలను సూచించిన వారితో సంబంధాలను ఏర్పరచుకోవడం ద్వారా ప్రధానోపాధ్యాయులు వారి సమర్థతను మరింత మెరుగుపరచుకోవచ్చును.





3. ప్రతి బృందము రెండవ దశలోని అంశాలు / పరిష్కారాలు ప్రతిబింబించే విధంగా ఒక చిన్న పాత్రాభినయం తయారుచేసి మిగిలిన వారికి అవగాహన కోసం ప్రదర్శించడం. గుర్తుంచుకోవలసిన అంశాలు:
    - గుర్తించిన సవాళ్ళు మరియు ఆ సమస్యను ఎదుర్కొనే ప్రధానోపాధ్యాయుడు ఆ పాత్రాభినయంలో ఉండేటట్లు చూసుకోవాలి.
    - సంబంధిత భాగస్వామికి ఆ సమస్యను / అంశాన్ని ఎలా చేరవేస్తారు?
    - భాగస్వామ్య వ్యక్తి నుండి వ్యతిరేకత ఎదురైనపుడు వారిని ఎలా సమాధానపరుస్తారు?
    - పాత్రాభినయం జరిగే సమయంలో పాత్రదారులు, వారి పాత్రలు, పాఠశాల నాయకుని పాత్ర, మిగిలిన పాఠశాల భాగస్వాములు లేదా ఇతర పాఠశాల నాయకుల మధ్య గల అనేక సందేహాలకు, సమస్యలకు పరిష్కారాలను అందుకొనే రీతిలో ఉండాలని తప్పక గ్రహించాలి.
4. ప్రతి బృందము అందరి ముందు పాత్రాభినయం చేయాలి.

8వ
రోజు

## సౌకర్యకర్తకు సూచనలు

ప్రతి పాత్రాభినయం పూర్తి అయిన పిదప, సౌకర్యకర్త అందరితో చర్చను కొనసాగిస్తూ, చర్చల ద్వారా ప్రతిఫలించిన ముఖ్య అంశాలను వెలుగులోకి తీసుకొని రావాలి.

## స్పందనాత్మక ప్రశ్నలు

- బృందములచే గుర్తించబడిన సవాళ్ళు భాగస్వాముల యొక్క అధికారాలకు లోబడే ఉన్నవి అని మీరు భావిస్తున్నారా? లేక గుర్తించబడిన సవాళ్ళను పరిష్కరించుటకు బృంద సభ్యులు సరిఅయిన వ్యక్తులు కాదని భావిస్తున్నారా? మీ భావనలు తెలపండి.
- ప్రతి బృందం అంశాలను భాగస్వాములకు సరి అయిన పద్ధతిలో చేరవేసినదని భావిస్తున్నారా? ఎలా?
- ప్రతిబంధక భాగస్వాములను ఎదుర్కోవడంలో బృంద సభ్యులు ఏమి చేస్తారు? అటువంటి వారిని మరొక పద్ధతి ద్వారా ఎదుర్కోవాలని భావిస్తున్నారా?
- బృందం సమస్య పరిష్కారాల సాధనలో ఎటువంటి నైపుణ్యాలు చూపినదని భావిస్తున్నారు?
- సమస్య సాధన కొరకు భాగస్వాముల యొక్క బలాలను బృందము వెలికితీసినట్లుగా మీరు భావిస్తున్నారా? (భాగస్వాముల విషయ జ్ఞానము మరియు నైపుణ్యాల నుండి ఇతర బృంద సభ్యులు ఏ విధంగా లబ్ధిపొందెదరు).

### కీలక సందేశాలు

- పాఠశాల అభివృద్ధికై ప్రస్తుతం ఆచరణలో ఉన్న సహాయక వ్యవస్థలు మరియు విద్యాసంబంధ అధికారుల పాత్ర అత్యంత అవశ్యకం
- సహ పాఠశాల నాయకుల నుండి మరియు ఇతర విద్యాసంబంధమైన కార్య నిర్వాహకుల నుండి నేర్చుకునే మార్గాలను తెలుసుకోవాలి.

## కృత్యము 4.2 : ముగింపు మరియు దగ్గరి తనము (circle time)

### కృత్యాన్ని ఎలా నిర్వహించాలి?

**పద్ధతి :** సౌకర్యకర్త ప్రదర్శన మరియు వ్యక్తిగత ప్రతిస్పందన.

### అనుసరణీయ సోపానాలు :

- భాగస్వామ్యము నిర్మాణంచేసే పద్ధతిపై పవర్‌పాయింట్ ప్రదర్శన చేతి ప్రతులు అందరికి పంపిణీ చేయాలి.
- (భాగస్వామ్యము నిర్మాణంచేసే పద్ధతిపై ప్రదర్శనను ఒక వనరుగా జతచేయబడినది) *(D8 - S4 - 4.2).*
- రోజులో జరిగిన మొత్తంను ఒకసారి పునశ్చరణ చేసుకొకోవాలి అనగా భాగస్వాములను జతచేయుట, భాగస్వామ్య అవసరాలను గుర్తించుట, ఉమ్మడి ఆసక్తులను గుర్తించుట మొదలైనవి.


**8వ రోజు**

### స్పందనాత్మక ప్రశ్నలు

- ఈరోజు కార్యక్రమం పై మీ ప్రతిస్పందన తెలపండి.
- మీరు నేర్చుకున్న వాటిలో వేటిని మీరు మీ పాఠశాలలో అమలుచేసెదరు?

### కీలక సందేశాలు

- ప్రస్తుతం ఆచరణలో ఉన్న సహాయక వ్యవస్థలు మరియు పాఠశాల అభివృద్ధిపై విద్యాధికారుల పాత్ర ఎక్కువగా వుంటుంది.
- ఇతర సమసవయస్కుల నుండి ఇతర విద్యాసంబంధమైన కార్యనిర్వాహకుల నుండి నేర్చుకునే మార్గాల ను తెలుసుకోవాలి.



## నోట్సు



8వ
రోజు

## నోట్సు

8వ
రోజు



## ప్రధాన క్షేత్రం-7

# పాఠశాల నిర్వహణకు నేతృత్వం మరియు క్రోడీకరణ, పాఠశాల పరిస్థితికి అన్వయము

### కేవలం కొన్ని అడుగులే

కొన్ని అడుగులు.... కొన్ని అడుగులు.... కేవలం కొన్ని అడుగులే....

అన్ని వైపులా వెలుగు వ్యాపించింది, కేవలం అక్కడక్కడే చీకటి ఉంది.

|| కేవలం కొన్ని అడుగులు ||

గత తరం కొంత చేశారు, కొన్ని పనులు సగంలో ఆగిపోయాయ్

మిగిలిన సగాన్ని మనమే పూర్తిచేద్దాం.

|| కేవలం కొన్ని అడుగులు ||

ఈ విశ్వాసం మనందరిదీ, దీనిని మనం పూర్తిచేయగలం.

ప్రజలు మనవారే, కుటుంబం మనదే, వీరికై మనం జీవిద్దాం.

"ప్రతి బాలుడు నేర్చుకోవాలి, ప్రతి పాఠశాల ఉజ్వలంగా వెలగాలి"

నేటి నుండి ఇదే మూలమంత్రం

రండి, చదవండి, చదివించండి, విద్యాహక్కును కల్పిద్దాం

కేవలం కొన్ని అడుగులే, కొన్ని అడుగులే, కేవలం కొన్ని అడుగులు మాత్రమే.

**9వ రోజు**

## సౌకర్యకర్త చెక్‌లిస్టు

## ప్రధాన క్షేత్రం-7: పాఠశాల నిర్వహణకు నేతృత్వం మరియు క్రోడీకరన పాఠశాల పరిస్థితికి అన్వయం


### 9వ రోజు

**ఈ రోజు కోసం క్రింది వనరులు సేకరించుకున్నారా?**

1. 'నిర్ణయ ప్రక్రియ' పై పవర్‌పాయింట్ ప్రదర్శన (D9-S1-1.1a) ☐
2. నిర్ణయ సామర్థ్య అంచనా ఉపకరణం (D9-S1-1.1b) ☐
3. మాల్కొలం గ్లాడ్‌వెల్ రచన 'రెప్పపాటు: ఆలోచించకుండా ఆలోచించే సామర్థ్యం'లోని మొదటి అధ్యాయం (D9-S1-1.1c) ☐
4. మానవ మరియు భౌతిక వనరుల నిర్వహణ పై పవర్‌పాయింట్ ప్రదర్శన ☐

**క్రింది ఉపకరణాలు అందుబాటులో ఉన్నాయా?**

1. పెన్నులు ☐
2. తెల్ల కాగితములు ☐
3. రాసుకునేందుకు చిన్న పుస్తకాలు ☐
4. రంగు పెన్సిళ్ళు/క్రేయాన్లు/స్కెచ్ పెన్నులు ☐
5. అతికించుకోవడానికి నోట్సు (sticky notes) ☐
6. పవర్‌పాయింట్ ప్రదర్శన హార్డ్ కాపీలు ☐



# 9వ రోజు

## పరిచయం:

ఈ ప్రధాన క్షేత్రం ఒక పాఠశాలకు నాయకత్వం వహించడంలోని పరిపాలన మరియు ఆర్థిక సంబంధమైన విషయాలపైదృష్టిసారిస్తుంది. పాఠశాల అనేది నియమ నిబంధనలతో నిర్దేశింపబడుతూ ఆర్థిక వ్యవహారాలు కలిగి ఉండే ఒక పెద్ద వ్యవస్థ అనే విషయం మనకు తెలిసిందే. పాఠశాలకు నాయకత్వం వహించడంలో పాఠశాల నాయకునికి అనేక అంశాలు, సమస్యల ఎదురౌతుంటాయి. పాఠశాల నాయకునిగా తన అధికారాల పరిధి ఏమిటి? సర్వీసు నిబంధనలు, వివిధ రకాల సెలవు నిబంధనలు, జీత నిర్ధారణ (Pay fixation) ఆర్థిక వ్యవహారాల పుస్తక నిర్వహణ (cash book maintainance), పాలనా సంబంధ వ్యవహారాల గురించి ఉన్నతాధికారులతో సంప్రదింపులు చేయడం, నివేదించడం మొదలగునవి పాఠశాల నాయకుడు నిత్యం సతమతమయ్యే అనే పరిపాలనా మరియు ఆర్థిక అంశాలలో కొన్ని మాత్రమే. ఈ పార్శ్వానికి తోడుగా పాఠశాల నిర్వహణలో, పాఠశాల దైనిందిన కార్యక్రమాలతో ముడిపడి ఉండే అనేక విషయాలు కూడా ఉంటాయి. ఉపాధ్యాయులు తక్కువగా ఉన్న సందర్భాలలో తరగతులకు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం, గైర్హాజరు ఉపాధ్యాయులతో వ్యవహరించడం, పెద్ద సంఖ్యలోని విద్యార్థులతో వ్యవహరించడం, పరిమిత లేదా అదనపు భౌతిక వనరులను నిర్వహించుకోవడం మొదలగు అంశాలను వీటికి ఉదాహరణల ుగా చెప్పవచ్చు.

ఈ అంశాల దృష్ట్యా పాఠశాల నాయకత్వ పాత్ర ప్రణాళికలో ఈ కార్యక్షేత్రం ఒక కీలక రంగంగా పరిగణింపబడుతోంది. ప్రభావవంతమైన పాలనా దక్షకునిగా ఉండడం, ప్రభావవంతమైన నాయకత్వంలో ముఖ్యమైన భాగం అనేది ఒక సామెతగా కూడా ఉంది. నియమ నిబంధనలను గురించి స్పష్టమైన జ్ఞానం కలిగి ఉండడం, విమర్శనాత్మక నిర్ణయాలు తీసుకునే నైపుణ్యాలన అభివృద్ధిపరచే సామర్థ్యం మరియు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు చెందిన సమాచార నిధిని నిర్వహించగల సమాచార భావప్రసార సాంకేతిక నైపుణ్యాలు (ICT) సామర్థ్యం కూడా పాఠశాల నాయకుడు తప్పనిసరిగా కలిగి ఉండాలి. క్లుప్తంగా చెప్పాలంటే ఈ కార్యక్షేత్రం చట్టాలు, నిబంధనలతో పాటు వాటి అన్వయం పై కూడా స్పష్టమైన, సరి యైన జ్ఞానం కలిగి ఉండడం వల్ల సమయం, శక్తి పొదుపు చేయబడి ప్రాముఖ్యత గల కార్యక్షేత్రంగా గుర్తించబడుతోంది. ఈ నైపుణ్యాలు రోజువారీ ఈ కార్యక్రమాల పరిధికి మించి చొరవతో కార్యక్రమాలు చేపట్టడానికి పాఠశాల నాయకునిలో మరింత నమ్మకాన్ని కలిగిస్తాయి. ఈ పుస్తకంలోని ఈ కార్యక్షేత్రంలో ఇవ్వబడిన పరిపాలనా సంబంధిత మరియు ఆర్థిక సంబంధ సెషన్లు ఢిల్లీ రాష్ట్రప్రభుత్వ పాఠశాలలకు వర్తించే నిబంధనలకు అనుగుణంగా, ఆ పాఠశాల నాయకుల సహకారంతో రూపొందించబడ్డాయి. ఈ అధ్యయన పరిధి విస్తృతం కాబట్టి ఈ సెషన్‌లు కేవలం అభివృద్ధి చేయబడిన ఇతివృత్తాలను సూచిస్తాయి. ఈ రిసోర్స్ పుస్తకం వివిధ రాష్ట్రాల్లో కార్యక్రమం అమలు చేస్తున్నప్పుడు రిసోర్స్ పర్సన్లు ఆయా రాష్ట్రప్రభుత్వాలచే జారీ చేయబడిన పరిపాలన మరియు ఆర్థిక సంబంధ నిబంధనల ప్రాతిపదికగా సెషన్లను రూపకల ్పన చేయవలెను. అంతేకాక ఈ సెషన్లను సులభతరం చేయడానికి ఈ కార్యశాలలకు ఆయా ప్రభుత్వ శాఖల నుండి విషయనిపుణులను ఆహ్వానించడం జరిగింది. అదేవిధంగా సమాచార ప్రసార సాంకేతికను

(ICT) ఉపయోగించి దత్తాంశ నిధిని (data base) తయారు చేయడం అనేది కూడా విస్తృతమైన కార్యం కాబట్టి, అనేక వినూత్న సెషన్లను ప్రవేశ పెట్టేందుకు కూడా ఆలోచనలు జరగాలి. ఈ కార్యక్షేత్రం మరింత ఆసక్తికరంగా, ఎక్కువ మందికి అనుకూలంగా ఉండేందుకై కార్యక్రమంలో పరస్పర సంబంధాలు, సంఘర్షణ నిర్వహణ, ఒత్తిడి నిర్వహణ మొదలగు మృదు నైపుణ్యాలను (సాఫ్ట్ స్కిల్స్) కూడా చేర్చవచ్చు.


అదేవిధంగా ఈ చివరి రెండు రోజుల పాఠశాల ప్రధానోపాధ్యాయుల సామర్థ్య నిర్మాణ కార్యక్రమము, గత ఎనిమిది రోజులుగా నేర్చుకున్న దానిని క్రోడీకరణ చేయుటకు దోహదపడుతుంది. తమ సహచరుల సూచనలను, సలహాలను తీసుకుంటూ తమ పాఠశాలను ఆదర్శవంతమైన, ఆభిలషణీయ మార్పును పొందిన పాఠశాలగా చేయు పాఠశాల అభివృద్ధి నాణ్యతను తయారు చేయుటకు ఈ కార్యక్రమము ఎంతగానో దోహదపడును.


ఈ సెషన్ ద్వారా వచ్చిన అంతిమ అభ్యసనము పాఠశాల నాయకులు వారి పాఠశాలకు అవసరమైన దృఢమైన, వాస్తవమైన ప్రణాళికను రూపొందించుటకు ఉపయోగపడును. పాఠశాల అభిలషణీయ మార్పుకు పాఠశాల నాయకులు క్రొత్తదనంతో కూడిన పాత్ర వహించునట్లుగా చేయును. ఈ రెండు రోజులు సమవయస్కులను వనరులుగా గుర్తిస్తూ వారి అనుభవాలను తమ స్వంత పాఠశాల సమస్యాపరిష్కారాలకై దృష్టికేంద్రీకరించునట్లుగా చేయుటకు సంసిద్ధ పరుస్తుంది. ఇది పాఠశాల అధికారులు సూచించిన పరిష్కార మార్గాల కంటే ఎంతో ఉపయుక్తంగా వుంటుంది.

తొమ్మిదవ రోజునాడు గత కొన్ని రోజులలో పాఠశాల నాయకులు తాము నేర్చుకున్న వాటిపై ప్రతిస్పందించాలి. పాఠశాల అభిలషణీయ మార్పుకు సంబంధించిన తమ అవగాహనను జట్లలో, పాత్రాభినయం (Role play) ద్వారా ప్రదర్శించాలి. తదనంతరము నవ్య వినూత్న ఆలోచనలతో కూడిన మంచి పాఠశాల అభివృద్ధి ప్రణాళికను రూపొందించవచ్చును. ఈ నవ్యాలోచనలు పాఠశాల సమగ్ర మార్పునకు దారి తీస్తాయి. బృందాలు పరస్పరం తమ పనిని సమీక్షించెదరు. సమీక్షిస్తారు. వారిలో పెద్ద బృందము పాఠశాల అభిలషణీయ మార్పునకు, పాఠశాల అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనకు కావలసిన, అందరికి వర్తించే విధానాన్నినం తయారుచేస్తుంది.

విస్తృత సమూహ చర్చ ద్వారా తయరుచేయబడుంది. పదవ రోజున బృందచర్చల సారాంశముతో పాఠశాల నాయకులు తమ స్వంత పాఠశాల అభివృద్ధి ప్రణాళికను తయారు చేసుకోవాలి. ఈ చివరి రోజు కార్యశాల యందు, పాఠశాల నాయకులు తమ తమ పాఠశాలలకు రానున్న కొద్ది నెలలలో అవసరమైనది ఏమి చేయాలో అనే ప్రణాళికను సిద్ధపరచుకుంటూ, పాఠశాల అభిలషణీయ మార్పును కాంక్షించే ఈ ప్రయాణములో యితరుల సహాయము ఏవిధంగా పొందగల్గుతారో యోచిస్తారు. తద్వారా సమవయస్క అభ్యసన సంస్కృతిని అలవరచుకుంటారు. ఈ విధానము వృత్తిపరత్వ అభ్యసన కేంద్రాల (PLCs) ఆవిర్భవమునకు ఆవిర్భావానికి బీజం వేస్తుంది.

**9వ**
**రోజు**





## 9వ రోజు – సమగ్ర వీక్షణ

| 9వ రోజు | | |
|---|---|---|
| సెషన్ | విషయము | సమయం |
| 1 | నిర్ణయ ప్రక్రియ జట్టు అభ్యాసం: నిర్ణయ సామర్థ్య అంచనా ఉపకరణం | 90 ని॥లు |
| 2 | భౌతిక, మానవ వనరుల ప్రభావవంతమైన నిర్వహణ | 30 ని॥లు |
| 3 | అభ్యసనను క్రోడీకరణం చేయుట | 30 ని॥లు |
| 4 | ఒక పాఠశాల ప్రొఫైల్ ఆధారంగా ఎస్.డి.పి. తయారుచేయుట | 75 ని॥లు |
| 5 | ప్రదర్శన మరియు సమవయస్క సమీక్ష | 105 ని॥లు |
| 6 | ఉత్తమ ఎస్.డి.పి. కోసం విధి విధానాలు రూపొందించుట | 75 |

**9వ**
**రోజు**

### సెషన్ 1: నిర్ణయ ప్రక్రియ

| సెషను 1 | 09.30 నుండి 11.00 వరకు | |
|---|---|---|
| **కృత్యాలు** | **సమయం (ని॥లలో)** | **ఆశించిన ఫలితం** |
| నిర్ణయ ప్రక్రియ | 45 | ప్రభావవంతమైన నిర్ణయాలు తీసుకోవడంలో అనుసరించిన ప్రక్రియను పాల్గొనేవారు అవగాహన చేసుకుంటారు. |
| జట్టు అభ్యాసం: నిర్ణయం సామర్థ్య అంచనా ఉపకరణం | 45 | |

## కృత్యము 1.1: నిర్ణయ ప్రక్రియ

### కృత్యాన్ని ఎలా నిర్వహించాలి?

**పద్ధతి:** 'నిర్ణయ ప్రక్రియ పై పవర్‌పాయింట్ ప్రదర్శన (D9-S1-1.1a) తదుపరి నిర్ణయ సామర్థ్య అంచనా ఉపకరణం పై జట్టు అభ్యాసం (D9-S1-1.1b)

## అనుసరణీయ సోపానాలు :

- సౌకర్యకర్త 'నిర్ణయ ప్రక్రియ' పై స్పందనాత్మక పవర్‌పాయింట్‌ను ప్రదర్శిస్తారు. ఈ పవర్‌పాయింట్ ప్రదర్శన నిర్ణయ ప్రక్రియలోని వివిధ దశల వివరాలను ఉదాహరణ సహితంగా చర్చిస్తుంది. భాగస్వామ్యులలో మేధోమధనం చేస్తూ సమాధానాలను కనుగొనేవిధంగా ప్రశ్నలను సంధిస్తుంది.
- ఈ స్పందనాత్మక విధానం నిర్ణయ ప్రక్రియలోని వివిధ దశలను తమ యొక్క రోజూవారి వృత్తి జీవితంలో (daily professional life) ఎలా సమ్మిళితం చేసుకోవాలో అనే దానికి ఒక ఉదాహరణనిస్తుంది.
- తదుపరి సౌకర్యకర్త భాగస్వాములను మూడు జట్లుగా ఏర్పడమని మరియు మూడు ప్రత్యేక అభ్యాసాలు గల నిర్ణయ సామర్థ్య అంచనా ఉపకరణం పై పని చేయమని చెపుతారు. ఈ మూడు అభ్యాసాల ను చేసే క్రమంలో భాగస్వాములు మూడు రకాల సమస్యలను గుర్తించాలి. అందులో ఒకటి వెంటనే నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉండేదిగా, రెండవది ఒక వారం రోజులలో నిర్ణయం తీసుకునే వెసులుబాటుగలదిగా, మూడవదాన్ని గురించి విపులంగా ఆలోచించి, నిర్ణయాన్ని ఒక నెల లేదా ఆపై తీసుకునేలా ఉండాలి.
- జట్లు నిర్ణయింపబడిన సమయాన్ని దృష్టిలో ఉంచుకొని మేధోమధనం చేస్తూ తమ నిర్ణయాలను ఖరారు చేయాలి. జట్లు తమ టెంప్లేట్స్‌ను నింపడానికి 15 ని॥ల సమయం తీసుకోవచ్చు. తరువాత జట్లు తాము నిర్ణయానికి రావడానికి అనుసరించిన ప్రక్రియపై తమ అభిప్రాయాలను విస్తృత సమూహంలో పంచుకుంటారు.
- ఒక సమూహం తమ అభిప్రాయాలకు వెలిబుచ్చే సమయంలో మిగిలిన జట్లు మరింత స్పష్టత కోసం సందేహాలను అడగవచ్చు మరియు తమ విలువైన సలహాలను చర్చకు జోడింపవచ్చు.


## స్పందనాత్మక ప్రశ్నలు


**9వ రోజు**

- నిర్ణయ ప్రక్రియ జరుగుతున్నప్పుడు తప్పకుండా దృష్టిలో ఉంచుకోవలసిన కీలక అంశాలు ఏవి?
- సరైన నిర్ణయాలు తీసుకోలేకపోవడానికి గల కారణాలు ఏవి?
- మీ యొక్క పూర్వపు నిర్ణయాలపై స్పందించగలరా? మీరు తీసుకున్న నిర్ణయం తప్పు అని గ్రహించిన ఒ సంఘటనను గురించి ఆలోచించగలరా? ఇప్పుడు మీరు దాన్ని ఇంకోరకంగా ఎలా ప్రయత్నించే అవకాశం ఉందో రాయండి.

## సౌకర్యకర్తకు సూచనలు :

- నిర్ణయ ప్రక్రియకు సంబంధించిన ఈ సెషన్ అత్యంత జాగ్రత్తలు తీసుకుంటూ ప్రణాళికా చేయబడిన పద్ధతిని అనుసరిస్తుంది. (మంచి ఉద్దేశ్యంతో, వివేకంతో తీసుకున్న నిర్ణయం సమయాన్ని, శక్తిని పొదుపు చేయడమే కాకుండా సానుకూల ఫలితాలను కూడా ఇస్తుంది. అయితే అప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకునేటప్పుడు ఒక్కొక్కసారి మనం మన సహజ శక్తులపై ఆధారపడడం జరుగుంది. అయితే ముఖ్య విషయం ఏమంటే సహజ సిద్ధంగా నిర్ణయాలు తీసుకోవడమనేది కూడా ఎప్పుడూ కాకపోయినా అనేకసార్లు అనుభవం, నిపుణతలపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి నిర్ణయం ప్రక్రియకు రెండు ముఖాల





ుండి రెండు శక్తివంతమైన, ఫలవంతమైన పర్యవసనాలను ఇస్తాయని గుర్తించబడింది. ఇది తార్కిక మరియు జాగ్రత్తగా చేసే ఆలోచనల ద్వారా జరగవచ్చు లేదా కొన్నిసార్లు మనలో ఆచేతనంగా తెరపైకి వచేచ యంత్రాంగం ద్వారా నిర్ణయాలను అక్కడికక్కడే తీసుకోవడంగాని జరగవచ్చు)

- సౌకర్యకర్త మాల్కొలం గ్లాడ్‌వెల్ రచన 'రెప్పపాటు: ఆలోచించకుండా ఆలోచించే సామర్థం'లోని మొదటి అధ్యాయం అచ్చు ప్రతిని భాగస్వాములకు పరిచయం చేయాలి. ఈ రచన చదవడానికి ఆసక్తికరంగా ఉంటుంది కాబట్టి భాగస్వాముల ఖాళీ సమయంలో వారిని చదవమన చెప్పవచ్చు. (D9-S1-1.Ic)

**కీలక సందేశాలు :**

- ఒక నిర్ణయాన్ని అమలుపరిచేటప్పుడు భాగస్వామ్యులందరూ దాన్ని 'తమది'గా భావించాలంటే, ఆ నిర్ణయం భాగస్వామ్య పద్ధతిలో చక్కగా ఆలోచించబడి తీసుకున్నదై ఉండాలి.

**9వ రోజు**

## సెషన్ 2: భౌతిక మరియు మానవ వనరులను ప్రభావవంతంగా నిర్వహించడం

| సెషను 2 | 11.15 నుండి 11.45 వరకు | |
|---|---|---|
| కృత్యాలు | సమయం (ని॥లలో) | ఆశించిన ఫలితం |
| భౌతిక మరియు మానవ వనరుల నిర్వహణ పవర్‌పాయింట్ ప్రదర్శన | 10 | |
| పనుల ద్వారా చిత్రీకరణ సామర్థ్యాలు జట్టు అభ్యాసం | 10 | |
| పరిమిత వనరులతో సానుకూల ఆలోచనలు: జట్టు అభ్యాసం | 10 | |

## కృత్యము 2.1: పనుల ద్వారా చిత్రీకరణ సామర్థ్యాలు

### కృత్యాన్ని ఎలా నిర్వహించాలి?

**పద్ధతి:** పవర్‌పాయింట్ ప్రదర్శన తరువాత చిన్న సమూహ కృత్యం.

**అనుసరణీయ సోపానాలు:**

- ఈ సెషన్ నందు సౌకర్యకర్త 15 నిమిషాల పాటు భౌతిక, మానవ వనరులను ప్రణాళిక చేసుకునే విధానం పై పవరపాయింట్ ప్రదర్శన ద్వారా వివరిస్తారు. (భౌతిక మరియు మానవ వనరుల నిర్వహణ

(D9-S2-2.1 పవర్‌పాయింట్ ప్రదర్శన) తరువాత పవర్‌పాయింట్ అచ్చు ప్రతిని చేతి ప్రతిగా భాగస్వాముయలకు అందజేయబడుతుంది.

- తదుపరి భాగస్వామ్యుల చిన్న సూహాలుగా విభజింపబడతారు.
- ఒక్కొక్క జట్టు సభ్యులలోని ఎవరిదైనా ఒక పాఠశాలను ఎంపిక చేసుకొని అచ్చట అందుబాటులో ఉన్న వనరుల జాబితాను ఖ4 కాగితానికి ఒక ప్రక్క రాయాలి. రెండవ ప్రక్క ఆ పాఠశాలలో ఒకరోజులో సగటున జరగవలసిన పనుల జాబితాను రాయాలి.
- అవసరానికి సరిపడే వనరుల లభించని సందర్భాలలో చేయవలసిన పనులను ఎలా ప్రణాళిక చేసుకోవాలి? అవసరమైన మార్పులు చేర్పులు చేసి సవరించిన ప్రణాళికను ఎలా తయారుచేసుకోవాలి? బాధ్యతలను ఎలా కేటాయించాలి? ఇటువంటి సందర్భాలలో నిర్వహణ, పర్యవేక్షణలను ఎలా చేయాల న్నది ప్రతి జట్టుకు సవాలుగా ఉంటుంది.
- ప్రతి జట్టు పైన చెప్పబడిన సామర్థ్యాలను ఇతర జట్లకు ప్రదర్శిస్తూ తామ తీసుకున్న నిర్ణయాలకు సహేతుక కారణాలను వారితో పంచుకుంటారు.

### స్పందనాత్మక ప్రశ్నలు

- 'సామర్థ్యాల చిత్రీకరణలో గల ప్రక్రియ ఏమై ఉండవచ్చు?
- మానవ వనరుల లేమి వంటి సవాళ్ళను ఎదుర్కొనే సమయంలో సమయ నిర్వహణ పాత్ర ఏమిటి?
- బహుళ కృత్యాల నిర్వహణలో సిబ్బందికి మద్దతుగా పాఠశాల నాయకుని పాత్ర ఏమిటి?

## కృత్యము 2.2: పరిమిత వనరులతో సానుకూల ఆలోచనలు

**9వ రోజు**


### కృత్యాన్ని ఎలా నిర్వహించాలి?


**పద్ధతి:** చిన్న సమూహ కృత్యం

### అనుసరణీయ సోపానాలు:

ఈ కృత్య నిర్వహణకై సౌకర్యకర్త భాగస్వామ్యులను 5 లేక 6 చిన్న జట్లుగా ఏర్పరుస్తారు. అంశాలను రాసేందుకు ప్రతి జట్టుకు ఒక తెల్ల కాగితాన్ని ఇస్తారు. తరువాత దిగువ సూచించిన వాటిని తయారు చేయమని చెప్పడం జరుగుతుంది. ఒక లఘు చిత్రం, రెండు వేలకు పైగా విద్యార్థులు గల ఉన్నత పాఠశాలకు లైబ్రరీ ఒక ఆసుపత్రి, సూపర్‌బజారు, ఒక భోజనశాల మరియు మౌలిక వసతులు మరియు వనరుల అవసరమయ్యే (భౌతిక మరియు మానవ వనరులు) ఏదైనా ఒక ఏర్పాటును చేయవచ్చు.

- సౌకర్యకర్త ఇతర పెద్ద ఏర్పాటును కూడా ఆలోచించమని భాగస్వామ్యులకు చెప్పవచ్చు లేదా తన సూచనల ను పాఠశాల కృత్యాలకు పరిమితం చేయవచ్చు. గ్రంథాలయం, బాలమేళా నిర్వహణ, వార్షికోత్సవం క్రీడల పోటీ, పాఠశాల ఆట స్థలాన్ని సిద్ధం చేయడం మొదలైనవి.





9వ
రోజు

- ఒకసారి జట్లు తాము ఏమి చేయాలన్నది అర్థం చేసుకున్నాక వారిని ఆ నిర్మాణాలు/వ్యవస్థలు ఏర్పాటు కావడానికి అవసరమయ్యే వనరుల జాబితాను తయారుచేయవలసినదిగా సౌకర్యకర్త చెపుతారు. ఇచ్చట ముఖ్యమైన విషయం ఏమిటంటే జాబితాను తయారు చేసేటప్పుడు వరుస సంఖ్య దానికి ఎదురుగా అంశం పేరు రాయాలన్నది తప్పనిసరి. ఒక్కొక్క జట్టు 20–25 అంశాలు (వనరులు) రాసేవిధంగా సౌకర్యకర్త పరిమితి విధించవచ్చు.
- జట్లు జాబితా తయారుచేయడం పూర్తయ్యాక సౌకర్యకర్త కొన్ని అంకెలను చెప్పడం జరుగుతుంది. అన్ని జట్లు తమ జాబితాల్లోని ఆయా అంకెలకు ఎదురుగా గల అంశాలను కొట్టివేయాలి. ఉదాహరణకు సౌకర్యకర్త 'మూడు' అనే అంకెను చెప్పినప్పుడు ఆరు జట్లు కూడా తమ జాబితాలోని 'మూడు' అంకెకు ఎదురుగా గల అంశాన్ని/వస్తువుని/వనరుని కొట్టివేయడం జరుగుతుంది.
- సౌకర్యకర్త 1–25 అంకెలలోని ఏవైనా 8–10 అంకెలను చెప్పడం, జట్లు తమ జాబితాలోని ఆ అంకెలకు సంబంధించిన అంశాలను తొలగించడం జరుగుతుంది.
- ఇలా జరిగిన అనంతరం జట్లు తాము ముఖ్యం లేదా అవసరమనుకున్న చాలా అంశాలు/వనరుల జాబితా నుండి తొలగించబడినట్లుగా గ్రహిస్తాయి.
- ఇప్పుడు జట్లు తమ జాబితాల్లో మిగిలిన అంశాలతో / వనరులతో అప్పటికే తాము చేయాలని అనుకున్న పనులు/ప్రాజెక్టులు (గ్రంథాలయం, ఆసుపత్రి మొ॥వి) ఎలా చేస్తారో మేథోమథనం చేయమని సౌకర్యకర్త చెపుతారు. తీసివేసిన వనరులు లేకుండా వాటిని ఏర్పాటు చేయడం సాధ్యం కాదని జట్లు ముందుగా ప్రతిస్పందించడం జరుగుతుంది.
- ఈ మొత్తం అభ్యాసంలోని అతి ఉత్తేజభరితమైన భాగం ఇదే. ఇప్పుడు జట్లు తమకు మిగిలిన వనరులతో పని చేయవలసి ఉంటుంది. ఉదాహరణకు వారు ఒక చలనచిత్రాన్ని రూపొందించాలి. కెమెరా లేకుండా వారు ఆ పనిని ఎలా చేయగలరు? లేదా డబ్బు లేకుండా వారు చిత్రాన్ని ఎలా నిర్మించగలరు? (జాబితా నుండి 'కెమెరా', 'డబ్బు' ను తీసివేశారనుకుంటే) అచ్చట జాబితా నుండి కొన్ని పుస్తకాలు తొలగించిన సన్నివేశం కూడా ఉండవచ్చు. ఆ సందర్భంలో ఆ జట్లు పుస్తకాలు లేకుండా గ్రంధాలయాన్ని ఎలా ఏర్పాటు చేయగలరు? జాబితాలో పేర్కొన్న పుస్తకాలు కొనవలసినప్పుడు వాటిని ఏర్పాటు చేయడానికి విరాళాల ద్వారాగాని, ప్రజల సహాయం లాంటి ఇతర మార్గాలేమైనా ఉన్నాయా?
- ఇప్పుడు జట్లు ఒక గ్రంథాలయాన్ని ఏర్పాఉ చేయడానికి లేదా ఒక ఆసుపత్రిని నిరిృంచడానికి లేదా ఒక బాలమేళాను నిర్వహించడానికి అసక్తిదాయకమైన ప్రత్యామ్నాయ విధానాలు/ఆలోచనలతో రావడానికి గాను మేథోమథనం చేసే ఏర్పాటు జరుగుతుంది. చిన్న సమూహాల్లో మేథోమథనం తర్వాత ఒక్కొక్క జట్టు ఒకరు లేదా ఇద్దరు సభ్యులు వచ్చి పరిమిత వనరులతో వారు ఆ పనిని రూపుదిద్దడానికి ఎలా పనిచేశారు అన్న దానిని విస్తృత సమూహంలో ప్రదర్శిస్తారు.

## స్పందనాత్మక ప్రశ్నలు

- పరిమితమైన వనరులు మాత్రమే ఉండడం, అయినా సరే ఆ కార్యక్రమాన్ని నిర్వహించాల్సి రావడం లేదా ఆ ప్రక్రియను ఏర్పాటు చేయాల్సి రావడం వంటి సవాళ్ళను మీ పాఠశాల నిత్య జీవితంలో మీరు ఎదుర్కొన్నారా?
- అటువంటి సన్నివేశాలకు మీ పాఠశాలలోని వారు ఎలా ప్రతిస్పందిస్తారు? ఇటువంటి సన్నివేశాలను ఎదుర్కొనడానికి ఎలాంటి వైఖరి అవసరమని మీరు భావిస్తున్నారు?
- పరిమితమైన భౌతిక మరియు మానవ వనరుల నిర్వహణలో మీ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు సిబ్బంది వినూత్న పరిష్కారాలతో రావడానికి మరు వారిని ఎలా ప్రేరేపిస్తారు?

## సౌకర్యకర్తకు సూచనలు

- ఈ కృత్యం "కైవల్య" (KAIVALYA) ఫౌండేషన్ వారు సానుకూల ఆలోచనల కోసం రూపొందించిన కృత్యాల నుండి తీసుకోబడింది. ఈ కృత్యం మాల్టీజ్ ఫిజీషియన్ మరియు సైకాలజిస్ట్ అయిన ప్రొఫెసర్ ఎడ్వర్డ్ డిబ్రోనో భావనల ద్వారా రూపొందించిన ఆరు ఆలోచనా టోపీలలో 'పసుపు పచ్చ టోపీ' పై ఆధారపడి రూపొందించబడింది. పై కృత్యం ఒకరు వ్యతిరేక పరిస్థితులల్లో సైతం సానుకూల ఆలోచనల ను ఎలా కలిగి ఉంటారనే దాని ఆధారంగా 'పసుపుపచ్చ టోపీ' కృత్యంగా రూపకల్పన చేయబడింది.


## కీలక సందేశాలు


- ఏ పాఠశాలలోనైనా పరిమితమైన భౌతిక మరియు మానవ వనరులు మాత్రమే ఉండే ఒక సన్నివేశం/ సందర్భం ఉంటుంది. ఆ సన్నివేశంలో సానుకూల ఆలోచనలతో, అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకోగలగడమే పాఠశాల నాయకునికి గల సవాలు.

**9వ రోజు**

### సెషను 3 : అభ్యసనను క్రోడీకరణం చేయుట

| సెషను 3 | 11.45 నుండి 12.15 వరకు | |
|---|---|---|
| **కృత్యాలు** | **కాలం (ని.లలో)** | **ఆశించిన ఫలితం** |
| 8 రోజులపై పునర్విమర్శ: ఫొటోకథ ప్రదర్శన/బృంద ప్రతిస్పందన సాధనము మరియు పంచుకొనుట. | 15 | 8 రోజులపై సమీక్షించుట (ప్రజలు మరియు ఉత్పత్తులు) |
| వ్యక్తిగత ప్రతిస్పందన | 15 | ప్రతిప్రధాన క్షేత్రం పై వ్యక్తిగతంగా అభ్యసించిన దానిని వ్యక్తీకరణ చేయగలుగుట. |





**9వ**
**రోజు**

## కృత్యము 3:1 గత సెషన్‌లను పున:స్మరించడం

### కృత్యము ఎలా నిర్వహించాలి ?

**పద్ధతి :** బృంద కృత్యము మరియు వ్యక్తిగత ప్రతిస్పందన.

### సూచించిన సోపానములు:

ఫోటోకథ: సౌకర్యకర్త, బృంద భాగస్వాముల ఫోటోకథను ముందుగా తయారుచేయును. ఈ కథను ప్రొజెక్టరుపై ప్రదర్శించును. (ఫోటోకథ అంటే అనేక ఫోటోలను సేకరించి ఒక్కచోట చేర్చి పవర్‌పాయింట్ / ఫోల్డరు పైనుంచాలి. ప్రతిరోజు జరిగిన 4 సెషన్సులోని అంశాలను ప్రస్తుతిస్తూ (Highlight) అవసరమైన మేరకు వాటికి టైటిల్స్ పెట్టాలి.) భాగస్వాములు కార్యశాలయందు గత దినములుగా జరుగుతున్న వాటిని మననం చేసుకునేదానికి దోహదపడుతుంది. వారి జ్ఞాపకాలను తాజాగా వుంచుతూ మరింత అనుభవపూర్వకంగా చేస్తుంది. ఈ విధంగా చేయుట ద్వారా క్రోడీకరణం అనేది చాలా ఆహ్లాదకర వాతావరణంలో జరుగుతుంది. బృందం దగ్గరితనం పెరిగి ఈ 8 రోజుల ప్రయాణంతోలో అందరు కలిసి ఉంటారు.

**బృంద ప్రతిస్పందన సాధనము :** భాగస్వాములు 6 బృందాలుగా ఏర్పడాలి. ఒక్కో బృందములో 5 లేక 6 గురు సభ్యుల ంటారు. మన పాఠ్య ప్రణాళిక నుండి 6 బృందాలు ఒక్కొక్క ప్రధానక్షేత్రాన్ని తీసుకుంటారు. తీసుకున్న ప్రధానక్షేత్రముల నుండి ఆ బృంద సభ్యులు ఆనాటి కృత్యములు, కీలక సందేశాలపై ప్రతిస్పందించాలి. వారు దీనికోసం వారి వ్యక్తిగత నోట్సును కూడా చూసుకొనవచ్చును. వారు నేర్చుకున్నది వెలికి తీయాల్సివుంటుంది. ఈ సెషన్సు చాలా సంక్షిప్తంగా వుంటాయి. బృంద సభ్యులు చార్టులు ఉపయోగించి వారి కృత్యములు నిర్వహించవచ్చును లేదా కంప్యూటరునుపయోగి ంచినట్లయితే మరీ మంచిది. దీనితో వారు ఆకర్షణీయమైన పవరు పాయింట్ ప్రజంటేషన్లు చేసినట్లయితే చాలా బాగుంటుంది. వారు ఇతర వ్రాతపూర్వక కాగితాలు, సమాచార సామగ్రి, ఫోటోలు ఉపయోగించు కొనవచ్చును. ఈ విధంగా చేయుట ద్వారా వారి ప్రదర్శన హత్తుకునేటట్లు వుంటుంది. ప్రతి బృంద ప్రదర్శన ప్రధానక్షేత్రము యొక్క ముఖ్య సందేశాన్ని అందించేదిగా వుండాలి. ఈ కేంద్ర ఆలోచన లేదా సందేశం ఎలా వుండాలంటే, ఉదాహరణకు ఇది ప్రధానక్షేత్రాన్ని ఒకటిగా చూపిస్తూ సాగాలి. బృందాలు పెద్ద బృందముల సమక్షములో దీనిని ప్రదర్శించాలి.

**వ్యక్తిగత ప్రతిస్పందన సోపానములు:** బృంద చర్చ తర్వాత, "ఈ 8 రోజులలో నేను నేర్చుకున్నది" అన్న దానిపై ప్రతి భాగస్వామి కొంత సమాచారాన్ని ఒక కాగితముపై వ్రాయాలి. ఈ వ్రాతలు కూడా ప్రతిప్రధానక్షేత్రం పై వారి ప్రతిస్పందనలను తెలియపరచాలి.

### స్పందనాత్మక ప్రశ్నలు

- గత 9 రోజులుగా జరిగిన కార్యక్రమము నుండి నీవు త్వరితంగా గుర్తుకుతెచ్చుకోగల కీలక అభ్యసనము ఏమిటి ?

- ప్రతిరోజు జరిగిన ప్రతి సెషను నుండి నీవు  నేర్చుకున్న వెంటతీసుకుపోతున్న నూతన ఆలోచనలను గుర్తుకుతెచ్చుకోవడానికి ప్రయత్నించగలవా?
- ఎవరైన మీరు నేర్చుకున్న దానికి ఏదైనా కొత్తగా జతచేయాలనుకుంటున్నారా?

**సౌకర్యకర్తకు సూచనలు :**

- గత 8 రోజులుగా మీ దగ్గర కెమేరా గాని సెల్ కెమేరా గాని అందుబాటులో ఉన్నట్లయితే, మొదటి రోజు సెషన్ మొదలుకొని ప్రతి రోజు ప్రతి సెషనులో భాగస్వాముల కృత్యాలను ఫోటోలు తీయటానికి ఒక వ్యక్తిని వినియోగించవచ్చు.
- ఒక్క సెషను నుండి నేర్చుకున్నది ప్రతి వ్యక్తికి విభిన్నమైన రీతిలో వుంటుంది. అందరికి ఆమోద యోగ్యమైన దానిపై ఎక్కువ సమయం వెచ్చించడము మంచి ఆలోచన కాదు. ఎందుకంటే విభిన్నతల ను గుర్తించే మంచి అవకాశాన్ని కోల్పోవగలం.

## సెషను 4: ఏదైన ఒక పాఠశాల ప్రొఫైల్ ఆధారంగా పాఠశాల అభివృద్ధి ప్రణాళికలు తయారుచేయుట.

| సెషన్ 4 | 12.15 గం॥ల నుండి 13.30 గం॥ల వరకు | |
|---|---|---|
| కృత్యాలు | సమయం (ని.లలో) | ఆశించిన ఫలితం |
| బృందాలు ఏర్పరచుట పాఠశాల అభివృద్ధి ప్రణాళిక గూర్చి కొత్త ఆలోచనలకై బృందపని | 75 | సమాజ/బృందములోని సహచరునిగా ప్రధానోపాధ్యాయులు కలసి ఆలోచించుట. ఈ ఆలోచనలు పాఠశాలను అభిలషణీయ మార్పును తెచ్చేదిగా మరియు దానికి తగినట్లుగా పాఠశాల అభివృద్ధి ప్రణాళికను రూపొందించుటగా రూపొందించేదిగా వుండాలి. |

**9వ రోజు**





## కృత్యము 4.1 పాఠశాల అభివృద్ధి ప్రణాళికలను జట్లలో రూపొందించుట

**కృత్యాన్ని ఎలా నిర్వహించాలి ?**

పద్ధతి: బృంద చర్చ

**సూచించబడిన సోపానములు**

గత సెషనులో రూపొందించిన దానిపై అవగాహనను ఈ సెషనులో ఉపయోగించుకుంటారు. ఇది ఒక అడుగుముందుకు వేసినట్లే. బృంద సభ్యులు  పాఠశాల అభివృద్ధి ప్రణాళికను తయారుచేయగలిగేటట్లు వారితో పాటు సౌకర్యకర్త పాలుపంచుకుంటాడు.



బృంద సభ్యులు గత కృత్యము ద్వారా నేర్చుకున్నదానిని ఒకరికొకరు పంచుకుంటారు. గత కృత్యము యొక్క నోట్సును కలిసి అధ్యయనము చేస్తారు. కార్యశాలలో ప్రతిరోజు నేర్చుకున్నదాని ఆధారంగా ప్రధానోపాధ్యాయులు కలసి కూర్చుని వారి పాఠశాల అభిలషణీయ మార్పును గూర్చి, అవలోకిస్తూ అది ఎలావుండాలో అన్న దానిని నిర్ణయించుకుంటారు. భాగస్వాములు వారి వారి ప్రదర్శనలలో మార్పు ఏ విధంగా వారి పాఠశాలను సమూలంగా మార్చుతుందో అన్న విషయాలను వారి ప్రదర్శనలలో పొందుపరచాలి. ఈ విషయాల పై ఎక్కువ దృష్టిసారించాలి. వారి పాఠశాల అభివృద్ధి ప్రణాళికలను ఆచరణ యోగ్యమైనవిగా, అమలు చేయదగినవిగా ఉండునట్లు చేస్తారు. దీనిపై వారికున్న దార్శనికతను అది దృఢపరుస్తుంది. కార్యశాలలో గత రోజుల ంగా నేర్చుకున్న దాని ఆధారంగానే పాఠశాల అభివృద్ధి ప్రణాళిక తయారుకాబడుతుంది. ఏ పాఠశాల ఏఏ సవాళ్ళను ఎదుర్కుంటోందో, ఏ ప్రతి బంధకాలు దానికి అడ్డంకిగా వున్నాయో అనే అంశాలు పరిగణించి దానికి తగినట్లుగా పాఠశాల అభివృద్ధి ప్రణాళికను రూపొందించటమే ఇక్కడి ప్రధాన ఆలోచన.

దీని కొరకు ప్రతి బృందము ఏదైనా ఒక సభ్య పాఠశాలను తీసుకుని దాని అభిలషణీయ మార్పును గూర్చి మాట్లాడాలి. పాఠశాల ఎలా వుండాలనుకుంటున్నారు ? ఇందుకోసం ప్రధానోపాధ్యాయులు యింటిపనిగా తయారుచేసిన పాఠశాల ప్రొఫైల్‌ను ఉపయోగించుకొనవచ్చును.

## 9వ రోజు

ఈ పాఠశాల అభివృద్ధి ప్రణాళికను తయారుచేయుటకు ప్రొఫార్మాల పై కాకుండా స్వల్పకాలిక దీర్ఘకాలిక దార్శనికతలు, ప్రణాళికలపై దృష్టి కేంద్రీకరించాలి. ఈ పనిలో వారు అన్ని ప్రధానక్షేత్రములలో నేర్చుకున్న విషయాలను ఉపయోగించుకోవాలి.

ఈ క్రింది వాటిని మదిలో వుంచుకొని బృందములు వారి పాఠశాల అభివృద్ధి ప్రణాళికలను రూపొందించుకుంటారు:

- కార్యశాల యందు వారు రూపొందించుకున్న పాఠశాల దార్శనికత.
- ఈ పాఠశాల ఎదుర్కొను సవాళ్ళను వారు ఏ విధంగా అధిగమించ గలుగుతారు?
- సూచించినబడిన క్రియాత్మక సోపానాలు మరియు పాఠశాల రూపాంతర ప్రక్రియలో వాటి సమిష్టి దార్శినికతను ఉపయోగించుకొనుట.

### ప్రతిస్పందనాత్మక ప్రశ్నలు

- మీ బాధ్యతకు / పనికి సంబంధించి గమ్యములు ఏమిటి?
  (గమ్యములు/లక్ష్యములు సాధించదగినవిగా నిర్దిష్టముగా ఉండాలి)
- ప్రతి దానికి సంబంధించి పరిష్కార రూపకల్పన మార్గాలను గురించి ఆలోచించాలి. (సమస్యకు సంబంధించి తొమ్మిది రోజులుగా ఉన్నటువంటి వనరులను ఉపయోగించుకోవాలి).
- నిర్దిష్టమైన పరిష్కారము యొక్క పురోగతిని ఏ విధంగా ఒక క్రమంలో తీర్చిదిద్దగలరు? (3-4 సోపానములను వ్రాయండి)
- ఎవరి సహాయం మీకు కావాలి? ఏ ఏ వనరులు అవసరం?

### సౌకర్యకర్తకు సూచనలు

- ఎషను ద్వారా సాధించిన దానిని చార్టులు/నోట్సు ద్వారా గోడ మీద వుంచాలి. దీనిని Skit వేయుటలో సూచనలుగా స్వీకరిస్తారు.
- ఈ ప్రణాళిక ద్వారా కనీసము 6–8 ఐడియాలను ఏవిధంగా కార్యాచరణలోనికి తెస్తారు అన్న దానిని బృందసభ్యులు చూపగలగాలి అది అత్యవసరం మరియు అతి ప్రాముఖ్యమైనదిగా భావించాలి. ఆదర్శ పాఠశాలగా రూపుదిద్దుకోవటానికి మరియు అభిలషణీయ మార్పుకు యీ ప్రక్రియను ఎంతో అవసరమని భావించాలి. భాగస్వాముల ఉపయోగము కొరకు వీడియో తీయించి, ఆ కాపీని యివ్వడం మంచిది.
- బృందములు ఎంపిక చేసుకున్న పాఠశాల ప్రొఫైల్, బృంద సభ్యులలో ఒకరిదిగా ఉండడం మంచిది.


### కీలక సందేశములు

- పాఠశాల అభివృద్ధి ప్రణాళిక మీరు చేరాల్సిన గమ్యానికి ప్రాధాన్యతనివ్వాలి.
- అక్కడికి ఎలా చేరాలనుకుంటున్నావన్న ప్రణాళికపై అంతే దృష్టిని పెట్టాలి.

### సెషను 5 : ప్రదర్శన మరియు సమవయస్క సమీక్ష.

| సెషను : 5 | 14.15 గం॥లు నుండి 16.00 గం॥ల వరకు | |
|---|---|---|
| **కృత్యాలు** | **కాలం (ని.లలో)** | **ఆశించిన ఫలితం** |
| పాఠశాల అభివృద్ధి ప్రణాళికలను ప్రదర్శించుట మరియు సమవయస్క సమీక్ష | 105 | ప్రతి పాఠశాల అభివృద్ధి ప్రణాళికపై పరిపుష్టి సాధించుటకు ప్రతి బృందము ఆ ప్రణాళికను పంచుకొనవలెను. (sharing) |

**9వ**
**రోజు**





## కృత్యము 5.1 జట్లవారిగా పాఠశాల అభివృద్ధి ప్రణాళికను ప్రదర్శించుట మరియు సమవయస్కుల సమీక్ష

#### కృత్యాన్ని ఎలా నిర్వహించాలి?

**పద్ధతి:** విస్తృత బృంద చర్చ

### సూచించిన సోపానములు

బృందములు వారి పాఠశాల అభివృద్ధి ప్రణాళికలను ప్రదర్శించుటను ఒకరితరువాత ఒకరు చేయాలి. ఇతర బృందాలచే ప్రదర్శింపబడిన వాటిపై వ్యాఖ్యానము చేయవలెను. ఈ వాఖ్యానములు రెండు లక్ష్యాలను



కల్గివుండాలి. ప్రదర్శన నుండి ఆ గ్రూపు నేర్చుకున్నది మరియు ఆ ప్రదర్శనను మరింత మెరుగు పరచుటకు ఏం చేయాలో సూచించడం. ఈ  చర్చలో సౌకర్యకర్త పాల్గొంటారు.

ప్రతి బృందము పాల్గొన్న తరువాత సౌకర్యకర్త దీనిని సంక్షిప్తము చేయవలెను. భాగస్వాములను దృష్టిలో వుంచుకొని ఈ క్రింది ప్రశ్నలతో సంక్షిప్తముగా చర్చించాలి.

## ప్రతిస్పందన ప్రశ్నలు :

- ఈ ప్రణాళిక ఫలితాన్నిస్తుందని భావిస్తున్నారా? ఎందుకు/ఎందుకు కాదు?
- అభివృద్ధి ప్రణాళిక ఎలా వుండాలి. అన్న దానిని గూర్చి ఏమి నేర్చుకున్నారు? దానితో ఇంకా ఏమి జతచేయాలి?
- ప్రదర్శన ద్వారా ఏమి నేర్చుకున్నారు?  ఆ బృందానికి మీ సలహా ఏమిటి ?
- ప్రతి ప్రధానక్షేత్రం నుండి నేర్చుకొన్న దానిని ఈ దత్తాంశము (Data) ఉపయోగించి వివిధ కేటగిరీల క్రింద విభజించాలి. ఈ దత్తాంశం ద్వారా, కలిగిన అభ్యసనాన్ని వివిధ ప్రధానక్షేత్రాల్లో వర్గీకరించాలి.
- వారి పాఠశాలలో మార్పులు తెచ్చిన బృంద సభ్యుల, సూచనలు అర్థం చేసుకోటానికి ప్రయత్నం చేయండి.
- ఏఏ సూచనలు/సోపానాలు వారు సిఫారసు చేస్తున్నారు.
- ఆదర్శ పాఠశాలగా రూపొందుతున్న దాని స్వరూపము ఏమిటి? (ఈ 7 ప్రధానక్షేత్రాలలో ఈ అంశాలు లేకుంటే ప్రత్యేకంగా వాటిని వ్రాయాలి.)
- ఏదైనా బృందం ఏ అంశాన్నైనా వదిలి వేసిందా?

## సౌకర్యకర్తకు సూచనలు

- ఇది విమర్శతో కూడిన సెషన్ కాదని గుర్తుపెట్టుకోవాలి. యిది  నిర్మాణాత్మకంగా వుండాలి. యితరుల వర్క్ సెషన్స్ నుండి నేర్చుకునే విధంగా వుండాలి.
- ఒక పాఠశాల రూపాంతరానికి సంబంధించిన అంశాలను సౌకర్యకర్త దృష్టిలో వుంచుకోవాలి. వాటిని నల్లబల్లపై వ్రాయాలి. అది ప్రతి ప్రధానక్షేత్రానికి సంబంధించినదై యుండాలి. ఆ జాబితాలో వున్న విషయాల ద్వారా  పాఠశాల అభిలషణీయ మార్పుపై ఆ అవగాహన వస్తుంది.
- ప్రదర్శించిన పాఠశాల అభివృద్ధి ప్రణాళికలో మీరు దేనిపై మనస్సు కేంద్రీకరించారు. దాని నుండి నేర్చుకొనవల్సిన దేమిటి? అనే ప్రశ్నద్వారా చర్చను కొనసాగించండి.

## కీలక సందేశాలు

- మార్పుకు కారణమైన దానిపై దృష్టి వుంచాలి.
- ఆ పాఠశాలలో అది ఎలా సంభవించినది అన్న దానిపై కూడా దృష్టి కేంద్రీకరించాలి.

## సెషన్ : 6 ఉత్తమ పాఠశాల అభివృద్ధి ప్రణాళిక కోసం విధివిధానాలను రూపొందించుట

| సెషన్-6 | 16.15 నుండి 17.30 గంటలు | |
|---|---|---|
| కృత్యాలు | కాలం (ని.లలో) | ఆశించిన ఫలితం |
| పాఠశాల నాయకులు వాస్తవమైన పాఠశాల అభివృద్ధి ప్రణాళికను తయారుచేయునట్లుగా చేయుట. | 75 | ఉత్తమ పాఠశాల అభివృద్ధి ప్రణాళికకు విధి విధానాలను ఎలా రూపొందించాలి. |

## కృత్యము 6.1 రూపాంతరము చెందిన ఆదర్శపూరిత పాఠశాలను ప్రతిబింబించే పాఠశాల విద్యా ప్రణాళిక యొక్క విధివిధానాలు

### కృత్యం ఎలా నిర్వహించాలి ?


**పద్ధతి :** ఎక్కువ సభ్యులతో బృంద చర్చ.


### అనుసరణీయ సోపానాలు

**9వ రోజు**

బృందాలు తమ పాఠశాల అభివృద్ధి ప్రణాళికలను తయారుచేసాక ప్రతీ బృందం సవాళ్ళను మరియు పరిష్కారాలను స్పష్టంగా విపులీకరిస్తూ ప్రదర్శించాలి. సభ్య బృందాలు పాఠశాల అభివృద్ధి ప్రణాళిక ప్రదర్శనను గమనిస్తూ, విషయాలను నమోదు చేసుకుంటూ ఉండాలి. సభ్యులు పాఠశాల అభివృద్ధి ప్రణాళికను క్రింది అంశాల ఆధారంగా మూల్యాంకనం చేయాలి.

- వీనిలో గల రెండు బలాలు, రెండు బలహీనతలు.
- పాఠశాల అభివృద్ధి ప్రణాళికలోని లక్ష్యాలు పాఠశాల దార్శినికతకు సంబంధించి ఉన్నాయా?
- బృంద సభ్యులు గుర్తించిన పరిష్కారాలు పాఠశాల అభివృద్ధి ప్రణాళికలోని సవాళ్ళకు సరిపోయేవిధంగా ఉన్నాయా? అయితే, ఎలా? కానిచో పరిష్కారాలు నిర్దేశించినపుడు వాటిని మనం ఎలా దృష్టిలో ఉంచుకోవాలి?





బృంద సభ్యులు పాఠశాల అభివృద్ధి ప్రణాళికలను ప్రదర్శించిన పిదప, వారి ప్రతి స్పందనల ప్రాతిపదికన అందు ఏఏ విషయాలు  వుంచబడాలి, ఏవి వుంచరాదనేది సౌకర్యకర్త చర్చ ద్వారా నిర్ణయించాలి. ఈ సమాచారం పైన సూచించిన ప్రశ్నల చర్చ ఫలితంగా వస్తుంది. కాబట్టి సౌకర్యకర్త వీటన్నిటిని నల్లబల్లపై వ్రాసి ప్రదర్శించాలి.

ఎక్కువ మంది సభ్యులు ఏ ప్రణాళికను ఉత్తమ పాఠశాల అభివృద్ధి ప్రణాళికగా భావించి, ఏ ఏ అంశాలను తప్పనిసరిగా పొందుపరచాలో మరియు ఏ ఏ అంశాలు లోపించాయో సభ్యులు తగిన సమయం తీసుకుని సమీక్ష చేయాలి.


**అదనపు అధ్యయనము :**

దివాన్, ఆర్. మరియు పండా బి (2013) పాఠశాల అభివృద్ధి ప్రణాళిక తయారీ మార్గనిర్దేశము: పాఠశాల ప్రధానోపాధ్యాయుని కొరకు కరదీపిక *(AD10-54-4.1: DAY 10 : సెషన్/ 4 – కృత్యము 4. 1– పాఠశాల అభివృద్ధి ప్రణాళిక).*


**9వ రోజు**

## నోట్సు

# 9వ రోజు



# పాఠశాల అభివృద్ధి ప్రణాళిక రచన మరియు పురోగమన పథం



**10వ రోజు**

## పదవ రోజు – సౌకర్య కర్త చెక్ లిస్ట్
## పాఠశాల అభివృద్ధి ప్రణాళిక


### 10వ రోజు

**ఈ రోజు కార్యక్రమ నిర్వహణ కొరకు వనరుల సమీకరణ జరిగినదా?**

1. ఒక సంవత్సర కార్యచరణ పవర్ పాయింట్ ప్రదర్శన (DIO_S2_2.1) ☐
2. “The Power of One” యొక్క Video ☐

**క్రింది వనరులు అందుబాటులో ఉన్నాయా ?**

1. చార్టులు ☐
2. స్కెచ్‌పెన్నులు ☐
3. తెల్ల కాగితములు ☐
4. లాప్‌టాప్/కంప్యూటర్ ☐
5. ప్రొజెక్టర్ ☐
6. పవర్‌పాయింట్ ప్రదర్శన చేతి ప్రతులు ☐
7. స్పీకర్లు ☐





10వ
రోజు

## 10వ రోజు కార్యక్రమ సమగ్ర వీక్షణ

| పదవ రోజు | | |
|---|---|---|
| సెషన్ | విషయము | సమయం |
| 1 | నా పాఠశాలకోసం అభివృద్ధి ప్రణాళిక | 120 ని|| |
| 2 | పురోగమనపయనం పై (Way forward) చర్చ | 120 ని|| |
| 3 | కార్యశాలపై సూక్ష్మావలోకనం సంక్షిప్తత మరియు పరిపుష్టి | 120 ని|| |
| 4 | ముగింపు | 90 ని|| |

### సెషన్ 1 : నా పాఠశాల కోసం అభివృద్ధి ప్రణాళిక

| సెషన్ 1 : | 09.30 నుండి 11.30 వరకు | |
|---|---|---|
| కృత్యాలు | కాలం (ని.లలో) | ఆశించిన ఫలితం |
| వారి వారి పాఠశాల అభివృద్ధి ప్రణాళిక తయారి. | 120 ని|| | పాఠశాల అభివృద్ధి ప్రణాళికలు తయారుచేసుకొనే సామర్థ్యమును పొందుట |

## కృత్యము 1.1 నా పాఠశాల కోసం పాఠశాల అభివృద్ధి ప్రణాళిక.

### కృత్యము ఎలా నిర్వహించాలి?

**పద్ధతి:** వ్యక్తిగత రచనాభ్యాసము (Individual Writing Exercise)

### అనుసరణీయ సోపానాలు

నిన్నటి రోజున ఆచరణీయ పాఠశాల అభివృద్ధి ప్రణాళిక చర్చలోని ముఖ్య అంశాలను పరిగణనలోనికి తీసుకొని, భాగస్వామ్యులు వారికి అనువైన, అవసరమైన ప్రణాళికను తయారు చేసుకోవాలి. ఈ తయారీలో పాఠశాల దైనందిన కార్యక్రమ నిర్వహణలో ఎదుర్కొనే సవాళ్ళను, ప్రత్యేక అవసరములను దృష్టిలో ఉంచుకోవాలి.

గత 9 రోజులుగా వ్రాసుకొన్న ప్రతిస్పందనలను తమ పాఠశాల అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన చేయటంలో ఉపయోగించు కోవాలని సూచించడమైనది.

- వారి డైరీలో వ్రాసుకున్న ప్రతిస్పందనలు.
- వారు ఇంతకు ముందే తమతో తెచ్చుకొన్న పాఠశాల ప్రొఫైల్ ను, పాఠశాల నిర్దిష్ట సవాళ్ళు మరియు పాఠశాల సంబంధిత ప్రొఫైల్ ను దృష్టియందు ఉంచుకొని అన్వయం చేసుకొనుట.

భాగస్వాములు వారి పాఠశాల అభివృద్ధి ప్రణాళికకు తుదిరూపునిచ్చి సౌకర్యకర్తకు ఇస్తారు. ఆయన దాని ప్రతిని భవిష్యత్ అవసరాలకొరకు భద్రపరుస్తారు. నిజప్రతులను తిరిగి వారికి ఇచ్చివేయుదురు.

### సౌకర్యకర్తకు సూచనలు

- పాఠశాల నాయకులు SDP ని తయారు చేయునపుడు సౌకర్యకర్త వారి మధ్యలో తిరుగుతూ, వారు ఎదుర్కొనే సమస్యలను, సవాళ్లను తెలుసుకొని చర్చించి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలి.
- పాఠశాల నాయకులు తమ పాఠశాలలో ఒక నిర్దిష్ట సమయమందు అమలు చేయు ప్రయోగాలు, సృజనాత్మక ప్రాజెక్టులను తెలియజేయమని సూచించాలి.


### కీలక సందేశాలు

- ఇది మీ పాఠశాల పురోగమన మార్పుకోసం ఉద్దేశింపబడినది.
- ఇది మంచి పాఠశాల అభివృద్ధి ప్రణాళిక (SDP) ని అభివృద్ధి చేయడంలో కార్యశాలలో నేర్చుకొన్న విషయాలన్నింటిని ప్రతిబింబించాలి.
- కార్యసాధనా ప్రక్రియలుగా ఉంచండి. (నీవు ఈ ప్రణాళికను సాధించుటకు ఎటువంటి చర్యలు తీసుకుంటావు?

## సెషన్ 2 : పురోగమన పథం పయనం (Way Forward) పై చర్చ

| సెషన్ 2 : | 12.00 గం॥ల నుండి 14.00 గం॥ల వరకు | |
|---|---|---|
| **కృత్యాలు** | **కాలం (ని.లలో)** | **ఆశించిన ఫలితం** |
| పురోగమన పథం (Way Forward) | 120 ని॥ | రాబోయే సంవత్సరములో భాగస్వాములు ఈ కార్యక్రమము నుండి ఆశించాల్సింది ఏమిటో తెలుసుకొంటారు.<br>"వృత్తిపరత్వ అభ్యసన సమాజ సాంస్కృతిని" పరిచయము చేయుట.<br>రాబోయే ముందస్తు ప్రణాళికను పరస్పరం పంచుకొనుట. |

**10వ రోజు**




## కృత్యము 2.1: పురోగమన పయనం

### కృత్యము ఎలా నిర్వహించాలి ?

**పద్ధతి :** ప్రదర్శన మరియు ప్రశ్న జవాబుల సెషన్.

### అనుసరణీయ సోపానాలు

ఈ సెషన్‌లో పాఠశాల నాయకులు ఈ పురోగమన పయనాన్ని ఒక సం॥కాలమందు ఎలా ఆచరణలో





వుంచాలో సౌకర్యకర్త తెలియపరుస్తారు. పాఠశాల నాయకులకు పట్టిక యొక్క అచ్చు ప్రతిని (Hard copy) ఇస్తూ దానిని వివరిసారు. పవర్ పాయింట్‌లో పొందుపరిచిన 3 స్లైడ్స్‌ను వనరులుగా జతచేయబడ్డాయి (D10 - S2-2.1 : Day 10 Session 2 - Activity 2.1 - Way Forward (Power Point Presentation on One - Year Engagement)

సౌకర్యకర్త ప్రతి కార్యక్రమము (Intervention) (పవర్ పాయింట్‌లో పొందుపరచిన) యొక్క హేతుబద్ధతను మరియు వుద్దేశ్యాన్ని, నిర్దేశిత కాలాన్ని కొద్దిసేపు వివరిస్తారు.

వారిలో ఏమయినా సందేహాలు, ప్రశ్నలు ఉన్నట్లయితే సౌకర్యకర్త అప్పటికప్పుడే చేపట్టవచ్చు, లేదా తదుపరి చేపట్టవచ్చు.

- ఒక సం॥కాలపు కార్యాచరణకు సంబంధించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రతులను కార్యక్రమములో పాల్గొనే వారికి అందజేయాలి

## సౌకర్యకర్తకు సూచనలు

- పట్టిక యొక్క నిజప్రతిని మరియు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను పాఠశాల నాయకులకు అందజేయాలి.
- ప్రతి కార్యక్రమమును (Intervention) వివరంగా పరిశీలించుము. ముఖ్యంగా కార్యక్రమము యొక్క వివరాలకంటే హేతుబద్ధతకు (అది ఎందుకుందిక్కడ) ప్రాధాన్యతనివ్వాలి.
- ఒకవేళ ఈ చర్చ, ఈ ఆలోచనలను (Ideas) ఎలా సానుకూల పర్చవచ్చునో తెలిపినట్లయితే దానిని ప్రోత్సహించాలి. దయచేసి ఈ యొక్క ఆలోచనలు (Ideas) ను SRGS/NCSL బృందం ముందుంచండి.
- ముగ్గురు లేదా నలుగురు పాఠశాలల నాయకులు పక్షములో ఒకసారి కలుసుకొని చర్చించుకుంటూ సమన్వయం చేసుకొనేటట్లు ప్రమాణం చేసుకొని సౌకర్యకర్త PLCs ను ఏర్పాటుచేస్తారు. మూడు / నాలుగు (భౌగోళికంగా దగ్గరగా వున్న పాఠశాలలు) పాఠశాలల నాయకులతో ఏర్పడిన PLCs తో మనము 5/6 ఆచరణాత్మక అంశాలను సమీక్షచేసి, పరిపుష్టి చేసి, మరియు క్షేత్రస్థాయి (on sight) సహాయాన్ని తీసుకోవాలి.

## కీలక సందేశాలు

- ఇది ఒకేసారి నిర్వహణకోసం ఆదరాబాదరాగా రూపొందించబడలేదన్నది సుస్పష్టం.
- పాఠశాల నిర్వహణలో ప్రధానోపాధ్యాయులకు ఇది ఒక సహాయ యంత్రాంగంగా చెప్పవచ్చు. అలాగే ఇది సామర్థ్యాలను పెంపొందిస్తూ పాఠశాల అభివృద్ధి అనేది సుస్థిరంగా సాగేలా ఉపయోగపడుతుంది.

## సెషన్ 3 : కార్యశాల గూర్చి సూక్ష్మావలోకనం మరియు పరిపుష్టి

| సెషన్ 3 : | 15.00 గం॥ల నుండి 16.30 గం॥ల వరకు | |
|---|---|---|
| కృత్యాలు | కాలం (ని.లలో) | ఆశించిన ఫలితం |
| వీడియో ద్వారా వర్కుషాప్ యొక్క దార్శినికత చర్యలను క్రోడీకరించుట. | 10 ని॥ | ఈ వీడియో పాఠశాల రూపాంతరం పైన ఒక చిన్న NCSL సందేశాన్ని ఇస్తుంది. |
| NUEPA యొక్క పనితీరుపై పరిపుష్టి | 30 ని॥ | కార్యశాల, కార్యశాలలోని విషయము, సౌకర్యకర్తలు, మరియు సమ్మిళిత జ్ఞానం అభివృద్ధి చేయుటకు సూచనల గూర్చి పరిపుష్టి పొందుట. |
| కార్యశాల యొక్క సంక్షిప్త సమాచారము (ఐచ్ఛికము) | 50 ని॥ | ప్రతి భాగస్వామి పంచుకున్న అభ్యసన అనుభవాలు ఒక ఆశావహశక్తిగా ఫలితాలను ఇస్తాయి. |

## కృత్యము 3.1 : క్రోడీకరణ


### కృత్యము ఎలా నిర్వహించాలి ?

**పద్ధతి :** వీడియో ప్రదర్శన.

### అనుసరణీయ సోపానాలు

**10వ రోజు**

మనమిప్పుడు చివరి సెషన్‌లో వున్నామని తెలియ చేస్తారు. దీనికి సంబంధించిన వీడియో జత చేయడమయినదని కూడా తెలియచేస్తారు. [D10 - S3 - 3.1 : Day 10 - Session 3 - Activity 3.1 - Consolidation (Video : The Power of One)] మనమిప్పుడు ఈ వీడియో గురించి చర్చించడం లేదు. ఎందుకంటే ఇది ఒక్కొక్కరికి ఒక్కొక్కలా అర్థం కావచ్చు. అది మీ వృత్తి ప్రయాణంలో మీతో కలసి పయనిస్తుందని ఆశిస్తున్నాము.




## కృత్యము 3.2 : పరిపుష్టి

### కృత్యము ఎలా నిర్వహించాలి ?

**పద్ధతి:** వ్యక్తిగత అభ్యాసము తదనంతరము సహచరులతో పంచుకోవటం మరియు ముగించటం.

### అనుసరణీయ సోపానాలు

సౌకర్యకర్త మూడు వేరు వేరు రంగుల షీట్లను (ఉ॥ నీలి, ఆకుపచ్చ, ఊదా) ఇస్తాడు. పాల్గొనేవారు కొద్దిసేపు వారి ప్రతిస్పందనలను ప్రక్కనపెట్టి ఆలోచించమనాలి.





ఈ మూడు రంగులు మూడు వేరు వేరు అంశాలపై ప్రతిస్పందనలను తెలియచేస్తాయి.

- రంగు 1 (ఉ॥ నీలం) కార్యశాల నుండి భాగస్వాములు తాము పొందిన ఒక ముఖ్యవిషయాన్ని తెలుపుతుంది.
- రంగు 2 (ఉ॥ ఊదా) కార్యశాలను మరింత అర్థవంతంగా / సౌకర్యవంతంగా చేయటానికి భాగస్వాముల నుండి సలహాలు / పరిపుష్టిని తెలుసుకునే ప్రయత్నం చేస్తుంది.
- రంగు 3 (ఉ॥ ఆకుపచ్చ) సౌలభ్యకర్తల నుండి లభించిన పరిపుష్టిని, విషయానికి సంబంధాన్ని తెలుసుకునే ప్రయత్నం చేస్తుంది.

భాగస్వాములు పత్రాలను పూర్తిచేసిన అనంతరం వారిని కొద్ది నిమిషాలు ఆలోచించమంటూ, ఈ క్రింది రెండు ప్రశ్నల గురించి విస్తృత బృందములో చర్చించమని చెప్పాలి.

### ఆలోచనాత్మక ప్రశ్నలు

- ఈ కార్యశాల నుండి నేను పొందిన ఒక ముఖ్య అభ్యసనం / ముఖ్యసందేశం.
- ఈ కార్యశాల నుండి నేను పొందిన ఆనందదాయక విషయం.

### సౌకర్యకర్తకు సూచనలు

- ప్రస్తుత సెషన్‌లో కొందరు భాగస్వాములు సాంకేతిక జ్ఞానాన్ని పంచుకొని వుండకపోవచ్చు. కాని వారు దీని నుండి వ్యక్తిగతంగా ఎక్కువగా నేర్చుకొని వుండవచ్చు. కాబట్టి వారినికూడా ప్రోత్సహించండి.

## సెషన్ 4 : ముగింపు

| సెషన్ 4 : | 17.00 గం॥ల నుండి 17.30 గం॥ల వరకు | |
|---|---|---|
| కృత్యాలు | కాలం (ని.లలో) | ఆశించిన ఫలితం |
| ధన్యవాదాలతో కూడిన ముగింపు. | 30 | ధన్యవాదములతో ముగింపు. |

## కృత్యము 4.1 ముగింపు


**పద్ధతి :** విస్తృత సమూహంలో చర్చ

### అనుసరణీయ సోపానాలు:


ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలను అందించిన రాష్ట్రానికి, నోడల్ ఏజెన్సీలకు మరియు ఇతరులకు కృతజ్ఞతలను సౌకర్యకర్త తెలియచేస్తారు. ఈ కార్యక్రమములో పాలుపంచుకొన్న భాగస్వాములందరికీ కృతజ్ఞతాభివందనములు తెలియజేస్తారు.

## నోట్సు


10వ
రోజు



# పాఠశాల నాయకులకు
# ఒక సంవత్సరకాల నిమగ్నత






ಕರ್ನಾಟಕ ಸರ್ಕಾರ
ಪದನಿಮಿತ್ತ
ಸರ್ಕಾರಿ



**పరిచయము :**

సామర్థ్య నిర్మాణ కార్యక్రమం తరువాత జరిగే 'ఒక సంవత్సరకాల నిమగ్నత కార్యక్రమం' అనేది సామర్థ్య నిర్మాణ కార్యశాలలో ప్రారంభించబడిన చర్చ / సంభాషణలను నిరంతరం కొనసాగించే సృజనాత్మక ప్రక్రియగా చూడబడుతోంది. 10 రోజుల సామర్థ్య నిర్మాణ కార్యశాలలో జరిగే విద్యగా ముఖాముఖి చర్చలు మరియు సాంకేతిక నైపుణ్యాల అందజేతలా కాకుండా ఈ సామర్థ్య నిర్మాణ అనంతర కార్యక్రమము ప్రధానోపాధ్యాయులు వారి వారి పాఠశాలల్లో మార్పుకోసం ప్రయత్నిస్తున్న అభ్యసనాన పరీక్షా కాలంలో సహాయ చర్యగా వుంటుంది. ఈ కారణంచేతనే సామర్థ్య నిర్మాణ కార్యశాల తరువాత 6 వారాలకు సామర్థ్య నిర్మాణ అనంతర కార్యక్రమాలు మొదలై సంవత్సరంపాటు నిరంతరంగా కొనసాగి ఒక సంవత్సరం పూర్తయ్యేసరికి పాఠశాల నాయకులు నవకల్పనలను ప్రారంభించడం, మార్పులను ఆహ్వానించడం, వృత్తిపర అభ్యసన సమాజాలను ఏర్పరచటకు సంసిద్ధులవటం జరుగుతుందని ఆశించబడుతోంది. ఇందువల్ల తదుపరి కాలంలో వీరికి ఈ నిరంతర సహాయం యొక్క అవసరం వుండదని ఆశించవచ్చు.



## నిరంతర నిమగ్నత యొక్క అర్థం

పాఠశాల నాయకులకు ఒక సంవత్సరం పాటు సహాయ సహకారము NCSL మరియు SRG సభ్యులు లేదా కేవలం ా=+ సభ్యులచే అందించబడును. సమీక్ష మరియు పరిపుష్టి కార్యశాలలు వివిధ నియమిత కాలాల్లో నిర్వహించబడును. దీనికి NCSL మరియు SRG సభ్యులు లేదా కేవలం SRG సభ్యులు సహకరించెదరు. ఈ సమీక్ష మరియు పరిపుష్టి కార్యశాలలు క్లస్టర్ స్థాయిలలో మరియు ఆన్‌లైన్ పద్ధతిలో రెండు విధాలుగా నిర్వహించబడును (అవసరాన్నిబట్టి)

## లక్ష్యము

సమీక్ష మరియు పరిపుష్టి కార్యశాల లక్ష్యమేమనగా నాయకునికి స్వీయసమీక్ష చేసుకొనే అవకాశాలను సృష్టించును మరియు బృందంలోని సభ్యులు చేసే పనులచే ప్రేరేపితం చెంది వారి నుండి నేర్చుకొనేవిధంగా స్వీయ అభ్యసనం పొందుతాడు. ఈ కార్యశాల పాఠశాల నాయకుడికి 10 రోజుల కార్యక్రమంలో నేర్చుకున్న విషయాన్ని తన పాఠశాలలో అమలుచేసేటప్పుడు తాను ఎదుర్కొనే సవాళ్ళను, వాటిని సాధించడాన్ని పరస్పర అనుభవాల ద్వారా పంచుకొనే అవకాశాన్ని కల్పిస్తుంది.

పాఠశాల నాయకులతో ఈ నిరంతర నిమగ్నత రెండు రకాల ముఖ్య లక్ష్యాలతో నిర్మించబడింది. ఇవి అన్ని రకాల సమీక్ష మరియు పరిపుష్టి కార్యశాల కార్యక్రమాలకు సాధారణమైనవి అవి


1. ***తమ పాఠశాలల్లో మార్పుకై చేయు ప్రయాణాన్ని సంబరాలు (celebrate) చేసుకొనుటకై పాఠశాల నాయకులకు ఒక వేదికను ఏర్పాటుచేయడం***


   ఇక్కడ ముఖ్యమైన ఆలోచన ఏమనగా పాఠశాల నాయకుడి చేత సంబరాలు జరుపుట. ఇక్కడ "ఏమి సంబరాలు (ఉత్సవాలు) జరపాలి?" అని అడగవచ్చు. ఏ ఉత్సవమనగా పాఠశాల నాయకుడు 6 వారాలలో ఆచరించి సాధించిన మార్పులను సంబరాలు చేసుకోవడం. కొందరు పాఠశాల నాయకులు వారి ఆచరణలో విజయ సాధించవచ్చు. మరికొందరు విఫలం కావచ్చును. మీరు ఆశ్చర్యపోవచ్చు! వైఫల్యంను ఎందుకు సంబరాలు చేసుకోవాలి? అప్పుడే నాయకత్వ స్ఫూర్తి ప్రతిబింబిస్తుంది.

   కొన్నిసార్లు వైఫల్యాల నుండి నవకల్పనలు పుట్టుకొస్తాయి, అవి ఆ పరిస్థితులలో ఏమి చేయకూడదో నేర్చుకొనే అవకాశాలను కల్పించును ఒకవేళ. ఒక నాయకుడు మార్పుకొరకు ప్రయత్నిస్తున్నప్పుడు అతడు/ఆమె సహజంగా కొత్తదనానికై ప్రయత్నిస్తారు. ఆ నూతనత్వాన్ని సాధించే క్రమంలో, ప్రతీది అనుకున్నట్లు యథాతథంగా తొలి ప్రయత్నంలో జరుగక పోవచ్చును. ఇక్కడ పాఠశాలను రూపాంతరం చేసే మార్పుకై జరిగే ప్రయత్న స్ఫూర్తికి విలువ కట్టడం అనేది చాల ముఖ్యమైనది.

2. ***సమసమూహ అభ్యసనాన్ని అభ్యాసం చేయడం మరియు వృత్తిపరమైన అభ్యసన సమాజముల (PLC) ను ఏర్పడం.***

ఒక వృత్తిపరమైన అభ్యసన సమాజమును సృష్టించడంలో బోధన కన్నా అభ్యసనానికి ఎక్కువ ప్రాముఖ్యతను ఇవ్వడం మరియు సంయుక్త భాగస్వామ్య పనితో మరియు పరస్పర ఆలోచనల పంపకం ద్వారా అభ్యసనం అనేవాటిపై దృష్టికేంద్రీకరించబడుతుంది. ఇట్లాంటి పాఠశాలల సముదాయ సమాజం వృత్తిపర చర్చను పెంపొందించడానికి సుస్థిరతను సాధించడానికి సహకారం అందిస్తుంది.





ఈ రకమైన సమాజం వలన ఏ ఒక్కరు కూడ బయట ఆదేశాలు / కోరికలపై (ప్రభుత్వ సంస్థలచే రూపొందించబడు శిక్షణ మొదలగు) ఆధారపడి పని చేయకుండా ఉపయోగపడుతుంది మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సహాయకారిగా ఉంటుంది. పాఠశాలలో నూతనత్వంను ప్రవేశ పెట్టడంలో ఇబ్బందుల ను ఎదుర్కొనే సందర్భంలో సమాజం, వారి సహ భాగస్వాములతో సమస్య పరిష్కారం పొందడానికి పని చేయడం ద్వారా స్వానుభవపూర్వక జ్ఞానం పొందుతారు.

**వృత్తిపర అభ్యసన సమాజమును సృష్టించుటకు సోపానాలు :**

- సామర్థ్య నిర్మాణ కార్యక్రమము జరుగుచున్నపుడు పాఠశాల నాయకులు సమావేశములో పాల్గొనవలెను.
- ఈ కార్యక్రమములలో పాల్గొన్న పాఠశాల నాయకులు పరస్పరం ఆలోచనలను పంచుకోవాలి.
- సామర్థ్య నిర్మాణ కార్యక్రమము పూర్తయిన తరువాత సమీక్ష మరియు పరిపుష్టి కార్యశాల ద్వారా తిరిగి కల ుసుకునే అవకాశము వారికి లభిస్తుంది.
- ఈ మధ్యకాలంలో పాఠశాల నాయకులు సమావేశాలు ఏర్పాటుచేసుకొని వారు ఎదుర్కొనే సమస్యల పై చర్చించుకోవాలి. ఈ సమావేశాల్లో వారు వారి యొక్క అనుభవాలను, వనరులను చర్చించుకొంటూ పంచుకొనవచ్చును.
- పి.ఎల్.సి.లు అనేవి కార్యశాలకు హాజరయిన పాఠశాల నాయకులకు మాత్రమే పరిమితం కాకూడదు. ఇతర పాఠశాల నాయకులతో కలిసి (కార్యశాలకు హాజరుకాని పాఠశాల నాయకులు) ఒక సంఘాన్ని ఏర్పాటుచేయుట ద్వారా ఈ కార్యక్రమాన్ని విస్తరిస్తూ మరియు సమావేశములో వారి అనుభవాలను కూడా చర్చించవచ్చును.


**నిరంతర నిమగ్నతకు కావలసిన సమీక్ష మరియు పరిపుష్టి యంత్రాంగము:**

క్షేత్రస్థాయిలో సంవత్సర కాలమునకు నిర్దేశించబడిన సమీక్ష మరియు పరిపుష్టి విధానం ఈ క్రింది విధంగా రూపొందించబడినది.

- మొదటి మాసంలో 6 రోజులు ముఖాముఖి చర్చాపద్ధతి ద్వారా సామర్థ్య నిర్మాణ కార్యక్రమము ఉంటుంది.
- 2వ, 3వ మాసాలలో పాఠశాల నాయకులకు క్షేత్రస్థాయిలలోనే విద్యావిషయక మరియు అనువైన సహకారము SRG మరియు NCSL సభ్యులు అందిస్తారు.
- మూడు మాసముల తరువాత NCSL మరియు SRG సభ్యులు మొదటి సమీక్ష మరియు పరిపుష్టి కార్యశాలను పాఠశాల నాయకులకు ఏర్పాటు చేసి, అందులో వారి అనుభవాలను ఈ మూడు మాసములలో ఎదుర్కొన్న సమస్యలను, అందరితో పంచుకొంటారు. (నాలుగవ మాసము)
- మొదటి సమీక్ష మరియు పరిపుష్టి కార్యశాల అయిన తరువాత పాఠశాల నాయకులు వారి వారి పాఠశాలకు వెళ్ళి రానున్న మూడు మాసాలలో సాధన పూర్వకముగా నేర్చుకొంటారు. (5, 6, 7 మాసములు)
- పాఠశాల నాయకులు తిరిగి రెండవ సమీక్ష మరియు పరిపుష్టి కార్యశాలకు హాజరై వారి యొక్క అనుభవాల ను పంచుకొంటారు. (8వ మాసము)
- రెండవ సమీక్ష మరియు పరిపుష్టి కార్యశాలకు హాజరయిన తరువాత పాఠశాల నాయకులకు S.R.G. సభ్యుల నుండి క్షేత్రస్థాయి సహాయ సహకారాలు అందుతాయి. దాని ద్వారా వారు తిరిగి చివరి సమీక్ష మరియు పరిపుష్టి కార్యశాలకు హాజరు కావలసి వుంటుంది. (12వ మాసము)

### పాఠశాల నాయకులకు ఒక సంవత్సర కాలపు నిరంతర నిమగ్నతల ప్రణాళిక

| మాసము | 1 | 2 3 | 4 | 5 6 7 | 8 | 9 10 11 | 12 |
|---|---|---|---|---|---|---|---|
| కార్యక్రమము | సామర్థ్య నిర్మాణ కార్యశాల | క్షత్రస్థాయి సహాయమును కల్పించుట. | సమీక్ష పరిపుష్టి కార్యశాల | క్షత్రస్థాయి సహాయమును కల్పించుట | సమీక్ష పరిపుష్టి కార్యశాల | సహ పాఠశాల నాయకుల సందర్శనలు | రీట్రీట్ |
| కాలవ్యవధి | 5-6 రోజులు | కనీసం రెండు మాసాలకు ఒకసారి | రెండు రోజులు | మూడు మాసాలలో ఒండుసార్లు | రెండు రోజులు | *PLCs* పాఠశాలల సభ్యులను సందర్శించుట | రెండు రోజులు |
| సౌకర్య కర్త | *NCSL* | *NCSL & SRG* చే రూపొందించ బడి మరియు సారధ్యము వహించుటను | రెండు రోజులు | *SRG & DRG* | *SRG* లచే రూపొందించి నిర్వహించ బడుతుంది. | *DRGs* మరియు *HMs* వారిలోవారు | తమ పాఠశాలల్లో అభిల షణీయమార్పు తేవడం కోసం చేస్తున్న ప్రయాణంలో ఒకరినుండి ఒకరు నేర్చుకోవడం, వీరిని అభినందించడానికి ఏర్పాటుచేసి నేతృత్వం వహించే కార్యక్రమం |
| లక్ష్యము | | పాఠశాలకొరకు ప్రధానోపాధ్యాయులు రూపొందించిన కార్యక్రమమునకు సహాయము అందించుట. | పాఠశాల నాయకుల పురోగమన సయనాన్ని తెల్సుకోవడం, సహాయపడడం | పాఠశాల ప్రధానోపాధ్యాయులు రూపొందిన కార్యక్రమము నకు సహాయము అందించుట. | రూపాంతర ప్రక్రియను సమీక్షించడం మార్గదర్శకత్వాన్నివ్వడం | *PLC*ను ఉపయోగించు కొనే భాగంగా ప్రధానోపాధ్యాయులు సహనాయకుల నుండి నేర్చుకునేవిధంగా చొరవచూపాలి. | |
| ఆశించిన ఫలితము | ప్రధానోపాధ్యాయుల సామర్థ్య నిర్మాణము | 1. పాఠశాల నాయకులు పాఠశాలలో మార్పుకొరకు చేసే ప్రయత్నాలకు సహాయము అందించుట.<br>2. పాఠశాల నాయకుల, ప్రతిస్పందన కార్యక్రమములను సామర్ధ్యముల ను ప్రదర్శించుట. ఇవి తమను ప్రతిబింబించే విధంగా ఉండాలి.<br>3. స్వీయ యాజమాన్య నిర్మాణ కార్యక్రమము ఏర్పాటు చేయుటలో *SRG & DRG* ల ప్రముఖమైన పాత్ర పోషించే విధముగా అవకాశాన్ని కల్పించాలి.<br>4. సహప్రధానోపాధ్యాయులు అభ్యసనానికి చొరవ చూపి, *PLCs* ను ఏర్పాటు చేయుటకు | | | | ప్రధానోపాధ్యా యులు మరియు *DRG's* సామర్థ్య నిర్మాణము ద్వారా *PLC* కార్యక్రమము సుస్థిరంగా సాగుతుంది. | |



## క్షేత్రస్థాయిలో సహాయ సహకారము చేయుట కొరకు ప్రత్యామ్నాయ నమూనాలు

**నమూనా 1: పాఠశాలకు మండల, క్లస్టర్ స్థాయి నుండి క్షేత్రస్థాయిలో సహాయము.**

SRG, DRG మరియు NCSL సభ్యులుగా ఉన్న బృందము క్రింది కృత్యములను నిర్వహించును.

a) ప్రతి మూడు మాసములకొకసారి పాఠశాల స్థాయిలో, క్లస్టర్ స్థాయిలో, మండల స్థాయిలో సమీక్షా సమావేశాల నివేదికల అధ్యయనము.

b) సమీక్షా నివేదికల ఆధారముగా గ్రహించిన అవగాహనతో మండల పరిధిలో యాదృచ్ఛికముగా పాఠశాలల సందర్శనలనుచేసి భవిష్యత్ కార్యక్రమముల కొరకు సూచనలు చేయుట.



c) పర్యవేక్షణ మరియు మూల్యాంకనముల మధ్య భేదమును స్పష్టపరుస్తూ, ఈ బృంద సభ్యులు పాఠశాలల సందర్శనలో తప్పని సరిగా పాఠశాల నాయకులతో ప్రత్యక్షముగా కలిసి పని చేస్తూ ఎక్కువ పరస్పర చర్చలకు అవకాశం యివ్వాలి. ఈ కార్యక్రమాన్ని భాగస్వామ్యాన్ని పెంపొందించే పద్ధతిలో రూపకల్పన చేయాలి. మరియు సరి అయిన ప్రావీణ్యము, పరిజ్ఞానము పొందే విధముగా రూపకల్పనచేయాలి.

తన క్లస్టర్ పరిధిలో ఉన్న అందరు పాఠశాల నాయకులతో కలసి పనిచేస్తూ, క్రింది వాటి ద్వారా క్షేత్రస్థాయిలో సహాయ సహకారాలు అందజేయును.

a) ప్రతి పాఠశాలను వారానికి ఒకసారి సందర్శించుట, సముదాయ స్థాయిలో నెలకొక పర్యాయము సమావేశములను ఏర్పాటు చేయుట.

b) ప్రస్తుతము మాసవారీ సమావేశాలలో పాఠశాల నాయకుల పాత్ర, పాఠశాలలో జరుగుచున్న మార్పులు, వారు చేసిన పనులు మొదలైన వాటి సమీక్ష జరుగుచున్నది, సి.ఆర్.పి. సమీక్షా సమావేశాల ను సముదాయ స్థాయిలో ఉన్న పాఠశాల నాయకులు సహకారముతో అందరి భాగస్వామ్యముతో ఏర్పాటుచేయును.

c) నిష్ణాతులు మరియు వివిధ విషయ నిపుణులతో చర్చించుట ద్వారా క్లస్టర్‌లోని ఉపాధ్యాయుల విషయ జ్ఞానము మరియు బోధనా సామర్థ్యములను పెంచుటకు సెమినారులు ఏర్పాటు చేయుట.

d) క్లస్టర్ పరిధిలోని ఉపాధ్యాయులను వివిధ విషయాలలో నిష్ణాతులుగా చేయుట కొరకు పాఠశాల ప్రధానోపాధ్యాయుల సహకారముతో నిరంతరము పనిచేయును.

e) ఈ విధముగా తయారు చేయబడిన ఉపాధ్యాయులు వారి విషయ పరిజ్ఞానమును క్లస్టర్ పరిధిలోని అందరు ఉపాధ్యాయులకు సహాయ సహకారములు అందిస్తూ వారి జ్ఞానమును పంచుకుంటారు.

f) ఇదే విధముగా ప్రధానోపాధ్యాయులకు వివిధ నాయకత్వ లక్షణాలు, నైపుణ్యాలు, అంతర్గత శక్తియుక్తులు, నాయకత్వము పట్ల సమగ్ర అవగాహనను పెంపొందించి, వారి ద్వారా ఇతర ప్రధానోపాధ్యాయులను ఉన్నత, ఆచరణాత్మక నాయకత్వ లక్షణములు పొందే విధముగా తయారు చేయుట.

**నమూనా 2 : తోటి పాఠశాల నాయకుల పరస్పర సహకారము**

వారి వారి అనుభవములు, విషయములు, సమస్యల పరిష్కారములో వారు అనుసరించిన పద్ధతులు మొదలైన వాటిని క్లస్టర్ పరిధిలో చర్చించుకొని పంచుకొనుటకు ప్రతి 15 రోజులకు సమావేశమును ఏర్పాటు చేయుట.

ఈ కార్యక్రమ నిర్వహణకు క్లస్టర్ పరిధిలోని ప్రతి పాఠశాల నాయకునికి అవకాశము ఇవ్వాలి. ఈ విధముగా అందరు పాఠశాల నాయకులు బాధ్యతాయుతముగా ఉంటూ నాయకత్వ లక్షణములు పెంపొందించు కొంటారు. మిగిలిన వారు కార్యక్రమ నిర్వహణ పట్ల వారి పరిపుష్టిని (feed back) చెబుతూ పాలుపంచుకొంటారు.

**నమూనా 3: తోటి ప్రధానోపాధ్యాయులచే పర్యవేక్షణ (Peer Mentoring)**

పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సలహాదారులు తమ అనుభవములు, విషయములు మరియు సవాళ్ళను చర్చ, వివిధ సమావేశముల ద్వారా పొందిన పరిజ్ఞానమును ఒకరికి ఒకరు పంచుకోవడం ద్వారా కొనసాగించాలి.

క్రమముగా ఈ ప్రధానోపాధ్యాయులు అందరు కలసి, ఒక ఆచరణాత్మక ప్రణాళికను అభివృద్ధిచేసి, అంతిమముగా విద్యార్థి అభ్యసనము పట్ల ప్రత్యేక దృష్టితో, ఈ ఫలాలు క్లస్టర్ పరిదిలోని అన్ని పాఠశాలలకు చేరునట్లుగా చూడాలి..

**నమూనా 4: క్షేత్ర స్థాయిలో విశ్రాంత పాఠశాల నాయకులు/విశ్రాంత ఉపాధ్యాయులు/స్వచ్ఛంద సంస్థలు/ స్వచ్ఛంద సేవకుల సహకారము**

సర్వీసులో ఉన్నపుడు విషయ నిపుణులుగా తమ శక్తియుక్తులు ఉపయోగించి పాఠశాలలను అభివృద్ధి పథములోకి తీసుకొని వెళ్లినటువంటి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థల నుండి, స్వచ్ఛంద సేవకుల నుండి కూడా సహాయ సహకారములు తీసుకోవాలి.

ఇటువంటి విశ్రాంత ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు క్లస్టర్ పరిదిలోని రెండు లేక మూడు పాఠశాలల ను దత్తత తీసుకొని సంవత్సరమంతయు, నిరంతరము సందర్శన చేయుచూ వారి సహాయ సహకారము పాఠశాలలకు అందించవచ్చును.


ఈ సహాయకర్తలు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయునితో కలిసి తో కలసి పాఠశాల నాయకత్వ అబి . వృద్ధి పథకమును అమలు పరుస్తూ సమీక్షా సమావేశాలకు హాజరవుతూ పాఠశాల సమగ్ర పురోభివృద్ధికి పాటుపడతారు.

**నమూనా 5 : క్షేత్రస్థాయి సహకారమును సమకూర్చుటలో సమీకృత నమూనా**

క్షత్రస్థాయి సహకారానికి సాంకేతిక పరిజ్ఞానములో భాగమైన గూగుల్ గ్రూపులు, మొబైల్ నెట్‌వర్క్ కనెక్షన్‌లు, స్కైప్, వీడియో కాన్ఫరెన్స్‌లు మొదలైన వాటి ద్వారా యివ్వవచ్చు. అంతేకాక ముఖాముఖి మరి యు క్షేత్రస్థాయిలో కలిసి కూడా సహాయమందించవచ్చు.








**క్షేత్రస్థాయిసహకారం – ఒక నమూనా**


## సమీక్ష మరియు పరిపుష్టి కార్యశాల కొరకు అనుసరణీయ ప్రణాళిక

ఈ 2–రోజుల సమీక్ష కార్యశాల మరియు పున:శ్చరణ కార్యక్రమాలు కొత్త సాంకేతిక జ్ఞానంను పొందడంపై తక్కువ దృష్టిని కేంద్రీకరిస్తూ, సహభాగస్వాముల అనుభవాల నుండి పొందే అభ్యసనానికి అధిక ప్రాధాన్యతను యిస్తాయి. దీని కొరకై ఈ క్రింది ప్రణాళిక తయారుచేయబడింది.

| రోజు సెషన్ | పేరు | లక్ష్యము | ఫలితం | కాలం |
|---|---|---|---|---|
| 1.1 | స్వాగతం పునశ్చరణకై పరిచయం | కార్యశాల నిర్మాణ స్వభావం యొక్క లక్ష్యాలను పరస్పరం పంచుకోవడం. | పాఠశాల నాయకులు 2 రోజుల్లో ఏమి ఆశించాలో తెలుసుకొంటారు. లక్ష్యాలతో కలిపి ప్రత్యక్ష అనుభూతి కార్యశాలకై సన్నద్ధత. | 9:30–10:00 a.m. |
| 1.2 | “6 వారాలలో నా పాఠశాలతో నా ప్రయాణం” – వ్యక్తిగత ప్రతిస్పందనలు | ప్రధానోపాధ్యాయులు తమ పనిలో వ్యక్తిగతంగా నిమగ్నం కొరకు అవకాశాలు సృష్టించడం, నా యొక్క సాధనలు, వైఫల్యాలు మరియు అభ్యసనంపై మార్గ దర్శనంతో కూడిన ప్రతిస్పందనలు. | ప్రధానోపాధ్యాయులు తమ ప్రయాణ ప్రదర్శనలను గోడల పై ప్రదర్శించి భాగస్వాములతో అను భవాలను పంచుకొంటారు. 7 గోడలపై 7 ప్రధాన క్షేత్రాలు కేటాయించడమవుతుంది. | 10:00–1:00 p.m. |

| | | | | |
|---|---|---|---|---|
| 1.3 | భాగస్వాముల ప్రదర్శనలను చదువుట. | భాగస్వాముల మధ్య ఆలోచనల పంపకం ద్వారా భాగస్వాముల లో అభ్యసనను సృష్టించేఅవకాశాలను ప్రారంభించుట. | ప్రధానోపాధ్యాయుడు భాగస్వాముల మధ్యలో తిరుగుతూ వారిని ప్రశ్నలడుగుతూ ఉంటాడు. ఒకరినొకరు అభినందించు కుంటారు. | 2:00–4:30 p.m. |
| 1.4 | “నా పాఠశాల కొరకు నేను ఇతరుల నుండి ఏమి నేర్చు కున్నాను” అనే దానిపై వ్యక్తిగతమైన ఆలోచన | ప్రధానోపాధ్యాయు లకు వారు తమ కొత్త ఆలోచనలను గ్రహించి తమ స్వంత ప్రయాణంలో ప్రతిబింబించేందుకు. భాగస్వాములనుండి నేర్చుకొన్న అనుభవాల ద్వారా పరిష్కారాలపై దృష్టి కేంద్రీకరించుటకు సమయమివ్వాలి. | సహభాగస్వాముల యొక్క ప్రయాణాన్ని చదవడం, తమ ప్రాంతంలో వారు చేసిన పనిని, గుర్తించడం ద్వారా (యింతకు ముందు అలాచేయలేదు) ప్రతి ప్రధానోపాధ్యాయుడు తన స్వీయ అభ్యసనను మార్చుకుంటాడు. | 4:30–5:00 p.m. |
| 2.1 | గ్రూపులుగా ఏర్పడడం. సమస్యా సాధనలు అదనపు వనరులు (చిన్న కథలు/ వీడియో వ్యక్తిగత అధ్యయనం) | క్రమానుగతంగా సరి యైన వనరులను ఎంపిక చేయుట, సమస్యా సాధనలో నిమగ్నమగుట. (సమ-స్యలను అధ్యయనం చేయడం ద్వారా | ప్రధానోపాధ్యాయులు చిన్న సమూహాలుగా కూర్చుని, ప్రతి ఒక్కరు ఒక్కో ప్రధానక్షేత్రం (KA) లో వారు ఎదుర్కొనే సమస్యలను సాధిస్తారు. అవసరమైన చోట కొత్త వనరులకొరకై సంప్రదింపులు కూడా చేస్తారు. | 10:00–1:00 p.m. |
| 2.2 | కార్యచరణ ప్రణాళిక క్రోడీకరణ వ్యక్తిగత కృత్యం | పున:సమీక్షకు ముగింపు కల్పించుట | కొత్త రూపుతో, కొత్త ఆలోచనలతో కార్యాచరణ ప్రణాళికతో తమ పాఠశాల ను ప్రధానోపాధ్యాయుడు మార్చుకొనును. | 2:00-4:00 pm |
| 2.3 | ముందడుగు | ప్రధానోపాధ్యాయులు భవిష్యత్‌లో ఇటువంటి సమావేశాలు నిర్వహించుటకు సన్నద్ధ మవడం. | ప్రధానోపాధ్యాయుడు తనకు అవసరమైన సరి యైన వ్యక్తులతో సంప్రదిస్తూ రాబోయే 6 నెలల్లో వారి ని కలుసుకొనే తేదీలతో ఇతర ప్రధాన క్షేత్రాలలో వారివారి అవసరాలమేరకు సిద్ధపడతారు. | 4:00-5:00 p.m. |





## ముగింపు

పాఠశాలల్లో అభిలషణీయ మార్పు తేవడమే న్యూపాలోని పాఠశాల నాయకత్వ జాతీయకేంద్రంచే రూపొందించబడ్డ పాఠశాల నాయకత్వ అభివృద్ధి కార్యక్రమం యొక్క స్పష్టమైన లక్ష్యం. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల పరిపాలకుల నుండి పాఠశాల నాయకులుగా రూపాంతరం చెందాలని యిది పిలుపునిస్తోంది. ఈ లక్ష్యాన్ని చేరడానికి శిక్షణా కార్యక్రమాల నిర్వహణలో ఒక దృక్పథ మార్పు (Paradigm shift) అవసరమున్నది. ఈ కరదీపిక ఆధునిక ప్రపంచంలో పాఠశాలకు సంబంధించిన అనేక సవాళ్ళను ఎదుర్కొనే దిశలో పాఠశాల ప్రధానోపాధ్యాయులలో నాయకత్వ సామర్థ్యాలను పెంపొందించే ఒక వనరుగా ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమం పాఠశాల నాయకత్వ జాతీయకేంద్రం (ఎన్.సి.ఎస్.ఎల్.) యొక్క పాఠ్యప్రణాళికా చట్రాన్ని ఆధారంగా చేసుకుని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొంగ్రొత్త జ్ఞానం మరియు నైపుణ్యతను తమ పాఠశాలల్లో వినియోగించే విధంగా సిద్ధాంత మరియు ఆచరణాత్మక వనరుల కలయికగా రూపొందించబడింది. బృందచర్చలు, పాత్రాభినయం, దృశ్య, శ్రవ్య ఉపకరణాలు, అనుభవాత్మక కృత్యాల వంటి అనేక బోధనా విధానాల ద్వారా సమస్యా సాధన, నిర్ణయాలు తీసుకోవడంలో ప్రత్యామ్నాయాలను కనుగొని, వాటిని వివిధ పాఠశాల సందర్భాలకు వినియోగించుకునేందుకు ఈ కరదీపిక ఒక వనరుగా ఉపయోగపడుతుంది. ఈ కరదీపిక 'ప్రతి శిశువు నేర్చుకోవాలి, ప్రతి పాఠశాల ఉన్నతంగా ఎదగాలి' అనే ఎన్.సి.ఎస్.ఎల్. దార్శనికతను వాస్తవరూపంలోకి తీసుకువచ్చే ఒకమార్గదర్శక విధానపత్రం.

రాష్ట్ర యంత్రాంగంలో నేరుగా నిమగ్నత పొందాలన్న ఎస్.సి.ఎస్.ఎల్. లక్ష్యంతో కలిసి సాగటానికి మరి యు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతంలో 10 రోజులు / 6 రోజుల సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలను నిర్వహించడానికి యిది ఆచరణాత్మక మార్గదర్శినిగా పనిచేస్తుంది. పాఠశాల నాయకులతో ఒక సంవత్సర నిమగ్నతకు, ఎన్.సి.ఎస్.ఎల్. విధానంతో జతచేయబడే విధంగా దీని రూపకల్పన జరిగింది.

ఈ కరదీపికలోని విషయానికి సంబంధించి, పాఠశాల నాయకులు చేపట్టాల్సిన సంసిద్ధతా పనులు; పాఠ్యప్రణాళిక ఏడు ప్రధాన క్షేత్రాల ఆధారిత ప్రక్రియాత్మక వనరులు; సంవత్సరకాల నిమగ్నతపై స్పష్టీకరణలు వుంటాయి. ఈ కరదీపిక తమ నిర్దిష్ట నాయకత్వం అవసరాలకు అనుగుణంగా ఎస్.సి.ఎస్. ఎల్. పాఠ్యప్రణాళికా చట్రాన్ని అమలుచేసేవిధంగా రాష్ట్రాలకు తగిన స్వేచ్ఛ, అవకాశం యిస్తుంది.

దేశంలోని మారుమూల ప్రాంతాలలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులలో సహితం నాయకత్వ సామర్థ్యాల ను పెంపొందాలన్న ఎన్.సి.ఎస్.ఎల్. దార్శనికతలో భాగంగా ఏ విధమైన నిర్దిష్ట శిక్షణలు సైతం అవసరం లేని విధంగా, అత్యంత సులభశైలిలో అనుసరించే విధంగా ఈ విధానపత్రం ఒక కరదీపికగా రూపొందించబడింది.

పాఠశాల నాయకులు తాము రూపాంతరం చెందుతూ, తమ పాఠశాలలు రూపాంతరం చెందేందుకు పాఠశాల విభిన్న అవసరాలను తీర్చేవిధంగా, పాఠశాల నాయకత్వ జాతీయ కేంద్రం దేశంలోని వేలాది పాఠశాల నాయకులకు దగ్గరయ్యేవిధంగా ఈ కరదీపిక ఒక ఆదర్శ వనరుగా ఉపయోగపడుతుందని నమ్ముతోంది.

**ఉపాధ్యాయునితో.... సూటిగా ఒక మాట....**

**ఏమిటి..... మీరు తరగతికి వెళ్ళుచున్నారా?**

**అయితే ఒక్కనిముషం**

**మీరు మిమ్మల్ని ప్రశ్నించుకోండి.**

- ఎవరిని చదివించాలి?
- ఏం చదివించాలి?
- మీరు ప్రశాంత మనస్కులై ఉన్నారా?
- నిన్నటి పనిని పూర్తిగావించారా?
- సహాయక సామగ్రి మరియు పాఠ్యప్రణాళిక తీసుకువెళ్ళుచున్నారా?

**ఇది నిజమైతే**

**వెళ్ళండి**

**భావిదేశం మీ కొరకు వేచియున్నది....**

**ఏమిటి మీరు తరగతి నుండి వచ్చుచున్నారా?**

- మీరు పిల్లలకు క్రొత్త జ్ఞానాన్ని అందించారా?
- మీకు పిల్లల పట్ల శ్రద్ధ ఇంకా పెరిగిందా?
- మీకు పిల్లల పట్ల మనసులో ప్రేమ కలిగిందా?
- మీరు పిల్లలకు పుస్తకజ్ఞానంతో పాటు వ్యవహారికజ్ఞానం కూడా ఇచ్చారా?

**యిది నిజమైతే**

**మీరు గర్వంగా చెప్పగలరు**


**దేశం పట్ల మీ బాధ్యతను సంపూర్ణంగా నిర్వర్తించారని**

హిందీ మూలం

లోకేంద్ర శర్మ

ముజఫర్‌నగర్







# రిఫరెన్స్‌లు

| | | |
|---|---|---|
| ప్రధాన క్షేత్రం-1 | మొదటి రోజు - సెషన్ 4 - కృత్యం 4.1 - పాఠశాల నాయకత్వం కేస్‌స్టడి<br>**రెఫరెన్స్:** అవస్థి కె. (2008). ప్రాథమిక విద్యల సమాజ భాగస్వామ్యం అప్రకటిత Ph.D. పరిశోధన, మహరాజ సాయాజిరావు విశ్వవిద్యాలయం, బరోడా, సేకరణ www.msubaroda.ac.in on 15th November, 2013. | ఐ1బీ4బి4.1 |
| | రెండవ రోజు-సెషన్-1-కృత్యం 1.1-School that learn నుండి తీసుకున్న ముఖ్యాంశాలు.<br>**రెఫరెన్స్:** Senge, P. (2005). 'The fifth discipline' పుస్తకం నుండి పాఠశాలలు నేర్చుకొనవలసినవి. **సేకరణ:** http://www.integral-focus.com/pdf/Senge.pdf on 15th December, 2013. | ఐ2బీ1బి1.1ఎ |
| | దివాన్ ఆర్ (2013) Educational Leadership: భావనాత్మకచట్రం<br>http://www.nuepaeduplan.nic.in/ on 10th February 2014 నుండి గ్రహించబడినది. | అదనపు అధ్యయనం కొరకు |
| | Mintzberg, M.(1990).Ten management roles of managers in Mintzberg on Management: Inside our Strange World of Organizations నుండి గ్రహించబడినది.<br>http://management.atworknetwork.com/2008/04/15 mintzberg%E2%80%99s-10-managerial-roles/ on 13th February, 2014 | అదనపు అధ్యయనం కొరకు |
| ప్రధాన క్షేత్రం-2 | మూడవ రోజు - సెషన్-1 - కృత్యం 1.1 - లీడ్ ఇండియా రఘు చిత్రం<br>**రెఫరెన్స్:** https://www.youtube.com/watch?v=KK_0T7IYnqw, 23 నవంబరు 2013న ప్రదర్శించబడినది. | ఐ3బీ1బి1.1 |
| | మూడవ రోజు - సెషన్-1 - కృత్యం 1.2 నాయకత్వ మూర్తిమత్వంపై పరీక్ష<br>**రెఫరెన్స్:** http://www.mindtools.com/pages/article/newLDR_50.htm 12 జనవరి 2014 న ప్రదర్శించబడినది. పై మెయిల్ నుండి స్వీకరించబడినది. | ఐ3బీ1బి1.2 |
| | మూడవ రోజు - సెషన్-2 - కృత్యం 2.1 'Prioritizing your work and managing your time effectively' పై మాడ్యూలు<br>**రెఫరెన్స్:** TESS-India Leadership Development Unit 2 Managing and Developing Self నుండి స్వీకరించబడినది. http://www.tess-india.edu.in/learning-materials/leadership 10th October 2013 నుండి అందుబాటులో ఉన్నది. | ఐ3బీ2బి2.1 |
| | మూడవ రోజు - సెషన్-2 - కృత్యం 2.3 'Prioritizing your work and managing your time effectively' పై మాడ్యూలు<br>**రెఫరెన్స్:** TESS-India Leadership Development Unit 2 Managing and Developing Self నుండి స్వీకరించబడినది. http://www.tess-india.edu.in/learning-materials/leadership 10th October 2013 నుండి అందుబాటులో ఉన్నది. | ఐ3బీ2బి2.3 |
| | మూడవ రోజు - సెషన్-3 - కృత్యం 3.1 నిరంతర వృత్తిపరమైన అభివృద్ధి<br>**రెఫరెన్స్:** TESS-India Leadership Development Unit 9:Coaching and Mentoring (http://www.tess-india.edu.in/learning-materials/leadership) 10th October 2013 నుండి అందుబాటులో ఉన్నది. | ఐ3బీ3బి3.1 |

| | | |
|---|---|---|
| ప్రధాన క్షేత్రం-3 | నాల్గవ రోజు - సెషన్-1 - కృత్యం 1.1 టోట్టోచాన్ నుండి తీసుకోబడినది.<br>రెఫరెన్స్: http://www.arvindguptatoys.com/arvindgupta/ Tottochan.pdf (english)<br>http://www.arvindguptatoys.com/arvindgupta/totto-h.pdf (Hindi) 2013 డిసెంబరు 16 నుండి అందుబాటులో ఉన్నది. | ఐ4బొ1బి1.1 |
| | నాల్గవ రోజు - సెషన్-3 - కృత్యం 3.1 'Young Historians' లఘు చిత్రము<br>**రెఫరెన్స్:** https://www.youtube.com/watch?v=VAwfZbrdA1Q 2013 నవంబరు 15 నుండి అందుబాటులో ఉన్నది. | ఐ4బొ3బి3.1 |
| | ఐదవ రోజు - సెషన్-2 - కృత్యం 2.1a Coaching and Mentoring పై మాడ్యూల్.<br>**రెఫరెన్స్:** TESS-India Leadership Development Unit 9: Coaching and Mentoring నుండి గణించబడినది. (http://www.tess-india.edu.in/ learning-materials/ leadership) 2013 నవంబర్ 15 నుండి అందుబాటులో ఉన్నది. | ఐ5బొ2బి2.1ఝ |
| | ఐదవ రోజు - సెషన్-2 - కృత్యం 2.1b Coaching and Mentoring పై మాడ్యూల్.<br>రెఫరెన్స్: Coaching and Mentoring<br>Reference: TESS-India Leadership Development Unit 9: Coaching and Mentoring (http://www.tess-india.edu.in/learning-materials/ leadership) 2013 అక్టోబర్ 10 నుండి అందుబాటులో ఉన్నది. | ఐ5బొ2బి2.1ఎ |
| | ఐదవ రోజు - సెషన్-3 - కృత్యం 3.1a 'India Untouched'<br>**రెఫరెన్స్:** https://www.youtube.com/watch?v=lgDGmYdhZvU 2014 జనవరి 19 నుండి అందుబాటులో ఉంది. | ఐ5బొ3బి3.1ఝ |
| | ఐదవ రోజు - సెషన్-3 - కృత్యం 3.1b 'India Untouched'<br>**రెఫరెన్స్:** https://www.youtube.com/watch?v=lgDGmYdhZvU<br>2014 జనవరి 19 నుండి అందుబాటులో ఉంది. | ఐ5బొ3బి3.1ఎ |
| | ఐదవ రోజు - సెషన్-3 - కృత్యం 3.1c 'India Untouched'<br>రెఫరెన్స్: https://www.youtube.com/watch?v=lgDGmYdhZvU<br>2014 జనవరి 19 నుండి అందుబాటులో ఉంది. | ఐ5బొ3బి3.1ఏ |
| ప్రధాన క్షేత్రం-4 | ఆరవ రోజు - సెషన్-3 - కృత్యం 3.1a Making change to team work కు ఒక కేస్స్టడీ.<br>**రెఫరెన్స్:** TESS-India Leadership Development Unit 3 నుండి Leading Change, pg 13-14 (http://www.tess-india.edu.in/learning-materials/ leadership) 2014 జనవరి 19 నుండి అందుబాటులో ఉంది. | ఐ6బొ3బి3.1ఝ |
| | ఆరవ రోజు - సెషన్-3 - కృత్యం 3.1b Group Dynamics-Relationship Matrix<br>**రెఫరెన్స్:** http://books.google.co.in/books?id=13AaiE4Fa4cC&p g=PA303&lpg=PA303&dq=sociometry+clique,+isolate+rejectee& source=bl&ots=b6AYcYspsv&sig=6fWoGu_YNhIRtLr7qsTMGoyA o94&hl=en&sa=X&ei=XHb3UuaiOcyUrgeWloCYBg&ved=0CDMQ 6AEwAg#v=onepage&q=sociometry%20clique%2C%20isolate%20 rejectee&f=false 2014 జనవరి 19 నుండి అందుబాటులో ఉంది. | ఐ6బొ3బి3.1ఎ |
| | ఆరవ రోజు - సెషన్-4 - కృత్యం 4.1 What if I and What if We పై వీడియో.<br>**రెఫరెన్స్:** https://www.youtube.com/watch?v=s46M7AGG39I<br>2014 జనవరి 20 నుండి అందుబాటులో ఉంది. | ఐ6బొ4బి4.1 |






| | | |
|---|---|---|
| ప్రధాన క్షేత్రం–5 | ఏడవ రోజు – సెషన్–1 – కృత్యం 1.1 Knowing about innovations from familiar and everyday situations in life<br>**రెఫరెన్స్:** Dhbholkar, Vinay and Rishikesh T.Krishnan (2013).8 Steps to Innovation: Going from Juggard to Excellence. India:Collins | ఞ7బిూ1బి1.1 |
| | ఏడవ రోజు – సెషన్–1 – కృత్యం 1.2 కొత్త నవకల్పన అనేది ఏవిధంగా గుర్తించాలి.<br>**రెఫరెన్స్:** 130919_vijayasherrychand-mp3-for-audio-podcasting 2015 డిసెంబర్ 15 నుండి అందుబాటులో ఉంది. | ఞ7బిూ1బి1.2 |
| | ఏడవ రోజు – సెషన్–2 – కృత్యం 2.1 అరవింద గుప్తాగారు తీసిన చిత్రం. 'Turning trash into toys' వీడియో పరిశీలన.<br>**రెఫరెన్స్:** http://www.ted.com/speakers/arvind_gupta.html www.youtube.com/watch?v=KnCqR2yUXoU 2013 డిసెంబర్ 15 నుండి అందుబాటులో ఉంది. | ఞ7బిూ2బి2.1 |
| | ఏడవ రోజు – సెషన్–3 – కృత్యం 3.1 కేస్‌స్టడీ చదవడం, విశదీకరించుట – పూర్తి సమూహం యొక్క ప్రదర్శన<br>**రెఫరెన్స్:** http://www.nextbigwhat.com/bihar-school-with-wifiskype-chaitanya-trust-297 2013 నవంబర్ 13 నుండి అందుబాటులో ఉంది. | ఞ7బిూ3బి3.1 |
| | ఏడవ రోజు – సెషన్–4 – కృత్యం 4.2 'How to overcome resistance to change' పై వీడియో<br>**రెఫరెన్స్:** http://www.youtube.com/watch?v=wU3bTkqHoXc 2013 నవంబర్ 20 నుండి అందుబాటులో ఉంది. | ఞ7బిూ4బి4.2 |
| ప్రధాన క్షేత్రం–6 | ఎనిమిదవ రోజు – సెషన్–2 – కృత్యం 2.1 Text for Individual Reflection on Home School Partnership.<br>**రెఫరెన్స్:** http://www.state.nj.us/education/title1/tech/module4/epstein.pdf 2014 ఫిబ్రవరి 5 నుండి అందుబాటులో ఉంది. | ఞ8బిూ2బి2.2 |
| | ఎనిమిదవ రోజు – సెషన్–3 – కృత్యం 3.2 Simulation Scenario<br>**రెఫరెన్స్:** Self Learning Material on 'Enhancement of SMC Participation', Kaivalya Education Foundation | ఞ8బిూ3బి3.2 |
| | Dayaram. (2011).School Management Committee and the Right to Education 2009.Resource material for SMC training. Book One, American India Foundation, New Delhi. ఇంగ్లీషు మరియు హిందీ భాషలలో లభించును. | అదనపు అభినయం కొరకు |
| ఞతీఝష– ఆఅస్త్ర ాఞూ ఝఅస ఝుఎ టశీతీ– ఝుతీస | పదవ రోజు – సెషన్–3 – కృత్యం 3.1 'The power of One' వీడియో చిత్రం.<br>**రెఫరెన్స్:** https://www.youtube.com/watch?v=wMmaEdCjd18 2014 జనవరి 5 నుండి అందుబాటులో ఉంది. | ఞ10బిూ3బి3.1 |
| | Diwan, R. and Panda, B. (2013).Guiding through the preparation of School Development Plan: A handbook for school heads,<br>**రెఫరెన్స్:** http://www.nuepaeduplan.nic.in/ 2014 ఫిబ్రవరి 10 నుండి అందుబాటులో ఉంది. | అదనపు అభినయం కొరకు |


## Photographs

| Courtesy | Location/source | Used in |
|---|---|---|
| Dr. B.K Panda | Tribal School in Odisa | Day 1 |
| Mr. Mammohan Singh | Govt Primary School in Reiek, Mizoram | Introduction Day 1,2,3 |
| Kaivalya Education Foundation | www.kefindia.org/kaivalya- education | Day 4, 5 |
| Prof. K. Sujatha | Govt Nursery School, Goragunte Palya, Karnataka | Introduction Day 4,5,7 one year engagement |
| Prof.K.Sujatha | Govt P/S School, Bagalaguntea, Karnataka | Day 3,9 |
| Prof. K. Sujatha | Govt High School, Goragunte Palya, Karnataka | One year engagement |
| Mr. Salman U Khan | Capacity Building Programme for School Heads, Dist. Allahabad (23th to 29th December 2013), NCSL | Day 6, |
| Mr. Vishnu Pareek | Capacity Building Programme for School Heads,dist Allahabad (23th to 29th December 2013), NCSL | Key Area 5 Separator |
| Naya kadam Nahi kahani | http://www.facebook.com/photo.php?fbid=606471542766998&set=t.100000661276648&type=3&theater | Day 8 |
| Dr. Rashmi Diwan & Dr. B.K. Panda | Workshop on School development plan in Raichur, Karnataka | Day 1,2 |

## Illustration of Poems

| No | Courtesy | Poems |
|---|---|---|
| 1 | Dr.N. Mythili | Jawab do |
| 2 | Dr. Kashayapi Awasthi | Kar lo jo chaho |
| 3 | Dr. N. Mythili | Kitabein kuch kehti hein |
| 4 | Dr. N. Mythili | Bachhon ki padhai |
| 5 | Dr. Kashayapi Awasthi | Bas chan kadam |
| 6 | Dr. Kashayapi Awasthi | Shikshak se seedhi baat |






అనుబంధం - 1

# పాఠశాల అభివృద్ధి నాయకులకోసం ఆరు రోజుల కార్యాచరణ ప్రణాళిక

| సంసిద్ధత కార్యక్రమం: పాఠశాల నాయకత్వ అభివృద్ధి కార్యక్రమం | |
|---|---|
| సామర్థ్య నిర్మాణ కార్యక్రమానికి హాజరయ్యేముందు పాఠశాల నాయకుడు పూర్తిచేయవలసిన సంసిద్ధత కార్యక్రమం | |
| **అంశాలు** | **కాలవ్యవధి** |
| **మొదటి రోజు: ప్రధానక్షేత్రం 1 పాఠశాల నాయకత్వం దృక్పథం** | |
| పరిచయం మరియు కార్యక్రమ వివరాలు | 90 ని. |
| పాఠశాల నాయకత్వ భావన అవగాహన : బహుపాత్రలు మరియు బాధ్యతలు నిర్వహణ పిల్లలకు తొలి ప్రాధాన్యతనీయడం | 90 ని. |
| అభ్యసన సంస్థగా పాఠశాల | 90 ని. |
| పాఠశాలను ఒక అభ్యసన సంస్థగా అవగాహన చేసుకొనుట | 90 ని. |
| **ంండవ రోజు: ప్రధానక్షేత్రం 2 మరియు 3 : స్వీయాభివృద్ధి మరియు బోధనాభ్యసన ప్రక్రియలో అభిలషణీయ మార్పులు** | |
| నా యొక్క నాయకత్వ శైలి అవగాహన | 90 ని. |
| పాఠశాల నాయకుడిగా పని ప్రాధానీకరణ | 90 ని. |
| పాఠశాల మరియు విద్య యొక్క ఉద్దేశ్యము | 90 ని. |
| పిల్లల అభివృద్ధి అవసరాలు అవగాహన | 90 ని. |
| **మూడవ రోజు: ప్రధానక్షేత్రం 3 మరియు 4 : బోధనాభ్యసన ప్రక్రియలు మరియు నాయకత్వ బృందాల నిర్మాణం** | |
| పరిశీలన మరియు ఉపాధ్యాయులకు పరిపుష్టి | 90 ని. |
| శిక్షకుడుగా ఉంటూ మరియు ఉపాధ్యాయులకు పర్యవేక్షకుడు | 90 ని. |
| బృందాల యొక్క అవగాహన | 90 ని. |
| ఉద్దేశపూర్వక చర్చలకై అవకాశాల సృష్టి: సిబ్బంది సమావేశాలు | 90 ని. |

| నాల్గవ రోజు: ప్రధానక్షేత్రం 4 మరియు 5 : భాగస్వామ్యాలకు మరియు నవకల్పనలకు నేతృత్వం | |
|---|---|
| భాగస్వామ్య అవగాహన: భాగస్వాములను గుర్తించుట మరియు వారి ఒప్పందాలు | 75 ని. |
| గృహము – పాఠశాల బాగస్వామ్యం | 90 ని. |
| నవకల్పన – అభ్యసన సంస్థయొక్క కేంద్రం | 90 ని. |
| నవకల్పనల ద్వారా పాఠశాలను పునస్మరణ | 90 ని. |
| **5వ రోజు: క్రోడీకరించుట మరియు పాఠశాల పరిస్థితులకు అన్వయం** | |
| నిర్ణయప్రక్రియ, జట్టు అభ్యాసం | 90 ని. |
| భౌతిక, మనవవనరుల ప్రభావవంతమైన నిర్వహణ | 30 ని. |
| అభ్యసనము యొక్క క్రోడీకరణ | 30 ని. |
| ఏదైనా ఒక పాఠశాల యొక్క స్వభావం ఆధారంగా పాఠశాల అభివృద్ధి ప్రణాళికను సృష్టించుట | 75 ని. |
| ప్రదర్శన మరియు భాగస్వాముల ద్వారా సమీక్ష | 105 ని. |
| ఆదర్శ పాఠశాల అభివృద్ధి ప్రణాళికకై విధివిధానాల రూపకల్పన | 75 ని. |
| **ఆరవ రోజు: పాఠశాల అభివృద్ధి ప్రణాళిక నిర్మాణ మరియు పురోగామిదశ** | |
| నాపాఠశాల కొరకు పాఠశాల అభివృద్ధి ప్రణాళిక | 120 ని. |
| పురోగామి దిశకై చర్చించుట | 120 ని. |
| కార్యాంశాల యొక్క పరిపుష్టి మరియు అవలోకనం | 90 ని. |
| ముగింపు | 20 ని. |








# ప్రధాన క్షేత్రాలు:

పాఠశాల నాయకత్వాన్ని అభివృద్ధి చేసే దిశగా విద్యాప్రణాళిక 7 ప్రధానక్షేత్రాలపై ఆధారపడి ఉంది. ఇవి నిర్ణయించబడిన లక్ష్యాలను మరియు విషయ రంగాలను కలిగి ఉన్నాయి. ప్రధానోపాధ్యాయులు పాఠశాలల ను సరైన పథంలో నడపడానికి మరియు వారి వృత్తిపరమైన అభివృద్ధికి ఈ ఏడు అంశాలు ఎంతో అవసరం.




ఈ గమ్యాన్ని చేరుకోవడానికి, పాఠశాల పురోగమన రూపాంతరం మరియు పాఠశాల నాయకుల కీలక పాత్ర గూర్చి పరిపూర్ణ దృక్పథాన్ని ఏర్పాటు చేయుటకై ఈ ఏడు ప్రధానక్షేత్రాలు ఒకదానితో ఒకటి దగ్గరగా ముడిపడి ఉంటాయి. విద్యాప్రణాళిక పాఠశాలను విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిని సాధించే అభ్యసన సంస్థగా పరిగణిస్తుంది. ఈ ప్రణాళిక పాఠశాల ప్రధానోపాధ్యాయులలో స్వీయ గౌరవం (self respect) ను అభివృద్ధి చేస్తుంది. అంతేకాక సమానత్వం మరియు అవివక్షత వంటి విలువలను మార్గదర్శకంగా భావించే స్పందనాత్మక అభ్యాసకులుగా మారేలా ఉత్సాహపరుస్తుంది.

దేశంలోని పాఠశాలల పరిస్థితులు భిన్నత్వాన్ని అనుసరించి, పర్వత ప్రాంతాలు, ఎడారులు, గిరిజన ప్రాంతాలు, అధిక వర్షపాత ప్రాంతాలు, సామాజిక విభేదాలు ఉన్న ప్రాంతాలు, సహజ మరియు మానవ సంబంధ వైపరీత్యాలకు గురయ్యే ప్రాంతాలలో ఉన్న పాఠశాలల విశిష్ట సవాళ్ళను ఆవిష్కరించి, అర్థం

చేసుకోవడానికి ఈ చ(కం అవకాశాన్ని కల్పిస్తుంది. వీటితోపాటు చిన్న చిన్న పాఠశాలలు, బహుళ తరగతి పాఠశాలలు ఎదుర్కొంటున్న సవాళ్ళను కూడా ఈ ప్రణాళిక సమానంగా ఉద్దేశిస్తుంది.

## ప్రధానక్షేత్రం- 1: పాఠశాల నాయకత్వ దృక్పథం

నాయకత్వం మరియు పాఠశాల పురోగమన రూపాంతరంపై దాని ప్రభావాన్ని అర్థం చేసుకోవడానికి ఈ రంగం ప్రయత్నిస్తుంది. ఒక అభ్యసన సంస్థగా, విద్యార్థుల పెరుగుదలను, అభివృద్ధిని పెంపొందించే ప్రదేశంగా, నిరంతర ప్రయోగాలకు, మార్పులకు వేదికగా పాఠశాలను అర్థం చేసుకునేలా ఈ రంగం సహాయపడుతుంది. పాఠశాల మార్పు మరియు రూపాంతరంపై ఈ రంగం దృష్టిసారిస్తుంది.

**లక్ష్యం:**

- **పాఠశాల నాయకత్వాన్ని అవగాహన చేసుకోవడం.**

**యూనిట్ 1: పాఠశాల ఒక అభ్యసన సంస్థ**

- పాఠశాల ఒక సామాజిక సంస్థ
- పాఠశాల అభ్యసన సంస్థ - గతిశీలత
- పాఠశాలలోని ప్రతిచర్యలు ప్రక్రియలు
- పాఠశాల అభ్యసనకు మరియు అభివృద్ధికి వేదిక

**యూనిట్ 2: పాఠశాల నాయకత్వం ; బహుళ పాత్రలు మరియు గుర్తింపులు**

- పాఠశాల నాయకత్వం: బహుళ పాత్రలు మరియు గుర్తింపు
- నాయకుడు ఒక స్వాప్నికుడు
- నాయకుడు మార్పుకు ఆద్యుడు
- నాయకుడు ప్రేరేపకుడు, జీవితకాల అభ్యాసకుడు, ప్రజా కేంద్రకుడు
- నాయకుడు ఆచరణవాది
- నాయకత్వం పాఠశాల ప్రామాణికతను పెంచడంలో దాని ప్రాముఖ్యత

**యూనిట్ 3: పాఠశాల దార్శనికతను రూపొందించడం**

- పాఠశాల రూపాంతరానికి ఉండాల్సిన దార్శనికత
- సందర్భాలను మరియు ఇబ్బందులను అంచనా వేయడం మరియు అవగాహన చేసుకోవడం
- పాఠశాల అభివృద్ధి ప్రణాళిక ద్వారా దార్శనికతను రూపొందించడం / తీసుకురావడం.
- మార్పు/ రూపాంతరం: సమీక్ష- పునః సమీక్ష




**యూనిట్ 4: మార్పు - అవగాహన**

- పాఠశాల మార్పు - మార్గదర్శక సూత్రాలు: నవీనత, సమానత్వం, నాణ్యత
- పాఠశాల - సమైక్యంగా - ఆలోచనలు, సామర్థ్యాలు పాఠశాల మార్పుకు గమ్యాలు
- వ్యక్తిగత మార్పునందు గతిశీలత-వైఖరులు మరియు చర్యలు, ఆలోచనలు మరియు ప్రతిస్పందనలు, తల్లిదండ్రులతో, ఉపాధ్యాయులతో, సమాజంలోని ఇతర వ్యక్తులతో సమావేశాలు.
- మార్పుతో పనిచేయడం - ఎదురైన సవాళ్ళు - సృష్టించుకున్న అవకాశాలు



**యూనిట్ 5: విద్యార్థే కీలకం/ ప్రథముడు**

- బాల్యాన్ని అర్థం చేసుకోవడం
- విద్యార్థుల సమగ్ర అభివృద్ధి
- పాఠశాలలో విద్యార్థి హక్కులు
- సమానత్వం, అవివక్షత, అందరినీ గౌరవించడాన్ని ఆచరణలో పెట్టుట
- పాఠశాల సురక్షితమైన, భద్రమైన స్థలం

**యూనిట్ 6: పని విధానాలలో రూపాంతరం**

- లక్ష్యాన్ని చేరే దిశగా ప్రయత్నించడం
- బహుళ దృక్పథాలు – అంగీకరణ మరియు స్థానం కల్పించడం.
- అర్థవంతమైన ప్రతిచర్యలకు ప్రక్రియలను కల్పించుట
- మార్పు, దిద్దుబాటు పట్ల విశాలభావం కలిగి ఉండడం
- పంచుకునే దృక్పథాన్ని పెంచుకోవడం

## ప్రధానక్షేత్రం – 2: స్వీయ అభివృద్ధి

సామర్థ్యాలు, వైఖరులు, విలువలకు సంబంధించిన సానుకూల స్వీయ భావనలు పెంపొందించడంపై ఈ రంగం దృష్టిసారిస్తుంది. ప్రతిబింబ ప్రతిచర్యల ద్వారా స్వీయపురోగతి, స్వీయ మరియు ఇతరుల అభివృద్ధికి, నిరంతర అభ్యసనానికి అనుకూలమైన అవకాశాలను సృష్టించడంలో నాయకుడి పాత్ర మొదలైన అంశాల ుంటాయి.

### ఉద్దేశం:

- **స్వీయ అవగాహన, ఇతరులతో మరియు పాఠశాలతో దాని సంబంధం మరియు స్వీయ అభివృద్ధి**

**యూనిట్ 1: స్వీయ అవగాహన**

- తనను తాను అర్థం చేసుకోవడం: ఒక వ్యక్తిగా మరియు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా తనను తాను అర్థం చేసుకోవడం.
- ఉద్యోగ జీవితానికి అర్థాన్ని, కారణాన్ని అవగాహన చేసుకోవడం
- సానుకూల స్వీయభావనలు, ఆత్మగౌరవాన్ని పెంపొందించుకోవడం

**యూనిట్ 2 : ఇతరులతో సంబంధాలు**

- పాఠశాల సాంఘిక నేపథ్యంలో తనను తాను గుర్తించడం
- సంఘర్షణాత్మక సన్నివేశాలను ఎదుర్కోవడం
- ప్రభావం మరియు ఆచరణ పరిధి

**యూనిట్ 3: పాఠశాల – నేను**

- స్వీయ అభివృద్ధి లక్ష్యాలు మరియు సంస్థాగత లక్ష్యాల మధ్య సమన్వయం

- పాఠశాల పనితీరుకు సంబంధించి బహుపాత్రల పోషణ
- వృత్తిపరమైన లక్ష్యాలు మరియు ఆచరణల సమన్వయం.

**యూనిట్ 4: వృత్తిపర వ్యక్తిగత అభివృద్ధి**

- ప్రజలతో కలిసి పనిచేయడం – సంబంధాలు
- సాంఘిక అభ్యసన ప్రదేశంగా పాఠశాల మరియు సమిష్టి పురోగతి
- సమిష్టి బాధ్యత భావనను కలిగించడం. సాంఘిక, నైతిక విలువలు:

## ప్రధానక్షేత్రం– 3: బోధనాభ్యసన ప్రక్రియల్లో అభిలషణీయ మార్పు

పాఠశాల వేదికగా విద్యార్థులు కొత్త విషయాలు తెలుసుకునే దిశగా ప్రయత్నిస్తూ, తరగతి గదిని మరింత సృజనాత్మకంగా, విద్యార్థి కేంద్రంగా మార్చే బోధనాభ్యసన సన్నివేశాలను కల్పించే నాయకత్వ సామర్థ్యాల ను పెంపొందించే అంశాలు ఈ రంగంలో ఉన్నాయి. అంతిమంగా, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వారి పాఠశాలల్లో బోధనాభ్యసన సన్నివేశాలను మార్చే సామర్థ్యాలను పెంపొందించేలా చేస్తుంది.

### ఉద్దేశ్యం:

- **బోధనాభ్యసన ప్రక్రియను విద్యార్థి కేంద్రంగా, సృజనాత్మకంగా, నిమగ్నతగా రూపాంతరం చెందించడం.**

**యూనిట్ 1: పాఠశాల మరియు విద్య యొక్క లక్ష్యం**


- ప్రశ్నించే / తెలుసుకునే జిజ్ఞాసను పెంపొందించడం
- వివేచనాత్మక ఆలోచన కొరకు విద్య
- సాధికారత కొరకు విద్య
- బాధ్యతాయుతమైన పౌరుల తయారీకి విద్య

**యూనిట్ 2: శిశు కేంద్రిత బోధనా పద్ధతిని అవగాహన చేసుకోవడం**

- పెరుగుతున్న శిశువు అవసరాలను తెలుసుకోవడం
- శిశువు జ్ఞానాన్ని పెంపొందించుకునే చురుకైన నిర్మాణాత్మక అభ్యాసకుడు
- ఉపాధ్యాయుడికి మరియు అభ్యాసకుడికి అభ్యసనాన్ని ఆహ్లాదకరమైన, సృజనాత్మక అనుభవంగా చేయడం
- బోధనాభ్యసనలు: ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల సమిష్టి అన్వేషణ ప్రక్రియగా ఉండడం
- సాంఘికపరమైన, సాంస్కృతిక పరమైన విభిన్న సన్నివేశాలను అభ్యసనలో సమీకృతం చేయడం.

**యూనిట్ 3: అనుకూలమైన బోధనాభ్యసన సన్నివేశాలను సృష్టించడం**

- సజీవమైన, ఆకర్షణీయమైన తరగతిగది, పాఠశాల వాతావరణం.
- బోధనాభ్యసన పరికరాలను సృజనాత్మకంగా అమర్చడం
- అభ్యసనావకాశాలను బలోపేతం చేయడం.
- సమీకృత వాతావరణం: పరస్పర గౌరవం, అంగీకారం మరియు ఉమ్మడి గుర్తింపు భావన.
- సురక్షిత, జాగరూకత, ఆర్ద్రతతో కూడిన తరగతి వాతావరణం.





**యూనిట్ 4: తరగతిగది ప్రక్రియల ప్రభావాన్ని పెంచడం**

- పరిశీలన, పర్యవేక్షణ మరియు పరిపుష్ఠి
- విద్యార్థులలో ప్రత్యక్ష భాగస్వామ్యం మరియు వ్యక్తిగత అభివృద్ధిని పరిశీలించుట
- తరగతిగది కార్యకలాపాల పురోగతిపై సమిష్ఠి ఆచరణాత్మక ప్రక్రియలు
- శిక్షణ మరియు మంత్రణము
- బోధనాభ్యసన ప్రక్రియలో సాంకేతిక పరిజ్ఞానం
- నూతన విషయాలు తెలుసుకోవడానికి ప్రయోగాలను ప్రోత్సహించడం

**యూనిట్ 5: ఉపాధ్యాయుడు – వృత్తిపరమైన పురోగతి**

- ఉపాధ్యాయుడు పాఠశాల మార్పులకు సూత్రధారి
- ఉపాధ్యాయుడిలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం
- ఉపాధ్యాయుడు: ప్రతిబింబ అభ్యాసకుడు
- తరగతిగదిలో మరియు బయట ఉపాధ్యాయ విద్యార్థి పరస్పర చర్యలను సులభతరం చేయడం
- ఉపాధ్యాయుల సమస్యలను, ఆందోళనలను అర్థం చేసుకోవడం
- ఉపాధ్యాయుల వృత్తిపర అభివృద్ధిని పెంపొందింపజేయుట.

**యూనిట్ 6: భోదనాభ్యసనను సుసంపన్నంగా మార్చడం – తరగతిని దాటి చూడటం.**

- తల్లిదండ్రుల దృష్టితో విద్యార్థిని అర్థం చేసుకోవడం.
- పిల్లవాని అభ్యసనానికి గృహ సహకారం.
- సమాజజ్ఞానం, సృజనాత్మకతల ద్వారా పాఠశాల అనుభవాలను సుసంపన్నం చేయడం.
- తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల మధ్య పరిపుష్ఠి వలయాన్ని దృఢ చేయుట: పాఠశాల అనుభవాలు మరియు అభ్యసనం.
- అభ్యసన ప్రదేశంగా ఇరుగు పొరుగు.

## ప్రధానక్షేత్రం – 4 : బృందాల నిర్మాణం మరియు నాయకత్వం

సమర్థవంతమైన బృందాలను నిర్మించుటకు మరియు కొనసాగించుటకు కావలసిన నైపుణ్యాలను అందజేయుట, సమూహ గతిశీలత, సహకారాన్ని కొనసాగించడం, కలిసి పనిచేయడం, సంక్లిష్టతను తొలగించుట మరియు అవకాశాలను రూపొందించుకొనుచూ బృంద సభ్యులలో వృత్తిపరమైన నైపుణ్యాలను మెరుగుపరచుటపై ఈ కీలక రంగం దృష్టి సారించింది.

### ఉద్దేశ్యం

- **బృందాలతో కలిసి పనిచేయుట మరియు సహకారం తీసుకొనుటకై సౌకర్యాలను కల్పించుట.**

**యూనిట్ 1: బృంద నిర్మాణం**

- బృంద సభ్యుల యొక్క బలము మరియు సమర్థతల అవగాహన
- బృంద గతిశీలతలను అధ్యయనం చేయుట.

- సమన్వయము మరియు సహకారాన్ని క్రమ పద్ధతిలో నిర్మించుట
- సామర్థ్యాలను మరియు బాధ్యతలను జతపరుచుట.

**యూనిట్ 2: జట్టు పనిని అభివృద్ధి చేయుట**

- కలసి ప్రణాళికను రూపొందించుట
- వృత్తిపరమైన చర్యలను సంభాషణలను వేగవంతం చేయుట.
- కలిసి భాగస్వామ్యంతో పనిచేయుట.
- ఫలవంతమైన ఆలోచనలను చర్చించుటకు సిబ్బంది సమావేశాలను వేదికగా చేసికొనుట.
- పునర్విమర్శనము మరియు పరిపుష్టి గురించి చర్చించుట.

**యూనిట్ 3: బృంద నాయకుడిగా ఉండుట**

- ఫలవంతమైన బృంద పని కొరకు అవకాశాలను సృష్టించుట.
- బృందంలో ఉపయోగమైన సమాచార ప్రక్రియలను స్థాపించుట.
- బృందంలో పని నిర్వహణ
- సంక్లిష్టతలను తొలగించుట.

## ప్రధానక్షేత్రం- 5: నవకల్పనలకు నేతృత్వం

నిరంతర మార్పులు మరియు ఆవిష్కరణలతో పాఠశాల నిర్మితిని మరియు కార్యక్రమాలను మార్చేలా తోడ్పడేది ఈ రంగం. సామూహిక ప్రయత్నం (కలిసికట్టుగా) మరియు ఆవిష్కరణల సంస్కృతిని నెలకొల్పడం ద్వారా కొత్త ఆలోచనలకు, చర్యలకు ఆధారాన్నిచ్చే పరిస్థితులను, వ్యవస్థలను, నిర్మాణాలను మరియు ప్రక్రియలను సృష్టించడంపై ఈ రంగం దృష్టి కేంద్రీకరిస్తుంది.

**లక్ష్యం:**


- **నవచర్యల ద్వారా రూపాంతరానికి తోడ్పాటు.**


### యూనిట్ 1: ఆవిష్కరణలు - అభ్యసన సంస్థకు కేంద్రం

- పాఠశాల ప్రధానోపాధ్యాయుడు: ఆవిష్కరణలకు చోదక శక్తి.
- నూతన/ కొత్త ఆలోచనల అన్వేషణ: సంభాషణ మరియు మేధోమథనం
- ఆవిష్కరణలు: పాఠశాల పురోగతిలో ప్రాముఖ్యత
- సాధారణ చట్రాన్ని దాటి దృష్టి సారించడం

**యూనిట్ - 2: పాఠశాలలో ఆవిష్కరణల సంస్కృతిని నెలకొల్పుట**

- ఆవిష్కరణలకు పురికొల్పుట: ప్రయోగాలకు మరియు పరిశోధనకు స్థానాన్ని సృష్టించడం/ కల్పించడం
- సరిపడే వనరులు మరియు విద్యాపరమైన సహకారాన్ని అందేలా చూడడం
- వ్యక్తిత్వంపట్ల గౌరవం మరియు విభిన్న దృక్పథాలకు స్థానం కల్పించడం
- మార్పుకు నిరోధాన్ని గూర్చి అర్థంచేసుకొని బయటపడే ప్రయత్నం చేయడం





- కొత్త ఆలోచనలు మరియు చర్యలకు బహుమతులు మరియు గుర్తింపును ఇవ్వడం
- పాఠశాలలో ఆవిష్కరణలను గుర్తించడం మరియు నమోదుచేయడం

**యూనిట్ 3: నవకల్పనల ద్వారా పాఠశాలను పునస్వాప్నీకరించడం.**

- స్థూల స్థాయిలో పాఠశాల ఆవిష్కరణలు: విద్యాప్రణాళిక క్రమాన్ని మార్చడం, వార్షిక ప్రణాళిక, పని విస్తరణ, కేటాయింపులు, మధ్యాహ్న భోజనం, ఆర్థికలావాదేవీలు మరియు విరాళాల సేకరణ, అందుబాటులో ఉన్న వనరుల వాడకం, వార్షిక కార్యక్రమాలు., సమాజంతో సంబంధాలు, సమావేశాలు.
- సూక్ష్మస్థాయిలో పాఠశాల ఆవిష్కరణలు: బోధనాభ్యాసన ప్రక్రియను మెరుగుపరచడం, తరగతి గది వ్యవస్థీకరణ, కాలక్రమ–పట్టిక తయారీ, తరగతి గది నిర్వహణ, పాఠశాల సిబ్బంది మరియు సమాజంలో వ్యక్తులతో సమావేశాలు.
- శాస్త్రవేత్తలుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, సమాజం.

## ప్రధాన క్షేత్రం 6: భాగస్వా మ్యాలకు నేతృత్వం

పాఠశాలలోని వ్యక్తులతో, పాఠశాల బయట ఉన్న వ్యక్తులకు సంబంధాన్ని నెలకొల్పేదే ఈ రంగం. పాఠశాల మరియు తల్లిదండ్రులు, సమాజంలో వ్యక్తులు, విద్యాశాఖాధికారులు మరియు పరిసరాలలోని ఇతర పాఠశాలలకు మధ్య ఉండవలసిన అర్థవంతమైన సంబంధం యొక్క ఆవశ్యకతపై ఈ రంగం దృష్టి కేంద్రీకరిస్తుంది.

**లక్ష్యం:**

- **పాఠశాల రూపాంతరానికి తల్లిదండ్రులలో, సమాజంలో వ్యక్తులతో మరియు విద్యాశాఖాధికారులతో భాగస్వామ్యాన్ని (సంబంధాలను) అనుకూలించేలా చేయడం.**

**యూనిట్ 1: గృహం, పాఠశాల భాగస్వామ్యం.**

- గృహం, పాఠశాల ప్రతిచర్యలకు స్థానాన్ని కల్పించడం
- అభ్యసన మరియు అభివృద్ధి: ఉపాధ్యాయుల మరియు తల్లిదండ్రుల సమిష్టి బాధ్యత
- తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల వేర్వేరు దృక్పథాలను, ఆకాంక్షలను సమన్వయపరచడం
- పాఠశాల నిర్వహణలో తల్లిదండ్రుల పాత్రను ప్రోత్సహించడం.
- పాఠశాల – తల్లిదండ్రుల అభ్యసనానికి వేదిక.

**యూనిట్ 2: సమాజంతో కలిసి పనిచేయడం**

- పాఠశాల – సమాజ సంబంధాలను అర్థంచేసుకోవడం
- పాఠశాలలో సమాజం యొక్క పాత్రకు స్థానం కల్పించడం
- పాఠశాల ఒక సామాజిక అభ్యసన స్థానం.
- పాఠశాల యాజమాన్య కమిటీల ద్వారా సమాజ భాగస్వామ్యాన్ని సంస్థాగతం చేయుట.
- పాఠశాల అభివృద్ధి ప్రణాళికలో సమాజం పాత్ర
- స్థానిక నాయకత్వంతో పరస్పర అవగాహన మరియు గౌరవంతో పనిచేయడం.

**యూనిట్ 3: వ్యవస్థతో పనిచేయడం**

- పాఠశాల – విద్యావ్యవస్థలోని ఒక భాగం
- విద్యాధికారులతో/విద్యాపాలకులతో సమర్థవంతంగా పనిచేయడం/ వ్యవహరించడం.
- పాఠశాల స్థాయిలో గల అవసరాలకు, పాఠశాలాభివృద్ధి మధ్య సమతుల్యత.
- స్థానిక వనరులతో, సంస్థలతో ముడిపడి ఉండడం.
- పాఠశాల సముదాయంలో భాగస్వామ్యం, పాలుపంచుకోవడం, మార్పిడి చేసుకోవడం మరియు అనుగుణ్యతను పొందడం.

## ప్రధాన క్షేత్రం – 7 : పాఠశాల నిర్వహణకు నేతృత్వం


ఈ ప్రధానక్షేత్రం పాఠశాల నాయకత్వంలోని పరిపాలన మరియు ఆర్థిక సంబంధమైన విషయాల పై దృష్టి సారిస్తుంది. ఇది సంబంధింత రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు ఇచ్చే పరిపాలనా సంబంధిత నియమ నిబంధనలను, మార్గదర్శకాలను పాఠశాల నాయకులు అర్థంచేసుకోవటానికి ఉపకరించడమే కాక పాఠశాల యొక్క నిధులు, బడ్జెట్ తయారీ మరియు నిధుల వినియోగానికి సంబంధించిన విషయాల ను కూడా అర్థంచేసుకొనుటకు సహాయపడుతుంది. ఒక పాఠశాలకు నాయకత్వం వహించే సందర్భంలో పాఠశాల యొక్క భౌతిక మరియు మానవ వనరులను సమర్థవంతంగా నిర్వహించడం అనేది ముఖ్యం. ఈ విషయంలో ఈ ప్రధానక్షేత్రం పాఠశాల వనరులను ప్రభావవంతంగా నిర్వహించడంలోని అనేక కోణాలను వెలికితీసే ప్రయత్నం చేస్తుంది. పాఠశాల నాయకులు ప్రభావవంతమైన దత్తాంశ సమాచారాన్ని తయారుచేయడంలోనూ తదనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడం ద్వారా పాఠశాల రూపాంతరానికై నడిపించడానికి ప్రయత్నిస్తుంది కాబట్టి ఈ ప్రధానక్షేత్రం ప్రముఖమైనదిగా గుర్తింపబడుతుంది.


### లక్ష్యం:

- **ప్రభావవంతమైన పరిపాలన, ఆర్థిక నియంత్రణ, వనరుల నిర్వహణ మరిము దత్తాంశ ఆధారిత నిర్ణయాలు తీసుకోవటం కోసం పాఠశాల నాయకులలో జ్ఞానాన్ని నైపుణ్యాల ను అభివృద్ధిచేయటం.**

**యూనిట్–1: పాఠశాల నిర్వహణను అర్థం చేసుకోవటం**

- పాఠశాల పురోగమన రూపాంతరంలో పాఠశాల నాయకుని పాత్రను వెలికితీయుటపాఠశాలకు సంబంధించిన చట్టాలు, పాఠశాల నాయకులను, ఉపాధ్యాయులకు మరియు సిబ్బందికి సంబంధించిన నిబంధనల గూర్చిన (నైతిక ప్రవర్తన, ఉద్యోగ, సెలవు, పెన్షన్ మొదలైనవి) జ్ఞానం.
- ప్రభుత్వానికి సంబంధజంచిన పాలసీలు, ప్రణాళికలు – పథకాల యొక్క లక్షణాలు, నిబంధనలు – మార్గదర్శకాలను అర్థంచేసుకోవటం మరియు వాటిని పాఠశాల స్థాయిలో తగినవిధంగా అమలుచేయుట.
- సంబంధిత ఉన్నతశ్రేణి అధికారులకు వివిధ అంశాలపై సమాచారం ఇచ్చే క్రమంలో దస్త్రాల నిర్వహణ, రూపకల్పన, ప్రత్యేక ప్రస్తావన అంశాలను తెలపటం మొదలైన వాటిపై అవగాహన.
- ఉపాధ్యాయుల యొక్క వార్షిక గోప్య నివేదిక వార్షిక పనితీరు మదింపు నివేదికలను అర్థంచేసుకోవడం.
- ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు సిబ్బంది సమిష్టి కృషితో, పాఠశాల స్థాయిలో ప్రణాళికల అమలుకోసం ఒక జవాబుదారీ వ్యవస్థను తయారుచేయటం.





**యూనిట్-2: పాఠశాల ఆర్థిక వనరులు**

- ఆర్థిక మరియు వనరుల నిర్వహణ యొక్క విశిష్టతను అర్థంచేసుకోవటం.
- బడ్జెట్ మరియు అకౌంట్స్ ఉపకరణాల గూర్చి జ్ఞానం.
- ఆర్థిక సంబంధ విషయాలు మరియు నిధుల వినియోగ నిబంధనల విషయంలో స్వయంప్రతిపత్తి.
- ఉద్యోగుల ప్రయోజనాలైన జీతభత్యములు, ఎరియర్స్, పెన్షన్ లెక్కించడం మొదలగు వాటి గూర్చి ఆర్థిక సంబంధ పద్ధతులను అవగాహన చేసుకోవటం.
- పాఠశాల ఆర్థిక విషయాలైన వివిధ రకాల బిల్లులు (పే, ఎరియర్, వైద్య, కంటింజెన్సీ, వోచర్లు మొదలైనవి) క్యాష్‌బుక్ నిర్వహణ, ఆడిట్, పన్నుల గూర్చి అర్థంచేసుకోవటం.

**యూనిట్-3: భౌతిక మరియు మానవ వనరుల ప్రభావవంతమైన నిర్వహణ:**

- పాఠశాల పరిసరాలను విద్యార్థులకు ఆహ్లాదకరమైన మరియు అభ్యసన ప్రాంతాలుగా తయారుచేయడం.
- పాఠశాలకు భౌతిక వసతులు మరియు చక్కటి నిర్వహణలోనున్న తరగతి గదులు వుండేలా ప్రభుత్వ శాఖలతోనూ సమాజంతోనూ మంచి సంబంధాలు ఏర్పాటుచేసుకోవటం.
- పాఠశాలలోని ఖాళీస్థలాలను మరియు ఆటస్థలాన్ని అభివృద్ధిచేయటం.
- సమిష్టి భాగస్వామ్య కృషితో పాఠశాలల్లో పిల్లల భద్రతకై ఒక నమూనాను అభివృద్ధిచేసి కావలసిన వనరుల ను పోగుచేయటం.
- పాఠశాల ప్రక్రియలకోసం, ప్రస్తుత మానవ వనరులు కావల్సినంతమేర లాభించేలా నూతన మార్గాలను అన్వేషించటం.
- మానవ వనరులను సమకూర్చుకోవటం కోసం సహచర పాఠశాలలు, సమాజం మరియు ప్రభుత్వ శాఖలతో అనుసంధానించుట.
- ఉపాధ్యాయుల మరియు సిబ్బంది యొక్క పాలనాపరమైన మరియు ఆర్థిక అవసరతలను చర్చించటం, చర్యలను చేపట్టటం.

**యూనిట్-4: వాస్తవాధారిత నిర్ణయాలు చేయటం కోసం దత్తాంశాలతో కూడిన పాలనా సమాచార వ్యవస్థను ఉపయోగించటం.**

- పాఠశాల పురోగమన రూపాంతరం కోసం వాస్తవాధారిత నిర్ణయాలు తీసుకోవటం అనే ప్రక్రియకై సరియైన దత్తాంశాలను రూపొందించటం మరియు సుస్థిరం చేసుకోవడం పట్ల ప్రాముఖ్యతను అర్థంచేసుకోవటం.
- విద్యార్థుల యొక్క లక్షణాలు మరియు వారి పురోగతి జాడలు తెలుసుకొనుటకు సమాచార ప్రసార సాంకేతిక ఆధారిత దత్తాంశ సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం.
- విద్యార్థులతో ఫలవంతమైన గ్రేడులు పురోగతిని సుసాధ్యం చేయటానికై అవసరాధారిత అభ్యసన సహాయాన్ని అందించే వ్యవస్థను రూపొందించడం.
- ఉపాధ్యాయులు మరియు సిబ్బంది కోసం క్రమబద్ధంగా అందుబాటులో వుండేవిధంగా వ్యక్తిగత రికార్డులను నిర్వహించడం మరియు సర్వీసు నిబంధనలకు కట్టుబడి విధి నిర్వహణ జరిగేలా చూడటం.
- ఆర్థిక సంబంధమైన దత్తాంశ నిర్వహణ మరియు రికార్డుల నిర్వహణ.
- విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులకు సంబంధించిన ప్రవేశాలు, హాజరు, కార్యక్రమాల సాంవత్సరిక కేలండరు, సిలబస్ ప్రణాళిక, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు మరియు ఫిర్యాదులు సలహాలను సమీక్షించుట మొదలైన చర్యలు చేపట్టే ప్రక్రియలకై ఒక వ్యవస్థను రూపొందించడం.

## పాఠశాల నాయకత్వ అభివృద్ధి జాతీయకేంద్రం - న్యూపా

పాఠశాలలు నాణ్యతగల విద్యను ఇవ్వగల ప్రభావ కేంద్రాలుగా రూపాంతరం చెందటానికి మార్పు, నవకల్పనల ప్రక్రియలలో నిమగ్నం కాగల బలమైన మరియు మంచి సమాచార అవగాహనగల నాయకులు తప్పనిసరి. శిక్షణ మరియు అనుభవాల పరస్పర మార్పిడికోసం, న్యూపా ద్వారా పాఠశాల నాయకులు మరియు నిర్వహణాధికారుల మధ్య సాన్నిహిత్యం అవసరమని దీనిని మరింత శ్రద్ధతో చేయవలసియున్నదని గుర్తించడం జరిగింది. ఈ ఆవశ్యకతను ఒక సుస్థిరాభివృద్ధి పద్ధతిలో చేపట్టే లక్ష్యంతో పాఠశాల నాయకత్వ అభివృద్ధి కేంద్రం స్థాపించబడింది.

నాయకత్వ సామర్థ్యాలను సమకూర్చుట ద్వారా పాఠశాలల్లో అభిలషణీయమైన మార్పులను తీసుకురావటమే 'పాఠశాల నాయకత్వ జాతీయ కేంద్రం' (ఎన్.సి.ఎస్.ఎల్.) యొక్క ప్రథమ ప్రాధాన్యతాంశం. ఈ బృహత్కార్యం సాధించడంకోసం ఈ కేంద్రం పాఠశాల నాయకులకు సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలను ఏర్పాటుచేయడంలో నిమగ్నమవుతుంది. ఈ కార్యక్రమాలన్నీ వివిధ రాష్ట్రాల పాఠశాల విద్యారంగంలోని విభిన్న సమస్యలు, విషయాలకు అనుగుణంగా రూపొందించబడ్డ పాఠ్యప్రణాళికను ఆధారంగా చేసుకొని నిర్వహించబడతాయి. ఈ కేంద్రం పాఠశాలలు మరియు సంబంధిత వనరుల కేంద్రాల మధ్య అంతర సంబంధాలను ప్రోత్సహిస్తూ, వాటి మధ్య అర్థవంతమైన అనుభవాల మార్పిడి, వినూత్న ఆలోచనలు (లేటరల్ థింకింగ్) మరియు భాగస్వామ్య సమస్యాపరిష్కార సామర్థ్యాల కోసం కృషిచేస్తుంది. వీటితోపాటు ఈ కేంద్రం పాఠశాల నాయకత్వం మరియు పాఠశాల పాలనపై పరిశోధనలను నిర్వహించడం మరి యు ప్రోత్సహించడం కూడా చేస్తుంది. ఇది పాఠశాల ప్రధానోపాధ్యాయులు వ్యవస్థలు మరియు సంస్థల్లో వాస్తవ స్థితులను ఆధారంగా చేసుకొని సమస్యలను పరిష్కరించేటట్లుగా ప్రోత్సహిస్తుంది. పాఠశాల విద్యలో నాయకత్వం మరియు పాలనారంగంలోని వివిధ అభివృద్ధులకు యిది ఒక సమాచార భాండాగారంగా కూడా పనిచేస్తుంది.

ఈ నాయకత్వ కార్యక్రమాలు ప్రస్తుత మరియు భావి పాఠశాల ప్రధానోపాధ్యాయుల మరియు నిర్వహణాధికారులతోపాటు, ప్రభుత్వ మరియు ఎయిడెడ్ యాజమాన్యాలలోని ఎలిమెంటరీ నుండి మాధ్యమికోన్నత పాఠశాలల్లోని సీనియర్ ఉపాధ్యాయులను కూడా కలుపుకొని నిర్వహించబడతాయి. పాఠశాల మరియు విద్యా వ్యవస్థలు సమర్థవంతంగా నిర్వహిహిస్తూ ముందుకు నడిపే దిశలో సంస్థ, గ్రామ, జిల్లా, రాష్ట్ర మరియు కేంద్రస్థాయిల్లో నాయకత్వం రూపొందించడమే ఈ కార్యక్రమం యొక్క సారంగా చెప్పవచ్చు.

''हर बच्चा सीखे,
हर विद्यालय उज्जवल हो''

**National Centre for School Leadership**
**National Institute of Educational Planning and Administration**
17-B, Sri Aurobindo Marg, New Delhi-110016 (INDIA)
EPABX Nos. : 26565600, 26544800
Fax : 91-011-26853041, 26865180